అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

బుధవారం 22-05-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 142 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు వెల : 6.50

గతం కంటే తగ్గిన పోలింగ్

2019తో పోల్చితే 3.82 శాతం తగ్గిన ఓటింగ్

- అన్ని దశల్లోనూ ఇదే పరిస్థితి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఐదు దశల పోలింగ్ ముగిసింది. ఇంకా రెండు దశల పోలింగ్ మిగిలి ఉంది. అయితే ముగిసిన ఈ ఐదు దశల పోలింగ్, గత 2019 లోక్‌సభ ఎన్నికల ...15లో

ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని ప్రజలు ఛీకొడుతున్నారు

బీజేపీకి మెజారిటీ కల్ల

- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఖర్గే



న్యూఢిల్లీ : మతోన్మాద ఆర్ఎస్ఎస్‌ను, దాని రాజకీయ వేదిక అయిన బీజేపీని ప్రజలే ఛీకొడుతున్నారని, వాటికి వ్యతిరేకంగా ధీరోదాత్తంగా పోరాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి మంగళవారం నాడు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన స్పందించారు. ఆ వివరాలు..ప్రజాస్వామ్యం, ...5లో

సీబీసీ చెక్కభజన..

- జనం సొమ్ముతో బీజేపీ ప్రచారం
- 113 రోజుల్లో సుమారు రూ.39 కోట్ల వ్యయం

'మోడీ గ్యారంటీ' కోసం కోట్లు ఖర్చు

ముంబయి : అది ప్రభుత్వ పథకాలు, ప్రణాళికలను గురించి ప్రచారం చేసేందుకు ఉద్దేశించిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ). కానీ అది తన విధులను గాలికి వదిలేసి పాలక బీజేపీ సేవలో తరిస్తోంది. ఎన్నికలకు ముందు ఆ పార్టీ కోసం గూగుల్ యాడ్స్‌లో పెద్దఎత్తున నిధులు వెచ్చించింది. గత నవంబరులోనే దేశంలో సార్వత్రిక ఎన్నికల వేడి రాజుకుంది. అదే అదనుగా భావించిన బీజేపీ భారీ స్థాయిలో రాజకీయ ప్రకటనలు గుప్పించడం ప్రారంభించింది. అది కూడా ప్రభుత్వ సొమ్ముతో. అంటే 'సొమ్మొకడిది...సోకొకడిది' అన్న మాట. ఇందుకోసం సీబీసీ సేవలను ఉపయోగించుకుంది.

'మోడీ కీ గ్యారంటీ' అనేది మోడీ వ్యక్తిగత హామీ. కానీ దానికి సీబీసీ ప్రచారం కల్పించింది. మోడీ కీ గ్యారంటీ అనే ట్యాగ్‌లైన్‌తో నవంబర్ మూడో వారం నుంచే గూగుల్‌లో బీజేపీ ప్రచారం ప్రారంభించింది. అదే సమయంలో మరో సంస్థ దాదాపు అదే తరహా ప్రచారం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేయడం మొదలు పెట్టింది. దానికి 'మోడీ సర్కార్ కీ గ్యారంటీ' అని పేరు పెట్టింది. అయితే కొన్ని నెలల పాటు కొనసాగిన ఆ వీడియో ప్రకటనలో మోడీ గ్యారంటీ అనే ...15లో





ఇకపై ప్రతీ బడి అమ్మ ఒడి

స్వయం సహాయక సంఘాల మహిళలకు బడుల బాధ్యతలు

- ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే అమలు
- అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటుకు సర్కారు నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రతీ బడి.. ఒక అమ్మ ఒడిలా ఉండేలా...ప్రభుత్వ పాఠశాలల ఆలనా పాలన కోసం సర్కారు సరికొత్త ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల బాగోగులను పట్టించుకునే బాధ్యతను అక్కడి స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. సీఎం ఆదేశాల ప్రకారం... ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను అధికారులు ఏర్పాటు చేయ నున్నారు. కమిటీల్లో ఆయా గ్రామాల మహిళా సంఘం అధ్యక్షులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రతీ తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లులు సభ్యులుగా ఉంటారు. ఇకపై పాఠశాలల్లో జరిగే ప్రతీ వర్కు(పనిని)నూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తీర్మానంతోనే చేపట్టనున్నారు. సంబంధిత కార్యాచరణను ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. పాఠశాలల్లో అవసరమయ్యే తక్షణ పనులను ...8లో

పరిశ్రమల కోసం ఆరు పాలసీలు

టెక్స్‌టైల్ కోసం కొత్త పాలసీ

- 'కోడ్' ముగిసేలోపు పూర్తి చేయండి : అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

పారిశ్రామికాభివృద్ధిలో రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడేలా విధానాల రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగిసేలోపు అన్ని రకాల పాలసీల తయారీ పూర్తికావాలని చెప్పారు. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ అధికారులతో మంగళవారంనాడాయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకోవాల్సిన నూతన విధానాలపై పలు సూచనలు చేశారు. గత సమీక్షా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, పనుల్లో పురోగతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. టెక్స్‌టైల్స్‌కు సంబంధించి రాష్ట్రంలోని పవర్‌లూమ్, హ్యాండ్‌లూమ్ కార్మికులకు ఉపయోగపడేలా కొత్త పాలసీని రూపొందించాలని ఆదేశించారు. అలాగే పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి ఆరు నూతన పాలసీలను రూపొందిస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీ, ఎక్స్‌పోర్ట్ పాలసీ, న్యూ లైఫ్ సైన్సెస్ పాలసీ, రివైజ్డ్ ఈవీ పాలసీ, మెడికల్ టూరిజం పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలను రూపొందిస్తున్నామని వివరించారు. అయితే ఇవన్నీ ఎన్నికల కోడ్ ముగిసేలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రపంచ దేశాల్లో అమల్లో ఉన్న ఉత్తమ పాలసీలను అధ్యయనం చేసి, ఇక్కడ వాటి సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇవ్వాలని కోరారు.

మూడు రోజుల్లోనే నగదు జమ

ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాం

- సన్న వడ్లకే రూ. 500 బోనస్
- మొలకెత్తిన ధాన్యాన్నీ కొంటాం
- 'వరి వేస్తే ఉరే' అన్న కేసీఆర్...నేడు డ్రామాలాడుతున్నారు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే నగదును రైతుల ఖాతాల్లో జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రతిపక్షాలకు ఈ విషయం రుచించడం లేదనీ, అందుకే రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల కోసం రైతులను ఇబ్బంది పెట్టొదని ప్రతిపక్షాలకు హితవు పలికారు. 'రాష్ట్ర ప్రభుత్వం అసలు ధాన్యమే కొనుగోలు చేయడం లేదు. కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దవుతుంది' అంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వరి వేస్తే ఉరే అన్న నాటి ముఖ్యమంత్రి కేసీఆర్...నేడు డ్రామాలాడుతున్నారని ఎద్దేవా చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో అధికార ప్రతినిధి డాక్టర్ లింగం యాదవ్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నట్టు బీఆర్ఎస్ నేతలు గాలి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. గతేడాది ఇదే సమయానికి తాను పాదయాత్ర చేస్తుండగా, రోడ్ల వెంట రైతులు ధాన్యాన్ని కుప్పలుగా పోశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం తడిసిన, మొలకెత్తిన ధాన్యం కొనుగోలు చేయలేదనీ, వేలాది మంది ...15లో



పది వర్సిటీలకు ఇన్‌చార్జ్జి వీసీల నియామకం

- సీనియర్ ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగింత
- ఓయూకు దానకిషోర్, జేఎన్టీయూకు బుర్రా వెంకటేశం
- రెగ్యులర్ వీసీలు వచ్చే వరకు లేదా జూన్ 15 వరకు పదవీకాలం
- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పది విశ్వవిద్యాలయాలకు ఇన్‌చార్జ్జి వీసీలను ప్రభుత్వం నియమించింది. ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించింది. రెగ్యులర్ వీసీలు నియామకం అయ్యే వరకు లేదంటే వచ్చేనెల 15 వరకు పదవీ కాలం ఉంటుందని స్పష్టం చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన వీసీల పదవీకాలం మంగళవారంతో ముగిసిన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారులకు ఇన్‌చార్జ్జి వీసీలుగా బాధ్యతలను అప్పగించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) ఇన్‌చార్జ్జి వీసీగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ...15లో

దంపతులపై విరిగిపడ్డ భారీవృక్షం

భర్త మృతి.. భార్యకు తీవ్ర గాయాలు

- ఆస్పత్రి వద్ద విషాదం

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఆమె ఓ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. ఆరోగ్యం బాగాలేకపోవడంతో తన భర్తతో కలిసి సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చారు. కానీ అప్పటికే ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన భారీ వృక్షం ఆ దంపతులు స్కూటీపై ఆస్పత్రి గేటు ఆవరణలోకి వస్తుండగా ఒక్కసారిగా విరిగిపడింది. ఈ ప్రమాదం చూసిన వెంటనే సెక్యూరిటీగార్డులు, ఇతర రోగులు కాపాడే ప్రయత్నం చేసే లోపే ఘోరం జరిగిపోయింది. రెప్పపాటులో జరిగిన ఈ ప్రమాదంలో భర్త అక్కడికక్కడే కన్నుమూశాడు. షాక్‌కు గురైన భార్యకూ తీవ్రగాయాలయ్యాయి. అనారోగ్యంతో ఉన్న తనను ఆస్పత్రికి తీసుకువచ్చిన భర్త కండ్లముందే మృతి చెందడంతో ఆమె కన్నీరుమున్నీరుగా విలపించింది. ఈ విషాద ఘటన మంగళవారం పలువురిని కలిచివేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం ప్రాంతానికి చెందిన రవీందర్, సరళాదేవి దంపతులు. సరళాదేవి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. ఆమె అనారోగ్యంగా ఉండటంతో మంగళవారం ...15లో



మంత్రివర్గ నిర్ణయాన్ని పున :సమీక్షించాలి

వడ్లకు బోనస్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వడ్లకు బోనస్‌పై క్యాబినెట్ నిర్ణయాన్ని ప్రభుత్వం పున:సమీక్షించుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏయే పంటలకు బోనస్ ఇస్తామని మ్యానిఫెస్టోలో చెప్పారో ఆ పంటలకు వానాకాలం నుంచి బోనస్ ఇవ్వాలని అన్నారు. రైతుబంధుకు కోతలు పెట్టకుండా తక్షణమే ఎకరాకు రూ.7,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడగండ్ల వాన, అకాల వర్షాల్లో నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ. 25వేల పరిహారం ఇవ్వాలనీ, తడిచిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తన అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్నవడ్లకు మాత్రమే ...5లో





ఏసీబీకి చిక్కిన భారీ తిమింగలం

- సీసీఎస్ ఏసీపీ నివాసంలో నోట్ల కట్టలు
- 13 చోట్ల సోదాలు, భారీగా ఆస్తుల గుర్తింపు
- హైదరాబాద్, విజయవాడలో ఇండ్లు
- స్నేహితుల ఇండ్లలోనూ సోదాలు

వివరాలు 8లో

పచ్చడి మెతుకులూ.. పిరమాయే !

పెరిగిన మామిడికాయల ధరలు

- ఈదురు గాలులు, అకాల వర్షాలతో తగ్గిన దిగుబడి
- వేరుశనగ నూనె, కారం ధరలు అందనంత ఎత్తులో..



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఊరగాయ పచ్చళ్లలో మామిడికి ఒక ప్రత్యేకత ఉంటుంది. ఆ పచ్చడికి ఉండే రుచి మరోదానికి ఉండదు. అందుకే అత్యధికులు మామిడి పచ్చడిని ఆస్వాదిస్తుంటారు. వేసవిలో పెట్టే పచ్చళ్లలో అత్యధికం మామిడి పచ్చడినే. దీనికి మరోపేరు ఊరగాయ, ఆవకాయ. ఈ సమయంలో గ్రామాల్లో ప్రతి ఇంట్లో ఊరగాయ తయారు చేసుకొని నిల్వ ఉంచుకునే సంప్రదాయం కొనసాగుతోంది. గుడిసెలో ఉండే పేదోడి నుంచి మేడలో ఉండే ధనికుడి వరకు అందరూ ఇష్టంగా తినేది ఆవకాయ పచ్చడి. పేదలు ఎక్కువగా కడుపు నింపుకునేది ఈ పచ్చడి మెతుకులతోనే. ఇప్పుడు మామిడి, అందులోకి ఉపయోగించే ఇతర వస్తువుల ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు పచ్చడి పెట్టుకోవడం కూడా భారంగా మారింది. మామిడికాయల దిగుబడి గణనీయంగా తగ్గడంతోపాటు నూనె, కారం ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ సారి మామిడి కాయడమే తక్కువగా ఉంటే.. అవి కూడా అకాల వర్షాలకు రాలిపోయాయి.

మామిడి కాయల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం కీలక పాత్ర పోషిస్తోంది. మామిడి తోటల సాగు విస్తీర్ణంలో దేశంలోనే తొమ్మిదో స్థానంలో తెలంగాణ ఉంది. 2021-22 సంవత్సరానికి తెలంగాణలో 3.21లక్షల ఎకరాల్లో మామిడి తోటలు సాగయ్యాయి. 11.65 లక్షల టన్నుల మామిడి ఉత్పత్తి అయింది. ఈసారి చాలా ప్రాంతాల్లో మామిడి తోటలున్నా దిగుబడి లేదు. ఉదాహరణకు.. జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు పరిధిలో తాడిచెర్ల, రుద్రారం, కొండంపేట, మల్లారం, ఆన్‌సాన్‌పల్లి గ్రామాల్లో దాదాపుగా 400 ఎకరాల మామిడి తోటలున్నాయి. ఎకరానికి నాలుగు టన్నుల చొప్పున లెక్కిస్తే 1600 టన్నుల దిగుబడి రావాల్సి ఉంది. కానీ, 800 టన్నులు మాత్రమే దిగుబడి వచ్చింది. రాష్ట్రమంతటా ...15లో



ఓటమి భయంతోనే బీజేపీ దాడులు

- ఏపీలో అల్లర్లపై న్యాయ విచారణ జరపాలి
- బీఆర్ఎస్ పాపాల వల్లే బీజేపీ పెరిగింది
- ఆ తప్పులు కాంగ్రెస్ చేయొద్దు : సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ప్రతిపక్ష నాయకులపై బీజేపీ దాడులకు పాల్పడుతున్నదని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. ప్రశ్నించే నాయకులపై కేసులు పెడుతూ, బెదిరిస్తూ అరెస్టులు చేస్తున్నదని అన్నారు. ఆమాద్మీ పార్టీలోని మహిళలను బెదిరించి ఆ పార్టీ నాయకులపైనే కేసులు పెట్టించే నీచమైన స్థాయికి బీజేపీ దిగజారిందని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన అల్లర్లు, అరాచకాలపై వేసిన సిట్ ఓ బోగస్ అని విమర్శించారు. దానిపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. సిట్ విచారణలో భాగంగా 124 మందిని అరెస్టు చేశారని గుర్తు చేశారు. కానీ అల్లర్లకు కారణమైన నాయకులు తప్పించుకునేందుకు, వారి పేర్లు బయటకు రాకుండా ఉండేందుకు పోలీసులతో కలిసి అమాయకులను బలి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో ధరణి వల్ల కేసీఆర్ ఓడినట్టుగానే, ఏపీలో భూమాత వల్ల జగన్ ఓడిపోతున్నారని అన్నారు. ఏపీలో అరాచకాలు తీవ్ర స్థాయిలో జరుగుతుంటే వాటిని ఆపాల్సిన బాధ్యత సీఎం జగన్, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుకు లేదా?



అని నారాయణ ప్రశ్నించారు. ఎన్నికల హింస రణరంగం నుంచి ప్రజలను కాపాడాల్సిన ఇద్దరూ, వారికేమీ పట్టనట్టుగా విదేశాలకు పారిపోవడం పూర్తిగా బాధ్యతరాహిత్యమని అన్నారు.

అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ అసహనంతో ఉందన్నారు. బీఆర్ఎస్ నియంతృత్వ పోకడలు, ఆ పార్టీ చేసిన పాపాల వల్లే రాష్ట్రంలో బీజేపీ పెరిగిందని చెప్పారు. ఇప్పుడు అవే తప్పులు కాంగ్రెస్ చేయొద్దని సూచించారు. రాష్ట్రంలో బీజేపీని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ విశాల ప్రాతిపదికన ఆలోచన చేయాలనీ, ఇండియా కూటమిలోని భాగస్వామ్య పార్టీలను కలుపుకుని పోవాలని కోరారు.

అన్ని రకాల వడ్లకూ బోనస్ ఇవ్వాలి : పశ్యపద్మ

రాష్ట్రంలో రైతులు పండిస్తున్న అన్ని రకాల వడ్లకూ ప్రభుత్వం రూ.500ల బోనస్ ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ డిమాండ్ చేశారు.

కేవలం సన్న వడ్లకే బోనస్ ఇవ్వాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం అన్యాయమన్నారు . రైతులు పండించిన వడ్లకు రూ.500ల బోనస్ ఇస్తాం' అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిందనీ, సన్న వడ్లు, దొడ్డు వడ్లు అని ఎక్కడా చెప్పలేదని ఆమె గుర్తు చేశారు. ఇప్పుడు బోనస్ అమలు విషయానికి వచ్చే సరికి సన్న వడ్లు, దొడ్డు వడ్లు అనే తేడా చూపించడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్, ఈటి నరసింహా తదితరులు పాల్గొన్నారు.

భారతీయ స్టేట్ బ్యాంక్
పేరేచర్ల బ్రాంచ్ (బ్రాంచి కోడ్ : 01345)
గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని 13(2) క్రింద దిగువ వారికి

ఋణగ్రహీత : శ్రీ సంగరాజు వెంకట సుబ్బారావు గారి కుమారుడు వెంకట రవి శంకర్
ఇంటి.నెం.7-15/93, అలకపురి టౌన్ షిప్, సెక్టార్ 2డి, పుప్పలగూడ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం & 8 - 3 - 167 / కె / 53 / 401, కళ్యాణ్ నగర్-3, రిషబ్ రెసిడెన్సి, వల్లోనస్ పబ్లిక్ స్కూల్, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

మీ అభ్యర్థన మేరకు, **భారతీయ స్టేట్ బ్యాంక్, పేరేచర్ల బ్రాంచ్, గుంటూరు జిల్లా** వారి ద్వారా **HOME LOAN** ఖాతా నెం.**37839665834** పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించడం ద్వారా వివిధ ఆస్తుల పైన ఆర్థిక సహాయం రూపంలో కాలానుగతంగా దిగువ తెలిపిన ఋణ సౌకర్యాలను మంజూరు చేయడం జరిగింది.

బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయడం ద్వారా తనఖా పెట్టబడిన ఆస్తి వివరాలు దిగువ తెలియజేయబడినవి.

బ్యాంకుకు బకాయి ఉన్న ఋణం మొత్తం తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాని **తేది.26.04.2024**న నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది.

బ్యాంకుకు రావలసిన బకాయిలు చెల్లించవలసినదిగా మిమ్ములను కోరుతూ రిజిష్టరు పోస్టు ద్వారా మీకు **తేది.30.04.2024** న పంపబడిన డిమాండ్ నోటీసులు తపాలా శాఖ ద్వారా తిరిగి వెనుకకు పంపబడినందున ఇందుమూలముగా ఈ నోటీసు మేము జారీచేస్తున్నాము.

మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి **తేది.30.04.2024** నాటికి **రూ. 50,63,724.00 (అక్షరాలా యాభై లక్షల అరవై మూడు వేల ఏడు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది. 01.04.2024** నుండి వడ్డీ + లోను ఖాతాకు జమకాని వడ్డీ మరియు ఖర్చులు).

స్థిరాస్తి వివరములు

"ఏ" షెడ్యూలు : గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-రిజిష్ట్రార్ ఆఫీసులో 27.07.2018 తేదిన రిజిష్టర్ కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.3606/2018 ప్రకారం **శ్రీ సంగరాజు వెంకట సుబ్బారావు గారి కుమారుడు వెంకట రవి శంకర్** గారికి చెందిన గుంటూరు, గుంటూరు న్యూ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, అగతవరప్పాడు గ్రామం, పాస్‌బుక్ టైటిల్ డీడ్ మరియు సబ్-డివిజన్ ప్రకారం డి.నెం. 13/1 మరియు 13/2, అగతవరప్పాడు గ్రామం డి.నెం.13లో ఉన్న(మొత్తం 4477 చ॥గుల స్థలములో) నిర్మించిన **"హాల్ మార్క్"** అపార్ట్‌మెంట్ (గ్రౌండ్ ఫ్లోర్‌లోని అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 67.80 చ॥గులు కలిగిన సెమి ఫినిష్డ్ ఫ్లాట్ నెం. **ఎ101. మొత్తం 4477 చ॥గుల స్థలమునకు హద్దులు : తూర్పు :** అమ్మకందారుని మిగిలిన స్థలం (320' - 06"), **దక్షిణం:** రోడ్ (125' - 09"), **పడమర :** నడింపల్లి వెంకట లక్ష్మి నరసింహా రావు గారి స్థలం (320' - 06"), **ఉత్తరం:** దారపనేని వెంకట సుశీల మరియు ఇతరులకు చెందిన స్థలం (125' - 09").

"బి" షెడ్యూలు : "హాల్ మార్క్" అపార్ట్‌మెంట్ లోని 1725 చ॥అ॥ల (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాలతో కలిపి) ఉన్న గ్రౌండ్ ఫ్లోర్‌లోని సెమి ఫినిష్డ్ ఫ్లాట్ నెం.ఎ101నకు **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

మీరు (పైన తెలుపబడిన) ఈ ప్రకటన తేది నుండి 60 రోజులలోపుగా చట్టం సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు నిబంధనలలో పైన తెలుపబడిన మొత్తము/లు బ్యాంకుకు తిరిగి చెల్లించుటలో విఫలమైనచో సదరు చట్టం వర్తించు ఇతర ప్రావిజన్లు మరియు సెక్షన్ 13 ఉప-సెక్షన్ (4)లో వివరించబడిన అన్ని లేదా ఏదేని హక్కులను బ్యాంకు వినియోగించుకొనును.

చట్టపు ఏ ఇతర ప్రావిజన్‌ల ప్రకారముగా నైనా తమకు అవసరమని భావించు రీతిలో అట్టి ఇతర చర్యలు మరియు చట్టబద్ధ ప్రొసీడింగ్స్ ప్రారంభించుటకు ఆటంకము వాటిల్లని విధంగా ఈ ప్రకటన ఇవ్వబడినది.

తేది : **20.05.2024**
ప్రదేశం : పేరేచర్ల

సం/-అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

ఫారం నం. ఐఎన్‌సి-25ఎ

పబ్లిక్ కంపెనీ నుండి ఒక ప్రైవేట్ కంపెనీకి మార్పుట కొరకు దినపత్రికలో ప్రచురించబడు ప్రకటన.
రీజినల్ డైరెక్టర్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఆగ్నేయ రీజియన్, హైదరాబాద్, తెలంగాణ వారి సమక్షంలో
కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 14 మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 41 విషయంలో
మరియు
మెసర్స్ పగిట లీజింగ్& ఫైనాన్స్ కం. లిమిటెడ్ దీని రిజిస్టర్డు ఆఫీసు: ఫ్లాట్ నం.202, కృష్ణా అపార్టుమెంట్స్, రోడ్ నం.4, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 వద్ద కలిగియున్న విషయంలో, దరఖాస్తుదారు.

ఇందుమూలంగా సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, పై సదరు రూల్స్‌తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 14 క్రింద కంపెనీని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలోకి మార్చు ఉద్దేశ్యంతో, అట్టి మార్పిడి కొరకు సోమవారం, 20 మే, 2024న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో చేసిన ప్రత్యేక తీర్మానం యొక్క నియమాలలో కేంద్ర ప్రభుత్వంనకు దరఖాస్తుచేయుటకు కంపెనీ ఆసక్తిగా ఉంది.

కంపెనీ యొక్క ప్రతిపాదిత మార్పు/స్థితి ద్వారా ఎవరికైనా ఏవని ఆసక్తి కలిగియున్న, వారు, దిగువ పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దాని రిజిస్టర్డు ఆఫీసుకు ఒక కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేది నుండి పద్నాలుగు రోజుల్లోగా సంబంధిత రీజినల్ డైరెక్టర్, హైదరాబాద్, తెలంగాణకు 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ, ఇ-మెయిల్ ఐడి: rd.ser@mca.gov.in వద్ద అతని ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరంకు గల కారణాలు చూపుతూ ఒక అఫిడవిట్ మద్దతుతో అతని అభ్యంతరాలను అందజేయవచ్చును లేదా అందజేయుటలో కారకులు కాగలరు లేదా రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును.

రిజిస్టర్డు ఆఫీసు పూర్తి చిరునామా: ఫ్లాట్ నం.202, కృష్ణా అపార్టుమెంట్స్, రోడ్ నం.4, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034.
పగిట లీజింగ్& ఫైనాన్స్ కం. లిమిటెడ్ తరఫున

సం/- లింగరాజ్ శాంతలింగప్ప పాటిల్
డైరెక్టర్
డిఐఎన్: 00731663.

తేది: 22.05.2024
ప్రదేశం: హైదరాబాద్.

VIVO BIO TECH LIMITED
Your Drug Discovery Partner
CIN: L65993TG1987PLC007163
Registered Office: 03rd Floor, Ilyas Mohammed Khan Estate, #8-2-672/5 & 6, Road No.1, Banjara Hills, Hyderabad, Telangana – 500034.
Email: investors@vivobio.com; Website: www.vivobio.com

31 మార్చ్, 2024తో ముగిసిన నాల్గవ త్రైమాసికం మరియు సంవత్సరానికి వివో బయో టెక్ లిమిటెడ్ యొక్క ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో ఈక్విటీ షేర్ డాటాను మినహా)

	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
		31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	1,176.75	1,287.86	1,477.87	4,549.01	5,226.61
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల, మరియు/లేదా అసాధారణ ఐటలంకు ముందు)	143.47	190.84	287.67	406.05	462.08
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	143.47	190.84	287.67	406.05	462.08
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంలకు తరువాత)	73.61	132.08	206.32	252.63	264.90
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	73.61	132.08	206.32	252.63	264.90
6	ఈక్విటీ వాటా మూలధనం	1,490.35	1,490.35	1,490.35	1,490.35	1,490.35
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున)	-	-	-	3,949.60	3,696.97
8	(కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)					
	i. బేసిక్ :	0.50	0.89	1.38	1.70	1.78
	ii. డైల్యూటెడ్ :	0.31	0.89	1.38	1.51	1.78

గమనికలు :

1. 31 మార్చ్, 2024తో ముగిసిన నాల్గవ త్రైమాసికం & సంవత్సరానికి పై ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 20 మే, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. 31 మార్చ్, 2024 మరియు 31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు అంకెలు అనునవి పూర్తి ఆర్థిక సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన అంకెలు మరియు సంబంధిత ఆర్థిక సంవత్సరాల 3వ త్రైమాసికం వరకు ప్రచురించిన సం॥ నుండి తేది అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్‌చే పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి.
3. అన్ని సబ్సిడరీలు అనగా వివోబయో ల్యాబ్స్, వివో బయో డిస్కవరి సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, సర్కోలిక్ లైఫ్ కన్సల్టెన్సీ లిమిటెడ్ మరియు వివోబయో కన్సల్టింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో దొనకంటి కన్సల్టింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్) యొక్క ఫలితాలతో కన్సాలిడేటెడ్ ఫలితాలు కలిసి ఉన్నాయి.
4. కంపెనీ సింగిల్ సెగ్మెంట్ అనగా బయో టెక్నాలజీను ఆపరేట్ చేస్తున్నది. కావున సెగ్మెంటల్ రిపోర్టింగ్ వర్తించదు.
5. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్‌డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజితో దాఖలు చేయబడిన వార్షిక ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ సారాంశం పై విధంగా ఉన్నది. 31 మార్చ్, 2024తో ముగిసిన 4వ త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్సేంజి వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.vivobio.com పై అందుబాటులో ఉంటాయి.
6. కంపెనీ యొక్క స్టాండ్‌అలోన్ ఫైనాన్షియల్ సమాచారం దిగువ విధంగా కలదు. (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి
మొత్తం ఆదాయం	1155.93	1273.56	1442.06	4491.94	5165.79
పన్నుకు ముందు లాభం	139.47	190.89	285.12	405.48	460.55
కాలవ్యవధి కొరకు లాభం	69.78	132.13	203.75	252.23	263.40

For Vivo Bio Tech Limited
సం/-
కళ్యాణ్ రామ్ ముంగిమూడి
పూర్తికాలపు డైరెక్టర్
DIN: 02012580

తేది: 20-05-2024
ప్రదేశం: హైదరాబాద్

MIC Electronics Limited
CIN: L31909TG1988PLC008652
Regd. Off: Plot No. 192/B, Phase-II, IDA, Cherlapally, Rangareddi, Hyderabad, Telangana-500051.
Ph: +91 40 27122222, +91 40 27133333., Website: www.mic.co.in, Email id: cs@mic.co.in.

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో షేర్ డేటా ఒక్కింటికి మినహా)

క్ర. సం	వివరాలు	స్టాండ్అలోన్				
		31-03-2024 (3M) ఆడిట్‌చేసినవి	31-12-2023 (3M) ఆడిట్‌చేయనివి	31-03-2023 (3M) ఆడిట్‌చేసినవి	31-03-2024 (12M) ఆడిట్‌చేసినవి	31-03-2023 (12M) ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	2382.55	1830.63	373.15	5656.61	779.75
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు గల ఐటెంలకు ముందు)	548.47	271.05	242.95	1111.38	14.56
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (అసాధారణ ఐటెంల తరువాత)	548.47	271.05	242.95	1773.34	14.56
4	పన్నుకు తరువాత కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (అసాధారణ ఐటెంల తరువాత)	4959.01	271.05	242.95	6183.88	14.56
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	4959.01	271.05	243.35	6184.23	14.96
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.2/- వాటా ఒక్కింటికి)	4428.93	4428.93	4428.93	4428.93	4428.93
7	ఇతర ఈక్విటీ (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	7767.27	1,583.04
8	వాటా ఒక్కింటికి రాబడి రూ.2/- (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)					
	1. బేసిక్	2.24	0.12	0.11	2.79	0.01
	2. డైల్యూటెడ్	2.24	0.12	0.11	2.79	0.01

గమనికలు:
పై ఫలితాలు 21 మే, 2024న నిర్వహించిన సమావేశంలో ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 21 మే, 2024న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. 31 మార్చ్, 2024తో ముగిసిన సంవత్సరానికి ఫలితాలు మా చట్టబద్ధమైన ఆడిటర్లచే ఆడిట్ చేయబడినవి. 31 మార్చ్, 2024తో ముగిసిన సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు & నివేదికలపై మార్పులులేని అభిప్రాయం వ్యక్తంచేశారు.

రిపోర్టింగ్ తేదీ నాటికి ఆర్థిక నివేదిక ప్రయోజనాల కోసం ఆస్తులు మరియు బాధ్యతల యొక్క పన్ను బేస్ మరియు వాటి మోస్తున్న మొత్తాల మధ్య సమయ వ్యత్యాసాల నుండి ఉత్పన్నమయ్యే వాయిదా వేసిన పన్ను ఆస్తులు మరియు బాధ్యతల గురించి నిర్వహణ సమగ్ర సమీక్షను నిర్వహించింది. ఏప్రిల్ 1, 2023 నుండి మార్చి 31, 2024 వరకు రిపోర్టింగ్ వ్యవధిలో కంపెనీ పన్ను విధించదగిన లాభాలను సాధించింది మరియు రాబోయే కాలంలో పన్ను విధించదగిన లాభాలను ఆర్జించడం కొనసాగించాలని అంచనా వేయబడింది.

కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ (సిఐఆర్‌పి) పూర్తయిన తర్వాత కంపెనీ విజయవంతమైన పునరుద్ధరణ ఫలితంగా ఈ సానుకూల దృక్పథం ఏర్పడింది. ఈ అనుకూలమైన ఆర్థిక పనితీరు మరియు దృక్పథం కారణంగా, గణనీయమైన ఉపయోగించని క్యారీఫార్వార్డ్ పన్ను నష్టాలతో పాటు, కంపెనీ తన పుస్తకాలలో వాయిదా వేసిన పన్ను ఆస్తులను గుర్తించి నమోదు చేసింది. ఇది 31 మార్చ్, 2024 నాటికి ఇతర ఈక్విటీలో పేర్కొన్న మొత్తంలో పెరుగుదలకు దోహదపడింది.

బోర్డు వారి ఉత్తర్వుల మేరకు
For MIC Electronics Limited
సం/-
కౌశిక్ యలమంచిలి
మేనేజింగ్ డైరెక్టర్ - DIN: 07334243

ప్రదేశం: హైదరాబాద్
తేది: 21-05-2024

Piramal Capital & Housing Finance
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN : L65910MH1984PLC032639
రిజిస్టర్డ్ ఆఫీసు చిరునామా: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరామల్ అమిటి బిల్డింగ్, పిరామల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070.
బ్రాంచ్ చిరునామా: ధీరజ్ బాగ్, బిల్డింగ్ "ఎ", గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, యాక్సిస్ బ్యాంక్ పక్కన, మోనాలిసా బిల్డింగ్ ఎదురుగా, ఆగ్రా రోడ్డు, హరినివాస్ సర్కిల్, నౌపాడ, థానే (వెస్ట్)-400602.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని చదువదగిన సెక్షన్ 3(1) ప్రకారం జారీచేసిన నోటీసు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా క్రింది సంతకందారులు పిరామల్ క్యాపిటల్ &హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (PCHFL) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్,2002 (సదరు చట్టం) ద్వారా సంక్రమించిన అధికారాల ద్వారా డిమాండ్ నోటీసును జారీ చేశారు. సదరు చట్టంలోని సెక్షన్13(12)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా అధీకృత అధికారి బకాయిలను చెల్లించాలని కోరుతూ సెక్షన్13(2) కింద ఋణగ్రహీతలకు "సదరు ఋణగ్రహీతలకు" సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయిల మొత్తాన్ని తిరిగిచెల్లించాలనికోరుతూ డిమాండ్ నోటీసులు జారీ చేశారు. పై విషయానికి సంబంధించి ఋణగ్రహీతలు బకాయిఉన్న మొత్తాన్ని నోటీసు ప్రకటించిన 60రోజుల్లో తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ పిసిహెచ్ఎఫ్ఎల్ మరోసారి డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. బకాయి ఉన్న మొత్తాన్ని వడ్డీతో సహా డిమాండ్ నోటీసులో పేర్కొన్న ప్రకారం దిగువ పేర్కొన్న తేదీల నుంచి చెల్లించాల్సి ఉంటుంది. సదరు ఋణగ్రహీతలచే నిర్వహించిన ఇతర పత్రాలు/ రైటింగ్స్‌తో చదవగల ఋణ ఒప్పందం క్రింద చెల్లించాల్సిన వాటికి సంబంధించి ఋణాల చెల్లింపునకు సంబంధించి సెక్యూరిటీగా దిగువ పేర్కొన్న ఆస్తులను పిసిహెచ్ఎఫ్ఎల్ వద్ద సదరు ఋణగ్రహీతలు తనఖా పెట్టడం జరిగింది.

ఋణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు	డిమాండ్ నోటీసు తేదీ మరియు ఎన్‌పిఏ తేదీతో మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి)
(ఎల్‌సి నెం.00700008312 (హైదరాబాద్ బ్రాంచ్) శేఖర్ కర్నెకోట్ల (ఋణగ్రహీత) నిర్మల కర్నెకోట్ల (సహ-ఋణగ్రహీత 1)	22-04-2024 /రూ.154887/- (రూపాయలు ఒకలక్ష యాభైనాలుగువేల ఎనిమిదివందల ఎనభైఏడు మాత్రమే) ఎన్‌పిఏ (09-04-2024)	ప్లాట్ నెం.234/ సౌత్ పార్ట్, సర్వే నెం.55 & 56, రాఘవేంద్ర నగర్, జిల్లెలగూడ, సరూర్‌నగర్ హైదరాబాద్ హైదరాబాద్, తెలంగాణ-500035
(ఎల్‌సి నెం.00700009516 హైదరాబాద్ బ్రాంచ్) అల్లాడి డ్రిల్లింగ్ ఎక్విప్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత) అల్లాడి అర్చన (సహ-ఋణగ్రహీత 1) గోవిందరాజు వెంకట నారాయణరావు (సహ-ఋణగ్రహీత 2) అల్లాడి శ్రీనివాసులు (హామీదారు 1)	22-04-2024 /రూ.28164062/- (రూపాయలు రెండుకోట్ల ఎనభైఒక లక్షల అరవైనాలుగువేలం అరవైరెండు మాత్రమే) ఎన్‌పిఏ (09-04-2024)	ప్లాట్ నెం.84, సర్వే నెం.216 నుండి 222, ఫేజ్-2, చర్లపల్లి 4, కాప్రా మున్సిపాలిటీ, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, నల్గొండ, తెలంగాణ-508001
(ఎల్‌సి నెం.08500005109 హైదరాబాద్ మెట్రో బ్రాంచ్) గిరిబాబు రమావత్ (ఋణగ్రహీత) విజయ రమావత్ (సహ-ఋణగ్రహీత 1)	22-04-2024 /రూ.784722/- (రూపాయలు ఏడులక్షల ఎనభైనాలుగువేల ఏడువందల ఇరవైరెండు మాత్రమే) ఎన్‌పిఏ (09-04-2024)	ఇ.నెం.4-11-121/1, ప్లాట్ నెం.11, సర్వే నెం.676 & 677, చైతన్య పూరి కాలనీ, జి.వి.గూడెం రోడ్, నల్గొండ టౌన్ & జిల్లా, నల్గొండ, తెలంగాణ-508254
(ఎల్‌సి నెం.12600002172 హైదరాబాద్ సేల్స్ వర్టికల్ బ్రాంచ్) నసీరుద్దీన్ ఖాన్ మహమ్మద్ (ఋణగ్రహీత) అలియా రఫత్ (సహ-ఋణగ్రహీత 1)	22-04-2024 / రూ.1260604/- (రూపాయలు పన్నెండు లక్షల అరవైవేల అరువందల నాలుగు మాత్రమే) ఎన్‌పిఏ (09-04-2024)	జి-1, గ్రౌండ్ ఫ్లోర్, ఫుడ్ హిల్స్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.డి-52, డి-53 & డి-54, పి& టి కాలనీ బండ్లగూడ జాగీర్ గ్రామం & జిపి రాజేంద్రనగర్, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500030
(ఎల్‌సి నెం.ఎం0064347 (హైదరాబాద్ బ్రాంచ్) అయ్యలసోమయాజుల లలిత మంజేశ్వరి (ఋణగ్రహీత) అయ్యల సోమయాజుల పిఎస్ లక్ష్మి ప్రసన్న (సహ-ఋణగ్రహీత 1)	23-04-2024 / రూ.3243913/- (రూపాయలు ముప్పైరెండు లక్షల నలభైమూడువేల తొమ్మిదివందల పదమూడు మాత్రమే) ఎన్‌పిఏ (04-04-2024)	ప్లాట్ నెం.29, సర్వే నెం.309, ఈ నాదర్‌గుల్ గ్రామం, బాలాపూర్ రెవెన్యూ మండలం, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మునిసిపాలిటీ-501510

పైన పేర్కొన్నట్లు PCHFLకు సదరు ఋణగ్రహీతలు బకాయిలను చెల్లించుటలో విఫలం చెందితే, ఖర్చులు మరియు తదనంతరం ఏర్పడు పరిణామాలను పూర్తి రిస్క్‌పైన చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ ప్రకారం పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులపై PCHFL అవసరమైన చర్యలు తీసుకోబడును. PCHFL వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా రూపంలో బదిలీచేయుట నుండి చట్టం క్రింద సదరు ఋణగ్రహీతలు నిషేధించబడినారు. సదరు చట్టంలోని నియమాలు లేదా అందులోని రూల్స్‌లోని ఏదేని ఉల్లంఘన లేదా ఉల్లంఘించే ఎవరైనా వ్యక్తి, చట్టం క్రింద పేర్కొన్నట్లుగా జైలు శిక్ష మరియు/ లేదా జరిమానాకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

తేది: 22-05-2024
ప్రదేశం : హైదరాబాద్-ఆంధ్రప్రదేశ్

సం/- (అధీకృత అధికారి)
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

BHAGYANAGAR INDIA LIMITED
SURANA GROUP
(CIN: L27201TG1985PLC012449)
Regd. Office: Plot No.P-9/13/1 & P-9/14, IDA, Nacharam, Hyderabad-500076.
Tel: 040-27175861, 27151278, Website: www.bhagyanagarindia.com

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరం కొరకు ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్					కన్సాలిడేటెడ్				
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
		31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	108.36	21,475.04	55,330.73	72,626.11	138,701.06	40,967.94	33,498.47	66,317.07	143,072.44	184,659.07
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	26.81	175.31	364.28	4,657.66	806.88	482.10	352.97	829.46	5,587.40	1,447.96
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	26.81	175.31	364.28	4,657.66	806.88	482.10	352.97	829.46	5,587.40	1,447.96
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)(మినహాయింపుగల ఐటంల తరువాత)	4.45	75.35	323.24	3,934.03	609.96	244.33	276.26	579.80	4,572.37	1,013.04
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	4.45	75.35	323.24	3,934.03	609.96	244.33	276.26	579.80	4,572.37	1,013.04
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.2/- చొప్పున)	639.90	639.90	639.90	639.90	639.90	639.90	639.90	639.90	639.90	639.90
7.	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	16,769.94	12,835.91	-	-	-	18,696.79	14,124.41
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)										
	బేసిక్:	0.01	0.24	1.01	12.30	1.91	0.76	0.86	1.81	14.29	3.17
	డైల్యూటెడ్:	0.01	0.24	1.01	12.30	1.91	0.76	0.86	1.81	14.29	3.17

గమనికలు:
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజీలతో కంపెనీచే దాఖలు చేయబడిన ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలయొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆడిటర్ల రిపోర్టుతోసహా పై పేర్కొన్న ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్సేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com & www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.bhagyanagarindia.com నందు అందుబాటులో ఉంటాయి.
2. పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 21 మే, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For BHAGYANAGAR INDIA LIMITED
సం/-
దేవేంద్ర సూరన
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 21-05-2024
ప్రదేశం: సికింద్రాబాద్

SRI KPR INDUSTRIES LIMITED
CIN: L20200TG1988PLC009157
5th Floor, V.K Towers (Formerly KPR House), Sardar Patel Road, Secunderabad – 500 003,
Phone: +91 40 27847121, E-mail: bwpl9@yahoo.com

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్					కన్సాలిడేటెడ్				
	ముగిసిన త్రైమాసికానికి			ముగిసిన సంవత్సరానికి		ముగిసిన త్రైమాసికానికి			ముగిసిన సంవత్సరానికి	
	31.3.2024 (ఆడిట్‌చేసినవి)	31-12-2023 (ఆడిట్‌చేయనివి)	31.3.2023 (ఆడిట్‌చేసినవి)	31.3.2024 (ఆడిట్‌చేసినవి)	31.3.2023 (ఆడిట్‌చేసినవి)	31.3.2024 (ఆడిట్‌చేసినవి)	31-12-2023 (ఆడిట్‌చేయనివి)	31.3.2023 (ఆడిట్‌చేసినవి)	31.3.2024 (ఆడిట్‌చేసినవి)	31.3.2023 (ఆడిట్‌చేసినవి)
1. ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం	148.85	213.19	177.71	596.94	497.52	589.86	537.27	357.94	2099.92	1615.76
2. కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	63.47	148.59	42.59	258.17	110.03	359.21	253.91	-12.27	1019.28	391.17
3. పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	63.47	148.59	42.59	258.17	110.03	359.21	253.91	-12.27	1019.28	391.17
4. పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)	-0.43	142.95	53.98	172.03	89.18	249.66	222.28	6.53	787.91	329.21
(మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	-0.43	142.95	53.98	172.03	89.18	249.66	222.28	6.53	787.91	329.21
5. కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57
6. ఈక్విటీ వాటా మూలధనం	5888.81			5888.81	5716.80	9732.48			9732.48	8944.57
7. గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రిజర్వులు										
8. వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- వాటా ఒక్కింటికి) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషనల్ కొరకు)										
1. బేసిక్	0.00	0.71	0.27	0.85	0.44	1.24	1.10	0.03	3.91	1.63
2. డైల్యూటెడ్	0.00	0.71	0.27	0.85	0.44	1.24	1.10	0.03	3.91	1.63

1. పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 20 మే, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి, పరిగణించబడినవి మరియు రికార్డుపై చేర్చబడినవి.
2. వర్తించునట్లుగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 & ఇతర గుర్తించిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ మరియు విధానాల క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)తో అనుసరించి పై ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3. ఐఎన్‌డి-ఏఎస్ 108 క్రింద వర్తించునట్లుగా సెగ్మెంట్ వారిగా రిపోర్టింగ్ వేరుగా ఇవ్వబడినది.
4. సెబీస్ సర్క్యులర్ నెం.సిఐఆర్/సిఎఫ్‌డి/సిఎండి/15/2015 తేది.30 సెప్టెంబర్, 2015లో పేర్కొన్న ఆడిట్‌చేయని త్రైమాసికం ఫలితాల ఫార్మాట్ అనునది ఐఎన్‌డి ఏఎస్‌తో అనుసరించి అవసరమైన కంపెనీలకు వర్తించు కంపెనీల చట్టం, 2013 యొక్క షెడ్యూల్ 3 (డివిజన్ 3)లో సెబీస్ సర్క్యులర్ తేది.5 జులై, 2016కు అవసరమైనట్లుగా మార్పులు చేయబడినవి.
5. అవసరమైనచోట పరిగణించుటకు గత సంవత్సరం/ కాలవ్యవధిలోని సంబంధిత అంకెలు రీగ్రూప్ చేయబడినవి.

for Sri KPR Industries Limited
సం/-
ఎస్. కిషన్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00038966

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 20-05-2024

రాష్ట్రంలో వామపక్ష పునరుజ్జీవనం




లెఫ్ట్-కాంగ్రెస్ స్నేహం పని చేస్తున్నది

- బెంగాల్‌లో వాస్తవికతను హస్తం హైకమాండ్ అంచనా వేయాలి:సీపీఐ(ఎం) నాయకులు ఎం.డీ సలీం

న్యూఢిల్లీ : సీపీఐ(ఎం) పశ్చిమ బెంగాల్ సెక్రెటరీ ఎం.డి సలీం రాష్ట్రంలో వామపక్ష పునరుజ్జీవనంపై నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌తో స్నేహం బాగా పని చేస్తున్నదనీ, అట్టడుగు స్థాయిలో బంధం ఏర్పడిందని చెప్పారు. బెంగాల్‌లో మారుతున్న వాస్తవికతను కాంగ్రెస్ హైకమాండ్ అంచనా వేయాలని వివరించారు. గెలుపు ఇప్పటికే ఖరారైందనీ, మాల్దా, ముర్షిదాబాద్ ఫలితాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయన్నారు. వామపక్ష-కాంగ్రెస్ కలయిక దక్షిణ బెంగాల్‌ను స్వీప్ చేస్తుందని చెప్పారు." బీజేపీకి జనంతో ఎలాంటి సంబంధం లేదు. తృణమూల్ భారీ వ్యతిరేకతను ఎదుర్కొంటున్నది. అందుకే మమతా బెనర్జీ ఎదురీదుతున్నారు. ఒక రోజు ఇండియా బ్లాక్‌తో, మరుసటి రోజు బీజేపీతో.. ప్రతిరోజూ తన వైఖరిని మార్చుకుంటున్నారు. లెఫ్ట్-కాంగ్రెస్ పార్టీలకు ఓట్ల శాతం కచ్చితంగా పెరుగుతుంది. దీనితో బెంగాల్ ప్రజలే లబ్ధి పొందుతారని నేను భావిస్తున్నాను. బీజేపీ, టీఎంసీ.. రెండూ భారీ నష్టాన్ని చవిచూస్తాయి. బెంగాల్‌లో ఇండియా కూటమి లాభపడబోతున్నది. సందేశ్‌ఖలీ అనేది స్వతంత్ర సంఘటన కాదు. బీర్భూమ్, బంకురాతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ఇటువంటి ఉదాహరణలను కనుగొనవచ్చు. టీఎంసీ సంస్థలను, విలువలను నాశనం చేసింది. ప్రజాస్వామ్య హక్కులు కాలరాయబడ్డాయి. మరికొన్ని సందర్భాల్లో మహిళలపై దాడులు, వేధింపులు లైంగికదాడులు జరిగాయి. మా పార్టీ మాజీ ఎమ్మెల్యే నిరపాడ సర్దార్ అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తినప్పుడు, ఇప్పుడు బీజేపీలో ఉన్న అప్పటి డిప్యూటీ స్పీకర్ సోనాలి గుహ మైక్ స్విచ్ ఆఫ్ చేశారు. టీఎంసీ పనితీరు ఇలాగే ఉన్నది. ఈ ఘటనతో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలను ముడిపెట్టి మతపరమైన రంగును అద్దేందుకు బీజేపీ ప్రయత్నించింది. తమ ఓటు బ్యాంకును దృష్టిలో పెట్టుకుని, ప్రజల నిరసనను నిలదీయటం ద్వారా రాజకీయ మైలేజీని పొందేందుకు ప్రయత్నించారు" అని అన్నారు.

మమతా బెనర్జీ తనను తాను నవ్వుల పాల్జేసుకుంటున్నదని చెప్పారు. "ఇండియా బ్లాక్‌ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నప్పుడు, హౌరా నుంచి ఢిల్లీకి అందరూ రైలు ఎక్కవచ్చని నేను విలేకరుల సమావేశంలో చెప్పాను. అయితే, సీబీఐ-ఈడీ నుంచి తన మేనల్లుడును కాపాడేందుకు మమత రైలు' నుంచి కిందకు దిగింది. ఆ సమయంలో మోడీ 'అబ్ కీ బార్ 400 పార్' నినాదంతో బయటకు వచ్చారు. మమత ఇండియా కూటమిని ప్రమాదంలో పడేస్తే మంచిదని భావించారు. నితీష్ కుమార్‌లాగానే.. మమత కూడా గాలి ఎటువైపు వీస్తే అటు వెళ్తున్నారు. ఆమె అవకాశవాది" అని ఆయన చెప్పారు. "ఆమె ఇప్పుడు కాంగ్రెస్‌లో విభేదాలు సృష్టించాలని అనుకుంటున్నారు. అందులోంచి పుట్టిందే టీఎంసీ. బెంగాల్‌లో అధికార పార్టీపై వ్యతిరేకత బీజేపీకి ఉపకరిస్తుంది. సహజంగానే, ఏఐసీసీ నాయకులు, ముఖ్యంగా ఖర్గే బెంగాల్ రాజకీయాల్లో కొత్తగా మారుతున్న వాస్తవికత, కథనాలు, ఉద్భవిస్తున్న దృశ్యాలను అంచనా వేయాలి. బెంగాల్ తాజా రాజకీయ పరిణామాలపై కాంగ్రెస్ హైకమాండ్ వెళ్ళవలసిన అవసరం ఉన్నది" అని సలీం అన్నారు.



జల్ జీవన్ కలే

- అధికారిక పత్రాల్లో చూపిన దానికి విరుద్ధంగా పరిస్థితులు
- డిమాండ్.. సరఫరాకు సరిపోని లెక్క
- యూపీలోని ఓ గ్రామంలో కష్టాలు

లక్నో : కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాలు అధికారంలో ఉంటే డబుల్ ఇంజిన్ పాలన సజావుగా ఉంటుందనీ, అభివృద్ధి జరిగి ప్రజలు కష్టాలకు దూరమవుతారని బీజేపీ తరచూ చెప్పే మాట. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ.. యూపీలోని ఒక గ్రామంలో మాత్రం ప్రజలు తాగు నీటికి కూడా సరిగ్గా నోచుకోలేకపోతున్నారు. సర్దార్ నగర్‌లోని 10,000 మంది గ్రామస్తులకు తాగునీరు అధికారిక పత్రాల్లో చూపిన దానికి చాలా దూరంగా ఉన్నది. తగిన సౌకర్యాలు లేకపోవటంతో అయోన్లా తహసీల్ పరిధిలోని గ్రామస్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తాగునీరు కోసం ఇక్కడ పైపుల ద్వారా అరకొర సౌకర్యాలు ఉండటంతో వారు ఎక్కడి నుంచో నీటిని తెచ్చుకొని తాగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. తాము దగ్గరలో ఉండే బోరు నుంచి వచ్చే నీటిని ఏండ్ల తరబడి తాగుతున్నామని స్థానికులు చెప్తున్నారు. "మాకు ఎటు వంటి అవకాశం లేదు. పైపుల ద్వారా నీటిని సరఫరా చేయటానికి సుమారు 20 సంవత్సరాల క్రితం వాటర్ ట్యాంక్ నిర్మించారు. కానీ అది ఎప్పుడూ పనిచేయలేదు. ఇప్పుడు, మరొక ట్యాంక్ నిర్మిస్తున్నారు. ఇది ఎప్పుడు పని చేస్తుందో లేదో మాకు తెలియదు" అని హుస్సేన్ అనే స్థానికుడు చెప్పాడు.

ఈ ఏడాది మార్చి నాటికి అన్ని గ్రామీణ కుటుంబాలకు తగిన నాణ్యతతో కూడిన సురక్షితమైన తాగు నీటి కోసం కుళాయి నీటిని అందించటానికి 2019 ఆగస్టులో మోడీ సర్కారు జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పథకాన్ని ప్రారంభించింది. అయితే, ఈ పథకం కింద ఇక్కడి గ్రామస్తులు ఇంకా ప్రయోజనాలను పొందలేకపోవటం గమనార్హం. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే.. ఈ గ్రామం అధికారికంగా జేజేఎం కింద లక్ష్యాలను సాధించినట్టు పత్రాల్లో చూపటం గమనార్హం. యూపీలోని గ్రామాలు ఇప్పటికీ చేతిపంపులపైనే ఆధారపడి ఉన్నాయి. సర్పంచ్ నస్రీన్ ఫాత్మీ భర్త సర్తాజ్ హుస్సేన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 53 చేతిపంపులే ఇక్కడి తాగునీటికి ప్రధాన వనరుగా ఉన్నాయి. గృహాలకు వ్యక్తిగత గొట్టపు బావులు ఉన్నాయి. గతేడాది కాలంగా కొత్త వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్నామనీ, అది పని చేస్తే ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా నాణ్యమైన నీరు అందుతుందని ఆయన అన్నారు.

కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖలోని తాగునీరు, పారిశుద్ధ్య విభాగం రాష్ట్రాల సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నది. 2019లో పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు 16.8 శాతం అంటే 3.23 కోట్ల గ్రామీణ కుటుంబాలు కుళాయి నీటి కనెక్షన్‌లను కలిగి ఉన్నాయి. ఈ ఏడాది మే 18 నాటికి మిషన్ కింద 76.55 శాతం (14.78 కోట్ల కుటుంబాలకు) పైపు నీటి కనెక్షన్ అందించబడింది. యూపీలో, 82.94 శాతం కుటుంబాలు పథకం కింద కవర్ చేయబడ్డాయి. అందులో సర్దార్ నగర్ కుటుంబాలు కూడా ఉన్నాయి.

జేజేఎం యూపీ సీనియర్ సలహాదారు రాధాకృష్ణ త్రిపాఠి జిల్లాల్లోని అధికారులతో ధృవీకరించిన తర్వాత లిఖితపూర్వక సమాధానం పంపారు. సర్దార్ నగర్ గ్రామంలో జేజేఎం అమలు చేశామన్నారు. "సర్దార్ నగర్ (బ్లాక్-అలంపూర్ జఫరాబాద్) డీజిల్ జనరేటర్ సెట్ల ద్వారా తాగునీటి సరఫరా జరుగుతున్నది. తాగునీటి పథకం కింద, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణంలో ఉన్నది. ట్యూబ్‌వెల్, పంప్ హౌస్ పనులు పూర్తయ్యాయి" అని రాతపూర్వక సమాధానమిచ్చారు. అధికారిక లెక్కలు మాత్రం వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉన్నాయనీ, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ కనబర్చి సమస్యను పరిష్కరించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

విశ్వగురుకు ఇస్లాం ఫోబియా

మారిన ప్రచార సరళి

- ప్రారంభంలో వికాస్, విశ్వగురు, వికసిత్ భారత్ ప్రస్తావనలు
- ఇప్పుడేమో మత సమీకరణకు ప్రయత్నాలు
- హిందూ ఓట్లను కొల్లగొట్టేందుకు ఎత్తుగడలు
- కాంగ్రెస్ మ్యానిఫెస్టో విడుదల తర్వాత రూటు మార్చిన మోడీ



న్యూఢిల్లీ : మార్చి 16న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి 20 రోజుల పాటు ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రచారంలో ఎక్కువగా వికాస్, విశ్వగురు, వికసిత్ భారత్ వంటి పదాలను ఉపయోగించారు. కాంగ్రెస్ కుటుంబ పాలనపై విమర్శలు చేశారు. అయితే గత నెల ఐదున కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేసినప్పటి నుంచి ఆయన ప్రచార సరళి మారిపోయింది. హిందూ-ముస్లింలకు సంబంధించిన అంశాలు, సంపద పున:పంపిణీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల ప్రయోజనాలకు విఘాతం కలిగేలా మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలు వంటి విషయాలపైనే మోడీ దృష్టి కేంద్రీకరించారు. తద్వారా హిందూ ఓట్లను గంపగుత్తగా కొల్లగొట్టేందుకు ప్రయత్నించారు. మార్చి 17 నుంచి ఈ నెల 15 వరకూ మోడీ చేసిన 111 ఎన్నికల ప్రసంగాలను 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక విశ్లేషించింది. ప్రభుత్వ ప్రాజెక్టులు, పథకాల ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామని ఆయన 45 చోట్ల చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని కేవలం ఐదు సందర్భాల్లో మాత్రమే ప్రస్తావించారు.

మార్చి 10-ఏప్రిల్ 5 మధ్య...

మార్చి10-ఏప్రిల్ 5 తేదీల మధ్య మోడీ పది ప్రసంగాలు చేశారు. కాంగ్రెస్, అవినీతి, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి వంటి అంశాలను అన్ని చోట్లా లేవనెత్తారు. పేదలు, మహిళలను గురించి తొమ్మిది సభల్లో మాట్లాడారు. ఎనిమిది చోట్ల విశ్వగురు, ఏడు చోట్ల మోడీ కీ గ్యారంటీలు, ఆరు చోట్ల రామమందిరంపై ప్రసంగించారు. ఇతర ప్రతిపక్షాలపై ఏడు చోట్ల విమర్శలు చేశారు.

ఏప్రిల్ 6-20 మధ్య...

ఏప్రిల్ 6-20 తేదీల మధ్య ప్రధాని మోడీ 34 సభల్లో మాట్లాడారు. కాంగ్రెస్‌పై యథావిధిగా 32 చోట్ల విమర్శలు చేశారు. దేశాన్ని అభివృద్ధి చేశామంటూ 32 సభల్లో చెప్పారు. ప్రభుత్వ పథకాలను 31 సభల్లో ఏకరువు పెట్టారు. మోడీ కీ గ్యారంటీలను 28 చోట్ల ఇచ్చారు. ప్రతిపక్షాల అవినీతిని 27 చోట్ల ప్రస్తావించారు. రామమందిర నిర్మాణ అంశాన్ని 26 సభల్లో లేవనెత్తారు. ఇతర ప్రతిపక్షాలను 27 చోట్ల విమర్శించారు.

కాంగ్రెస్‌ను బద్నాం చేసే ప్రయత్నం

ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయం ఏమంటే రెండో దశ నుంచి ఐదో దశ పోలింగ్ జరిగే వరకూ మోడీ తన ప్రసంగాల్లో హిందూ-ముస్లిం వ్యాఖ్యలు చేశారు. ముస్లిం ఓటు బ్యాంకుకు ప్రయోజనం చేకూర్చేలా సంపద పున:పంపిణీ ప్రతిపాదనను కాంగ్రెస్ ముందుకు తెచ్చిందని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను హరించాలని చూస్తోందని ఆరోపణలు చేశారు. ఏప్రిల్ 21-మే 15 మధ్య చేసిన 67 ప్రసంగాల్లో 60 సందర్భాల్లో మోడీ మతపరమైన వ్యాఖ్యలు చేసి, హిందూ ఓట్ల సమీకరణకు ప్రయత్నించారు.

తొలుత పథకాలు, అభివృద్ధి పైనే ప్రచారం

మార్చి 17-ఏప్రిల్ 5 తేదీల మధ్య చేసిన 10 ప్రసంగాల్లో మోడీ ప్రధానంగా కేంద్ర పథకాలు, ప్రతిపక్షాల అవినీతిపై దృష్టి సారించారు. మార్చి 16న ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుంచి ఏప్రిల్ 5న కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోను విడుదల చేసే వరకూ ప్రధాని ప్రసంగాల్లో సంక్షేమ పథకాలు, బీజేపీ అభివృద్ధి ప్రధానాంశాలు అయ్యాయి. పది ప్రసంగాల్లోనూ ఈ అంశాలనే ఆయన ప్రస్తావించారు. ప్రపంచంలో భారత్ విశ్వగురుగా ఆవిర్భవించిందని ఎనిమిది సభల్లో చెప్పారు. ఈ కాలంలోనే ఆయన కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలపై విమర్శలు సంధించారు. ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలు అవినీతి, బంధుప్రీతిలో కూరుకుపోయాయని, దుష్పరిపాలనను అందిస్తున్నాయని ఆరోపించారు. అన్ని సభల్లోనూ ప్రతిపక్షాలపై విమర్శలు, ఆరోపణలు చేశారు. అంతేకాదు... '400 ప్లస్' నినాదాన్ని మొదలు పెట్టారు. రామమందిర నిర్మాణం బీజేపీ సాధించిన విజయంగా చెప్పుకొచ్చారు.

ఏప్రిల్ 21 మే 15 మధ్య...

ఏప్రిల్ 21-మే 15 తేదీల మధ్య మోడీ అత్యధికంగా 67 సభల్లో ప్రసంగించారు. 63 సభల్లో కాంగ్రెస్‌పై నిందారోపణలు చేశారు. హిందూ-ముస్లిం అంశాన్ని 60 సభల్లో లేవనెత్తి మత సమీకరణకు ప్రయత్నించారు. పథకాలు, అభివృద్ధిని 60 చోట్ల ఏకరువు పెట్టారు. ఇతర ప్రతిపక్షాలపై 57 చోట్ల ఆరోపణలు చేశారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం గురించి 54 చోట్ల ప్రసంగించారు. ప్రతిపక్షాల అవినీతిని 50 సభల్లో లేవనెత్తారు. పేదలను గురించి 49 చోట్ల మాట్లాడారు.

ఈ విషయాలు కూడా...

గత దశాబ్ద కాలంలో దేశంలోని 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేసేందుకు తన ప్రభుత్వం ప్రయత్నించిందని మోడీ తన ఎన్నికల ప్రచార సభల్లో తెలిపారు. నీటి ఆయోగ్ అంచనాల ప్రకారం మోడీ తన ప్రసంగాల్లో 69 చోట్ల రైతులు, 56 చోట్ల యువత, 81 చోట్ల మహిళల ప్రస్తావన తెచ్చారు. మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు సబ్సిడీ సిలిండర్లు, లోక్‌సభలో 33 శాతం రిజర్వేషన్లు, డ్రోన్ దీదీ కార్యక్రమం వంటి వాటిని గురించి వివరించారు.

మధ్యలో ప్రతిపక్షాలపై విమర్శలు, ఆరోపణలు

ఏప్రిల్ 6-20 తేదీల మధ్య చేసిన ప్రసంగాల్లో మోడీ తొలిసారిగా కాంగ్రెస్‌ది 'ముస్లింలీగ్ మ్యానిఫెస్టో' అని ఆరోపించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఏప్రిల్ 5న విడుదల కాగా ఆ మరునాడే రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ముస్లింలీగ్ ముద్ర కన్పిస్తోందని విమర్శించారు. ఆ పక్షం రోజుల్లో మోడీ 34 ప్రసంగాలు చేయగా ఏడు చోట్ల ఇదే అంశాన్ని లేవనెత్తారు. ప్రతిపక్షాలు హిందూ వ్యతిరేక పార్టీలు అంటూ 17 సభల్లో మండిపడ్డారు. అయోధ్యలో జరిగిన బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ప్రతిపక్షాలు గైర్హాజరు అయ్యాయని గుర్తుచేశారు. మొత్తంగా ఈ కాలంలో 26 చోట్ల రాముడు, రామమందిరం ప్రస్తావన తెచ్చారు. ప్రతిపక్షాలు...ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల్లో అవినీతి, ఆశ్రితపక్షపాతం పెచ్చరిల్లాయని 27 ప్రసంగాల్లో చెప్పారు. ఈ సమయంలో కూడా అభివృద్ధి, సంక్షేమ పథకాలు, విశ్వగురు అంశాలకు మోడీ బాగానే ప్రాధాన్యత ఇచ్చారు. పనిలో పనిగా '400 ప్లస్' అనే పదాన్ని కూడా విరివిగా వాడారు.

ఇప్పుడు మతపరమైన వ్యాఖ్యలు

ఏప్రిల్ 21-మే 15 తేదీల మధ్య మోడీ తన ప్రసంగాల్లో మతపరమైన వ్యాఖ్యలు అధికంగా చేశారు. సంపద పున:పంపిణీ, మత రిజర్వేషన్లు వంటి అంశాలను పదేపదే లేవనెత్తారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి, రామమందిరం వంటి ప్రస్తావనలూ తెచ్చారు. అయితే ఈ కాలంలో చేసిన 67 ప్రసంగాల్లో '400 ప్లస్' అనే పదం కేవలం 16 సందర్భాల్లో మాత్రమే వినిపించింది. ఏప్రిల్ 21న రాజస్థాన్‌లోని బన్స్వారాలో మోడీ చేసిన ప్రసంగం మత విద్వేషాలను రెచ్చగొట్టేలా సాగింది. ముస్లింలను 'చొరబాటుదారులు, అధిక సంతతి కలిగిన వారు' అంటూ తూలనాడారు. మోడీ తన 111 ప్రసంగాల్లో చొరబాటుదారులు అనే పదాన్ని 12 చోట్ల ఉపయోగించారు. అనేక సభల్లో హిందూ మహిళల 'స్త్రీ ధనం' (మంగళసూత్రం) అనే మాట వాడారు. కాంగ్రెస్ పార్టీ వాటిని గుంజుకొని, ముస్లింలకు అప్పగించాలని చూస్తోందని 23 సభల్లో ఆరోపించారు.

మామా కోడళ్ల సవాల్

- మూడు పార్టీల్లో బంధుగణం
- హిసార్ లోక్‌సభ స్థానంలో ఫ్యామిలీ గేమ్

చండీగఢ్ : హిసార్ లోక్‌సభ సీటు కోసం మామ, ఇద్దరు కోడళ్లు సవాల్ విసురుకుంటున్నారు. వారు ముగ్గురు వేర్వేరు పార్టీల్లో ఉన్నా ఒకే కుటుంబ వ్యక్తులు కావడంతో ఈ పోటీ అందరిలో ఆసక్తి రేపుతోంది. హర్యానాలోని హిసార్ లోక్‌సభ నియోజకవర్గంలో చౌతాలా కుటుంబం రాజకీయంగా ప్రభావవంతమైంది. ఆ కుటుంబంలోని ముగ్గురు ఎప్పటి నుంచో వేర్వేరు పార్టీల్లో ఉన్నారు. ఒకరు సునైనా ఐఎన్ఎల్‌డీ అభ్యర్థి, మరొకరు నైనా జేజేపీ అభ్యర్థి, వీరి మామ రంజిత్ సింగ్ బీజేపీ నుంచి బరిలో ఉన్నారు. వీరికి పోటీగా కాంగ్రెస్ ఇప్పటికే మూడు సార్లు ఎంపీగా ఉన్న జై ప్రకాశ్‌ను పోటీ చేస్తున్నారు. 57 ఏండ్ల నైనా హర్యానా మాజీ డిప్యూటీ సీఎం దుష్యంత్ చౌతాలా తల్లి కాగా, 47 ఏండ్ల సునైనా ఐఎన్ఎల్‌డీ మహిళా విభాగం జనరల్ సెక్రెటరీగా ఉన్నారు. మాజీ ఉప ప్రధాన మంత్రి దేవిలాల్ కుమారుడు 78 ఏండ్ల రంజిత్ ఇటీవల బీజేపీలో చేరిన స్వతంత్ర ఎమ్మెల్యే. ప్రస్తుతం బరిలో ఉన్నారు.

ఒకరికొకరు గట్టి పోటీ...

ఇది కుటుంబ యుద్ధం కాదంటూ ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, నీటి సంక్షోభం వంటి ప్రధాన సమస్యలు ఎత్తిచూపుతూ సునైనా ప్రచారం నిర్వహిస్తోంది. ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నైనాకు, మహిళల్లో రాజకీయ అవగాహన కల్పించడానికి రాష్ట్ర వ్యాప్తంగా మహిళా ర్యాలీలు నిర్వహించిన ఘనత ఉంది. మహిళా ఓటర్లతో ఆమెకున్న అనుబంధం ఫలితాన్ని తనకు అనుకూలంగా మార్చుకోగలనని అభిప్రాయంతో ముందుకు సాగుతున్నారు. హర్యానాలోని 10 లోక్‌సభ స్థానాల్లోనూ బీజేపీ విజయం సాధిస్తుందని రంజిత్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రకాష్‌కు ప్రజలతో మంచి సంబంధాలున్నాయని అంటున్నారు. 1989లో జనతా దళ్ అభ్యర్థిగా హిసార్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందిన ఆయన కేంద్ర మంత్రిగా పనిచేశారు. 1996లో హర్యానా వికాస్ పార్టీ టికెట్‌పై ఈ ప్రాంతం నుంచి మళ్లీ గెలిచారు. తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. 2004లోనూ హిసార్ ఎంపీగా ఎన్నికయ్యారు. దీంతో ఈ స్థానం నుంచి ఎవరు గెలుస్తారనేది హాట్ టాపిక్‌గా మారింది.

అగ్నికి మెటా ఆజ్యం

- ముస్లింలపై దుష్ప్రచారం చేసే ప్రకటనలకు ఆమోదం
- విద్వేష ప్రసంగాలకూ ఓకే

మోడీని విమర్శించే యాడ్స్‌కు మాత్రం 'నో'



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల సమయంలో మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని బీజేపీ చేస్తున్న ప్రయత్నాలకు మెటా పూర్తి స్థాయిలో సహకరిస్తోంది. తద్వారా అగ్నికి ఆజ్యం పోస్తోంది. ముస్లిం మైనారిటీలు, ప్రతిపక్షాలపై దుష్ప్రచారాన్ని సాగించేందుకు కృత్రిమ మేథ (ఏఐ) సాయంతో రూపొందించిన రాజకీయ ప్రకటనలకు మెటా గ్రీన్‌సిగ్నల్ ఇస్తోంది. దేశంలో నివసిస్తున్న ముస్లింలను దూషిస్తూ తయారు చేసిన పలు ప్రకటనలు ఫేస్‌బుక్‌లో దర్శనమిచ్చాయి. 'ఈ చీడపురుగులను తగలబెట్టండి', 'హిందువుల రక్తం చిందుతోంది. ఈ చొరబాటుదారులను తగలబెట్టాలి' వంటి రెచ్చగొట్టే ప్రకటనలను సైతం ఫేస్‌బుక్ ఆమోదించడం గమనార్హం.

హిందూ మతోన్మాద భావజాలంతో ప్రతిపక్ష నేతలపై దుష్ప్రచారం చేయడం, ఇతర సందేశాలు పంపడం వంటివి కూడా ఫేస్‌బుక్‌లో కన్పించాయి.

దేశంలో హిందువులు అనే వారు లేకుండా చేయాలని ప్రతిపక్ష నేత ఒకరు చెప్పినట్లు తప్పుడు వార్త ప్రచారంలోకి వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో ఓ ప్రకటన వచ్చింది. ఆ నేతను ఉరితీయాలంటూ అందులో డిమాండ్ చేశారు. ఈ ప్రకటనలో సందేశం పక్కనే పాకిస్తాన్ జాతీయ పతాకాన్ని చూపించారు.

ఆ విధానాలు వారికి వర్తించవా?

మోడీకి వ్యతిరేకంగా వచ్చిన ప్రకటన సహా మొత్తం ఐదు రాజకీయ ప్రకటనలను మెటా తిరస్కరించింది. విద్వేష ప్రసంగాలకు సంబంధించి మెటా విధానాలను ఈ ప్రకటనలు ఉల్లంఘించాయని తెలిపింది. అయితే అదే సమయంలో మెటా విధానాలను బాహాటంగా ఉల్లంఘిస్తూ, ముస్లింలను లక్ష్యంగా చేసుకొని రూపొందించిన 14 ప్రకటనలకు ఆమోదం లభించడం గమనార్హం. బీజేపీ కర్నాటక రాష్ట్ర శాఖ షేర్ చేసిన యానిమేటెడ్ వీడియోను ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిన తర్వాతే సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' తొలగించిన సంగతి తెలిసిందే.

నివేదిక ఏం చెప్పింది?


ఇండియా సివిల్ వాచ్ ఇంటర్నేషనల్ (ఐసీడబ్ల్యూఐ), కార్పొరేట్ జవాబుదారీ సంస్థ ఎకో సంయుక్తంగా ఓ నివేదికను రూపొందించి మెటా యాడ్ లైబ్రరీకి అందజేశాయి. ఈ నెల 8-13 తేదీల మధ్య... అంటే లోక్‌సభ ఎన్నికల మూడవ, నాలుగవ దశల పోలింగ్ మధ్య వచ్చిన ప్రకటనలను ఈ సంస్థలు పరిశీలించాయి. ఈ ప్రకటనల్లో ఉన్న ప్రమాదకరమైన రాజకీయ అంశాలను గుర్తించి తొలగించాల్సిందిగా కంపెనీ యంత్రాంగాన్ని కోరాయి.

దేశంలో జరుగుతున్న విద్వేష ప్రసంగాలు, దుష్ప్రచారాలను ఆధారంగా చేసుకొని ఈ ప్రకటనలను రూపొందించారని నివేదిక ఎత్తిచూపింది. ఆంగ్లం, హిందీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ భాషల్లో ఉన్న 22 ప్రకటనలను పరిశోధకులు మెటాకు అందజేశారు. అయితే ఆశ్చర్యకరంగా వాటిలో 14 ప్రకటనలకు 24 గంటల వ్యవధిలోనే మెటా ఆమోదం తెలిపింది. మరో మూడింటిని చిన్న చిన్న ట్వీక్స్ ఆమోదించాయి. కాగా ఆ ప్రకటనలు ప్రచురితం కాకుండా పరిశోధకులు వెంటనే తొలగించారు. ఆమోదించిన ప్రకటనల్లో ఏఐ సాయంతో వక్రీకరించిన చిత్రాలే ఉన్నాయన్న విషయాన్ని గుర్తించడంలో మెటా విఫలమైందని వారు తేల్చారు.

ప్రచారకుడి మండిపాటు

నీచమైన విద్వేష ప్రసంగాలను, మసీదులు తగలబడుతున్న దృశ్యాలను వ్యాప్తి చేసేందుకు, హింసాత్మక కుట్ర సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ప్రకటనలు రూపొందించే సత్తా తమకు ఉన్నదని, ఆధిపత్య ధోరణి కలిగిన వారు, జాత్యాహంకారులు, నియంతలకు తెలుసునని ఎకో సంస్థ ప్రచారకుడు మయేన్ హమద్ తెలిపారు. ఇలాంటి వారి నుంచి మెటా సంస్థ డబ్బు తీసుకుంటుందని, అందుకు బదులుగా ఎలాంటి ప్రశ్నలు అడగదని చెప్పారు. తన వేదికలపై ఇస్లాంకు, ముస్లింలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుకోవడంలో మెటా గతంలో కూడా విఫలమైందన్న ఆరోపణలు ఉన్నాయి. కీలకమైన ఎన్నికల సమయంలో తన వేదికల్లో పెద్ద ఎత్తున విద్వేష ప్రసంగాలు, దుష్ప్రచారం జరుగుతున్నప్పటికీ వాటిని అడ్డుకునే విషయంలో మెటా వద్ద నిర్దిష్ట ప్రణాళిక అంటూ ఏమీ లేదని హమద్ తెలిపారు. ఏఐ సాయంతో రూపొందించిన కొన్ని చిత్రాలను సైతం గుర్తించడంలో మెటా విఫలమైనప్పుడు దానిని ఎవరైనా ఎలా విశ్వసించగలరని ఆయన ప్రశ్నించారు.

ఓ మనిషీ నీవెక్కడ..?



'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు. మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు...' పతనం అంచున ఊగిసలాడుతున్న మానవ సంబంధాల గూర్చి ఓ కవి ఆవేదనకు అక్షర రూపం ఈ వాక్యాలు. సమాజంలో నానాటికి పెరిగిపోతున్న నేరాల తీవ్రతను చూస్తే, వాటి వెనుక ఉన్న నేపథ్యాలు పరిశీలిస్తే మారుతున్న మనిషి ప్రవర్తనపట్ల ఒకింత ఆందోళన కలగక మానదు. మనిషి ప్రయాణం ఎటు నుండి మొదలై ఎటుగా వెళ్తుందనేది నేటి ప్రశ్న.

మానసిక స్థితి సరిగా లేని కూతురు భారంగా మారింది ఆ తల్లిదండ్రులకు. పదమూడు నెలల బిడ్డకు ఆమె తల్లి అనే విషయం కూడా మర్చిపోయారు. నూలు పోగులు గొంతుకు బిగించి చంపేశారు. ఓ పసిబిడ్డను తల్లిలేని అనాథను చేశారు. ఆస్తికోసం కన్నతల్లిని చంపేశాడు ఓ కొడుకు. పంపకాల్లో వచ్చిన విభేదాలతో తాతనే చంపేశారు ఇద్దరు మనవళ్లు. నీటి కోసం జరిగిన గొడవతో భార్యతో కలిసి తండ్రిని చంపాడు మరో కొడుకు. ప్రేమించిన వ్యక్తితో మాట్లాడుతున్న కూతురిని చూసి తల్లి భరించలేక పోయింది. పట్టరాని కోపంతో విపరీతంగా కొట్టి చీరతో ఊరేసి చంపేసింది. భార్యపై అనుమానంతో కత్తితో పొడిచి చంపాడు ఓ భర్త. పుట్టిన రోజు నాడు తనను దుబాయ్ తీసుకెళ్ళలేదని భర్తను కొట్టి చంపింది ఓ భార్య. ఈ వారం రోజుల్లో జరిగిన వరుస సంఘటనలు ఇవి. నిత్యం ఎక్కడో ఓ చోట, ఏదో ఒక సందర్భంలో ఇలాంటివి జరగడం మనం చూస్తూనే ఉన్నాం. ఆస్తుల కోసం, అవసరాల కోసం అయినవారినే పొట్టన పెట్టుకుంటున్న ఈ ఘటనలు కన్నా, విన్నా మనసున్న మనిషి హృదయం ద్రవించకమానదు.

ఇలాంటి హృదయవిదారక ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. మానవ సంబంధాలు మంటకలుస్తున్నాయి. ఆస్తుల కోసం తోడబుట్టిన వారే ఒకరినొకరు హతమార్చుకుంటున్నారు. కడ దాకా తోడుంటానని ప్రమాణం చేసిన భార్యా, భర్తలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ చంపుకుంటున్నారు. రక్తం పంచుకు పుట్టిన వారు ఆప్యాయతలు పంచుకోవాల్సింది పోయి కత్తులు దూసుకుంటున్నారు. అన్నను తమ్ముడు, తమ్ముడిని అన్న, తండ్రిని తనయుడు, కొడుకును తండ్రి, అత్తను కోడలు, కోడలిని అత్త ఇలా ఎవరైతేనేమి... ఈ ఘటనల్లో హత్య చేయబడుతున్నది మానవ సంబంధాలు. ఆస్తి తగాదాలు, ఆర్థిక భారాలు, వివాహేతర సంబంధాలే ఇలాంటి హత్యలకు కారణమవుతున్నాయి.

ఇలాంటి ఘటనల్లో అందుకు కారణమైన తల్లిదండ్రులనో, భార్యాభర్తలనో, కొడుకులనో, కూతుళ్లనో, మనవళ్లనో నిందిస్తే సమస్యలకు పరిష్కారం దొరకదు. వ్యవస్థలోని రుగ్మతలను రూపుమాపకుండా మనిషిలో మానవత్వం కొరవడిందని నిందించుకుంటే దాని వల్ల ఎలాంటి ఫలితం ఉండదు. 'మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే' అని చెప్పిన పెద్దమనిషి ఎంత కరెక్టో కదా! ఇది ఇప్పుడు ఆచరణలో రుజువవుతోంది. మానస సంబంధాలన్నీ డబ్బు చుట్టూనే తిరుగుతున్నాయి. నేటి ప్రపంచీకరణ యుగంలో ఈ ధోరణి మరింత పెచ్చరిల్లిపోతోంది. మనది, మనం, మేము అనే స్థానంలో నా, నేనూ, నాది వచ్చి చేరాయి. ప్రేమ, అప్యాయత, అనురాగం, అనుబంధం ఉండాల్సిన చోట స్వార్ధం, ఈర్ష్య, ద్వేషం, కుళ్లు నిండిపోయాయి. ఇలాంటి రుగ్మతలు చుట్టుముట్టిన సమాజంలో మానవత్వం కోరడమంటే ఎడారిలో నీటి చెలిమకై వెదకడమే.

అన్నీ పరిశీలించి చూస్తే మనుషులు తమలో సహజంగా ఉండాల్సిన ప్రేమ, సున్నితత్వం మెల్లమెల్లగా కోల్పోతున్నారు. దాని స్థానంలో క్రూరమైన ప్రవర్తన బయటకు రావడం, ఏదో ఒక అంశం (ఆస్తి, ప్రేమ, సంబంధాలు) అడ్డుగా రావడం, వెరసి మానసిక భావోద్వేగాలను అదుపులో పెట్టుకోలేక పోతున్నారు. దాని ఫలితంగా క్షణికమైన నిర్ణయాలు తీసుకొని హింసకు పాల్పడుతున్నారు. ఇది మనందరం తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. నేరానికి పాల్పడే ముందు దాని తర్వాత జరగబోయే పరిణామాలు ఆలోచించలేకపోవటం మూలంగా జరుగుతున్న ఘోరాలివి.

ఏది ఏమైనా ఒక మనిషి ఇంకో మనిషిపై హింసకు పూనుకోవడం అనేది అనైతిక చర్యగానే భావించాలి. ప్రపంచీకరణ మాయలో పడి మనిషి మానవత్వం మర్చిపోతున్నాడు. డబ్బు, ఆర్థికమే ప్రధానంగా మారి విలువలు మాయమైపోతున్నాయి. వీటిల్లో మార్పు తెచ్చేందుకు ప్రధాన భూమిక పోషించాల్సింది ప్రభుత్వాలు. ప్రజల భారాలను తగ్గించి, మానసిక ఒత్తిడి నుండి కాపాడాల్సిందీ ప్రభుత్వాలే. కానీ వారి బాధ్యతను మరిచి కార్పొరేట్లకు దాసోహమయ్యారు. మార్కెట్ కోసం మనుషులను సృష్టించుకుంటున్నారు. మానవ విలువలు మృగ్యమైపోతున్నా వారు మాత్రం లాభాలే పరమావధిగా బతుకుతున్నారు. ఇలాంటి తరుణంలో సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు అందరూ నడుం బిగించాలి. మాయమైపోతున్న మానవ విలువల గురించి విస్తృత అవగాహన కల్పించాలి. అందరి అవసరాలు తీర్చే అసమానతలు లేని సమాజం దీనికి పరిష్కారం. అందుకు ప్రభుత్వాలతో పాటు పౌరసమాజమూ పూనుకోవాలి.

> ప్రపంచీకరణ మాయలో పడి మనిషి మానవత్వం మర్చిపోతున్నాడు. డబ్బు, ఆర్థికమే ప్రధానంగా మారి విలువలు మాయమైపోతున్నాయి. వీటిల్లో మార్పు తెచ్చేందుకు ప్రధాన భూమిక పోషించాల్సింది ప్రభుత్వాలు. ప్రజల భారాలను తగ్గించి, మానసిక ఒత్తిడి నుండి కాపాడాల్సిందీ ప్రభుత్వాలే. కానీ వారి బాధ్యతను మరిచి కార్పొరేట్లకు దాసోహమయ్యారు. మార్కెట్ కోసం మనుషులను సృష్టించుకుంటున్నారు. మానవ విలువలు మృగ్యమైపోతున్నా వారు మాత్రం లాభాలే పరమావధిగా బతుకుతున్నారు. ఇలాంటి తరుణంలో సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు అందరూ నడుం బిగించాలి.

సంపాదకీయం

మానవాళి రక్షణ కవచం... జీవ వైవిధ్యం!

మన చుట్టూ ఎన్నో రకరకాలైన మొక్కలు, జంతువులు ఉన్నాయి. ఇవన్నీ ఒకదాని మీద ఇంకొకటి ఆధారపడి మనుగడ సాగిస్తున్నాయి. ఒంటరిగా ఏఒక్క ప్రాణీ జీవించలేదు, జీవించదు కూడా. నివాసం, ఆహారం, ప్రత్యుత్పత్తి కోసం తన చుట్టూ ఉండే పరిసరాల మీద, ఇతర జీవరాశుల మీద ఆధారపడక తప్పదు. మనం ఏ రెండు మొక్కల్ని తీసుకున్నా లేదా ఏ రెండు జీవులను పరిశీలించినా అవి విభిన్న లక్షణాలు కలిగి ఉంటాయి. ఈ విధంగా జీవ జాతుల మధ్య, పర్యావరణ సముదాయాల మధ్య నెలకొన్న వైవిధ్య భరిత లక్షణమే జీవ వైవిధ్యం. ఈ పదాన్ని మొట్టమొదటిసారిగా 1986లో వాల్టర్ రోసెన్ అనే శాస్త్రవేత్త ప్రతిపాదించాడు. బ్రెజిల్ అత్యధిక జీవవైవిధ్యం కలిగిన దేశం. జీవ వైవిధ్యం మొక్కలు, బ్యాక్టీరియా, జంతువులు, మానవులతో సహా ప్రతి జీవిని సూచిస్తుంది. ఒకదానితో ఒకటి పునరుత్పత్తి చేయగల అన్ని జీవులు ఒకే జాతికి చెందుతాయి. ఈ భూమ్మీద సుమారుగా కోటి నుంచి 8కోట్ల జాతులు నివసిస్తున్నట్లుగా శాస్త్రవేత్తల అంచనా. వాటిలో కేవలం 15 లక్షల జాతులను మాత్రమే ఇంతవరకు గుర్తించారు. వీటిలో ఎక్కువ భాగం కీటకాలు. మిలియన్ల కొద్దీ ఇతర జీవులు పూర్తి రహస్యంగా మిగిలిపోయాయి.

జీవవైవిధ్యం అనేది జన్యు వైవిధ్యం, జాతుల వైవిధ్యం, పర్యావరణ వైవిధ్యం అనే మూడు రకాలుగా ఉంటుంది. మెక్సికో, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, నైరుతి యునైటెడ్ స్టేట్స్ మరియు మడగాస్కర్ వంటి ప్రాంతాలు ఎక్కువ జీవ వైవిధ్యాన్ని కలిగి ఉన్నాయి.జీవవైవిధ్యం లేకుండా పర్యావరణ వ్యవస్థ పనిచేయడంలో విఫలమవుతుంది. వృక్షాలు, జంతువులు వాటి మనుగడ కోసం ఒకదానిపై ఇంకొకటి ఆధారపడుతున్నాయి. ఈ వైవిధ్యం వలనే వృక్ష, జంతు వులతో పాటుగా మానవాళికి నివాసం ఆహారం, వస్త్రాలు, ఔషధాలు, మాంసకృత్తులు, ఎంజైంలు సమకూరుతున్నాయి. వాతావరణ కాలుష్యం నుంచి మనకి రక్షణ కలుగుతుంది. జీవ సముదాయాలు వాతావరణంలోని వివిధ వాయువులను క్రమపరచి శీతోష్ణస్థితిలో పెనుమార్పులు రాకుండా కాపాడుతాయి. ఒక చెట్టు తన జీవిత కాలంలో సుమారు 25లక్షల గ్యాలన్ల నీటిని వాతావరణానికి చేరుస్తుంది. తడి భూములు నీటిలోని భార లోహాలు, ఇతర మలినాలను వడబోస్తాయి. అత్యధిక స్థాయిలో జీవవైవిధ్యం ఉన్న ప్రాంతాలను హాట్‌స్పాట్‌లు అంటారు. ప్రపంచవ్యాప్తంగా 36 జీవ వైవిధ్య హాట్ స్పాట్లున్నాయి. ఇక్కడ అనేక అంతరించి పోతున్న, హానికలిగించే జాతులతో పాటు ప్రపంచంలోని సగానికి పైగా వృక్ష జాతులు, క్షీరదాలు, పక్షులు, సరీసృపాలు ఉభయచర జాతులు స్థానికంగా కలిగి ఉంటాయి. మనదేశంలో హిమాలయాలు, పశ్చిమ కనుమలు, ఇండో-బర్మా ప్రాంతం, సుండాలాండ్ ప్రాంతం హాట్‌స్పాట్‌లుగా ఉన్నాయి.

1992లో రియో డి జనేరోలో జరిగిన భూసదస్సులో జీవ వైవిధ్యంపై ఐక్యరాజ్యసమితి సమావేశం ఏర్పాటు చేయబడింది. ఇది ప్రపంచవ్యాప్తంగా జీవవైవిధ్య పరిరక్షణకు బాధ్యత వహించే ఒప్పందం. 175 కంటే ఎక్కువ దేశాలు ఈ జీవవైవిధ్య ఒప్పందాన్ని ఆమోదించాయి. ఇందులో ఇండియా కూడా ఉంది. మనదేశంలో బయోలాజికల్ డైవర్సిటీ యాక్ట్ 2002 అమలులో ఉంది. వన్యప్రాణుల అభయారణ్యాలు, జాతీయ ఉద్యానవనాలు, బయోస్పియర్ రిజర్వ్‌లు, మొక్కలు, జంతువుల సంరక్షణ కోసం ఉద్దేశించిన ఈ ప్రాంతాల్లో ప్రభుత్వ చట్టాల ప్రకారం మొక్కలు నాటడం, సాగుచేయడం, మేత ఉన్నాయి. చెట్లను నరికివేయడం, వేటాడటం నిషేధించబడ్డాయి. కానీ ఇదంతా పేరుకు మాత్రమే అన్నట్టుగా ఉంది. కేంద్రం తీసుకొచ్చిన అటవీ హక్కుల చట్టం కార్పొరేట్లకు ప్రయోజనంగా మారింది. అటవీ సంపదను చాలావరకు స్వప్రయోజనాల కోసమే వాడుకుంటున్నారు. జంతువుల మాంసం కోసం, చర్మం కోసం, ఆహ్లాదం కోసం వేటాడుతున్నారు. కొంతమంది జంతువుల అవయవాలతో అక్రమ వ్యాపారం చేస్తున్నారు. యథేచ్ఛగా అడవులను నరుకుతున్నారు. వినియోగంతో పాటు పర్యావరణ వ్యవస్థలకు భంగం కలిగించడం, లేదా నాశనం చేసే ఇతర కార్యకలాపాల కారణంగా జీవవైవిధ్యం ప్రమాదంలో ఉందనేది వాస్తవం. కాలుష్యం, వాతావరణ మార్పులు, జనాభా పెరుగుదల అన్నీ జీవ వైవిధ్యానికి ముప్పు కలిగించే కారకాలే.

కొంతమంది శాస్త్రవేత్తలు రాబోయే శతాబ్దంలో భూమిపై ఉన్న అన్ని జాతులలో సగం తుడిచి పెట్టుకు పోతాయని అంచనా వేస్తున్నారు. గత ఇరవై ఏండ్లలో దాదాపు 27 శాతం జాతులు అంతరించి పోయాయి. పక్షి జాతులలో 12 శాతం, క్షీరద జాతులలో 23 శాతం, ఉభయచర జాతులలో 32 శాతం, జిమ్నొస్పెర్మ్ జాతులలో 31 శాతం అంతరించే ప్రమాదంలో ఉన్నాయి. ఐయుసిఎన్ రెడ్ లిస్ట్ ఇండియా 2022 ప్రకారం 41వేల కంటే ఎక్కువ విభిన్న జాతుల జంతువులు, పక్షులు, ఇతర జీవులు ముప్పు అంచున ఉన్నాయి. కొన్ని అరుదైన వృక్షాలు, జంతువులు అంతరించిపోతున్నాయి. బెంగాల్ టైగర్, ఆసియా సింహం, క్రిష్ణ జింక, మంచు చిరుత, కాశ్మీర్ రెడ్ స్టాగ్, నీలగిరి తహర్, కొమ్ము ఖడ్గమృగం, లయన్ టెయిల్డ్ మకాక్, రెడ్ పాండా, ఇండియన్ బైసన్లు, లేత గులాబీ వర్ణం తల గల బాతు సంబంధ జాతి, కస్తూరి మృగము, కంకణ జాతి పక్షి, ఎరుపు వర్ణపు మగలేడి అంతరించిపోయే జాతులలో ఉన్నాయి. సుసంపన్నమైన జీవవైవిధ్యం పొందడానికి కారణమయ్యే పరిణామం సంభవించడానికి వేల సంవత్సరాలు పడుతుంది. జీవ వైవిధ్యాన్ని సంరక్షించడానికి, అంతరించిపోతున్న జాతులను, వాటి ఆవాసాలను రక్షించడానికి ప్రభుత్వ పరిరక్షణ ప్రయత్నాలు అవసరం. అలాగే జీవ వైవిధ్య రక్షణలో మన బాధ్యత కూడా ఉందన్న సంగతి మరవకూడదు.

(నేడు ప్రపంచ జీవవైవిధ్య దినోత్సవం)

- జనక మోహన రావు దుంగ,
సెల్: 8247045230

"టెహరాన్ కసాయి" ఇబ్రహీం రైసీ దుర్మరణం

ఇరాన్‌లో ఏం జరగనుంది!



ఎం కోటేశ్వరరావు
8331013288

ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసి(63) ఆదివారం నాడు జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందాడు. విదేశాంగ మంత్రి హుస్సేన్ అమీర్ అబ్దుల్లా మరో ఏడుగురు కూడా మరణించారు.వారిలో ముగ్గురు హెలికాప్టర్ సిబ్బంది, అధ్యక్షుడి భద్రతా విభాగ కమాండర్, తూర్పు అజర్‌బైజాన్‌లో ఖమేనీ ప్రతినిధి, తూర్పు అజర్‌బైజాన్ గవర్నర్ ఉన్నారు. సరిహద్దులో ఉన్న అజర్‌బైజాన్‌లో సంయుక్త భాగస్వామ్యంతో నిర్మించిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, డామ్ ప్రారంభోత్సవానికి వెళ్లి తిరిగి వస్తుండగా పొగమంచు, వర్షంతో కూడిన వాతావరణం కారణంగా హెలికాప్టర్ పర్వతాల్లో కూలిపోయింది. ఈ దుర్ఘటన వెనుక ఇజ్రాయిల్, అమెరికా హంతక గూఢచార సంస్థలు మొసాద్, సిఐఏ హస్తం ఉండవచ్చని సామాజిక మాధ్యమంలో అనేక మంది అనుమానాలను వెలిబుచ్చారు. మంగళవారం ఇది రాసిన సమయానికి ఇరాన్ ప్రభుత్వం నుంచి అలాంటి ఆరోపణలు రాలేదు. మన ప్రధాని నరేంద్రమోడీతో సహా అనేక దేశాల నేతలు సంతాపాలు ప్రకటించారు. ప్రస్తుతం దేశ సర్వాధినేతగా ఉన్న మతనాయకుడు అయాతుల్లా అలీ ఖమేనీ(85) వారసుడిగా రైసీ బాధ్యతలు చేపడతారని భావిస్తున్న తరుణంలో ఈ ఉదంతం జరిగింది. దీంతో అధ్యక్షుడు, ఖమేనీ వారసుడు ఎవరన్న చర్చ మొదలైంది.రాజ్యాంగం ప్రకారం అధ్యక్షుడు మరణించినా, పదవి కాలం ముగిసినా 50రోజుల్లో కొత్త నేతను ఎన్నుకోవాలి. అప్పటివరకు ఉపాధ్యక్షులలో ప్రథమంగా ఉన్న మహమ్మద్ మొఖ్బర్ తాత్కాలిక అధ్యక్ష బాధ్యతలను చేపట్టాడు. జూన్ 28వ తేదీన ఎన్నికలు జరపాలని నిర్ణయించారు.

ఇబ్రహీం రైసి తీరుతెన్నులను చూసినపుడు రెండు ముఖాలు కనిపిస్తాయి.ఒకటి నిరంకుశ మతోన్మాదం, రెండవది తిరుగులేని సామ్రాజ్యవాద వ్యతిరేకత. మరణవార్త నిర్ధారణ కాగానే ఇరాన్ మతవర్గాలలో దిగ్భ్రాంతి, దేశమంతటా సామాన్య జనంలో సంతోష ఛాయలు, ఊపిరి పీల్చుకున్నట్లు వార్తలు వచ్చాయి. పాలక ప్రముఖులతో జరిపిన సమావేశంలో ఖమేనీ మాట్లాడుతూ " దేశం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రాజ్య వ్యవహారాల్లో ఎలాంటి అటంకాలు తలెత్తవు" అని చెప్పిన మాటలను బట్టి తన పునాదులు కదిలినట్లు, కుడి భుజాన్ని కోల్పోయిన భయం వాటి వెనుక ఉన్నట్లు స్పష్టమైందని ఒక అభిప్రాయం వెలువడింది.యువకుడిగా ఉన్నపుడే మత ఛాందసాన్ని వంటబట్టించుకున్న ఇబ్రహీం రైసి 1979లో ఇరాన్ ఇస్లామిక్ విప్లవం పేరుతో జరిగిన పరిణామాల్లో ఖమేనీ అనుచరుడిగా ఉన్నాడు.తరువాత మరింత సన్నిహితుడిగా, దేశ సర్వాధినేతను ఎంపిక చేసి, పర్యవేక్షణ చేసే నిపుణుల కమిటీలో 2006 నుంచి పనిచేశాడు. 2021లో దేశ అధ్యక్షుడిగా అంచెలంచెలుగా వీర విధేయుడిగా ఎదిగాడు. ఐరాస మానవహక్కుల సంస్థ అతని పాత్రను ఖండించగా అమెరికా ఆంక్షలు విధించింది. అనేక అక్రమాలు, అనేక మంది అభ్యర్థులను పోటీకి అనర్హులుగా చేసిన 2021 అధ్యక్ష ఎన్నికలలో అడ్డగోలు పద్ధతిలో గెలిచాడనే విమర్శలు ఉన్నాయి. రైసీకి మతపెద్దలతో పాటు మిలిటరీ మద్దతు కూడా ఉన్న కారణంగానే ఎన్నిక సాధ్యమైందని చెబుతారు. ఆ ఎన్నికల్లో దేశ చరిత్రలోనే అత్యంత తక్కువగా 50శాతానికి లోపు ఓట్లు పోలయ్యాయి.

దైవ నిర్ణయం అంటూ మత నేత అయాతుల్లా అలీ ఖమేనీ ఆదేశాల మేరకు 1998లో 30వేల మందికి పైగా రాజకీయ ఖైదీలను ఉరితీశారు. వీరిలో అధికులు పీపుల్స్ ముజాహిదీన్ సంస్థకు చెందిన ప్రత్యర్థులే ఉన్నారు. చరిత్రలో అత్యంత హీన నేరగాండ్లుగా నమోదైన వారి జాబితాలో చేరి ఈ మారణకాండకు బాధ్యులైన ముగ్గురిలో ఇబ్రహీం రైసీ ప్రముఖుడు. అందుకే అతన్ని "టెహరాన్ కసాయి" అని పిలిచారు. ఖమేనీ న్యాయమూర్తుల అధిపతిగా ఉన్న రైసీ 2019లో తలెత్తిన ప్రభుత్వ వ్యతిరేక నిరసనల నేతలుగా ఉన్న వారితో సహా తరువాత తన పదవీ కాలంలో మొత్తం పదిహేను వందల మందిని ఉరితీయించినట్లు, వారిలో తాను అధ్యక్షుడైన తరువాత 2022లో తలెత్తిన నిరసనల సమయంలో 750 మంది ఉన్నట్లు వార్తలు వచ్చాయి. జైళ్లు, ఇతర నిర్బంధ శిబిరాలలో మధ్యయుగాలనాటి ఆటవిక పద్ధతుల్లో వేలాది మందిని చిత్రహింసలకు గురిచేసినట్లు కూడా వెల్లడైంది. మితవాద మతశక్తులను సంతుష్టీకరించేందుకు అధ్యక్షుడిగా తీసుకున్న చర్యలు జనంలో తీవ్ర అసంతృప్తి, నిరసనలకు దారితీశాయి. ముఖ్యంగా నైతిక పోలీసులను రంగంలోకి దించి సమాజాన్ని మత గిరి నుంచి కదలకుండా చేసేందుకు చూశాడు. ఈ క్రమంలోనే మహషా అమీ అనే యువతిని పోలీసు కస్టడీలో చంపివేయటంతో గడచిన ఐదు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి.దాదాపు ఐదు వందల మంది నిరసనకారులను చంపివేశారంటే అణచివేత ఎంత క్రూరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వందలాది మంది జాడ ఇప్పటికీ తెలియదు.వారిని కూడా చంపివేశారా, జైళ్లలో ఉంచారా అన్నది కూడా స్పష్టం కాలేదు.హిజాబ్ ధరించకుండా ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యవహరించిందనే ఆరోపణతో మహషా అమీని నైతిక పోలీసులు ఆమెకు నీతి పాఠాలు బోధించే పేరుతో ఒక చిత్ర హింసల శిబిరంలో ప్రాణాలు తీశారు. ఈ సందర్భంగా ఇబ్రహీం రైసి మతాధినేతకు చూపిన విధేయత కారణంగా ఖమేనీకి తగిన వారసుడు అతనే అనే అభిప్రాయం కలిగింది.


అజర్‌బైజాన్‌కు రైసి ప్రయాణించిన హెలికాప్టర్ దశాబ్దాల నాటి పాతదనే వార్తలు అక్కడి పరిస్థితికి అద్దం పడుతున్నది.ఆంక్షల కారణంగా దాని మరమ్మతులకు అవసరమైన విడిభాగాలు లేవని, ఆధునిక తరానికి చెందిన వాటిని కొనుగోలు చేయలేకపోయినట్లు వచ్చిన వార్తలు నమ్మశక్యంగా లేవు. అమెరికా, ఇతర పశ్చిమదేశాల ఆంక్షలు, అసమర్ధత, అవినీతి కారణంగా అక్కడి ఆర్థిక వ్యవస్థ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నది, వాటిని పరిష్కరించటంలో పాలకులు విఫలమయ్యారు.దానిపై తలెత్తుతున్న నిరసనలను అణచివేస్తున్నారు.రైసి పదవిలోకి వచ్చే నాటికి 40శాతంపైగా ఉన్న ద్రవ్యోల్బణం 2022లో 45శాతం దాటింది. అది తరువాత క్రమంగా తగ్గుతున్నప్పటికీ 2029నాటికి 25శాతానికి పరిమితం అవుతుందని అంచనాలు వెలువడ్డాయి.అమెరికా బెదిరింపుల కారణంగా మన మిత్రదేశంగా ఉన్నప్పటికీ ఇరాన్ నుంచి చమురు కొనుగోలు నిలిపివేశాము. అయితే చైనా భారీ ఎత్తున దిగుమతి చేసుకొని ఆదుకుంటున్నది. అంతర్జాతీయ రాజకీయాల్లో ఇబ్రహీం రైసి సామ్రాజ్యవాద వ్యతిరేకతలో తిరుగులేని వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది.ఇటీవలి సంవత్సరాలలో అమెరికా దాని కనుసన్నలలో నడిచే ఇతర సామ్రాజ్యవాద, వాటి అనుయాయి లకు వ్యతిరేకంగా చైనా, రష్యాలతో సంబంధాలను మరింతగా పటిష్ట పరుచుకున్నాడు. ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు అవసర మైన డ్రోన్లు, మందుగుండు, ఇతర మిలిటరీ పరికరాలను రష్యాకు సరఫరా చేస్తున్నాడు. ఎమెన్ అంతర్యు ద్ధంలో ఇరాన్ అనుకూల హౌతీ సాయుధులను అణిచేందుకు అమెరికా తరఫున రంగంలోకి దిగిన సౌదీ అరేబియా సాగించిన దాడుల గురించి తెలిసిందే. అలాంటి సౌదీతో ఏడేండ్ల తరువాత చైనా మధ్యవర్తిత్వంలో 2023లో సాధారణ సంబం ధాలను ఏర్పాటు చేసుకోవటం పశ్చిమా సియా పరిణామాల్లో ఎంతో కీలక మైనది. ఇంతేకాదు అమెరికా తొత్తుగా ఉన్న ఇజ్రా యిల్‌ను వ్యతిరేకించే దేశాలు, పలుచోట్ల ఉన్న సాయుధశక్తులకు భారీ ఎత్తున ఇరాన్ అన్ని విధాలుగా సాయం చేస్తున్నది.

పశ్చిమ దేశాల వ్యతిరేకతలో భాగంగానే ఆంక్షలు తమను మరింతగా దెబ్బతీస్తాయని తెలిసినప్పటికీ అణుబాంబుల తయారీకి అవసరమైన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నది. బాంబుల పరీక్షే తరువాయి అన్నట్లుగా పశ్చిమదేశాలు భావిస్తున్నాయి. గాజాపై ఇజ్రాయిల్ 2023 అక్టోబరు ఏడు నుంచి ప్రారంభించిన మారణకాండకు వ్యతిరేకంగా ఇరాన్ తన వంతు పాత్రను పోషిస్తున్నది. ఇజ్రాయిల్-అమెరికాతో నేరుగా ఘర్షణకు తలపడకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నది.సిరియాలోని తన రాయబార కార్యాలయంపై దాడిచేసి కీలకమైన వ్యక్తులను హత్య చేసి ఇజ్రాయిల్ ఎంతగా కవ్విస్తున్నప్పటికీ రెచ్చిపోకుండా అవసరమైతే తన సత్తా ఏమిటో చూడండి అన్నట్లుగా తొలిసారిగా పరిమిత డ్రోన్లు, క్షిపణుల దాడి జరిపింది. అది ఇజ్రాయిల్ రక్షణ కవచంలో ఉన్న లొసుగులను బయటపెట్టింది. తరువాత ఇజ్రాయిల్ ప్రతిదాడి జరిపినప్పటికీ సంయమనంతో ఉంది. రానున్న ఎన్నికల్లో అధ్యక్షుడిగా మత నేత ఎవరిని ఎంపిక చేస్తాడు అన్నది సంతాపదినాలు, అంత్యక్రియలు ముగిసే గురువారం తరువాత వెల్లడి అవుతుంది. నూతన నేత ఎవరైన ప్పటికీ అంతర్గత, అంతర్జాతీయ విధానాల్లో పెనుమార్పులు ఉండే అవకాశం ఇప్పటికైతే కనిపించటం లేదు. ఎంత కాలం ఇలా ఆంక్షలతో ఇబ్బంది పడతాం, ఏదో విధంగా ఇరాన్ పశ్చిమ దేశాలతో సంబంధాలను మెరుగు పరచుకోవాలనే లాబీకూడా అక్కడ బలంగానే ఉన్నట్లు చెబుతున్నారు. అయితే ఇరాన్‌పట్ల అనుసరిస్తున్న వైఖరిలో పశ్చిమ దేశాల్లో ఎలాంటి సడలింపులు లేని కారణంగా బహిర్గతం కావటం లేదని చెప్పవచ్చు. ఇబ్రహీం రైసీ స్థానాన్ని సుప్రీం నేతగా ఉన్న అలీ ఖమేనీ కుమారుడు మొజ్‌తాబా స్వీకరిస్తాడని భావిస్తున్నారు.ఒకవేళ అదే జరిగితే గతంలో రాజరికానికి వ్యతిరేకంగా పోరాడిన ఇరాని యన్లు వారసత్వ అధికారాన్ని సహిస్తారా, ప్రతిపక్షం పుంజుకుంటుందా అన్నది చూడాల్సి ఉంది.

అనూహ్య పరిణామాలు జరిగితే తప్ప ఎవరు అధికారానికి వచ్చినా వర్తమాన స్థితే కొనసాగవచ్చు. ప్రకటించిన సమాచారం మేరకు జూన్ 28 శుక్రవారం నాడు అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి.నామినేషన్ల ప్రక్రియ మే 30 నుంచి జూన్ మూడువరకు జరుగుతుంది. పన్నెండవ తేదీ నుంచి 27 ఉదయం వరకు ప్రచారం చేసుకోవచ్చు.దీనితో పాటు సుప్రీం నేతను ఎన్నుకొనే 88 మంది సభ్యులుండే పార్లమెంటు లేదా మజ్లిస్ ఎన్నికలు కూడా జరుగుతాయి. ఇప్పటి వరకు జరిగిన పరిణామాలు, దేశంలో ఉన్న పరిస్థితిని బట్టి ఎన్నికల ద్వారా మితవాద మతశక్తులను గద్దె దించటం సాధ్యంగాకపోవచ్చని చెప్పవచ్చు. నిరంకుశ,మిత, మతవాద శక్తుల తీరుతెన్నులను బట్టి ఒకసారి అధికారానికి వచ్చిన తరువాత భిన్నమైన భావాలను,శక్తులను అనుమతిం చటం ఎక్కడా జరగలేదు. అంతర్గత కుమ్ములాటలు లేదా తిరుగుబాట్ల ద్వారానే మార్పు సాధ్యమైంది. ఇరాన్ ఎన్నికల్లో జోక్యం చేసుకొనేందుకు అమెరికా పూనుకుంటుందా? అంటే తగిన బలమైన ప్రత్యర్థి ముందుకు వస్తే కాదనలేము.

రెండవది జో బైడెన్ పరిస్థితే అనుమానంగా ఉన్నపుడు తన దృష్టిని ఇటువైపు కేంద్రీకరిస్తాడా ? ఇజ్రాయిల్ విషయానికి వస్తే గాజా మారణకాండకు నేతృత్వం వహిస్తున్న నెతన్యాహు పరిస్థితి కూడా అగమ్యగోచరంగానే ఉంది. దురహంకార పులి ఎక్కిన అతడు గాజాలో హమాస్‌ను అణచటంలో విఫలమైనట్లు ప్రత్యర్థులు ఇప్పటికే రెచ్చగొడుతున్నారు. రష్యా, చైనా విషయానికి వస్తే అవి మరొకదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటం మనకు ఎక్కడా కానరాదు. ఇరాన్‌లో ఎన్నికల ప్రక్రియ మొదలైన తరువాత అక్కడి పరిస్థితి, పరిణామాల గురించి ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

> దైవ నిర్ణయం అంటూ మత నేత అయాతుల్లా అలీ ఖమేనీ ఆదేశాల మేరకు 1998లో 30వేల మందికి పైగా రాజకీయ ఖైదీలను ఉరితీశారు. వీరిలో అధికులు పీపుల్స్ ముజాహిదీన్ సంస్థకు చెందిన ప్రత్యర్థులే ఉన్నారు. చరిత్రలో అత్యంత హీన నేరగాండ్లుగా నమోదైన వారి జాబితాలో చేరి ఈ మారణకాండకు బాధ్యులైన ముగ్గురిలో ఇబ్రహీం రైసీ ప్రముఖుడు. అందుకే అతన్ని " టెహరాన్ కసాయి " అని పిలిచారు. ఖమేనీ న్యాయమూర్తుల అధిపతిగా ఉన్న రైసీ 2019లో తలెత్తిన ప్రభుత్వ వ్యతిరేక నిరసనల నేతలుగా ఉన్న వారితో సహా తరువాత తన పదవీ కాలంలో మొత్తం పదిహేను వందల మందిని ఉరితీయించినట్లు, వారిలో తాను అధ్యక్షుడైన తరువాత 2022లో తలెత్తిన నిరసనల సమయంలో 750 మంది ఉన్నట్లు వార్తలు వచ్చాయి. జైళ్లు, ఇతర నిర్బంధ శిబిరాలలో మధ్యయుగాలనాటి ఆటవిక పద్ధతుల్లో వేలాది మందిని చిత్రహింసలకు గురిచేసినట్లు కూడా వెల్లడైంది. మితవాద మతశక్తులను సంతుష్టీకరించేందుకు అధ్యక్షుడిగా తీసుకున్న చర్యలు జనంలో తీవ్ర అసంతృప్తి, నిరసనలకు దారితీశాయి.



> ఇజ్రాయిల్ విషయానికి వస్తే గాజా మారణకాండకు నేతృత్వం వహిస్తున్న నెతన్యాహు పరిస్థితి కూడా అగమ్యగోచరంగానే ఉంది. దురహంకార పులి ఎక్కిన అతడు గాజాలో హమాస్‌ను అణచటంలో విఫలమై నట్లు ప్రత్యర్థులు ఇప్పటికే రెచ్చగొడుతున్నారు. రష్యా, చైనా విషయానికి వస్తే అవి మరొకదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసు కోవటం మనకు ఎక్కడా కానరాదు. ఇరాన్‌లో ఎన్నికల ప్రక్రియ మొదలైన తరువాత అక్కడి పరిస్థితి, పరిణామాల గురించి ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

"బౌద్ధం... నైతిక మార్గం"




నరసింహ ప్రసాద్ గొర్రెపాటి
9440734501

ఇప్పుడు దాదాపుగా ప్రతి ఇంటిలోనే కాదు, కార్పొరేట్ ఆఫీసుల్లోనూ బుద్ధుని ప్రతిమనో, చిత్రమో వచ్చినవారికి కనబడేట్టు ఆకర్షణీయంగా పెట్టుకుంటున్నారు. ఇక వేడుక ఏమైనా వేదిక ఏదైనా అక్కడా బుద్ధుని బొమ్మ ఏర్పాటు చేయడం చూస్తూనే ఉన్నాం. చేగువేరా గురించి ఎటువంటి అవగాహన లేకుండానే ఆయన స్టిక్కర్లు వాహనాలకు అతికించుకుని, టీ షర్టులు ధరించి తిరిగే యువతకీ, బుద్ధుని గురించి,ఆయన బోధనల గురించి కనీస జ్ఞానం లేకుండా కేవలం అలంకరణకు బుద్ధుని బొమ్మను వాడుకుంటున్న వారికీ తేడా ఏమాత్రం లేదనుకోవచ్చు. బుద్ధుని చిత్రం అదృష్టానికో, ఆకర్షణకో, ఆడంబరానికో సంకేతం కాదు. బుద్ధుని పూజిస్తే పుణ్యాలు రావు, పాపాలు పోవు. అమెరికా వీసానో, విదేశీ ఉద్యోగమో కాదు కదా పదో తరగతి పరీక్షా ఫలితంలో కూడా మార్పు రాదు. మరి ఏ మార్పూ రానప్పుడు,మనల్ని ఏమార్చనప్పుడు ఇంకెందుకు ఈ బుద్ధుడు అనే ప్రశ్న వచ్చిందా? రావాలి! బుద్ధుడు చెప్పినదీ అదే. ప్రశ్నించమని, ప్రశ్నించుకోమని, స్వీయ విమర్శ చేసుకోమని, నిన్ను నువ్వు తెలుసుకోమని ఈ ప్రశ్నల పరంపరలోనే బుద్ధుడే కాదు, నువ్వు నమ్మే ఏ దేవుడూ నీ కోసం ప్రత్యేక పైరవీలు చేయడని తెలుసుకోగలుగుతావు.

తిష్ట వేసుకుని ఉన్న మూఢ నమ్మకాల ప్రభావం నుంచి మనుషుల్ని మేల్కొలిపి ప్రజలకు ప్రజ్ఞ, జ్ఞానం, శీలం, కారుణ్యాలతో కూడిన విలువల గురించి బోధించి సమభావం పెంపొందించింది బౌద్ధమే. దేవుడూ, అతీంద్రియ శక్తులు, అదృశ్య మహిమల స్థానంలో మనిషి నడవడికకు, నాగరికతకు, నియమాలకు, సంఘ జీవనానికీ ప్రాధాన్యత కల్పించినదీ బౌద్ధమే. బుద్ధుడు దైవభక్తికి ప్రాధాన్యత ఇవ్వలేదు. దానికి బదులుగా ధర్మం, శరణం గచ్ఛామి అంటూ ధర్మానికి ప్రాధాన్యత ఇచ్చాడు. అలాగే స్వర్గలోక ప్రాప్తికి, పాప విముక్తికి సూక్ష్మ మార్గాలు తెలుపలేదు. కానీ సంఘం శరణం గచ్ఛామి అంటూ సంఘం లేదా సమాజం బాగుంటే అది నీకు స్వర్గసమానమని తెలియపరిచాడు. తాను దేవుడిననో, దేవదూతననో, మీ కోసం మనిషి జన్మనెత్తిన అవతార పురుషుడిననో, ప్రవక్తననో, యుగకర్తననో, బుద్ధుడు ఎన్నడూ చెప్పుకోలేదు.

రక్త కాసారాల్లా మారిన యజ్ఞ, యాగాది క్రతువులను నిరసించి అహింసాయుత పూజా విధానాలని రూపొందించి, ఈర్ష్యాద్వేషాలు, హింసోన్మాదాలు, భావోద్వేగాలు లేని మానవీయ సంస్కృతిని ఈ భూమి నుంచే ప్రపంచానికి అందించిన బౌద్ధం చైనా, జపాన్, సింగపూర్, తైవాన్, మయన్మార్, మంగోలియా, కంబోడియా, థాయ్‌లాండ్, లావోస్, వియత్నాం, టిబెట్ లాంటి అనేక దేశాలకు విస్తరించింది. బౌద్ధం ప్రేరణతో క్రీస్తుకు పూర్వం 2200 సంవత్సరాల క్రిందట విదేశీ విద్యార్థులను ఆకర్షించే 18 విశ్వ విద్యాలయాలు ఇక్కడ ఏర్పడటంతో నాడు విశ్వగురువు అనిపించుకునే అర్హత మన దేశానికి దక్కింది.



మనుషులకు జరుగుతున్న అన్యాయాలకు కారణం సాటి మనుషులేనని, మనుషులు తమ మనసును, ఆలోచనా విధానాలను వాటి వల్ల ఏర్పడే నడవడికలను మార్చుకునే ప్రయత్నం చేయడం వల్లనే మానవ జీవితం ఆనందమయ మవుతుందని అంటుంది బౌద్ధం. హద్దులు లేని స్వేచ్ఛ, కడుపారా తినడం, తాగడం, కామ సంభోగాల్లో మునిగి తేలడమే సుఖవంతమైన జీవితమనేది కొందరి భావన. ప్రతిఫలాలు ఆశించి చేసే ఉపవాసాలతోను, సంసార బంధాలకు భయపడి ఇంకేవో ఆశించి సన్యసించి ఎక్కడో దూరంగా జీవించడం ఇంకొందరి దృష్టిలో గొప్ప జీవితం. ఆ రెంటికీ మధ్య మార్గంగా సంఘహితంగా, నైతిక విలువలతో గడిపే ధర్మ బద్ధమైన జీవనం గురించి చెప్పినదే బౌద్ధం.

ఒక మనిషి కుటుంబ పరంగా మంచివాడయితే చాలు అతడ్ని చాలా గొప్పగా భావిస్తారు. పిల్లలు, వారి పిల్లల భవిష్యత్తు కోసం అంటూ తండ్రులు, భార్యల సంతోషం కోసం అంటూ భర్తలూ ఎటువంటి సంకోచాలూ లేకుండా సంపాదన కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. దాంతో కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుతున్నాయి కానీ జీవన ప్రమాణాలు, జీవనంలో నాణ్యతలు దిగజారుతున్నాయి. అందుకే నిర్మాణాలు నాసిరకం, పాలనలు అవినీతిమయం, ప్రవహించే నదులు, పీల్చే గాలీ కాలుష్యమయంగా మారడమే కాదు మానవ సంబంధాలు, కుటుంబ బాంధవ్యాలు కూడా అనుమానాస్పదంగా మారి పోతున్నాయి. ఎందుకంటే మనిషి తన సుఖవంతమైన జీవితానికి కావలసిన డబ్బుని ఎలాగైనా సంపాదించుకుని అవసరమైతే పాప పరిహారార్థం ప్రత్యేక పూజలు, దానాలు, సంభావనలు, సంతర్పణలూ చేస్తే సరిపోతుందని భావించడం, అదే నిజమని కొందరు నమ్మించడం. కానీ బౌద్ధం సమ్యక్ జీవనానికి సమ్యక్ ఆదాయం అన్నది అంటే సరైన జీవనానికి కావలసింది సరైన ఆదాయం అని, అది ధర్మ బద్ధమై ఉండాలనీ, నీ వల్ల మరొకరికి నష్టం జరగకూడదని అష్టాంగ మార్గాలలో పేర్కొంది.

ఆధునికత, నాగరికత పేరుతో ఆధునిక ఆటవికత నేటి సమాజంలో పెరిగి పోతోంది. సభ్యత మరవడం, విచక్షణ లేకపోవడం వంటివి నాగరికతగా భావించే పరిస్థితులు మనకు కనబడుతున్నాయి. హక్కులు, వ్యక్తిగత గుర్తింపుల పేరుతో కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. మానవ సంబంధాలు అపహాస్యం అవుతున్నాయి. పశు సమాజం నుంచి మానవ సమాజాన్ని వేరు చేసేవి పరస్పర సహాయ సహకారాలూ, నైతిక నియమాలే. ప్రతి వ్యక్తీ నైతిక నియమాలకు బద్ధుడు కావడమే స్వేచ్ఛకు అర్థం, ఆ నియమాలు లేని స్వేచ్ఛ విశృంఖలత్వం ఇది ఆటవికత కంటే భయంకరమైనది. అదే నేడు నాగరికతగా రంకెలేస్తోంది, లింగం, కులం, మతం, జాతి, ప్రాంతం లాంటి అనేకానేక రూపాల్లో వ్యక్తమై అమానవీయతకు ఆనవాలమవుతోంది.

నాడైనా, నేడైనా సమాజానికి కావలసింది నైతిక నాగరికత కానీ భౌతిక నాగరికత కానే కాదు. మనుషుల అవసరాల్ని, బలహీనతల్ని, సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని నాగరికతకు నైతిక శిక్షణ గురించి దాని అవసరం గురించీ తొలిసారి బోధించినది బౌద్ధమే. ఆ బోధనలు, శిక్షణలతోనే ప్రజలకు నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమభావం, సమాజంలో ఏర్పడతాయి. అందుకే అప్పుడే కాదు, ఇప్పుడైనా, ఎక్కడైనా సమాజానికి నైతిక శిక్షణ అవసరమని బోధించిన బౌద్ధమే శరణ్యం.

(రేపు బుద్ధ జయంతి)

> మనుషులకు జరుగుతున్న అన్యాయాలకు కారణం సాటి మనుషులేనని, మనుషులు తమ మనసును, ఆలోచనా విధానాలను వాటి వల్ల ఏర్పడే నడవడికలను మార్చుకునే ప్రయత్నం చేయడం వల్లనే మానవ జీవితం ఆనందమయ మవుతుందని అంటుంది బౌద్ధం. హద్దులు లేని స్వేచ్ఛ, కడుపారా తినడం, తాగడం, కామ సంభోగాల్లో మునిగి తేలడమే సుఖవంతమైన జీవితమనేది కొందరి భావన. ప్రతిఫలాలు ఆశించి చేసే ఉపవాసాలతోను, సంసార బంధాలకు భయపడి ఇంకేవో ఆశించి సన్యసించి ఎక్కడో దూరంగా జీవించడం ఇంకొందరి దృష్టిలో గొప్ప జీవితం. ఆ రెంటికీ మధ్య మార్గంగా సంఘహితంగా, నైతిక విలువలతో గడిపే ధర్మ బద్ధమైన జీవనం గురించి చెప్పినదే బౌద్ధం.

ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని ప్రజలు ఛీకొడుతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

రాజ్యాంగాన్ని కాపాడేందుకు ప్రజలు పోరాడుతున్నారని, అందుకే వారు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని ఖర్గే అన్నారు. రామాలయం, హిందూ-ముస్లిం విభజన, భారత్-పాకిస్థాన్ మధ్య ఘర్షణల పేరుతో బీజేపీ పదేపదే ప్రజలను భావోద్వేగ ప్రచారాలతో మోసం చేస్తోందని గుర్తు చేశారు. అయితే ఈ దఫా ఎన్నికల్లో ప్రజలు బీజేపీ అసలు రంగును అర్థం చేసుకున్నారని తెలిపారు. ఇండియా ఫోరానికి సానుకూల ఫలితాలు రాబోతున్నాయని చెప్పారు. ఇండియా ఫోరానికి ఈ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు వస్తాయన్నారు. బీజేపీ ఈసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని, ప్రతిపక్షాల ఐక్య వేదికగా తమ ఫోరానికి మద్దతుగా ప్రజలు పోరాడుతున్నారని తెలిపారు. ఈ దఫా సార్వత్రిక ఎన్నికల్లో ధరల పెరుగుదల, నిరుద్యోగం ప్రధాన అంశాలుగా మారాయని ఖర్గే ఆరోపించారు. రెండు కోట్ల ఉద్యోగాలు, విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి రప్పించడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం వంటి హామీలను బీజేపీ నెరవేర్చలేకపోయిందని ఆయన విమర్శించారు.

'రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడింట రెండు వంతుల మెజారిటీ కావాలి. 400 సీట్లు గెలిపించాలని బీజేపీ పదేపదే చెబుతోంది. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా రిజర్వేషన్ గురించి మాట్లాడారు. రాజ్యాంగంలో ఉన్న వాటిని వారు తీసేయలేరు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటుంది. పలు పదవుల్లో ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తులను నియమించాలనుకుంటుంది. మధ్యప్రదేశ్, కర్నాటక, తెలంగాణ, మణిపూర్, ఉత్తరాఖండ్, గోవాలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను బీజేపీ ఇబ్బందుల పాల్జేసింది. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని కూడా అంగీకరించదు. రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తోంది. అందుకే ఈ ఎన్నికలు ప్రజలకు చాలా ముఖ్యమైనవి' అని ఖర్గే తెలిపారు.

మట్టిపెళ్లలు పడి ఉపాధి కూలీ మృతి నలుగురికి గాయాలు

- సిరిసిల్ల జిల్లాలో ఘటన



నవతెలంగాణ - కొనరావుపేట

ఉపాధి హామీ పనుల్లో మట్టి పెళ్లలు మీద పడి ఓ మహిళా కూలీ మృతిచెందారు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలంలో మంగళవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకట్రావుపేటలోని కేశవరావుకుంటలో కొన్ని రోజులుగా అభివృద్ధి పనులను ఉపాధిహామీ కింద చేపడుతున్నారు. చెరువులో మట్టిని తవ్వి రైతుల పొలాలకు తరలిస్తున్నారు. రోజు మాదిరిగానే మంగళవారం ఉదయం కూలీలు చెరువులో పని చేస్తున్నారు. ట్రాక్టర్‌లో మట్టిని నింపగా అవి రైతుల పొలాల్లో పోసి వస్తున్నాయి. ఈ క్రమంలో కూలీలు నీడ కోసం కట్ట చిన్నపాటి సొరంగంలా ఉన్న ప్రాంతానికెళ్లి కూర్చున్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా పైనుంచి మట్టి పెళ్లలు కూలీలపై పడ్డాయి. కర్నాల లహరి, కర్నాల శ్యామల, పల్లం దేవవ్వ, ఎడ్ల రామవ్వ, వడ్లాల అమత, సందు చెంద్రయ్య, మారుపాక రాజవ్వ గాయపడ్డారు. వీరందరినీ సిరిసిల్ల ఆస్పత్రికి తరలించారు. మారుపాక రాజవ్వ(55) మృతిచెందింది. కర్నాల లహరికి కాలు విరిగింది. ఆమె అత్త కర్నాల శ్యామల నడుముకు గాయాలయ్యాయి. చికిత్స పొందుతున్న కూలీలను కాంగ్రెస్ నాయకుడు కెకె.మహేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చలిమెడ లక్ష్మీనరసింహారావు తదితరులు పరామర్శించారు.

విమానం ఢీకొని ఫ్లెమింగో పక్షుల మృతి



ముంబయి : ఓ విమానం ఢీకొనడంతో 30కి పైగా ఫ్లెమింగో పక్షులు చనిపోయాయి. ముంబయి విమానశ్రయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఫ్లైట్ ల్యాండ్ అయ్యే సమయంలో ఈ ప్రమాదం జరిగినట్టు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అధికారులు తెలిపారు. దుబాయ్ నుంచి ముంబయికి వస్తున్న ఎమిరేట్స్ విమానం సోమవారం రాత్రి 9 గంటల సమయంలో ల్యాండ్ కావాల్సివుంది. ఈ క్రమంలోనే ఆ వైపుగా ఎగురుతున్న ఫ్లెమింగో పక్షుల గుంపు విమానాన్ని ఢీకొంది. కాసేపటికి ఎయిర్‌పోర్టులో విమానం ల్యాండ్ అయింది. అయితే, తీవ్రంగా గాయపడి వివిధ ప్రాంతాల్లో పడిపోయిన పక్షులను గుర్తించిన స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఆ రాత్రి ఆయా ప్రాంతాల్లో 29కి పైగా.. మరుసటిరోజు మరికొన్ని పక్షుల కళేబరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ జాతి పక్షులు ఈ ప్రాంతంలో కనిపించడం అరుదని అధికారులు పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపించాలని పర్యావరణ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

మంత్రివర్గ నిర్ణయాన్ని పున :సమీక్షించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తామని చెప్పడం ఆ పార్టీ మోసానికి పరాకాష్ట అని ఈ సందర్భంగా హరీశ్ విమర్శించారు. రాష్ట్రంలో యాసంగిలో పండేదే దొడ్డు వడ్లు. పండని సన్నవడ్లకు బోనస్ ఇస్తామనడం మోసం కాదా? రైతులు నోట్లో మట్టికొట్టడం కాదా? అని ప్రశ్నించారు.. నిరుద్యోగులకు నాలుగు వేల భృతి ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, తర్వాత మాట తప్పినట్టే వడ్ల విషయంలోనూ మాట తప్పుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో సన్నవడ్లకు అని ఎక్కడా చెప్పకుండా వరిధాన్యానికని చెప్పినట్టు గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ అందరూ వరిధాన్యానికి బోనస్ అనే చెప్పారని గుర్తుచేశారు "కోటి 20 లక్షల టన్నులవరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలంటే రూ. 6 వేల కోట్లు కావాలి. సన్నాలకు మాత్రమే ఇస్తే రూ.500 కోట్లు సరిపోతాయి. ఈ రకంగా రూ.4,500 కోట్లు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారు. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని చెప్పి పాక్షికంగానే ఇస్తున్నారు. గతంలో మాదిరే తొలి విడత కింద రూ.7,500 కాకుండా రూ. 5 వేలే ఇస్తున్నారు. కాంగ్రెస్ హామీ ప్రకారం రైతుభరోసా కింద రూ.15 వేలు ఇవ్వాలి. బకాయి పడిన రూ. 2,500, వానాకాలం పంటల విడత కింద రూ.7,500 కలిపి జూన్ లోపల 10 వేలు ఇవ్వాలి. సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తారా? దొడ్డు వడ్లకు ఇవ్వరా? దొడ్డువడ్లకు ఇస్తే ఎప్పటి నుంచి కొంటారో చెప్పాలి. కాంగ్రెస్ ఎన్నికల హామీ ప్రకారం జొన్న, మిరప, పసుపు, సోయాబీన్, ఎర్రజొన్న ఇతర పంటలకు కూడా మద్దతు ధర ఇవ్వాలి? వాటికి ఇస్తారా? ఇవ్వరా?. వడ్ల బోనస్ విషయంలో ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇచ్చేలా రైతాంగాన్ని ఏకం చేసి పోరాడతాం...." అని హరీశ్ రావు హెచ్చరించారు. ' భట్టి మాటలు వట్టి మాటలే. సన్నవడ్లకే బోనస్ ఇస్తామని చెప్పిన మాటను ఓట్లు డబ్బాలో పడకముందు ఎందుకు చెప్పలేదు? డబ్బాలో ఓట్లు పడి సీల్ అయిన తెల్లారి చెప్పి దగా చేశారు... ' అని హరీశ్ విమర్శించారు. బీఆర్‌ఎస్ పదేండ్ల పాలనలో 7 కోట్లా 28 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యాన్ని సేకరించినట్టు చెప్పారు. గతేడాది 66 లక్షల మెట్రిక్ టన్నులు కొన్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నది. మిగిలిన వారం, పదిరోజుల్లో సీజన్ అయిపోతుందని ఆయన తెలిపారు. ఈ లోపు 30 లక్షల మెట్రిక్ టన్నులు కొనే పరిస్థితి లేకపోవడంతో రైతులు తక్కువ ధరకే దళారులకు అమ్ముకుంటున్నారని వాపోయారు. ధాన్యం కొనుగోలు విధానం సరిగా లేదని హరీశ్ రావు విమర్శించారు. వడ్ల కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. క్వింటాలుకు నాలుగైదు కేజీలు తరుగు పెడుతున్నారని చెప్పారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరిగింజ వరకూ కొంటామని ప్రభుత్వం చెబుతున్నా...క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి లేదని చెప్పారు. బెజ్జంకి కేంద్రానికి లోడ్‌తో వెళ్లిన లారీ డ్రైవర్ తో తాను ఫోన్లో మాట్లాడగా, మూడు రోజుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆ డ్రైవర్ చెప్పినట్టు హరీశ్ వివరించారు.. రైతులు ఎరువుల కోసం లైన్లో చెప్పులు పెట్టినట్టు విత్తనాల కోసం కవర్లను క్యూలైన్లో పెట్టడం చాలా బాధాకరమని అన్నారు.

వ్యవసాయ ప్రణాళికను మరిచిన బీఆర్ఎస్ సర్కారు

- విత్తనోత్పత్తి రైతులకు రక్షణ కరువు
- కంపెనీల నియంత్రణ చట్టాన్ని శాసనసభలో ఆమోదించాలి
- ప్రతీ మూడు గ్రామాలకు ఒక ఏఈఓను నియమించాలి
- బహుళ పంటల విధానాన్ని ప్రోత్సహించాలి
- రుణ ప్రణాళిక అమలు చేయని బ్యాంకులపై చర్యలు చేట్టాలి
- సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు : రైతు సంఘం నేతలు సారంపల్లి, సాగర్ పిలుపు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళికను మరిచిందని తెలంగాణ రైతు సంఘం సీనియర్ నేత సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ విమర్శించారు. ఆ ప్రణాళికను ప్రజలకు అందుబాటులో ఉంచలేదన్నారు. రాష్ట్రంలో విత్తనోత్పత్తి రైతులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనోత్పత్తి తర్వాత రైతులకు సరైన ధరలు ఇవ్వకుండా కంపెనీలు మోసం చేస్తున్నాయని వాపోయారు. కంపెనీల నియంత్రణ చట్టాన్ని శాసనసభలో ఆమోదించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకే రకమైన పంటల విధానాన్ని అమలు చేయకుండా బహుళ పంటల విధానాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం ప్రతీ బ్యాంకూ రైతులకు 18 శాతం రుణాలు ఇవ్వాల్సి ఉందనీ, దాన్ని ఏ బ్యాంకు అమలు చేయడం లేదన్నారు. అలాంటి బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. మంగళవారం హైదారాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర విస్తత స్థాయి సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి, సాగర్ మాట్లాడుతూ పలు కంపెనీలు నాణ్యతలేని విత్తనాలను సరఫరా చేస్తున్నాయని విమర్శించారు. అయినా నష్టపోయిన విత్తన రైతులకు ఆర్థిక సహాయం అందడం లేదన్నారు. ప్రభుత్వ పర్యవేక్షణ చేయకపోవడం వల్ల కంపెనీలు తక్కువ ధరలు నిర్ణయించి రైతుల నుంచి విత్తనాలను కొనుగోలు చేస్తున్నాయని చెప్పారు. పంటలు నష్టపోయినప్పుడు విచారణ కమీషన్లు నిర్ణయించిన ప్రకారం పరిహారం ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంలో ఏటా 4, 5 లక్షల ఎకరాల్లో కల్తీ విత్తనాల వల్ల పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు తగిన చట్టం లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎఫ్-1 విత్తనాలు, హైబ్రిడ్ విత్తనాలు, సర్టిఫైడ్ విత్తనాలు, అధికోత్పత్తి వంగడాలు, వీటికి ధృవీకరణ పత్రాన్ని కంపెనీలే ఇస్తున్నాయన్నారు. సొంత ధృవీకరణ వల్ల విత్తనాల 'జర్మినేషన్' 60 శాతంలోపే ఉంటున్నదన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు "సాయిల్ హెల్త్ కార్డులు" ఇవ్వాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూరగాయలు, నూనెలు, పప్పులు, చెరుకు, ఆయిల్ ఫామ్ తదితర పంటల లోటు ఉందని వెల్లడించారు. వ్యవసాయ శాఖ ప్రతి మూడు గ్రామాలకు ఒక ఏఈఓను నియమించాలని, ప్రస్తుతం ఉన్న పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. రైతు వేదికలను రైతు సలహా కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. పంటలకు సోకే చీడపీడల నివారణకు సలహాలు ఇవ్వడానికి టోల్ నెంబర్లు కేటాయించాలన్నారు. అన్ని పంటలకు ప్రభుత్వం ప్రీమియం చెల్లించి, బీమా సౌకర్యం కల్పించాలనీ, ఇందుకు నిబంధనలు రూపొందించాలని కోరారు. రైతు బీమా 18-70 ఏండ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, అరిబండి ప్రసాదరావు, పి జంగారెడ్డి, బొంతల చంద్రారెడ్డి, వి.వెంకటేశ్వర్లు, మాదినేని రమేష్, కందాల ప్రమీల, వర్ణ వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శులు మూడ్ శోభన్, లెల్లెల బాలకృష్ణ, బొంతు రాంబాబు, అన్నవరపు సత్యనారాయణ, ఈసంపెల్లి బాబు, దండ వెంకట్ రెడ్డి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, పల్లపు వెంకటేష్, డి. బాల్‌రెడ్డి, మేక అశోక్‌రెడ్డి, రాంచందర్, అంజిలయ్య, వాసుదేవరెడ్డి తదితరులు ఉన్నారు.

సమ్మె తాత్కాలిక వాయిదా : టీజూడా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమ డిమాండ్ల పట్ల ఉన్నతాధికారుల నుంచి సానుకూల స్పందన వచ్చిన నేపథ్యంలో బుధవారం నుంచి నిర్వహించతలపెట్టిన నిరవధిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్టు తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ తెలిపింది. మంగళవారం రాత్రి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో చర్చల అనంతరం అసోసియేషన్ ఒక ప్రకటన విడుదల చేసింది. అవుట్ పేషెంట్ నుంచి ఎమర్జెన్సీ సేవల వరకు అన్ని రకాల సేవలనూ అందిస్తామని వారు పేర్కొన్నారు.

అధిక ధరకు టీట్ బెట్ ఆయింట్ మెంట్

- డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల తనిఖీల్లో వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలం, ఉప్పల్ ఖల్సాలోని ఒక మెడికల్ షాపులో అధిక ధరలకు ఔషధాలను అమ్ముతున్నట్టు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు గుర్తించారు. వాస్తవానికి టీట్ బెట్ 5 గ్రాముల ట్యూబ్‌ను రూ.101.45కు మించి అమ్మడానికి వీల్లేదు. జీఎస్టీ 12 శాతం కలుపుకున్నా రూ.113.62 అవుతుంది. అయితే సదరు మెడికల్ షాపులో మాత్రం దానికి అదనంగా రూ.21.37 వసూలు చేస్తున్నారు. నల్లగొండ జిల్లా ఆదిశేర్లపల్లి మండలం, అజ్మపూర్ గ్రామంలో నకిలీ వైద్యులు బండి సైది రెడ్డి అవసరమైన అర్హత లేకుండా మెడికల్ ప్రాక్టీస్ చేస్తున్నట్టు గుర్తించారు. డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడిలో 42 రకాల ఔషధాలను పట్టుకున్నారు.

ఓయూ వీసీ రవీందర్ పాలన చీకటి అధ్యాయం

- విద్యార్థి సంఘాల నేతలు
- పదవీకాలం ముగియడంతో సంబురాలు
- సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాడంటూ ఆందోళన : అరెస్టు చేసిన పోలీసులు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ వీసీ రవీందర్ పదవీ కాలం ముగియడంతో ఆర్ట్స్ కళాశాల వద్ద బహుజన విద్యార్థి సంఘాల నాయకులు, ఓయూ జేఏసీ నాయకులు, పలువురు విద్యార్థులు స్వీట్లు పంచుకుని సంబురాలు చేసుకున్నారు. అనంతరం తమ సమస్యలు పట్టించుకోవడంలో వీసీ విఫలమయ్యాడంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వారిని ఓయూ పోలీసులు అరెస్టు చేశారు. అంతకుముందు బహుజన విద్యార్థి సంఘాల చైర్మెన్ వేల్పుల సంజయ్, ఓయూ జేఏసీ నాయకుల కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఓయూలో వీసీగా ప్రొఫెసర్ రవీందర్ మూడు సంవత్సరాల పాలన నేటితో ముగిసిందని తెలిపారు. ఈ మూడేండ్లు పిచ్చోడి చేతిలో రాయిలా ఆయన పాలన సాగిందని విమర్శించారు. ఆయన వల్ల ఓయూలో విద్యాపరమైన (అకడమిక్) అభివృద్ధి కుంటుపడిందన్నారు. అభివృద్ధి పేరిట ఓయూను వ్యక్తిగత ఆర్థిక, రాజకీయ అవసరాలకు, స్వలాభం కోసం ఉపయోగించుకున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడిన విద్యార్థి నాయకులు రాష్ట్ర ఏర్పాటు తరువాత ఉద్యోగాలు చేసుకుంటే వారిని నిర్దాక్షిణ్యంగా తొలగించారన్నారు. సాటి ప్రొఫెసర్లను వేధించాడని, అవమానించాడని, ప్రశ్నించిన విద్యార్థి నాయకులను జైళ్లలో పెట్టించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఓయూ భూములు అన్యాక్రాంతం అవుతుంటే ఏనాడూ స్పందించలేదన్నారు.

విలువైన ఓయూ భూములను లీజుల పేరిట ప్రయివేటు వ్యక్తులకు అప్పగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతుంటే.. వీసీ మాత్రం ఒక కొత్త బిల్డింగ్ నిర్మాణం చేపట్టారని విమర్శించారు. అర్బన్ సెంటర్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పి దానికి డైరెక్టర్‌గా ప్రొ.కుమార్ మోలుగారంను నియమించారని, వీరిద్దరూ కలిసి అందులో ఉద్యోగులుగా పనిచేసే 15 మందిని అకారణంగా తొలగించారని అన్నారు. చివరకు ఆ సెంటర్‌ను మూసివేసే దశకు తీసుకొచ్చారన్నారు. ఓయూ చరిత్రలో రవీందర్ పాలన ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షుడు పోమాల అంబేద్కర్, చంద్రశేఖర్, పోతరాజు వెంకటేశ్వర్లు, నవీన్, ప్రవీణ్, శ్రీను, సత్యం, రాజేందర్, అవినాష్, రవికుమార్ పాల్గొన్నారు.

రేపు ఎడ్‌సెట్ రాతపరీక్ష

- 33,879 మంది దరఖాస్తు
- 79 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఎడ్ కోర్సులో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్ రాతపరీక్ష గురువారం ఆన్‌లైన్‌లో జరగనుంది. ఈ మేరకు ఎడ్‌సెట్ కన్వీనర్ టి మృణాళిని మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎడ్‌సెట్‌కు 33,879 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. గురువారం రెండు విడతల్లో ఎడ్‌సెట్ రాతపరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి విడతలో 16,929 మంది, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు రెండో విడతలో 16,950 మంది రాతపరీక్షలకు హాజరవుతారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 79 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, కర్నూల్‌లో రెండు పరీక్షా కేంద్రాలున్నాయని తెలిపారు.

హాల్‌టికెట్లను ఇంకా డౌన్‌లోడ్ చేసుకోని అభ్యర్థులు వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. రాతపరీక్షలకు 90 నిమిషాల ముందు నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిస్తామని పేర్కొన్నారు. ఉదయం విడతకు 8.30 గంటల నుంచి, మధ్యాహ్నం విడతకు 12.30 గంటల నుంచి అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లేందుకు అవకాశముందని తెలిపారు.

పరీక్ష ప్రారంభమైన తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఎడ్‌సెట్ రాతపరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. ఇతర వివరాలకు https:// edcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఏపీ మాదిరిగా వేతనాలివ్వాలి

- మున్సిపాల్టీ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి
- పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు చెల్లించాలి
- కారోబారు,బిల్‌కలెక్టర్లకు స్పెషల్ స్టేషన్ కల్పించాలి :
- సీఎం రేవంత్‌రెడ్డికి సీఐటీయూ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మున్సిపాల్టీల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్న మాదిరిగానే వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలనీ, కారోబారు, బిల్‌కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని కోరారు. జీపీ, మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేసే లోపు వేతనాలు పెంచి పెండింగ్ సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి వారు మంగళవారం లేఖ రాశారు. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, గ్రామపంచాయతీల్లో 52,000 మంది మల్టీపర్పస్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌డ్-పే తదితర పద్ధతుల్లో కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. వారికి పని భద్రత లేదని వాపోయారు. అనేక మంది కార్మికులు మ్యాన్ హోల్స్, సెప్టిక్ ట్యాంక్‌లు శుభ్రం చేసే సమయంలో, రాత్రిపూట పనులు చేసే సమయంలో అతివేగంగా వచ్చే వాహనాల కింద పడి అనేక మంది ప్రమాదాల్లో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఇన్సూరెన్స్, ప్రమాదబీమాలేవీ లేవని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని తెలిపారు. ఏపీలో మున్సిపాల్టీ డ్రైవర్లు, మ్యాన్‌హోల్స్‌లలో పనిచేసే కార్మికులకు రూ.24,500, ఇతర సిబ్బందికి రూ.21 వేలు ఇస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఏపీ మాదిరిగానే వేతనాలివ్వాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 60ని జారీ చేసి అమలు చేయడంలో విఫలమైందని వాపోయారు. అందరికీ కలిపి గుండుగుత్తగా జీఓలో పేర్కొన్న తక్కువ వేతనాలున్న కేటగిరీ వేతనాలు చెల్లిస్తున్న విషయాన్ని ఎత్తిచూపారు. పంచాయతీల్లో కార్మికులకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.9,500 వేతనాన్ని అదనంగా నియమించిన కార్మికులకు పంపిణీ చేయడం వల్ల నెలకు రూ.3,500 నుంచి రూ.4 వేలు మాత్రమే అందుతున్నాయని పేర్కొన్నారు. ఆ వేతనాలను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా గ్రామ పంచాయితీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలనీ, కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. కారోబార్, బిల్ కలెక్టర్లు, గుమస్తాలను సహాయ కార్యదర్శులు (స్పెషల్ స్టేటస్)గా నియమించాలనీ, జీఓ నెం.51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని విన్నవించారు. పాత కేటగిరీలను పునరుద్ధరించాలనీ, కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని సీఎం సరిదిద్దాలని కోరారు.

తీన్మార్ మల్లన్నకు లక్షకు పైగా మెజార్టీ పక్కా..

- ఈ ఉప ఎన్నికకు సూత్రధారులెవరో పట్టభద్రులకు తెలుసు
- బీఆర్ఎస్, బీజేపీకి ఓట్లడిగే నైతిక హక్కు లేదు :

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపును కేసీఆర్ ముక్కు నేలకు రాసినా ఆపలేరని, లక్షా పాతికవేల మెజారిటీతో ఘన విజయం సాధించడం పక్కా అని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో పాలేరు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్నపై 100 కేసులు ఉన్నాయని బీఆర్ఎస్ వారు అంటున్నారని, కానీ గత ముఖ్యమంత్రి నియంతపోకడను, ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించినందుకే ఈ అక్రమ కేసులు బనాయించి.. జైల్లో పెట్టి పైశాచికానందం పొందారని ఆరోపించారు. గత ఎన్నికల్లోనే తీన్మార్ మల్లన్న గెలిచేవాడని, గట్టి పోటీ ఇచ్చారని.. కేసీఆర్ తిమ్మిని బమ్మి చేసి గట్టెక్కారని విమర్శించారు. ఈ ఉప ఎన్నిక బీఆర్ఎస్ వైఫల్యంతో వచ్చిందని.. పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నను గెలిపించి, ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ నమ్మించి అధికారంలోకి వచ్చిన బీజేపీ.. ఆ తర్వాత ప్రభుత్వరంగ సంస్థలను అమ్మి.. ఉన్న ఉపాధి అవకాశాలను దెబ్బతీసిందని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ ఆటలు సాగవని, లోక్‌సభ ఎన్నికల్లో ఉన్న కొద్ది సీట్లూ ఊడతాయని అన్నారు.

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ఇకపై కేసీఆర్, కేటీఆర్ కుతంత్రాలు చెల్లబోవని అన్నారు. బీఆర్ఎస్ పట్టభద్రులను రోడ్డున పడేసిందని, వారి స్వార్థానికే ఈ ఉప ఎన్నిక వచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ వారు అమెరికా నుంచి అభ్యర్థిని దించారని, తాను చదివింది సర్కారు బడిలోనే అయినా వందమందికి విద్యా బోధన చేయిస్తున్నానని అన్నారు. ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచానని, కేసులకు బెదరలేదని, ప్రాణం ఉన్నంతవరకు జనం బాటలోనే నడుస్తానని చెప్పారు. పట్టభద్రులు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ రఘునాథ్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మెన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీపీఐ నాయకులు దండి సురేష్, జెడ్పీటీసీ బెల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ ఆఫీసర్లకు పెండింగ్ వేతనాలివ్వండి

- మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో నూతనంగా నియమితులైన నాలుగు వేల మంది నర్సింగ్ ఆఫీసర్లకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని వైద్యారోగ్యశాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఏడు వేల మంది నర్సింగ్ ఆఫీసర్ల నియామక ఘనతను తన ఖాతాలో వేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, వారికి జీతాలు మాత్రం చెల్లించడం లేదని ఎద్దేవా చేశారు.

ఈ మేరకు మంగళవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. రాష్ట్ర వైద్య విద్య సంచాలకుల పరిధిలో నియమితులైన నాలుగు వేల మంది జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నట్టు లేని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవాలు గుర్తించాలని కోరారు.

గుట్టలు గుట్టలుగా దొడ్డు బియ్యం

- వినియోగం తక్కువ... దిగుబడి ఎక్కువ
- ఏటా పెరుగుతున్న సాగు
- సీఎంఆర్‌లో 98 శాతం అవే
- సన్నాల వైపు మళ్లించేందుకు సర్కార్ యత్నాలు
- రూ.500 బోనస్ ఫలితమిచ్చేనా?



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా భారీగా దొడ్డు బియ్యం నిల్వలు పేరుకుపోతున్నాయి. ప్రతి సీజన్లో రాష్ట్రంలోని రైతులు పెద్ద మొత్తంలో దొడ్డు రకం వడ్లను సాగు చేస్తున్నారు. దీంతో వాటి నిల్వలు పెరిగిపోతుండగా, అటు సన్న రకాలకు కొరత ఏర్పడుతోంది. వీటి మధ్య వ్యత్యాసాన్ని తగ్గించేందుకే రాష్ట్ర ప్రభుత్వం సన్నాలను ప్రోత్సహించాలని నిశ్చయించింది. వచ్చే సీజన్ నుంచి సన్న వడ్లకు ప్రతి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం ఏ మేరకు ఫలితమిస్తుందో వేచి చూడాలి.

డిమాండ్, సప్లై అధారంగా నడిచే నేటి మార్కెట్ ప్రపంచంలో అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి... ఏ సరుకుల ధరలు ఎప్పుడు పాతాళానికి పడి పోతాయో... ఎప్పుడు ఆకాశాన్నంటుతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో మార్కెట్లో సన్న బియ్యం రేట్లు వినియోగదారులకు అందనంత ఎత్తుకు పెరిగిపోతున్నాయి. ఏటా ఖరీఫ్, రబీ రెండు పంట సీజన్లలోనూ కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ద్వారా సేకరించిన బియ్యాన్ని రాష్ట్రంలో ప్రజాపంపిణీ అవసరాలకు ప్రభుత్వం వినియోగిస్తున్నది. ఒకవైపు రైతుల నుంచి సేకరించిన దొడ్డు బియ్యం నిల్వలు పేరుకుపోతుంటే, మరో వైపు సన్న బియ్యం కోటా మన రాష్ట్ర పంపిణీ అవసరాలకు కూడా సరిపోవటం లేదు. రేషన్ షాపుల ద్వారా (రాష్ట్ర ప్రభుత్వ కార్డులు, జాతీయ ఆహార భద్రత కార్డుల కింద) ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థకు అవసరం. (36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సమానం) ఇటీవల దొడ్డు బియ్యం తినేందుకు రేషన్ కార్డుదారులు ఇష్టపడటం లేదు. చాలా చోట్ల వీటిని అమ్ముకుంటున్న ఉదంతాలున్నాయి. అందుకే సన్నాల సాగు పెరిగితే రాష్ట్రంలోని రేషన్ షాపుల ద్వారా కూడా ఈ బియ్యాన్ని పంపిణీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్ర సివిల్ సప్లయిస్ విభాగం ఏటా సేకరిస్తున్న బియ్యంలో 98 శాతం దొడ్డు రకాలు ఉండగా, కేవలం రెండు శాతం మాత్రమే సన్న రకాలు ఉంటున్నాయి. దొడ్డు రకంతో పోలిస్తే సన్న ధాన్యాల దిగుబడి కొంత తగ్గుతుంది. అందుకే రైతులు దొడ్డు రకం ధాన్యం ఎక్కువగా సాగు చేస్తున్నారు. గడిచిన రెండేండ్లలో దొడ్డు బియ్యం సాగు భారీగా పెరిగిపోయి సన్న ధాన్యాల సాగు గణనీయంగా తగ్గిపోయింది. కానీ మార్కెట్లో సన్న రకాల డిమాండ్, వినియోగం ఎక్కువగా ఉంది. అందుకే ధరలు రోజు రోజుకు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ నేపథ్యంలో సన్న రకాల వరి సాగు పెరిగేలా రైతులను ప్రోత్సహించేందుకు వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి వాటికి రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది. సన్నాల సాగుతో రైతులకు వచ్చే దిగుబడి నష్టాన్ని పూడ్చడం వల్ల వారు దొడ్డు వడ్ల సాగు వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది.

రాష్ట్రంలో 2019-20 నుంచి ధాన్యం దిగుబడి (లక్షల మెట్రిక్ టన్నుల్లో)

క్రసం	సంవత్సరం	దొడ్డువడ్ల దిగుబడి	సన్నవడ్ల దిగుబడి
1)	2019-20	91.45	86.79
2)	20-2021	125.51	93.01
3).	20-2122	105.90	96.26
4)	2022-23	178.46	79.74
5).	2023-24	174.18	86.26

చిత్తశుద్ధి ఉంటే ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

- ఆ తర్వాతే ఓట్లు అడగాలి :మాజీమంత్రి ఈటల రాజేందర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ పార్టీ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ఆ తర్వాతే ఓట్లు అడగాలని మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర నాయకులు ఈటల రాజేందర్ అన్నారు. హనుమకొండ నయీంనగర్ వాగ్దేవి కాలేజీలో మంగళవారం కాలేజీలు, ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఈటల పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు వచ్చినప్పుడే ఉపాధ్యాయ, నిరుద్యోగుల, కాలేజీల, పాఠశాలల సమస్యలు గుర్తుకు వస్తాయా ? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ.7500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, వాటిని చెల్లించే నిజాయితీ ఉందా ? అని అన్నారు. లక్షల మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా, కేవలం కాంట్రాక్టర్స్‌కి బిల్లులు చెల్లించడానికే ప్రాధాన్యత ఇస్తారా అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు నెలకు రూ.4వేల భృతి ఇస్తామని ప్రియాంకాగాంధీతో చెప్పించారు కదా ఆరు నెలలైనా ఆ ఊసే లేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉండగా, 2023 జులైలో కొత్త పీఆర్సీ రావాల్సి ఉన్నా ఇప్పటివరకు చెల్లించలేదన్నారు.

కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి దెబ్బ తగిలింది కాబట్టి బండకేసి కొట్టారని, తమరికి కూడా ఇది తప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీని గెలిపిస్తే పిల్లిలాగా కూర్చుంటారు తప్ప పట్టభద్రుల కోసం చేసేదేమీ ఉండదని, అందుకే ప్రశ్నించే గొంతుక గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, రావు పద్మ, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, వాగ్దేవి కళాశాల యాజమాన్యం సిహెచ్. దేవేందర్ రెడ్డి, డాక్టర్ విజయచందర్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ కల్పించాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య




నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతుల ప్రక్రియ చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖాళీలను భర్తీ చేసి, అర్హులైన ఉపాధ్యాయులందరికీ ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పాఠశాలలు ఏర్పాటు చేస్తామనడం స్వాగతించదగ్గదే అయినప్పటికీ ప్రస్తుతం ఉన్న బడుల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరగాలంటే పాఠశాలలో నమోదు కోసం ఇప్పటినుండే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షులు శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి ఇందురావ్, ఉపాధ్యక్షుడు హేమంత్ షిండే, కోశాధికారి రమేష్, నాయకులు తిరుపతి, బాదిరావు, అన్నపూర్ణ, రాజేష్, కిరణ్ ఉన్నారు.

ఆహార ద్రవ్యోల్బణానికి రెక్కలు

- అన్నదాతకు నష్టాన్నే మిగిల్చిన మోడీ విధానాలు
- ఎదుగూ బొదుగూ లేని ఆదాయంతో ప్రజల బెంబేలు
- ఆకాశాన్ని తాకిన నిత్యావసరాల ధరలు



న్యూఢిల్లీ : బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో 'మోడీ కీ గ్యారంటీ' అనే పదం 66 చోట్ల కన్పిస్తుంది. ఒక పేజీలో అయితే పాతిక సార్లు దర్శనమిచ్చింది. 'ద్రవ్యోల్బణం' అనే మాట కూడా అనేక చోట్ల కన్పిస్తోంది. గత దశాబ్ద కాలంలో ద్రవ్యోల్బణాన్ని తగ్గించామని, అధిక వృద్ధి రేటు సాధించామని, ద్రవ్య సుస్థిరత చేకూర్చామని బీజేపీ ప్రణాళిక తెలిపింది. దీనిని కొనసాగిస్తామని, భారత ఆర్థిక శక్తిని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చింది. అయితే బీజేపీ వాదనలో ఏ మాత్రం వాస్తవం లేదని గణాంకాలు చెబుతున్నాయి.

మార్కెట్ నియంత్రణలే కారణం

ఆహార ధరలను తగ్గించడానికి మోడీ ప్రభుత్వం వ్యవసాయోత్పత్తులపై కఠినమైన మార్కెట్ నియంత్రణలు తీసుకొచ్చింది. ద్రవ్యోల్బణాన్ని అదుపులో... అంటే 4 శాతంగా ఉంచాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడానికి రైతులు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని నోబెల్ బహుమతి గ్రహీత, ఆర్థికవేత్త అభిజిత్ బెనర్జీ వ్యాఖ్యానించారు. దేశీయ ఆహార ధరలను అదుపులో ఉంచడానికి ప్రభుత్వం తరచుగా వ్యవసాయ ఎగుమతులపై నిషేధం విధించడంతో ఈ పరిస్థితి ఉత్పన్నమైంది. ఎగుమతులపై నిషేధం విధించడంతో కొన్ని ఆహార వస్తువుల ధరలు తగ్గినప్పటికీ రైతులు బాగా నష్టపోయారు. 2014-24 మధ్యకాలంలో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గినా ఆహార ద్రవ్యోల్బణం మాత్రం పెరుగుతూనే ఉంది.

2016 జూన్‌లో అది 22 నెలల గరిష్ట స్థాయికి చేరింది. టమాటాలు సహా కూరగాయల ధరలు పెరగడమే దీనికి కారణం.

దశాబ్దం గడిచినా ఆదాయం పెరగలేదు

2023 ఏప్రిల్-జూలై మధ్యకాలంలో మొత్తం ద్రవ్యోల్బణంలో ఆహార ద్రవ్యోల్బణం వాటా 87 శాతంగా ఉంది. ఇదే కాలంలో ఆహార ద్రవ్యోల్బణంలో పెరుగుతున్న కూరగాయల ధరల వాటా 80 శాతంగా దేశ జనాభాలో 60 శాతం మంది రోజుకు రూ.250 ఆదాయంతో సరిపెట్టుకుంటున్న పరిస్థితుల్లో ధరాఘాతాన్ని వారు ఎలా తట్టుకోగలరు? అయితే ఆహార ద్రవ్యోల్బణం అనేది కొత్త సమస్యేమీ కాదు. కానీ వేతనాల్లో పెరుగుదల లేకపోవడం, నిరుద్యోగ సమస్య అధికం కావడం వల్ల ఆహార ద్రవ్యోల్బణం అదుపు తప్పుతోంది. ఉద్యోగుల జీతాలు, స్వయం ఉపాధి పొందే వారి వేతనాలు 2014 నుండి 2024 వరకూ ఎదుగూ బొదుగూ లేకుండా అలాగే ఉండిపోయాయి. వాస్తవానికి వ్యవసాయ కార్మికుల వేతనాలు గత దశాబ్ద కాలంలో ప్రతి ఏటా 1.3 శాతం మేర తగ్గుతున్నాయి. మొత్తంగా చూస్తే పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ప్రజల ఆదాయం పెరగడం లేదన్నది సుస్పష్టం.

యూపీఏపై విమర్శలు

ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచామని చెప్పుకుంటున్న మోడీ పాలనలో గత సంవత్సరం దేశంలోని పలు ప్రాంతాల్లో కిలో టమాటాల ధర రూ.350 పలికిన విషయం తెలిసిందే. 2014లో అధికారంలోకి రావడానికి ముందు మోడీ ఓ సందర్భంలో మాట్లాడుతూ 'యూపీఏ పాలనలో దేశంలో ద్రవ్యోల్బణం బాగా పెరిగింది. తప్పుడు విధానాలు అనుసరించడం, ధరల పెరుగుదలను అదుపు చేసేందుకు సరైన ప్రణాళిక లేకపోవడమే దీనికి కారణం. పెరుగుతున్న ధరల నుంచి ప్రజలకు ఊరట కలిగించేందుకు ప్రభుత్వం ఏమీ చేయలేకపోయింది' అని విమర్శించారు. ఆనాడు యూపీఏ ప్రభుత్వంపై విమర్శలు చేసిన మోడీ, తన హయాంలో కూడా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయారు.



పెద్దల సభకు మోసగాళ్లను పంపొద్దు

- ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయం
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పెద్దల సభలకు మేధావులను పంపాలే కానీ మోసగాళ్లను కాదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీగార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థుల గుణగణాలను చూసి గ్రాడ్యుయేట్లు ఓట్లేసి గెలిపించాలన్నారు. ఈ ఉప ఎన్నికల్లో రాకేశ్‌రెడ్డి గెలుపు ఎప్పుడో ఖాయమైందన్నారు. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌కు అవకాశమిస్తే అడుగడుగునా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు. బ్లాక్‌మెయిల్ దందా చేసే కాంగ్రెస్ అభ్యర్థిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ఒక్క ఉద్యోగ నియామకం కాలేదని, తమ ప్రభుత్వంలో ఇచ్చిన జాబ్‌లకే అపాయింట్‌మెంట్ లెటర్లు పంచుతూ సీఎం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గ్రాడ్యుయేట్ ఎన్నికలలో విద్యావంతునికి పట్టం కడతారా..? బ్లాక్‌మెయిలర్‌కు పట్టం కడతారా నిరుద్యోగులే ఆలోచించాలన్నారు.

56 కేసులు ఉన్న బ్లాక్ మెయిల్ అభ్యర్థికి ఓటు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపిస్తుందన్నారు. మంచి నాయకున్ని ఎన్నుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో నాలుగుసార్లు గెలిచి విజయఢంకా మోగించామని, ఈసారి కూడా విజయం తమదేనన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోసం అందరికీ అర్థమైందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. తనను గెలిపించాలని కోరారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సన్నాహక సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, పార్లమెంట్ అభ్యర్థులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్, కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కుమార్, బూడిద భిక్షమయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ పాల్గొన్నారు.

నమ్మకద్రోహం చేస్తే రాజకీయ భవిష్యత్తు అంధకారం : బూర



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజకీయాల్లో నమ్మకం అతి ముఖ్యమైనదనీ, ప్రజలకు నమ్మకద్రోహం చేస్తే రాజకీయ భవిష్యత్తు అంధకారం అవుతుందని సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్యగౌడ్ సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం పదవి శాశ్వతం కాదనీ, ప్రజల కోసం చేసే మంచి పనులే శాశ్వతమని చెప్పారు. మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుంటే రాజకీయంగా కాలగర్భంలో కలవక తప్పదని హెచ్చరించారు.

రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్పులు సుమారు రూ. 7 వేల కోట్లు పెండింగులో ఉన్నాయనీ, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే సుమారు రూ. 4 వేల కోట్లు పాత కాంట్రాక్టులకు బిల్లులు చెల్లించిందనీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడానికి ఎందుకు చేతులు రావడం లేదని ప్రశ్నించారు.

ఆరోగ్య శ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలనీ, రూ. 10 లక్షల ఆరోగ్య శ్రీ కార్డులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఆన్‌లైన్‌లో అప్లై చేసుకునేలా వెసులుబాటు కల్పించాలని కోరారు. ధాన్యానికి బోనస్ ఇవ్వాలని కోరారు. వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు డీఏను రిలీజ్ చేసి పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం!

- 24న వాయుగుండంగా మారే అవకాశం
- రాష్ట్రంలో నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వానలు
- మళ్లీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందనీ, బుధవారం వరకల్లా అల్పపీడనం ఏర్పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. ఈ అల్పపీడనం 24వ తేదీ నాటికి వాయుగుండంగా బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ వాయుగుండం ఈశాన్యదిక్కులోనే కదులుతూ మరింత బలపడే అవకాశముందని పేర్కొంది. రాష్ట్రంలో బుధ, గురు వారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో వర్షం పడే సూచనలున్నాయి. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికను వాతావరణ శాఖ జారీ చేసింది. ఆ జాబితాలో ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. అక్కడక్కడా తేలికపాటి వర్షం, చిరుజల్లులు పడొచ్చు. మంగళవారం ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం తిమ్మారావుపేటలో అత్యధికంగా 3.53 సెంటీమీటర్ల వర్షం కురిసింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షం పడింది. రాష్ట్రంలో 39 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. మరోవైపు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మళ్లీ 44 డిగ్రీలకు చేరువయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా అర్లి(టి)లో అత్యధికంగా 43.9 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది.

అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలు

అర్లి(టి) (ఆదిలాబాద్)	43.9 డిగ్రీలు
కొండాపూర్(మంచిర్యాల)	43.4 డిగ్రీలు
వయిల్‌పూర్(నిజామాబాద్)	43.4 డిగ్రీలు
అసిఫాబాద్(కొమ్రంభీమ్ అసిఫాబాద్)	43.2 డిగ్రీలు
చాప్రాల(ఆదిలాబాద్)	43.2 డిగ్రీలు

ఐపీఎల్‌లో నేడు
బెంగళూర్ X రాజస్థాన్
వేదిక : అహ్మదాబాద్, రా. 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..





బెర్త్‌లు కొట్టినోళ్లకే పారిస్ టికెట్

భారత రెజ్లింగ్ సమాఖ్య కీలక నిర్ణయం

నో ట్రయల్స్

న్యూఢిల్లీ : 2024 పారిస్ ఒలింపిక్స్ సెలక్షన్ ట్రయల్స్‌పై భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం సమావేశమైన డబ్ల్యూఎఫ్ఐ సెలక్షన్ కమిటీ.. ఎటువంటి సెలక్షన్ ట్రయల్స్ లేకుండానే పారిస్ ఒలింపిక్స్ బెర్త్‌లు ఖరారు చేసింది. ఒలింపిక్స్ కోటా బెర్త్ సాధించిన రెజ్లర్లకే ఈ సారి పోటీల్లో తలపడే అవకాశం కల్పిస్తున్నాం. గతంలో మాదిరి ఒలింపిక్స్‌లో పోటీపడే రెజ్లర్లను ఎంపిక చేసేందుకు ఎటువంటి సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించటం లేదు. ఈ మేరకు ఏడుగురు సభ్యుల సెలక్షన్ కమిటీ మంగళవారం ప్రకటించింది. ' వినేశ్ ఫోగట్ మినహా ఐదుగురు రెజ్లర్లు ట్రయల్స్ నిర్వహించకుండా నేరుగా పారిస్‌కు పంపించాలని డబ్ల్యూఎఫ్ఐకి లేఖ రాశారు. ఈసారి ఒలింపిక్స్‌లో పోటీపడే రెజ్లర్లను ఎంపిక చేసేందుకు ట్రయల్స్ అవసరం లేదని సెలక్షన్ కమిటీ నిర్ణయించింది' అని డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు సంజయ్ సింగ్ తెలిపారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ నుంచి ఆరుగురు రెజ్లర్లు పోటీపడనున్నారు. ఇందులో ఐదుగురు మహిళా రెజ్లర్లు కాగా.. మెన్స్ విభాగంలో ఓ రెజ్లర్ అర్హత సాధించాడు.

భారత రెజ్లింగ్ సమాఖ్య తాజా నిర్ణయంతో ఒలింపిక్ మెడలిస్ట్ రవి దహియ ఆశలు ఆవిరయ్యాయి. మెన్స్ 57 కేజీల విభాగంలో భారత్‌కు ఓ కోటా బెర్త్ ఉంది. ఈ విభాగంలో రవి దహియ పోటీపడేందుకు ఆసక్తి చూపించాడు. కానీ ట్రయల్స్ లేకపోవటంతో ఒలింపిక్ కోటా బెర్త్ సాధించిన రెజ్లర్ షెరావత్ పారిస్‌కు వెళ్లనున్నాడు. వినేశ్ ఫోగట్ 50 కేజీల విభాగంలో కోటా బెర్త్ సాధించింది. కానీ 53 కేజీల విభాగంలో అంతిమ్‌తో పోటీపడేందుకు వినేశ్ ఫోగట్ ట్రయల్స్ కోసం ఎదురుచూసింది. పారిస్ ఒలింపిక్స్ ఎంతో సమయం లేదని, ఇప్పుడు ట్రయల్స్ నిర్వహణతో రెజ్లర్లకు ఏమైనా గాయాలు తగిలితే పతక అవకాశాలకు గండి పడుతుందని సెలక్షన్ కమిటీ భావించింది. అయితే, ఈ మినహాయింపు 2024 ఒలింపిక్స్‌కు మాత్రమే వర్తిస్తుందని డబ్ల్యూఎఫ్ఐ తెలిపింది. డబ్ల్యూఎఫ్ఐ నిబంధనల ప్రకారం టాప్-3 రెజ్లర్లు పోటీపడగా అందులో విజేత.. కోటా బెర్త్ సాధించిన రెజ్లర్‌తో ఫైనల్లో తలపడాల్సి ఉంటుంది. ఫైనల్లో గెలుపొందిన రెజ్లర్ ఒలింపిక్స్‌లో భారత్ తరఫున పోటీపడే అవకాశం దక్కించుకుంటారు.

ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన రెజ్లర్లు : వినేశ్ ఫోగట్ (50 కేజీలు), అంతిమ్ పంగాల్ (53 కేజీలు), అన్షు మాలిక్ (57 కేజీలు), నిశా దహియ (68 కేజీలు), రితిక హుడా (76 కేజీలు). షెరావత్ (57 కేజీలు).

ఫైనల్లో కోల్‌కత

- క్వాలిఫయర్‌లో సన్‌రైజర్స్ చిత్తు
- 3 వికెట్లతో విజృంభించిన స్టార్క్
- ఛేదనలో శ్రేయస్, వెంకటేశ్ జోరు
- హైదరాబాద్ 159/10, కోల్‌కత 164/2



కోల్‌కత నైట్‌రైడర్స్ ఐపీఎల్ 2024 ఫైనల్లోకి ప్రవేశించింది. క్వాలిఫయర్ 1లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను చిత్తు చేసిన కోల్‌కత నైట్‌రైడర్స్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. శ్రేయస్ అయ్యర్ (58 నాటౌట్), వెంకటేశ్ అయ్యర్ (51 నాటౌట్) అర్థ సెంచరీలతో 160 పరుగుల లక్ష్యాన్ని 13.4 ఓవర్లలోనే ఊదేసింది. మిచెల్ స్టార్క్ (3/34) విజృంభణతో సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలుత 159 పరుగులకే కుప్పకూలింది.

నవతెలంగాణ-అహ్మదాబాద్

అహ్మదాబాద్‌లో అయ్యర్స్ అదరగొట్టారు. శ్రేయస్ అయ్యర్ (58 నాటౌట్, 24 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులు) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో మెరువగా.. వెంకటేశ్ అయ్యర్ (51 నాటౌట్, 28 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులు) అజేయ అర్థ సెంచరీతో చెలరేగాడు. గుర్బాజ్ (23), నరైన్ (21) మంచి ఆరంభాన్ని ఇవ్వగా.. అయ్యర్లు అజేయంగా మూడో వికెట్‌కు 44 బంతుల్లోనే 97 పరుగులు జోడించారు. 13.4 ఓవర్లలోనే లాంఛనం ముగించి కోల్‌కత నైట్‌రైడర్స్‌ను ఐపీఎల్ 17వ సీజన్ ఫైనల్లోకి చేర్చారు. అంతకుముందు పేసర్ మిచెల్ స్టార్క్ (3/34) నిప్పులు చెరిగే ప్రదర్శనతో సన్‌రైజర్స్ హైదరాబాద్ 19.3 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలింది. రాహుల్ త్రిపాఠి (55, 35 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), హెన్రిచ్ క్లాసెన్ (32, 21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), పాట్ కమిన్స్ (30, 24 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) రాణించారు. ట్రావిశ్ హెడ్ (0), అభిషేక్ శర్మ (3), నితీశ్ కుమార్ (9) నిరాశపరిచారు.

మొతెరాలో అదే వ్యథ : ఈ సీజన్‌లో అహ్మదాబాద్ మొతెరా మైదానం సన్‌రైజర్స్‌కు కలిసి రాలేదు. ఇక్కడ గ్రూప్ దశలో గుజరాత్‌తో మ్యాచ్‌లోనూ హైదరాబాద్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. క్వాలిఫయర్ 1లో టాస్ నెగ్గిన పాట్ కమిన్స్ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. పవర్‌ప్లేలో ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మ విధ్వంసం కోసం ఎదురుచూసిన అభిమానులకు.. కొత్త బంతితో మిచెల్ స్టార్క్ షాక్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ రెండో బంతికే ట్రావిశ్ హెడ్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. అభిషేక్ శర్మను వైభవ్ అరోరా అవుట్ చేశాడు. విధ్వంసక ఓపెనర్లు ఇద్దరూ ఒక్క బౌండరీ బాదకుండానే వెనుదిరిగారు. దీంతో పవర్‌ప్లేలో కోల్‌కత నైటరైడర్స్ పైచేయి సాధించింది. నితీశ్ కుమార్ రెడ్డి (9), షాబాజ్ అహ్మద్ (0)లను వరుస బంతుల్లో అవుట్ చేసిన స్టార్క్ సన్‌రైజర్స్‌ను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాడు. 6 ఓవర్ల అనంతరం హైదరాబాద్ 45/4తో నిలిచింది.

రాణించిన రాహుల్, క్లాసెన్ : కష్ట సమయంలో రాహుల్ త్రిపాఠి (55), హెన్రిచ్ క్లాసెన్ (32) ఆదుకున్నారు. ఐదో వికెట్‌కు 37 బంతుల్లోనే 62 పరుగులు జోడించారు. రాహుల్ త్రిపాఠి దూకుడుగా ఆడాడు. ఏడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 29 బంతుల్లో అర్థ సెంచరీ సాధించాడు. మిడిల్ ఓవర్లలో వరుణ్ చక్రవర్తి గట్టి దెబ్బకొట్టాడు. ప్రమాదకర క్లాసెన్‌ను సాగనంపి కోల్‌కతను ముందంజలో నిలిపాడు. రాహుల్ త్రిపాఠి నిష్క్రమణ తర్వాత ఇంపాక్ట్ ప్లేయర్ సన్వీర్ సింగ్ (0), భువనేశ్వర్ కుమార్ (0) తేలిపోయారు. 126/9తో నిలిచిన హైదరాబాద్‌కు పాట్ కమిన్స్ (30) గౌరవప్రద స్కోరు అందించాడు.



నిలిచేదెవరో?

- బెంగళూర్‌తో రాజస్థాన్ అమీతుమీ
- నేడు ఐపీఎల్ ఎలిమినేటర్ పోరు

నవతెలంగాణ-అహ్మదాబాద్

ఐపీఎల్ 17వ సీజన్ ప్లే ఆఫ్స్‌కు చేరేందుకు ఇప్పటికే ఆరు ఎలిమినేటర్ తరహా మ్యాచులు ఆడిన రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ నేడు కీలక సమరానికి సిద్ధమైంది. రాజస్థాన్ రాయల్స్‌తో ఎలిమినేటర్ పోరులో చావోరేవో తేల్చుకునేందుకు సై అంటుంది. గ్రూప్ దశ ప్రథమార్థంలో వరుస విజయాలు సాధించిన రాజస్థాన్ రాయల్.. గత ఐదు మ్యాచుల్లో గెలుపు రుచి ఎరుగదు. లీగ్ దశ ప్రథమార్థంలో వరస పరాజయాలు చవిచూసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ గత ఆరు మ్యాచుల్లో స్ఫూర్తిదాయక విజయాలు నమోదు చేసింది. రాజస్థాన్ రాయల్స్ కీలక ఆటగాళ్లు ఫామ్ కోల్పోగా.. బెంగళూర్ శిబిరంలో అందరూ జోరందుకున్నారు. టాప్-4లో నిలిచేందుకు ఆరు మ్యాచుల్లో ప్రత్యర్థులతో చావోరేవో తేల్చుకున్న బెంగళూర్ నేడు రాజస్థాన్ రాయల్స్‌తో సమరానికి సై అంటోంది. రాయల్ చాలెంజర్స్ బెంగళూర్, రాజస్థాన్ రాయల్స్ ఎలిమినేటర్ పోరు నేడు.

మరో చాన్స్ లేదు! : ఎలిమినేటర్‌లో తలపడే జట్లకు ఫైనల్స్ రేసులో నిలిచేందుకు మరో అవకాశం లేదు. ఈ మ్యాచ్‌లో ఓడితే నేరుగా ఇంటిముఖం పట్టాల్సిందే. అయితే, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ ప్రస్తుతం భీకర ఫామ్‌లో ఉంది. లీగ్ దశ ఆరంభంలో బెంగళూర్ రన్‌రేట్ 9.54 కాగా ఇప్పుడు 11.03. ఆర్సీబీ బౌలర్ల ఎకానమీ తొలి దశలో 10.70 కాగా.. ఇప్పుడు 9.22. ఇటు బ్యాటర్లు రన్‌రేట్‌లో, అటు బౌలర్లు ఎకానమీలో ఉత్తమ ప్రదర్శన చేస్తున్నారు. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ ద్వితీయార్థంలో చెత్త గణాంకాలు నమోదు చేసింది. రన్‌రేట్ 9.07తో అట్టడుగు స్థానంలో నిలిచింది. జోశ్ బట్లర్ దూరం కావటం, యశస్వి జైస్వాల్ ఫామ్ కోల్పోవటం, సంజు శాంసన్ నిలకడ లేమి రాయల్స్‌ను దెబ్బతీసింది. రియాన్ పరాగ్ ఒక్కడే రాయల్స్ శిబిరంలో మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇందుకు భిన్నమైన పరిస్థితి ఆర్సీబీ డ్రెస్సింగ్‌రూమ్‌లో ఉంది. డుప్లెసిస్, విరాట్ కోహ్లి, రజత్ పాటిదార్, దినేశ్ కార్తీక్, కామెరూన్ గ్రీన్‌లు మంచి ఫామ్‌లో ఉన్నారు. బౌలర్లు సైతం అంచనాలకు తగ్గట్టు రాణిస్తున్నారు. ఫామ్ పరంగా రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ నేడు ఎలిమినేటర్‌లో ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయగలిగితే రాజస్థాన్ రాయల్స్ విజయావకాశాలు గణనీయంగా పెరిగేందుకు అవకాశం ఉంది.

ఎలిమినేటర్ మ్యాచ్‌కు ఎటువంటి వర్షం సూచనలు లేవని వాతావరణ శాఖ తెలిపింది. క్వాలిఫయర్ 1 తరహాలోనే ఈ మ్యాచ్‌కు మిశ్రమ మట్టితో (ఎర్ర, నల్ల మట్టి)తో తయారు చేసిన పిచ్‌ను అందించే అవకాశం ఉంది. టాస్ నెగ్గిన తొలుత బౌలింగ్ ఎంచుకునేందుకు మొగ్గుచూపవచ్చు.

ట్రెసా, గాయత్రి ముందంజ



కౌలాలంపూర్ : కామన్‌వెల్త్ క్రీడల మెడలిస్ట్ యువ జోడీ గాయత్రి పుల్లెల, ట్రెసా జాలి జోడీ మలేషియా ఓపెన్‌లో శుభారంభం చేసింది. మహిళల డబుల్స్ విభాగంలో భారత అమ్మాయిలు తొలి రౌండ్లో విజయం సాధించారు. ఏడో సీడ్ గాయత్రి, ట్రెసాలు 21-14, 21-10తో వరుస గేముల్లో చైనీస్ తైపీ షట్లర్లు హుయాంగ్, లియాంగ్‌లను చిత్తు చేశారు. పురుషుల సింగిల్స్ అర్హత రౌండ్‌లో భారత షట్లర్లు నిరాశపరిచారు. సతీశ్ కుమార్ కరుణాకరన్, ఆయుశ్ శెట్టి, శంకర్ సుబ్రమణియం, కార్తికేయ గుల్షన్ కుమార్‌లు ప్రధాన టోర్నీకి చేరుకోలేకపోయారు. మహిళల సింగిల్స్ అర్హత రౌండ్‌లో తాన్య హేమంత్, మహిళల డబుల్స్‌లో పాలక్ అరోర, ఉన్నతీ హుడాలు సైతం నిరాశపరిచారు.

సింధు టైటిల్ వేట : పారిస్ ఒలింపిక్స్ ముంగిట అగ్రశ్రేణి షట్లర్ పి.వి సింధు ఓ టైటిల్ విజయం కోసం ఎదురుచూస్తుంది. ఈ సీజన్లో సింధు పెద్దగా రాణించలేదు. గాయం నుంచి కోలుకుని మెరుగ్గా ఆడుతున్నా.. కీలక మ్యాచుల్లో తడబాటుకు గురవుతోంది. మహిళల సింగిల్స్‌లో నేడు తొలి రౌండ్లో స్కాట్లాండ్ షట్లర్ క్రిస్టీ గిల్మోర్‌తో సింధు తలపడనుంది. అష్మిత చాలిహ, ఉన్నతి హుడా, ఆకర్షి కశ్యప్‌లు బరిలో నిలిచారు. మెన్స్ సింగిల్స్ విభాగంలో కిరణ్ జార్జ్ ఒక్కడే పోటీలో నిలిచాడు.

ఏసీబీకి చిక్కిన భారీ తిమింగలం

- సీసీఎస్ ఏసీపీ నివాసంలో నోట్ల కట్టలు
- 13 చోట్ల సోదాలు, భారీగా ఆస్తుల గుర్తింపు
- హైదరాబాద్, విజయవాడలో ఇండ్లు
- స్నేహితుల ఇండ్లలోనూ సోదాలు



నవతెలంగాణ- ప్రత్యేక ప్రతినిధి

ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వర్‌రావు ఇండ్లల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ అశోక్‌నగర్‌లో ఉమా మహేశ్వర్‌రావు నివాసం ఉంటున్న అశోకా అపార్టుమెంట్‌లోని 504 ఫ్లాట్‌తో పాటు అదే అపార్టుమెంట్‌లోని మరో రెండు ఫ్లాట్స్‌లో మంగళవారం సోదాలు చేశారు. సీసీఎస్ కార్యాలయం, నగరంలోని ఇద్దరు స్నేహితుల ఇండ్లు, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో రెండు చోట్లతో పాటు మొత్తం 13 చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఇప్పటి వరకు పలు కీలక డాక్యుమెంట్లతోపాటు 17 ప్రాపర్టీస్‌ను గుర్తించారు. శామీర్‌పేట్‌లో విల్లా, ఘట్‌కేసర్‌లో 5 ప్లాట్స్, రూ.40లక్షలు, 65 తులాల బంగారాన్ని సీజ్ చేశారు. మార్కెట్ విలువ ప్రకారం దాదాపు రూ. 3 కోట్లా 50 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ రెట్టింపు ఉంటుంది. రెండు లాకర్లను గుర్తించారు. ఇబ్రహీంపట్నం ఏసీపీగా పనిచేసిన సమయంలో అక్రమార్జనతో భారీగా ఆస్తులు కూడబెట్టారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు ప్రస్తుతం పనిచేస్తున్న సీసీఎస్‌లో పలు కేసుల్లో ముడుపులు తీసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధితులకు న్యాయం చేయకుండా నిందితులకు మద్దతు పలుకుతున్నారని పలువురు సోదాలు జరుగుతున్న అతని నివాసం వద్దకు వచ్చి అధికారులకు మొరపెట్టుకున్నారు. వివిధ ఆరోపణలపై ఉమా మహేశ్వర్‌రావు ఇప్పటికే రెండు సార్లు సస్పెండ్ అయ్యారు.

కస్టడీకి తీసుకొని దర్యాప్తు చేస్తాం
ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుదీంద్ర

సాహితీ ఇన్‌ఫ్రా కేసులో డబ్బులు డిమాండ్ చేసినట్టు అభియోగాలు రావడంతో సీసీఎస్‌లో ఏసీపీగా పనిచేస్తున్న ఉమా మహేశ్వర్‌రావు ఇంట్లో సోదాలు నిర్వహించామని ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుదీంద్ర తెలిపారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఉమా మహేశ్వర్‌రావును అరెస్టు చేశామన్నారు. ఉమామహేశ్వరావు డైరీలో సందీప్ అనే పేరు గుర్తించామని చెప్పారు. సందీప్ ఎవరో దర్యాప్తులో తెలుసుకుని విచారిస్తామని తెలిపారు. బుధవారం ఉమామహేశ్వర్‌రావును మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెడతామని, ఆ తర్వాత కస్టడీకి తీసుకుని లోతుగా దర్యాప్తు చేస్తామని వివరించారు.

ఆరు గ్యారెంటీల అమలేమైంది...?

- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలేమైందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పంటకు మాత్రమే బోనస్ రూ.500 ఇస్తామనటం సరిగాదన్నారు. ఎన్నికలకు ముందు వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ రైతులకు చెప్పిందని గుర్తు చేశారు. ఓట్లు దండుకోవడం కోసమే సీఎం రైతులను మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని చెప్పారు. తడిసిన ధాన్యాన్ని ఇప్పటి వరకు మంత్రులు పరిశీలించలేదన్నారు. రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్న అంశంపై క్యాబినెట్ మీటింగ్‌లో చర్చ జరిగిందా...? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గొంతు కోసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు పతనం చేస్తారని హెచ్చరించారు.

ఇకపై ప్రతీ బడి.. అమ్మ ఒడి..

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించి జూన్ 10 లోగా పూర్తి చేయాలని ఆయన ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రూ.25 వేలలోపు ఖర్చయ్యే పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలే చేపడతాయి. అంతకు మించి, రూ.లక్ష వరకు ఖర్చయ్యే పనులకు ఎంపీడీవో, రూ. లక్ష దాటిన పనులకు జిల్లా కలెక్టర్ల అనుమతిలో చేపట్టాల్సి ఉంటుంది. పాఠశాలల్లో కిటికీలు, తలుపులు, ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మతులను ఆయా కమిటీలు చేపట్టనున్నాయి. ఇందుకవసరమైన దాదాపు రూ.600 కోట్లను ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది. సంఘాల మహిళలపై భారం పడకుండా ఆదర్శ కమిటీలు చేపట్టే పనులకు రూ.25 వేలు అడ్వాన్సుగా ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వీటితోపాటు పాఠశాల విద్యార్థులకు అవసరమైన యూనిఫారాలను కుట్టే పనులను కూడా సర్కారు స్వయం సహాయక సంఘాలకే అప్పగించింది. దీంతో వాటిల్లోని మహిళలకు స్థానికంగా ఉపాధి దొరుకుతుందనీ, అంతమేరకు ఆదాయం సమకూరుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఈసారి బడిబాట కార్యక్రమాన్ని కూడా తల్లుల కమిటీ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరుగుతుందనీ, తల్లుల పర్యవేక్షణ పెంచటం ద్వారా బడిలో చేరే ఆడ పిల్లల సంఖ్య కూడా పెరుగుతుందని భావిస్తోంది. తద్వారా ప్రయివేటు బడులపై మోజును తగ్గించటమేగాక నాణ్యమైన విద్యనందించే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించటంలో స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని అంచనా వేస్తోంది.

తిరుమలలో సీఎం

తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం తిరుపతికి వెళ్లారు. తన మనవడి పుట్టు వెంట్రుకలను రేవంత్ కుటుంబ సభ్యులు స్వామి వారికి సమర్పించనున్నారు. ఇందుకోసం మంగళవారం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో తిరుమలకు కుటుంబ సమేతంగా చేరుకున్నారు. రోడ్డు మార్గాన శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరి వెళ్లారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

అక్కడి నుంచి తిరిగి ఆయన బుధవారం హైదరాబాద్‌కు చేరుకుంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి తొలిసారిగా వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్వాగతం పలికారు. అధికారులు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.



రాజీవ్‌గాంధీకి రేవంత్ ఘన నివాళి

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఐటీ రంగ అభివృద్ధికి ఆయన బాటలు వేశారని కొనియాడారు. మంగళవారం హైదరాబాద్‌లోని పంజాగుట్ట చౌరస్తాలో ఉన్న రాజీవ్ విగ్రహానికి సీఎం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జీ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కె జానారెడ్డి మాజీ ఎంపీ వి హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మల్‌రెడ్డి రాంరెడ్డి , కార్పొరేటర్ విజయారెడ్డి, ఇందిరా శోభన్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో 'యూ' ట్యాక్స్ వసూలు

- రూ.930 కోట్ల కుంభకోణం.. చేతులు మారిన రూ.500 కోట్లు
- రూ.100 కోట్లను కాంగ్రెస్ అధిష్టానానికి పంపిన మంత్రి ఉత్తమ్
- దీనిపై అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించాలి : బీజేపీ ఎల్పీ నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ధాన్యం కొనుగోళ్ల విషయంలో 'యూ' ట్యాక్స్ పేరుతో రూ.930 కోట్ల కుంభకోణం జరిగిందనీ, ఇప్పటికే రూ.500 కోట్లు చేతులు మారగా అందులో రూ.100 కోట్లను కాంగ్రెస్ అధిష్టానానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పంపారని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో శాఖల వారీగా ఎవరికి వారుగా టోల్ గేట్లను ఏర్పాటు చేసుకున్నారనీ, సివిల్ సప్లయ్‌లో ధాన్యం కొనుగోలు కుంభకోణం ఒక టోల్ గేట్ మాత్రమేనని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వరి ధాన్యం కొనుగోళ్లలో తాలు, తేమ పేరుతో 40 కేజీల బస్తాకు 4 నుంచి 5 కిలోల ధాన్యాన్ని అదనంగా తూకం వేస్తూ క్వింటాలుకు 10-12 శాతం ధాన్యాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సంవత్సరానికి కోటి 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతున్నట్లు తెలుస్తోందనీ, అందులో 13 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుంచి అధికంగా క్వాంటా చేస్తున్నారని విమర్శించారు. రశీదులు లేకుండా రైతుల నుంచి అధికంగా కొల్లగొడుతున్న రూ. 1600 కోట్ల విలువైన ధాన్యం ఎవరి ఖాతాలోకి వెళ్తోందంటూ నిలదీశారు. అందులో అధికారులు, సంబంధిత మంత్రి వాటా ఎంత అని ప్రశ్నించారు.

తన సహచర మంత్రులు ఢిల్లీకి డబ్బులు పంపుతుండంతో తాను ఎక్కడ వెనుకబడిపోతానో అన్న భయంతో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఢిల్లీ అధిష్టానానికి పంపారని ఆరోపించారు. సీఎంఆర్ కింద రూ.25 వేల కోట్ల ధాన్యం రైస్‌మిల్లర్ల దగ్గర ఉందన్నారు. రైతులకు డబ్బులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్న రైస్ మిల్లర్లకు సంబంధించిన డేటా ఉందా? డిఫాల్టర్ల వివరాలున్నాయా? లేవా? అనే విషయాన్ని స్పష్టం చేయాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల అవినీతిపై సీఎం రేవంత్‌రెడ్డి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి అమ్ముతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పటం దారుణమన్నారు. సన్నవడ్లు నల్లగొండ జిల్లాలోనే పండుతాయనీ, మంత్రి ఉత్తమ్ తన జిల్లా రైతులకు న్యాయం జరిగితే చాలని భావిస్తే సరిపోదని అన్నారు.

హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కవి యాకూబ్, ఆర్.వాసు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులుగా కవి యాకూబ్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.వాసు(నవతెలంగాణ) ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం పదవీ కాలం రెండేండ్ల పాటు ఉంటుంది. మంగళవారం హైదరాబాద్ బుక్ ఫెయిర్ జనరల్ బాడీ హైదరాబాద్‌లో సమావేశం జరిగింది. అందులో గతేడాది వరకు నిర్వహించిన కార్యక్రమాలు, ఆదాయవ్యయాలపై చర్చించారు. అనంతరం బుక్‌ఫెయిర్ ఎన్నికలను ఎమెస్కో విజయకుమార్, వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఉపాధ్యక్షు లుగా శోభన్‌బాబు, 'మలుపు' బాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా సూరిబాబు, 'మంచిపుస్తకం' సురేష్, కోశాధికారిగా నారాయణ రెడ్డి(నవచేతన) ఎన్నికయ్యారు.



ఆయా ప్రచురణ సంస్థల నుంచి జనార్ధన గుప్తా, విజయరావు, మధుకర్, కోటేశ్వరరావు, శ్రీకాంత్, 'భూమి' శ్రీనివాస్, సాంబశివరావు, కుమార్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఉండనున్నారు. సమావేశంలో రెండేండ్లుగా బాధ్యతలు నిర్వహించిన పాత కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ ఒక తీర్మానాన్ని అమోదించారు.



దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో మే 21 నుంచి జూన్ 02 వరకు నిర్వహించే జిల్లాస్థాయి రూరల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్-2024 ప్రారంభోత్సవానికి క్రీడాకారుల ఆహ్వానం మేరకు హాజరై కొబ్బరి కాయ కొట్టి ఇరు జట్ల సభ్యుల ముఖ పరిచయం అనంతరం టాస్ వేసి కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో లింగయ్య, మల్లేష్, శివకుమార్, నరేష్, కేశవులు, మహేందర్, క్రికెట్ అసోసియేషన్ టీం, క్రీడాకారులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దోమ




సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహిచారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు దేశ ప్రజలు ఎప్పటికీ మరువరన్నారు. ప్రజాసేవలో ఉండగా ఆయనను బలిదానం తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబిసి వైస్ చైర్మెన్ చౌకి రవికుమార్ పటేల్, రాజేందర్ యాదవ్, రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షులు మహమ్మద్ గౌస్, నర్సింగ్ రావు ప్రకాష్ భట్టాచార్య అరవింద్ తదితరులు పాల్గొన్నారు
నవతెలంగాణ-సంతోషనగర్

ప్రయాణాలు సాఫీగా జరిగేనా?







- రేడియల్ రోడ్డు మరమ్మత్తులు ఎప్పుడో..

నవతెలంగాణ- నాగోల్

హైదరాబాద్‌లోని ఎల్బీనగర్-ఉప్పల్ ప్రధాన రహదారి నుంచి నాగోల్ బండ్లగూడ మీదుగా ఓఆర్ఆర్ కు వెళ్లే రేడియల్ రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలు ఏర్పడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పట్లో ఈ రేడియల్ రోడ్డు మరమ్మతులు జరిగి ప్రయాణాలు సాఫీగా జరిగేనా అని వారు ప్రశ్నిస్తున్నారు.

ఎటువంటి ట్రాఫిక్ సమస్య ఎదుర్కోకుండా నేరుగా వాహనాలు ఔటర్ పైకి చేరాలనే ఉద్దేశంతో ఏడేండ్ల కిందట నాగోల్ నుంచి బండ్లగూడ, ఆనంద్ నగర్ చౌరస్తా మీదుగా గౌరెల్లి వరకు ఓఆర్ఆర్‌కు అనుసంధానంగా ఈ రేడియల్ రోడ్డును నిర్మించారు. ఈ మార్గంలో వేగ నియంత్రికలు కూడా ఏర్పాటుకు సైతం హెచ్ఎండీఏ అనుమతించలేదని తెలిసింది. దీంతో వేగ నియంత్రికలు లేకపోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా నాగోల్ నుండి మత్తు గూడ వరకు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న రేడియల్ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారింది. నిత్యం వందల సంఖ్యలో భారీ ,మధ్య తరహా, చిన్న వాహనాల రాకపోకలు కొనసాగుతూ ఉండడంతో గుంతల మయంగా మారిన రోడ్డుతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

బండ్లగూడ చౌరస్తా, ఆనంద్ నగర్ చౌరస్తా ,మోర్ సూపర్ మార్కెట్లతో పాటు తదితర ప్రాంతాలలో రేడియల్ రోడ్డు ధ్వంసమై గుంతలు ఏర్పడ్డాయి. డ్రయినేజీ , తాగునీటి, విద్యుత్ తదితర వనరుల కల్పనల కోసం తవ్వినవి కొన్ని కాగా మరికొన్ని అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టడంతో రోడ్డుపై కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి.

బండ్లగూడ చౌరస్తాలో గత సంవత్సరం డ్రయినేజీ సమస్య తలెత్తడంతో దాని మరమత్తులు చేపడుతున్న తరుణంలో భూగర్భ విద్యుత్ కేబుల్ వైర్లు దెబ్బతిన్నాయని పెద్ద ఎత్తున జేసీబీలు పెట్టి మరమ్మతులు చేపట్టి నెలలు గడిచిపోతున్నా దానిని పూర్తిస్థాయిలో చేపట్ట లేకపోయారనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా అసలే ఒకవైపు ఇరుకుగా ఉన్న ఈ రహదారి లో నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్నామని, ఇది చాలక మరోవైపు నెలల తరబడి మరమ్మతులకు నోచుకోక గుంతల రోడ్లపై ప్రయాణాలు సాగించి వెన్నెముక, మెడ నొప్పులు, తదితర అనారోగ్యాల బారిన పడాల్సి వస్తున్నదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ,సిబ్బంది కంటి తుడుపు చర్యలుగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అస్తవ్యస్తంగా అవుతున్న నాగోల్ రేడియల్ రోడ్డు నిర్వహణపై దృష్టి సారించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టి ఇబ్బందులను తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు.

దీనిపై జీహెచ్ఎంసీ ఏఈ రాకేష్‌ను దీనిపై వివరణ కోరగా రేడియల్ రోడ్డుపై ఉన్న గుంతలలో బిటి ఫిల్లింగ్, వెట్ ఫిల్లింగ్ చేయడం జరిగిందని కానీ ఇటీవల కురిసిన వర్షాలకు వచ్చిన వరదల్లో తొలగిపోయిందని చెప్పారు. వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా తిరిగి మరోసారి ఫిల్లింగ్ చేస్తామని స్పష్టం చేశారు. నాగోల్ నుండి మత్తుగూడ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి జీహెచ్ఎంసీ కమిషనర్ అనుమతి కూడా లభించిందని ఎన్నికల ప్రక్రియ ముగియగానే పనులు ప్రారంభించనున్నట్టు ఏఈ తెలిపారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి



- నూతన చట్టాలపై పోలీసులు అవగాహన పెంచుకోవాలి
- రాచకొండ సీపీ తరుణ్ జోషి

నవతెలంగాణ-సిటీబ్యూరో

శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని రాచకొండ సీపీ తరుణ్ జోషి తెలిపారు. ప్రస్తుత ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతంగా సత్వర సేవలు అందించే ఉద్దేశంతో నేరేడ్‌మెట్‌లోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం స్టేషన్ హౌజ్ అధికారులకు, బ్లూ కోల్ట్స్, పెట్రోమొబైల్స్ సిబ్బందికి అధునాతన కంప్యూటర్లు, ల్యాప్ టాప్స్, టాబ్లెట్స్ అందించారు. సుమారు 1.33 కోట్ల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన 170 ట్యాబ్లెట్స్, 18 ల్యాప్ టాప్స్, 80 అధునాతన డెస్క్ టాప్ కంప్యూటర్లను వివిధ స్టేషన్లకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతవాతావరణంలో పూర్తి చేయడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచిం చారు. వివిధ నేరాల్లో బాధితుల ఫిర్యాదుల నమోదులో ఎటువంటి సాంకేతిక పరమైన జాప్యం లేకుండా చూడడమే కాకుండా, పోలీసుల దైనందిన విధి నిర్వహణలో వివిధ కేసుల విచారణలో ఉపయోగపడేలా అత్యాధునిక సాఫ్ట్ వేర్ కలిగిన ట్యాబ్లెట్స్, డెస్క్ టాప్ కంప్యూటర్లు, ల్యాప్ టాప్స్ అందిస్తున్నామని తెలిపారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతీ ఒక్కరికీ సాంకేతిక పరిజ్ఞానం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సాధారణ నేరాలతో పాటుగా, రోజు రోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లలో అధికశాతం సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఉన్నత విద్యావంతులు కావడం మంచి పరిణామం అని తెలిపారు. ప్రజలకు సత్వర సేవలు అందించే లక్ష్యంతో ప్రతీ ఒక్కరూ పని చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణ తమ బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూలై ఒకటవ తేదీ నుంచి భారత ప్రభుత్వ నూతన నేర న్యాయ చట్టాలు-2023 అమలులోకి రానున్న తరుణంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించవలసిన నూతన విధానాల మీద సిబ్బందికి అవగాహన కల్పించేందుకు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియంలకు సంబంధించిన పలు చట్టాల న్యాయశాస్త్ర గ్రంథాలను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు ఇతర పోలీసు విభాగాలకు అందించారు. ఈ నూతన నేరన్యాయచట్టాల మీద సిబ్బంది అందరికీ సంపూర్ణ పరిజ్ఞానం మరియు అవగహన కల్పించేందుకు లా అండ్ ఆర్డర్ విభాగంతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులతో పాటు అన్ని స్థాయిల సిబ్బందికి జోన్ల వారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, సైబర్ క్రైమ్ డీసీపీ చంద్ర మోహన్, అదనపు డీసీపీ నరసింహారెడ్డి, ఏసీపీ ఐటీ సెల్ నరేందర్ గౌడ్, పలు స్టేషన్ల హౌజ్ అధికారులు, పెట్రోల్ కార్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి



- వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు
- కమిషనర్ వాణిరెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి అన్నారు. మంగళవారం జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న వర్షాల పట్ల మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శిథిలావస్థకు చేరుకున్న భవనాల్లో నివాసం ఉండొద్దని తెలియజేస్తూ, మున్సిపల్ సిబ్బంది శిథిల భవనాలకు సంబంధించిన నివేదిక సమర్పించాలని తదనుగుణంగా నోటీసులు జారి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు కాలనీలలో చెత్త చెదారం లేకుండా,డ్రయినేజీలు శుభ్రం చేయటం, రోడ్లపై వర్షం నీరు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వర్షం నీరు రోడ్లపై,గోతుల్లో చేరి ఈగలు,దోమలకు నిలయాలుగా మారి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉంటుందన్నారు. వర్షపు నీరు ఆగడం, డ్రయినేజీ లికేజ్ వంటి సమస్యలు తలెత్తిన మున్సిపల్ కార్యాలయంలోని టోల్ ఫ్రీ నెంబర్ కు వివిధ కాలనీల ప్రజలు ఫోన్ చేసి సమస్యలను మున్సిపల్ అధికారులకు,సిబ్బందికి తెలుపగలరన్నారు. టోల్ ఫ్రీ నెంబర్. 7330877393 కు ఫోన్ చేయాలని సూచించారు. సమావేశంలో మేనేజర్ సుదర్శన్, డీఈఈ వెంకన్న,రిటైయిడ్ ఫారెస్ట్ అధికారి సుధీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్,వార్డు అధికారులు, బిల్కలెక్టర్లు, సిబ్బందిపాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ అందరికీ ఆదర్శం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అందరికీ ఆదర్శమని పీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి ఎల్మేటి అమరేందర్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో పూల మాలలు వేసిని వాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, బాలునాయక్, మాజీ జెడ్పీటీసీ బంగారు సత్యనారాయణ,మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, జగన్, రాఘవేందర్ రెడ్డి, వంగేటి మధుసూదన్ రెడ్డి, అచ్చన శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పీసీసీ మెంబర్ ఎల్మేటి అమరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మహేశ్వరం అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నాయకులు బంగారి సత్యనారాయణ, చప్పిడి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ వర్ధంతి



నవతెలంగాణ-బడంగ్ పేట్

జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరామ్ కాలనీలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం కాంగ్రెస్ అధ్యక్షులు మస్న రవికుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక అభివద్ధి ఆద్యుడు, పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన గొప్ప నాయకులు దేశ సౌభ్రాదత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు రాజీవ్ గాంధీ జీవితం అందరికీ ఆదర్శమన్నారు. పార్టీ నాయకులు దాసరి నరసింహ, కెంచ శ్రీకాంత్ బాబు, బాలాజీ, మాజీ వార్డు నెంబర్ కర్ణమ్మ, శాంతమ్మ, డాక్టర్ మనోజ్ కుమార్, ఖడ్గం శ్రీహరి,జార్పటి ఆంజనేయులు, కరుణాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె మహమ్మద్ ఆధ్వర్యంలో ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నసీర్ ,బషీర్ ,అహ్మద్, ఆహముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

వైద్య శిబిరాలను కార్మికులు సద్వినియోగించుకోవాలి



నవతెలంగాణ-బడంగ్ పేట్

ఉచిత వైద్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సీఐటీయూ నాయకులు సి.కష్ణ అన్నారు. మంగళవారం బాలాపూర్ మండలంలోని బాలాజీ నగర్ కాలనీ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో సీఎస్‌సీ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సీఐటీయూ నాయకులు సి.కష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మికుల సంఘం రంగారెడ్డి జిల్లా కోశాధికారి గోకమల్ల చైతన్య, నాగోల్ డివిజన్ కోశాధికారి ఎండి. లతీఫ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించి వారికి మందులను అందజేశామన్నారు. అదే విధంగా కార్మికులు ఇన్సూరెన్స్ కార్డు లేని వాళ్లందరూ తప్పకుండా తీసుకోవాలని, మన బోర్డులో ఉండే సంక్షేమ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో కార్మికులకు ఏదైనా సమస్యలు ఉన్నా తమ దష్టికి తీసుకురావాలని, అనునిత్యం మీ వెంట ఉండి సీఐటీయూ సంఘం కార్మికుల కోసం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీఎస్‌సీ హెల్త్ కేర్ డాక్టర్లు సమీర్,సుజాత, స్వప్న, వెంకట్ సిబ్బంది శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీ రంగ అభివృద్ధికి బాటలు వేసింది రాజీవ్ గాంధీనే



- కాంగ్రెస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేతరి దర్శన్

నవతెలంగాణ-తుర్కయంజాల్

దేశంలో ఐటీ రంగ వృద్ధికి బాటలు వేసింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేతరి దర్శన్ కొనియాడారు. మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని తుర్కయంజాల్‌లో నిర్వహించారు. రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానిగా దేశానికి రాజీవ్ చేసిన సేవలను కాంగ్రెస్ నేతలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మేతరి దర్శన్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చిన్న వయసులోనే ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి పాలనలో అందరి మన్ననలు పొందారన్నారు. దేశంలో టెలి కమ్యూనికేషన్ అభివద్ధి చేశారని తెలిపారు. జాతీయ విద్యా విధానాన్ని దేశమంతటా విస్తరించే విదంగా రాజీవ్ కషి చేశారని, ఇందులో భాగంగా జవహర్ నవోదయ విద్యాల యాల ను స్థాపించారన్నారు. దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీని ఎంతగానో ప్రోత్సహించారన్నారు. దేశంలో కంప్యూటర్ల వినియోగానికి ఊతమిచ్చి, సూపర్ కంప్యూటర్ల రూపకల్పనకు ప్రోత్సాహాన్ని అందించారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను సరళీకతం చేసి, పారిశ్రామిక ఉత్పత్తిని పెంచేందుకు అనేక కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, సుజత్ అలీ, జీవీ స్వామి గౌడ్, గుండా లింగమయ్య, వస్పరి రమేష్, కొల్లూరు నిరంజన్ రెడ్డి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ తహశీల్దార్ కార్యాలయం తరలించిన పాపం కాంగ్రెస్‌దే



- అఖిలపక్షం నాయకులు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

బాలాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని బడంగ్ పేటకు తరలించినందుకు నిరసనగా మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం వివిధ పార్టీల నాయకుల, కుల సంఘాల నాయకులతో కలిసి బాలాపూర్ గ్రామంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సరూర్ నగర్ మండలంలోనే బాలాపూర్ గ్రామం గుండెకాయ లాంటిదని, అలాంటి గ్రామంలో మంజూరైన ప్రభుత్వ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటే బాలపూర్ గ్రామస్తుల ఆత్మ అభిమానాన్ని ఆత్మ గౌరవాన్ని కాపాడుకుంటూ చూస్తూ ఊరుకోలేక నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాలాపూర్ గ్రామంలో గతంలో మంజూరైన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం గతంలో మీర్‌పేట్‌కు తరలించారని, బాలాపూర్ పోలీస్ స్టేషన్ మల్లాపూర్ గ్రామానికి తరలించారన్నారు. అయితే రాష్ట్రం ఏర్పడిన తరువాత బాలాపూర్ మేజర్ గ్రామపంచాయతీని గుర్తించి గత పాలకులు బాలాపూర్ గ్రామాన్ని మండలంగా గుర్తించటం జరిగిందన్నారు. గత ప్రజా ప్రతినిధులు కొట్లాడి తెచ్చుకున్న మండల తహశీల్దార్ కార్యాలయాన్ని బడంగ్ పేట్ కు తరలించటం బాలాపూర్ గ్రామస్తులు అవమానకరంగా భావించాల్సి ఉందన్నారు. బాలాపూర్ మండల పేరు ఒకరిది ఊరొకరిదిగా అన్నట్టుగా బాలాపూర్ పరిస్థితి కనిపిస్తోందన్నారు. గ్రామ ప్రజా ప్రతినిధులు ఈ విషయంలో నోరు మెదపడకపోవడం ఏంటని ప్రశ్నించారు. బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని బడంగ్ పేటకు ఎందుకు తరలించారో అధికారులు బాలాపూర్ గ్రామస్తులకు వివరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఓట్ల రాజకీయాలు తప్ప ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలు పట్టవన్నారు. ప్రజా ప్రతినిధులకు రానున్న కాలంలో బాలాపూర్ గ్రామ ప్రజలే బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అదేవిధంగా మిగత కార్పొరేటర్లు అధికార కాంగ్రెస్‌లో ఉండి ప్రభుత్వ కార్యాలయాన్ని తరలిస్తుంటే ఎందుకు ఖండించలేదని, నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే బాలాపూర్ మండల కార్యాలయాన్ని తిరిగి బాలాపూర్ కు రప్పించవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యాలయం వెళ్ళటానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బాధ్యులని చెప్తున్న కొంతమంది నాయకులు అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని, తిరిగి తీసుకురావాల్సిన బాధ్యతగా మేయర్ డిప్యూటీ మేయర్, కార్పరేటర్లకు ఉందన్నారు. కార్యక్రమంలో కొలను శంకర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వంగేటి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, రఘునందన్ చారి, కోఆప్షన్ సభ్యులు, రజక సంఘం రాష్ట్ర నాయకులు అంజా బ్రాజ్, గడ్డం వెంకటేష్, బీజేపీ ఎస్సీ మోర్చా సభ్యులు, పోరెడి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు చిగిరింత నరసిహ్మా రెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి,తిమ్మణి గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు నీటి సరఫరాకు అంతరాయం



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ నుంచి నాగోల్ వెళ్లే దారిలో వాటర్ పైపు లైన్ లీకేజీల కారణంగా వెంకటేశ్వర కాలనీ, రాజ్యలక్ష్మి థియేటర్, సూర్యానగర్, రాజీవ్ నగర్ కాలనీలకు రెండు రోజులు నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు వాటర్ బోర్డు అధికారులు తెలిపారు. రెండు రోజుల్లో మరమ్మతులు చేసి నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

- బాలాజీ నగర్ ఏఈ వీరన్న

నవతెలంగాణ-జవహర్‌నగర్

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమై మరమ్మత్తు పనులలో వేగం పెంచారు. విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్న కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని బాలాజీ నగర్ ఏఈ వీరన్న ఒక ప్రకటనలో తెలిపారు. జవహర్ నగర్ లోని 33/11కేవీ శివాజీ నగర్ ఫీడర్ పరిధిలో నేడు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు శ్రీ రామ్ నగర్, శివాజీ నగర్, సుక్కమ్మ కుంట, విఘ్నేశ్వర కాలనీ, సంతోష్ నగర్, కాలనీలు మరియు 33/11కేవీ బాలాజీ నగర్ సబ్‌స్టేషన్ నుంచి వెలువడే 11కేవీ సాయిబాబా ఫీడర్‌లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి 5 గంటల వరకు మార్కెట్ రోడ్, సిల్వర్ సీగల్లీ, ముత్తుస్వామి కాలనీ, మోహన్‌రావు కాలనీ, వెంకటేశ్వర కాలనీ, భక్త బాయి కాలనీ, వీరభద్ర కాలనీ, ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ, సుస్మిత నగర్, ఆనంద్ నగర్ కాలనీలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

స్థాయికి మించి మాట్లాడితే బాగుండదు



- కిడ్నాప్ అనేది ఒక పెద్ద హై డ్రామ
- బీఆర్ఎస్ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-బోడుప్పల్

మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్‌రెడ్డికి లేదని పీర్జాదిగూడ కాంగ్రెస్ నాయకులు సుక్క జయేందర్, బొట్టుమంచి సునీల్, కేతవాత్ సుభాష్, కాటపాక కుమార్, చింతల నరసింహరెడ్డి, జైరాం, ముత్యాలు, కాటపాక భరత్, శ్రీను నాయక్‌లు అన్నారు. మంగళవారం పీర్జాదిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిపై రఘువర్ధన్‌రెడ్డి మరికొందరు బీఆర్ఎస్ నాయకులు స్థాయికి మించి విమర్శలు చేస్తున్నారని అది మంచి పద్ధతి కాదన్నారు. ఆదివారం రాత్రి మేయర్ వెంకట్ రెడ్డి అండ్ కో ఆడిన కిడ్నాప్ హైడ్రామ రక్తి కట్టలేదని, దాంతో ఎం చేయాలో తెలియక సుధీర్‌రెడ్డిపై అనవసరపు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పెద్ద మనుషులను విమర్శిస్తే ఎప్పటికీ పెద్దవాళ్లు కాబోరని అన్నారు. కాంగ్రెస్ నాయకులపై మాట్లాడే ముందు నోరు అదుపులో ఉంచుకోవాలన్నారు. లేని పక్షంలో సరైన విధంగా సమాధానం చెప్తామని హెచ్చరించారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ మేయర్ చేసిన అవినీతి అక్రమాలను లెక్కలతో సహా నిరూపిస్తామన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

లయన్స్ క్లబ్ ఆఫ్ ఏఎస్‌రావు నగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయి రాం నగర్, రేణుక ఎల్లమ్మ ఆలయం దగ్గర లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీదేవి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని క్లబ్ వ్యవస్థాపక సభ్యులు లయన్ ఆర్పీ సేథ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చుట్టు పక్కల కాలనీల ప్రజలు వైద్య శిబిరంలో పరీక్షలను చేయించుకోవడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో పేదలు నివసించే ప్రాంతాల్లో మరిన్ని క్యాంపులు నిర్వహిస్తామన్నారు. ప్లానెట్ ఆప్టికల్స్ సునీల్ నాయకత్వంలో డాక్టర్ అనీల్ బృందం కంటి పరీక్షలు చేశారు. పద్మసాయి డెంటల్ తరపున డాక్టర్ దినేష్ బృందం దంత పరీక్షలు నిర్వహించారు. రవికుమార్ ఆధ్వర్యంలో సన్‌సీడ్ హాస్పిటల్ డాక్టర్లు బీపీ, షుగర్ తోపాటు జనరల్ పరీక్షలు చేసి 150 మంది రోగులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ తరపున విజయకుమార్ కంతేటి, చనమోలు వరప్రసాద్, సి.చందన్ రాజు, రవికుమార్, పిజె.రెడ్డి, నాయకులు సాగర్ స్వామి, అశోక్‌గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సిద్ధులు, ఆనంద్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కాలనీలో ప్రభుదాస్ పర్యటన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో డ్రయినేజీ వాటర్ పొంగి కాలనీ రోడ్ల పారుతుండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో వేసిన పైప్ లైన్ సరిపోవట్లేదని దానివల్ల డ్రయినేజీ వాటర్ పొంగి వ్యర్థాలు రోడ్లపైకి చేరి దుర్వాసన వస్తుందని పేర్కొన్నారు. దీంతో ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారని, సమస్యపై తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఆయన వెంట వాటర్ వర్క్స్ మేనేజర్ వేణుగోపాల్, మధు ముదిరాజ్, నాయకులు వాసు చారి, భీష్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప కల్యాణంలో పాల్గొన్న ప్రభాకర్



నవతెలంగాణ-కాప్రా

మల్లాపురం డివిజన్‌లో నిర్వహిస్తున్న బీరప్ప కల్యాణ మహోత్సవానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ మంగళవారం హాజరయ్యారు. ఆయన వెంట మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి మునిగంటి రాం ప్రదీప్, కురుమ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

'సెట్విన్' విద్యార్థులకు పరీక్షల నిర్వహణ

- పరిశీలించిన సెట్విన్ ఎం.డీ. వేణుగోపాల్ రావు



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ సెంటర్‌లో వివిధ వృత్తి, విద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల విధానాన్ని సెట్విన్ ఎం.డీ. వేణుగోపాల్‌రావు, మేడిపల్లి సెంటర్ ఇన్‌చార్జి వనజతో కలిసి పరిశీలించారు. సెట్విన్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, ఏసీ, ఫ్రిడ్జ్, మొబైల్ రిపేరింగ్, మగ్గం వర్క్స్, జ్యూట్, పేపర్ బ్యాగ్ తదితర కోర్సుల్లో వివిధ శిక్షణా కేంద్రాల్లో శిక్షణ పొందిన 450 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని వనజ తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పరీక్షల నిర్వహణకు విద్యార్థులకు అవసమైన మౌలిక వసతులు కల్పించామని, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికేట్ అందజేస్తామని తెలిపారు. వచ్చే వారం నుంచి కొత్త బ్యాచ్‌లకు శిక్షణ తరగతులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. నగరంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పలు చోట్ల రాజీవ్ గాంధీకి నివాళ్లు



నవతెలంగాణ-అల్వాల్

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా అల్వాల్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు హనుమంతరావు ఇంటి దగ్గర రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ..40 ఏండ్లకే ప్రధానమంత్రిగా దేశాన్ని సాంకేతిక రంగాన్ని పరిచయం చేశారని తెలిపారు. 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించి బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్‌రెడ్డి, చంద్రశేఖర్, కార్పొరేటర్ జితేంద్రనాథ్, ఎస్కే అప్సర్, సీఎల్ యాదగిరి, కృష్ణగౌడ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, భాస్కర్, శివకుమార్, సూర్య కిరణ్, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, బలవంత రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రఘునాథ్, సంజీవ్ కుమార్, సాయి కుమార్, బాల్‌రెడ్డి, రాజయ్య తదితరులున్నారు.

ఉప్పల్‌లో..

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను రామంతాపూర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో



నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎస్సీసెల్, బీసీ సెల్ నాయకులు, ఎన్ఎస్ యూఐ నాయకులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో..

మేడ్చల్ మండల పరిధిలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపాలిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. అతి చిన్న వయస్సులో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి శాస్త్ర సాంకేతిక రంగాన్ని దేశానికి అందించిన మహా నాయకుడు రాజీవ్ గాంధీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రమణా ొడ్డి, కౌన్సిలర్లు చాపరాజు, కొడే మహేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్యనారాయణ, నాయకులు రంజిత్, సుదర్శన్ రెడ్డి, వరదారెడ్డి పాల్గొన్నారు. డబిల్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుద్దు సంజీవ రావు, ఎంపీటీసీ, యూత్ అధ్యక్షుడు సల్ల వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాప్రాలో..

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీలో కాంగ్రెస్ అధ్యక్షులు పోలేపక అంజయ్య, జలగం వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎస్సీసెల్, బీసీసెల్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఉన్నారు.





డివిజన్ అభివృద్ధే లక్ష్యం : కార్పొరేటర్ సతీష్‌కుమార్



నవతెలంగాణ-జవహర్‌నగర్

డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ అన్నారు. ఎన్నికలు ముగియడంతో అభివృద్ధిపై దృష్టి సారించామని పేర్కొన్నారు. మంగళవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో డివిజన్ ప్రజలతో సమావేశమయ్యారు. డివిజన్‌లోని నీటి సమస్య, విద్యుత్ దీపాలు, కరెంట్ స్తంభాలు, స్పీడ్ బ్రేకర్స్, డ్రయినేజీ సమస్యలు డివిజన్ ప్రజలు కార్పోరేటర్ దృష్టికి తీసుకురాగా, డివిజన్‌ను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. వీలైనంత త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తానన్నారు. వచ్చేది వర్షాకాలం కాబట్టి ప్రతీ ఇంటి యజమాని బాధ్యతగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు పడుతున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కార్పొరేషన్‌లో 12వ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ముందంజలో ఉంచుతానని ప్రజలకు హామీ ఇచ్చారు.

ఘనంగా వెంకటరమణ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ గురువెల్లి వెంకటరమణ పుట్టినరోజు వేడుకలు ఆయన కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివిధ కాలనీవాసులు, సన్నిహితులు, అనుచరులు, సురేంద్రనాథ్ రెడ్డి, సుధాకర్‌రావు, మధుసూదన్, అంబాల కిషన్, నరేందరగౌడ్, విగ్నేష్, అజయ్, నాగరాజు, సంతోష గోపాల్, సుజాత, జయశ్రీ, సుగుణ, లక్ష్మి, తదితరులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప కల్యాణం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని బీరప్ప కామరాతి దేవి ఆలయంలో స్వామివారి జాతర కల్యాణ మహోత్సవం వేడుకలను మంగళవారం నిర్వహించారు. మేడ్చల్ పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల సందర్భంగా ఒగ్గు పూజారులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరప్ప స్వామి కామరాతి దేవతల కల్యాణ వేడుకల్లో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, బీజేపీ ఇన్‌చార్జి నియోజకవర్గ ఏనుగు సుదర్శన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు వారిని సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ వేడుకల్లో వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, కౌన్సిలర్లు చాపరాజు, కొడే మహేష్, పెంజర్ల స్వామి యాదవ్, బత్తుల శివకుమార్ యాదవ్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, రామన్నగారి మణికంఠ గౌడ్, బత్తుల ప్రియాంక మధుకర్ యాదవ్, పాలకుర్తి రాఘవేందర్ గౌడ్, సాటే నరేందర్ వంజరి, పానుగంటి రవీందర్, కో ఆప్షన్ సభ్యులు అకిటి నవీన్ రెడ్డి, కురుమ సంఘం సభ్యులు, వివిధ పార్టీల మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, కొండం ఆంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

భార్యాభర్తల మధ్య గొడవ..భర్త అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

భార్యాభర్తలు గొడవపడి భర్త అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుర్గా దేవి (44), శాంతి కామేశ్వర్ రావులు ఆరేండ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య విభేదాలు రావడంతో సఖి సెంటర్‌లో కౌన్సిలింగ్ తీసుకున్నారు. మంగళవారం భార్యాభర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో కామేశ్వరరావు కోపంతో తన మొబైల్ ఫోన్, వాలెట్, బైక్ కీలను వదిలిపెట్టి ఇంటి నుండి వెళ్లిపోయాడు. అతని కోసం తెలిసిన అన్ని ప్రదేశాలలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో దుర్గాదేవి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలం, వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వెంకటే శ్వరాస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మెన్ ఉదారి వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం ఆలయ ఆవరణలో ఆయన కమిటీ సభ్యులతో కలిసి బ్రహ్మోత్సవాల వివరాలను వెల్లడించారు. నేటి నుంచి ఈ నెల 26 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. నేడు సాముహిక విష్ణు సహస్రనామ పారాయణం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యహవాచనం, దీక్షాధారణ దీక్ష సంకల్పం, రక్షాబంధన, అంకురార్పణం, అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణం బలిహరణ. మంత్రపుష్పం, 23న సుప్రభాతసేవ, నిత్యహోమం, బలిహరణం, స్వామివారి కల్యాణమహోత్సవం, సాయంత్రం హనుమంతసేవా, 24న సుప్రభాత సేవా, నిత్యహోమం, నివేదన మంత్రపుష్పం, గరుడసేవా, 25న ఉదయం రథోత్సవం, సాయంత్రం శేషవాహన సేవా, 26న చక్రతీర్థ, మత్రపుష్పం, సామిహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నవీన్, శం కర్, లింగం, అంకన్న, రామకృష్ణారెడ్డి, కట్ట శేఖర్, మాజీ సర్పంచ్ బాలరాజ్ గౌడ్, నాయకులు నీరుడి శ్రీనివాస్, బుర్ర వెంకటేష్ గౌడ్, సుధాకర్, ప్రభాకర్, సురేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెరువు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్‌కు వినతి పత్రం

అందజేసిన మత్స్యకారులు



నవతెలంగాణ-ఘట్కేసర్

ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులోని నీటిలో రసాయన జలాలు కలువకుండా చర్యలు తీసుకుకోవాలని గ్రామ మత్స్యకారులు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా లక్ష్మీనారాయణ చెరువులో జవహర్ నగర్ డంపింగ్ యార్డు, చర్లపల్లి ఇండస్ట్రీయల్ ఏరియా నుంచి విషపూరిత కలుషిత రసాయనాలు కలుస్తున్నాయని పేర్కొన్నారు. దీంతో చెరువులోని 30 టన్నులకు పైగా చేపలు మృతి చెందినట్లు తెలిపారు. 600 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువుపై 700 మత్స్యకారుల కుటుంబాలు, వెయ్యికి పైగా రైతు కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నట్లు వివరించారు. కలుషిత జలాలతో వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆరోపించారు. చెరువులోని నీటిని తాగటంతో పశువులు మృతి చెందుతున్నాయని ఆరోపించారు. చెరువులోకి వస్తున్న జవహర్‌నగర్ డంపింగ్ యార్డు విషపూరిత జలాలను దారి మళ్లించి మూసీనదిలో కలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మెంగ బాలకృష్ణ, పూస బాలయ్య, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో భార్యను హత్య చేసిన భర్త



నవతెలంగాణల్ల-ఉప్పల్

కడదాకా కలిసి మెలిసి ఉంటూ పిల్లలతో అన్యోన్యంగా జీవించాల్సిన కుటుంబంలో అనుమానం పెనుభూతంగా మారి కుటుంబంలో చిచ్చు రేపి హత్యకు దారి తీసిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామకు చెందిన భూక్యా రమేష్ (42), సిద్దిపేటకు చెందిన కమల (29)తో 2016లో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. వారు ఉప్పల్‌లోని బ్యాంక్ కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరిద్దరూ ప్రయివేట్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. స్కూల్‌కు సెలవులు కావడంతో పిల్లలు, నాన్నమ్మ వాళ్ల ఇంటికి వెళ్లారు. గత కొంతకాలంగా వీరి మధ్య మనస్పర్థలు రావడంతో తరచూ గొడవలు జరుతుండేవి. సోమవారం రాత్రి ఇద్దరు మధ్య గొడవ జరిగింది. భర్త, భార్యను నెట్టేయడంతో క్రింద పడింది. దీంతో భర్త భార్య గొంతుపై కాలుతో తొక్కి చంపేశాడు. రమేష్ నేరుగా వెళ్లి పోలీస్ స్టేషన్‌లో లొంగి పొయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ప్రజలకు ఆర్థిక, అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

- డీఆర్‌డీవో జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ అధికారి సాంబశివరావు



నవతెలంగాణ-శామీర్‌పేట

గ్రామీణ ప్రజలందరూ బ్యాంకులు అందిస్తున్న సేవలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ అధికారి సాంబశివరావు అన్నారు. మంగళవారం మూడు చింతలపల్లి మండలంలోని ఉద్దమర్రి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం ఎస్-ఎస్‌టీ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యతపై ప్రజల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలన్నీ బ్యాంకుల ద్వారా ప్రజలందరికీ చేరవేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫార్మేషన్ (ఎస్ఎస్‌టీ) ఎన్జీవో సంస్థకు అభినందనలు తెలిపారు. సుకన్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా 10 ఏండ్లలోపు బాలికలకు పొదుపు ఖాతాలను ప్రారంభించి, 100 శాతం సాధించిన గ్రామంగా ఉద్దమర్రి గ్రామాన్ని తీర్చిదిద్దాలని గ్రామ అధికారి ఇతర సిబ్బందికి సూచనలు ఇచ్చారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక చేకూర్పులో భాగంగా ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి, ఆర్థిక మోసాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు ఎస్ఎస్‌టీ జిల్లా కోఆర్డినేటర్ అంబిక, కీసర సీఎఫ్ఎల్ విశ్వనాథ్ లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహన్‌సింగ్, బీపీఎం రమేష్, షరీఫా, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇస్మాయిల్ ఖాన్‌గూడలో రేణుక ఎల్లమ్మ దేవి తిరాత్రోత్సత్సవాలు



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గూడలో శ్రీలక్ష్మి నరసింహ స్వామి, సహిత శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి తిరాత్రోత్సత్సవాలు 35వ వార్షిక కల్యాణ మహోత్సవాలను ఈగ లలిత కృష్ణ ముదిరాజ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ దేవుడు అందరిని చల్లగా చూడాలని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈగ లాస్య మధు ముదిరాజ్ స్వామి, ఈగ నందిని రాము, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్, నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | మే 22, 2024 | www.navatelangana.com

ఆధునిక భారత సాంకేతిక నిర్మాత రాజీవ్ గాంధీ

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

ఆధునిక సాంకేతిక నిర్మాత రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. పార్టీ నాయకులు మన్నెపల్లి సాంబశివరా వు ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ హుడ మయూరి నగర్ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశా నికి 1992లో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. కంప్యూటర్ విదేశీ పెట్టుబడును తదితర అంశాలపై భారతదేశాన్ని ప్రపంచ దేశాల ముందు ఒక బలమైన శక్తిగా నిలపడం కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి భారతదేశం మరువలేనిదని ఆయన తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండ్రరామచంద్రగౌడ్, రవి, వినోద్, శ్రీకాంత్, ఉదయ్ కిరణ్, యలమంచిలి, లింగమనేని సాంబశివ రావు, పూజ బిల్డర్ కృష్ణారావు, నారాయణరావు, వెంకటరెడ్డి, వెంకట రామిరెడ్డి, విష్ణువర్ధన్, మన్నే విజయ్, రామరాజు, సుబ్బరాజు, సరస్వతి, పద్మిని ప్రియదర్శిని, మాధవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

11కెవి లైన్ నిర్వహణ పనుల కోసం 11కెవి ఫీడర్లను అనుసరించి విద్యుత్ సరఫరా బుధవారం నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ శాంతి నగర్ (మదీన గూడ) ఫీడర్ 33/11 కేవీ మదీనగూడ సబ్ స్టేషన్ నుండి ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు పేర్కొన్నారు. శాంతి నగర్, దీప్తి శ్రీ నగర్ రోడ్ నెం: 14,26, శుభోదయ అపార్ట్‌మెంట్స్, ధర్మ పురి టెంపుల్ రోడ్, దీప్తి శ్రీ నగర్, జీహెచ్ఎంసీ పార్క్ ప్రాంతం, సువేలా ప్రాజెక్ట్, ఆదర్శ నగర్, 11కేవీ సీబీఆర్ ఎస్టేట్ ఫీడర్ 33/11 కేవీ మదీనాగూడ సబ్ స్టేషన్ నుంచి మధ్యాహ్నం 1.30 నుండి 3 గంటల వరకు నిలిపివేస్తున్నట్టు తెలిపారు. సీబీఆర్ ఎస్టేట్స్ దగ్గర, దీప్తి శ్రీ నగర్, దుర్గా ఎస్టేట్స్, అట్లాంటిక్ సిటీ 33/11కేవీ వేమన కాలనీ సబ్ స్టేషన్ నుండి మధ్యాహ్నం 3.3 నుండి సాయంత్రం 5 వరకు విద్యుత్ నిలిపివేస్తు న్నట్టు పేర్కొన్నారు. విద్యానగర్, సురక్ష హిల్స్ అర్జున్ రెడ్డి కాలనీ, పద్మజ కాలనీ, శుభోదయ కాలనీ, అపర్ణ హిల్స్, అపర్ణ హిల్ వ్యూ పార్క్ అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు.

విధులపట్ల నిర్లక్ష్యం.. అధికారులకు షోకాజ్ నోటీసులు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన విద్యాశాఖ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం, విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌ల స్టిచ్చింగ్ పనుల పురోగతి సరిగా లేనందున, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కారణంగా హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.రోహిణి, ఇన్‌చార్జి డీఈవో, అసిస్టెంట్ డైరెక్టర్ బి. శ్రీనివాస్, బహదూర్ పూర డిప్యూటీ ఈవోలకు షోకాజ్ నోటీసులు సోమవారం (20వ తేదీన) జారీచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించాలి

- టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాబు, ప్రధాన కార్యదర్శి ఇ. వెంకన్న



నవతెలంగాణ-ముషీరాబాద్

టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ వెంటనే అపాయింటెడ్ డేట్ ను ప్రకటించాలని టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు, ప్రధాన కార్యదర్శి ఇ. వెంకన్న డిమాండ్ చేశారు. తెలంగాణ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ చలో బస్ భవన్ కార్యక్రమంలో భాగంగా బాగ్ లింగంపల్లిలోని వీఎస్‌టీ ఫంక్షన్ హాల్‌లో కార్మికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు, ఈ వెంకన్న హాజరై మాట్లాడుతూ ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ ల పై గత ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందని ప్రభుత్వ విధానాల ద్వారా కార్మిక వర్గం అనేక ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. కార్మిక హక్కుల సంరక్షణ కోసం ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ల పునరుద్ధరణ ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ట్రేడ్ యూ నియన్ చట్టం ప్రకారం టీఎస్ఆర్టీసీతో యూనియన్లను పునరుద్ధరించాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు 2013 వేతన సవరణ సంబంధించిన బాండ్ల బకాయిలపై యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుందన్నారు. ఏరియర్స్ బాండ్ల డబ్బులను అన్ని కేటగిరీల ఉద్యోగులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులందరికీ సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి, టికెట్ తీసుకునే బాధ్యద ప్రయాణీకులకే ఉండాలన్నారు. సీసీఎస్, పీఎఫ్ ఇతర బకాయిలను యాజ మాన్యం పూర్తిగా చెల్లించాలని కోరారు. యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలని, డ్రైవర్ కమ్ కండక్టర్ విధానాని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పద్మాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీ, నాయకులు అప్పారావు, రాఘవులు, భాస్కరరావు, బి జ్యోతి, ఏ జ్యోతి ,అరుణకుమారి, త్రిలోచనా, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను త్వరగా పూర్తి చేయాలి

- ప్రయివేటు కంటే మెరుగ్గా సర్కారు బడులను తీర్చిదిద్దుతున్నాం
- తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి ప్రయివేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో అమ్మ ఆదర్శ ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను ఆయన డీఈవో రోహిణి, టీజీ ఈడబ్ల్యూఐడీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షఫీ మియా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో కలసి పరిశీలించారు. సైఫాబాద్ మాదన్నపేట ఎరుకల బస్తీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి అందులో చేపట్టిన పనులను పరిశీలించారు. పాఠశాలల్లో పార్కింగ్ మంచి టైల్స్‌తో ఏర్పాటు చేయాలని సూచించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను ప్రయివేట్ పాఠశాలల కంటే మెరుగ్గా తీర్చిదిద్దుతున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపేలా కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులను ప్రోత్సహించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తనకు చెప్పాలని సూచించారు. కలెక్టర్ అనంతరం మలక్‌పేట్‌లోని ప్రభుత్వ అంధుల బాలికల ఉన్నత పాఠశాలలో చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించారు. పాఠశాలలో ఫ్యాన్స్, ట్యూబ్స్, కంప్యూటర్ రూమ్, టాయిలెట్స్‌ను పరిశీలించి మైనర్ రిపేర్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న పాత భవనాన్ని తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. తదుపరి కాచిగూడ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అందులో నిర్మిస్తున్న టాయిలెట్, వాటర్ స్లమ్‌ను పరిశీలించారు. పాఠశాల పాఠశాల పేరుతో బోర్డును ఏర్పాటు చేయాలని, ఆవరణలో మొక్కలు నాటాలని, రైలింగ్ స్టేన్లెస్ స్టీల్‌తో ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలోని స్క్రాప్‌ను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో తలుపులు, కిటికీలు, ఫ్యాన్స్, ట్యూబ్స్ ఏర్పాటు చేయాలని, మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి, టీజీఈడబ్ల్యూఐడీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షఫీ మియా, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్.లక్ష్మి, అంజిరెడ్డి, అస్రా ఫాతిమా, రాజిరెడ్డి, ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.



నీటి వనరులను పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

- రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్, జలమండలి ఎండీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

భావితరాల మనుగడను దృష్టిలో పెట్టుకుని నీటి వనరులను పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ సూచించారు. ఇందుకు ప్రతి ఒక్కరూ ఉద్యమ స్ఫూర్తితో స్పందించాల్సిన అవసర ముందన్నారు. కబ్జా కోరల్లో చిక్కి బక్క చిక్కిపోయిన 'చెరువులకు పూర్వ వైభవం- నీటి వనరుల పరి రక్షణ' అంశంపై పురపాలకశాఖ ఆధ్వర్యంలో మంగ ళవారం బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణ హోటల్లో రాష్ట్రస్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ కీలకోపన్యాసం చేశారు. నీటి వనరుల పరిరక్షణ విషయంలో ప్రజలు, పాలకులు, స్వచ్ఛంద సంస్థలు ఏ మాత్రం ఆలోచించకుండా ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. చెరువుల పున రుద్ధరణ, పరిరక్షణపై ప్రజల భాగస్వామ్యం, ప్రభు త్వ సహకారంపై పలు ఎన్.జీ.ఓల ప్రతి నిధులతో వారు సాధించిన ప్రగతి అనుసరించిన విధానాలుపై అడిగి తెలుసుకున్నారు.ఈ అంశంలో ఎందుకు మీ రు ఆసక్తి చూపారని ఎన్.జీ.ఓల ప్రతి నిధులను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దవాన్ష్ ఎన్.జీ.ఓ ప్రతినిధి శ్రీమతి మధులిక, సహే ఎన్.జీ.ఓ ప్రతినిధి కల్పన రమేష్, సకి వాటర్ ఎన్. జీ.ఓ కె.శర్మ, ఇతర ఎన్.జీ.ఓ ప్రతినిధులతో ప్యానెల్ డిస్కషన్‌లో పాల్గొన్నారు.



కోఠిలో చెట్టు ఎక్కి వ్యక్తి హల్చల్..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వ్యక్తిగత సమస్యలతో ఓ వ్యక్తి చెట్టు ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హల్చల్ చేశాడు. ఈ సంఘటన మంగళవారం సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో చోటుచేసుకుంది. గౌలిగూడ ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అస్సాం రాష్ట్రానికి చెందిన నవీన్ తన వ్యక్తి కారణాలవల్ల ఓ పెద్ద చెట్టు ఎక్కి హంగామా సృష్టించాడు. గంటన్నర పాటు చెట్టుపైనే ఉండడంతో ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు. వారు అగ్నిమాపక సిబ్బందితో కలిసి ఎంతో కష్టపడి నవీన్ ఎట్టకేలకు రిస్క్యూ చేసి కిందకు దించారు. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించండి

- ప్రతి గల్లీ గల్లీకి వెళ్లి చూడాల్సిందే
- సెల్లార్‌లను పరిశీలించాలి
- దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి
- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

వర్షాకాలం రావడంతో బల్దియా అప్రమత్తమైంది. టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు టీజీబీపాస్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్‌లో జీహెచ్ఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్ర ప్రసాద్ నాయక్‌తో కలిసి కమిషనర్ రోనాల్డ్ రోస్ టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులతో ఆయా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా టీజీబీ పాస్ కింద వచ్చిన బిల్డింగ్ పర్మిషన్‌లకు సంబంధించి దరఖాస్తులను జాప్యం చేయకుండా వేగవంతంగా పరిష్కరించాలన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనల మేరకు అర్హత గల దరఖాస్తులను అప్రూ చేయాలని సూచించారు. ఏదో ఒక కారణంతో రిజెక్ట్ చేయడం సరికాదన్నారు. షార్ట్ ఫాల్స్ రేజ్ చేస్తున్నది ఎక్కువగా ఉంటున్నట్లు దృష్టికి వచ్చిందన్నారు. పెండింగ్ దరఖాస్తులను, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ అన్నింటిని నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. అనుమతుల విషయంలో పలు చోట్ల నుండి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గత నాలుగైదు నెలల్లో షార్ట్ ఫాల్స్, రిజెక్ట్ చేసిన దరఖాస్తుల వివరాలు అందించాలని కోరారు. ఈ విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పని తీరును మెరుగు పర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏసీపీ వారీగా ఉన్న షార్ట్ ఫాల్స్, రిజెక్ట్ అయిన దరఖాస్తుల వివరాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలు సర్కిల్ వారీగా సమీక్షించారు. ఇన్స్టాంట్ రిజిస్ట్రేషన్ల, ఇన్సెంట్ అప్రూవల్ దరఖాస్తుల సంబంధించి జాప్యం జరగరాదని, క్షేత్రస్థాయిలో పరిశీలించిన పిమ్మట ఆమోదించాలని సూచించారు. కమర్షియల్ అనుమతులకు సంబంధించి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. శిధిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించాలని, ప్రతి గల్లీ గల్లీకి వెళ్లి చూడాలని, సెల్లార్‌లను పరిశీలించాలని సూచించారు. వర్షాలతో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సీపీలు, ఏసీపీలు, సెక్షన్ ఆఫీసర్‌లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భూదాన భూఅక్రమణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ డిమాండ్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

భూదాన భూఅక్రమణలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. పేదలకు చెందాల్సిన వేలాది కోట్ల విలువైన భూదాన భూములను అక్రమంగా అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్, నాంపల్లి, గాంధీ భవన్ టీఎస్ఏం రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానుద్దేశించి ఆర్. శంకర్ నాయక్ ప్రసంగిస్తూ గున్నరాజేందర్ రెడ్డి భూదాన్ నిబంధనలను ఉల్లంఘించి వందలాది భూదాన్ భూములను కబ్జా చేసేందుకు వినోభా నగర్ డెవలప్‌మెంట్ సొసైటీ, కామధేను డెయిరీ, ఎస్వీఎస్ రైతు డెయిరీ వంటి అనేక బోగస్ సంస్థలను ఏర్పాటు చేసారని, భూదాన కుంభకోణానికి సంబంధించి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో వివిధ పోలీస్‌స్టేషన్‌లలో గున్న రాజేందర్ రెడ్డి దాదాపు వందకు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదై కేసులు ఉన్నాయని కోట్లాది రూపాయల భూదాన భూ కుంభకోణానికి పాల్పడ్డ గున్న రాజేందర్ రెడ్డి అక్రమాలు, క్రిమినల్ చర్యలపై సీబీ-సీఐడీ విచారణకు సిఫారసు చేస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన మాజీ ఐఏఎస్ అధికారి ఎస్‌కె సిన్హా టాస్క్‌ఫోర్స్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ నివేదికను బుట్ట దాఖలు చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గత పది సంవత్సరాలలో ప్రయివేట్ బడా వ్యక్తులు, సంస్థలు, ఇంజనీరింగ్ కాలేజీలు వందలాది ఎకరాల భూదాన భూములను కబ్జా చేశారన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి గున్న రాజేందర్ రెడ్డి పై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపి కఠిన క్రిమినల్ చర్యలు తీసుకొని, ఆక్రమించిన భూదాన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, ప్రయివేట్ సంస్థలు, వ్యక్తులు కబ్జా చేసిన భూదాన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సీఎం ఏ. రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ భూదాన యజ్ఞ బోర్డు పునరుద్ధరించి రాష్ట్రంలో ఉన్న భూదాన భూములను నిరుపేదలకు పంపిణి చేయాలనీ ఆర్. శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకి రెడ్డి, వెంకట్ రామ్ మోహన్ రావు, చుండూరు గోపాల్ రావు, లతక్కా, జోపాక రమేష్, యాదమ్మ భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సంరక్షణకే తనిఖీలు

- సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడపరాదు
- డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి
- 43 ద్విచక్ర వాహనాలు, 03 ఆటోలు, 4 నాలుగు చక్రాల వాహనాలు సీజ్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ప్రజల సంరక్షణ కోసమే గ్రామాల్లో, పట్టణాల్లో తనిఖీలు చేపడుతున్నట్టు డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్పలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గృహకల్పలోని అనుమానస్పదమైన వ్యక్తులు, పరిసరాలు, సరైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 43 ద్విచక్ర వాహనాలు, 03 ఆటోలు, 4 నాలుగు చక్రాల వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. ప్రజల సంరక్షణ కోసమే కాలనీలలో కమ్యూ నిటీ కాంటాక్ట్ కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ప్రజలు ఎవ్వరు కూడా ఎలాంటి భయభ్రాంతులకు గురి కావొద్దని సూచించారు. ప్రజలు నివసించే చుట్టూ పక్కల ఉన్న పరిసరాలను, నివసించే మనషుల గురించి ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూండాలని తెలిపారు. ఎవరిపైన అయినా ఏదైనా అనుమానం కల్గితే వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలనీ, సిజ్ చేసిన వాహనాల యజమానులు వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలను చూపించి తీసుకొని వెళ్లొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎస్‌హెచ్ఓ ఎ.నాగరాజు, ధరూర్ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రామకృష్ణ, మోమిన్‌పేట్ సర్కి ల్ ఇన్స్‌స్పెక్టర్ ఆంజనేయులు, వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని 5మంది ఎస్ఐ లు, వికారాబాద్ సబ్ డివిజన్ అధికారులు, క్యూఆర్టి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని పుర స్కరించుకుని శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో కొండాపూర్ ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొని మా ట్లాడుతూ భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలని అన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా వారు చేసిన సేవలు ఈ రోజు యువతకు ఎంతో మార్గదర్శనంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ జనాబ్ హమీద్‌పటేల్, సీనియర్ నాయకులు మహిపాల్‌యా దవ్, విజయ్ భాస్కర్‌రెడ్డి, కట్ల శేఖర్‌రెడ్డి, కాట నరసింహగౌడ్, గఫూర్, యువజన నాయకులు శ్రీహరిగౌడ్, ము షరాఫ్, మందుల సైదులు, ఆశీల శివ, నర్సింగ్, నితిన్, దిలీప్, శివ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
బుధవారం | మే 22, 2024 | www.navatelangana.com





థంకమ్మ (మృతురాలు

ఐదు నెలల క్రితం కేరళలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదానికి సంబంధించిన కేసులో హైదరాబాద్ డ్రైవర్‌ను ఆ రాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. కొట్టాయం జిల్లాలోని ముండకాయం పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబర్ 15 న హిట్ అండ్ రన్ కేసు జరిగింది. ముండకాయం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ప్రదీప్ చంద్రన్ మాట్లాడుతూ 88 ఏండ్ల మహిళ థంకమ్మను కోరతోడు వద్ద వాహనం ఢీకొట్టడంతో ఆమె మృతి చెందిందని తెలిపారు. తమస్టేషన్ పరిధిలోకి రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. సీసీటీవీ ఆధారంగా దర్యాప్తు చేసి చివరకు సాక్షి చెప్పినదానికి సరిపోయే కారును గుర్తించామన్నారు. అది తెలంగాణ నెంబర్ ప్లేట్ ఉన్న వాహనం అని తెలుసుకుని నిందితుడిని అరెస్టు చేసనట్టు చెప్పారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాబోయే వర్షాకాలం నేపథ్యంలో అశోక్ నగర్ వద్ద మూసీ నదిలో చెత్తను జీహెచ్ఎంసీ అధికారులు తొలగిస్తున్నారు.

నగరంలో 'షాలో ఆక్వి ఫర్ రీఛార్జ్' ప్రాజెక్టు





- భూగర్భ జలాలను రీఛార్జ్ చేసే పైలెట్ ప్రాజెక్టు
- నగరంలో అడుగంటిన భూగర్భ జలాలు
- ఎండిపోతున్న బోర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రస్తుతం నగరంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడం తో బోర్లు ఎండిపోతున్నాయి. అదే సమయంలో చిన్నపాటి వర్షానికి నగరంలోని వీధులన్నీ జలమయం అవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని అమృత్ పథకంలో భాగంగా జీహెచ్ఎంసీలో పైలట్ ప్రాతిపదికన 'షాలో ఆక్వి ఫర్ రీఛార్జ్' ప్రాజెక్టు చేపట్టడానికి జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టును అమలు చేయడానికి ఎస్..ఐ.యు.ఏ నోడల్ ఏజెన్సీగా ఉంది. నగరంలో ఈ ప్రాజెక్టును ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు జీహెచ్ఎంసీ 5 మున్సిపల్ పార్కులను ఎంపిక చేసింది. ఖైరతాబాద్ జోన్‌లో కే.ఎల్.ఎన్ యాదవ్ పార్క్, శేరిలింగంపల్లి జోన్‌లో టెక్నో పార్క్, సికింద్రాబాద్ జోన్‌లో ఇందిరా పార్కు, ఎల్బీనగర్ జోన్‌లో హబ్సిగూడలోని కాకతీయ నగర్ కాలనీ పార్క్, సైనిక్ పురి ఈ -సెక్టార్ పార్క్ గుర్తించారు. ఈ పార్కులలో 100 నుండి 120 అడుగులలోతు వరకు షాలో ఆక్వి ఫర్ ఇంజక్షన్ బోర్వెల్‌లను డ్రిల్ చేయడం ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం.

భూగర్భలోని పొరలను రీఛార్జ్ చేస్తుంది

లోతులేని జలాశయాలలోని నీటిని బయటికి పంపడం ద్వారా వర్షపాతం ఉన్నప్పుడల్లా భూమిలోని దిగువ పొరలు రీఛార్జ్ అవుతాయి. చుట్టుపక్కల వాటర్ షెడ్ నుండి నీటిని సేకరించడం, రీఛార్జ్ పట్ల ద్వారా నీటిని పంపడం వల్ల భూగర్భంలోని పొరలను ఇది రీఛార్జ్ చేస్తూ నీటి లెవెల్ ని పెంచుతుంది. ఈ ప్రాజెక్టును ది రైన్ వాటర్ ప్రాజెక్ట్ సహా యంతో అమలు చేస్తారు. మంగళవారం జీహెచ్ఎంసీ అధికా రులు, ఎస్.ఐ.యు.ఏ ప్రతినిధి, రైన్ వాటర్ ప్రాజెక్ట్ బృందం తో కలిసి హబ్సిగూడలోని కాకతీయ నగర్ కాలనీ పార్కులో ఈ ప్రాజెక్టుపై కాలనీ వాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రాజెక్టు వలన కలిగే ప్రయోజనాలను స్థానికులకు వివరించారు. ఈ పార్కు వాటర్ షెడ్ ప్రాంతం 6,85,738 స్క్వైర్ మీటర్స్, వాటర్ షెడ్ సామర్థ్యం 44.6 కోట్ల లీటర్లు, వార్షిక వర్షపాతం 53 లక్షల లీటర్లు. అడిషనల్ కమిషనర్ యూ.బీ.డీ డాక్టర్ సునంద రాణి, ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. దీనివల్ల సమాజానికి చేకూరే ప్రయోజనాలు వివరించారు. ది రెయిన్ వాటర్ ప్రాజెక్ట్ బృందం అధిపతి కల్పన ఈ పార్క్‌లో చేపట్టిన సాంకేతిక ఇంటర్వెన్షన్స్, అది రీఛార్జ్ ఎలా అవుతుందో వివరించారు. తద్వారా దీనివల్ల పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల స్థాయిలు మెరుగుపడతాయని వారు వివరిం చారు. ఈ కార్యక్రమంలో యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ ఎం. చంద్ర శేఖర రావు, ఏస్.ఐ.యూ.ఏ ప్రతినిధి అనిరుద్, ఉప్పల్ సర్కిల్ మేనేజర్ ఏ. నరసింహారావు, ది రైన్ వాటర్ ప్రాజెక్ట్ బృందంతోపాటు ఇతర జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి సీఎం రేవంత్‌రెడ్డి నివాళ్లు



నవతెలంగాణ-బంజారాహిల్స్

దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సోమాజిగూడ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయ రెడ్డి, పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులర్పించారు. అలాగే ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



లోపల సన్మానం.. బయట ఆందోళన





నవతెలంగాణ-ఓయూ

ఓయూ వీసీ ప్రొ.రవీందర్ పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో పరిపాలన భవన్‌లో ఆయన సత్కారం చేస్తున్న క్రమంలో కొందరు విద్యార్థులు వీసీకి బొకే ఇస్తామని లోపలికి వెళ్ళాలని కోరారు. అయితే వారిని పోలీసులు అడ్డుకుని.. అందుకు అనుమతి తీసుకోవాలని సూచించారు. దాంతో కొంత సేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పరిపాలన భవన్ రెండు ప్రధాన గేట్లు మూసి వేశారు. దాంతో లోపలకు నుండి బయటకు వచ్చే పోలీసులు, ఇటు సన్మాన కార్యక్రమనికి వెళ్లే పలువురు ప్రొఫెసర్లు, ఉద్యోగులు గేట్ల వద్దే నిరీక్షించారు. విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్న వేళ భవన్ లోపల కూడా గేట్లు మూసి వేశారు. లోపలికి వెళ్ళడానికి ప్రయత్నాలు చేసిన విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. ఇలా కొంత సేపటికి పోలీసులు సూచన మేరకు విద్యార్థులు కాస్త శాంతించారు. మొత్తానికి లోపల వీసీకి సన్మానం జరగగా బయట ఆందోళన జరగడం గమనార్హం.

రెగ్యులర్ వీసీలను తక్షణమే నియమించాలి

- ఇన్‌చార్జ్ ఐఏఎస్ వీసీలతో కాలయాపన తగదు
- పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం శ్యామ్

నవతెలంగాణ-ఓయూ/ముషీరాబాద్



రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు ఐఏఎస్ అధికారులను ఇన్‌చార్జ్ వీసీలుగా నియమించడం హేతువిరుద్ధం, హాస్యాస్పదమని, తక్షణమే అధ్యాపకులతో పూర్తిస్థాయి వీసీలను నియమించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం శ్యామ్ అన్నారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు ఐఏఎస్ అధికారులను ఇన్‌చార్జ్ వీసీలుగా నియమించడంతో యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులుగా ప్రభుత్వ పాలనలో అనేక బాధ్యతలు నిర్వర్తిస్తూ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఇతర సమస్యలపై సమయం కేటాయించలేరన్నారు. గతంలో ఇన్‌చార్జి వీసీగా ఉన్న అరవింద్ కుమార్ విషయంలో అదే జరిగిందని గుర్తు చేశారు. వీసీల పదవీకాలం ముగుస్తుందని స్పష్టంగా ప్రభుత్వానికి తెలిసినప్పటికీ ఆ ప్రక్రియ వేగవంతం చేయకుండా ఇన్‌చార్జి వీసీలను నియమించడం అంటే కాలయాపన చేయడమేనని అన్నారు. తక్షణమే పూర్తిస్థాయి వీసీలను నియమించాలని డిమాండ్ చేశారు.

తల్లిదండ్రులు జన్మనిస్తే

ఓయూ పెద్ద చేసింది

- ఓయూ వీసీ ప్రొ. రవీందర్
- ఓయూతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న వీసీ



నవతెలంగాణ-ఓయూ

తన తల్లిదండ్రులు జన్మనిచ్చి 20 ఏండ్లు పెంచితే.. ఉస్మానియా విశ్వవిద్యాలయం 40 ఏండ్ల పాటు పోషించి, పెద్ద వాడిని చేసిందని ఓయూ వీసీ ప్రొ. రవీందర్ అన్నారు. విద్యార్థిగా ఓయూలో అడుగుపెట్టిన తాను వీసీ హోదాలో రిటైర్ అవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ప్రస్థానంలో ఎన్నో కీలక మైలురాళ్ళు, అనుభవాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఓయూలో ముఖ్యమైన పదవులు పోషించడం సంతోషంగా ఉందని ప్రొ. రవీందర్ తెలిపారు. పరిపాలనా భవనంలోని సెనేట్ హాల్‌లో మంగళవారం సాయంత్రం జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

క్యాంపస్‌లోకి విద్యార్థిగా అడుగుపెట్టి, అధ్యాపకుడిగా, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, వీసీగా బాధ్యతలు నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా. వీసీగా మూడేండ్ల పదవీ కాలంలో ఓయూ అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ 21 పాయింట్స్ ఎజెండాతో వచ్చే 30 ఏండ్లకు సరిపడా మౌలిక వసతుల కల్పనకు కృషి చేసినట్టు తెలిపారు. హాస్టళ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన, సెంటినరీ పైలాన్ నిర్మాణం, ఆర్ట్స్ కాలేజీ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేశామని తెలిపారు. ప్రపంచ నలుమూలల ఉన్న ఓయూ పూర్వ విద్యార్థుల్ని భాగస్వాముల్ని చేస్తూ యూనివర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములు చేసినట్టు ప్రొ. రవీందర్ చెప్పారు. ఇందుకోసం నిర్వహించిన గ్లోబల్ అలమ్ని సమ్మిట్ విజయవంతమైందని, తత్ఫలితంగా ఉస్మానియా ఫౌండేషన్ ఏర్పాటు అయిందని వివరించారు. ఓయూ కార్పస్ ఫండ్‌ను రూ.1000 కోట్లకు పెంచినట్టు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లోనూ ఓయూ విజయ పరంపరను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, యూనివర్సిటీ ఖ్యాతిని దశదిశలా చాటాలని ఆకాంక్షించారు. వీసీగా మూడేండ్ల పదవీ కాలంలో సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఓయూతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న బోధన, బోధనేతర సిబ్బంది, సంఘాల ప్రతినిధులు ప్రొఫెసర్ రవీందర్‌ను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. అంతకుముందు మాట్లాడిన రిజిస్ట్రార్ ప్రొ. పుప్పాల లక్ష్మీనారాయణ, ఓఎస్‌డీ ప్రొ. రెడ్యా నాయక్, ప్రిన్సిపాల్‌లు, డీన్‌లు, డైరెక్టర్లు, బోధన, బోధనేతర సిబ్బంది ప్రొ. రవీందర్ పనితీరును కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , డీన్స్ ,డైక్టర్స్ ,ప్రొపెసర్స్ , ఉద్యోగులు పాల్గొన్నారు.

బోరబండలో రాజీవ్ గాంధీ వర్ధంతి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఆధునిక టెక్నాలజీ తీసుకువచ్చిన మాజీ ప్రధాన మంత్రి, దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని బోరబండలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బోరబండలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి బోరబండ కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దిన్ సతీమణి హబీబా సుల్తానా స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



చోరీలకు పాల్పడుతున్న నిందితులు అరెస్టు

నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు చైన్ స్నాచర్లను, మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకునీ కోర్టుకు తరలించారు. వివరాల్లోకెళ్తే.. డీసీఎం డ్రైవర్ గా పనిచేస్తున్న టోలిచౌకి నివాసి ఏ1, సయ్యద్ మాజీద్, ఏ2, సయ్యద్ నగర్ కు చెందిన సెంట్రింగ్ వర్కర్ ఫయాజ్ ఖాన్‌లు నగరంలోని ప్రముఖ పోలీస్ స్టేషన్ల పరిధిలలో వివిధ రకాల చోరీలకు పాల్పడుతున్నారు. వీరిని పోలీసులు అరెస్టు చేసి వారి నుండి సెల్ ఫోన్లు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

ఇదిలా ఉండగా మరో ఘటనకు సంబంధించి ఏ1, జియాగూడకు చెందిన గోపి అఖిల్, అలియాస్ చిన్ను అక్కడే ఉన్న వాల్మీకి నగర్‌లో టెంట్ హౌస్ లో పనిచేస్తాడు, ఏ2, కులుసుంపురాకు చెందిన ఉప్పరపల్లి చరణ్, బేగం బజారులోని గాజుల షాపులో పనిచేస్తాడు, ఏ3, పవార్ నితిన్, జియగూడలో పనిచేస్తాడు. వీరు ముగ్గురు కలిసి నగరంలో చోరీలకు పాల్పడ్డారు. పోలీసులు కసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుండి 5 సెల్ ఫోన్లు 5 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

హాస్టల్‌లో క్లీనింగ్ చేయడం లేదు

- ఓయూ విద్యార్థులు
- సంపును శుభ్రం చేసుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఓయూ

స్పోర్ట్స్ హాస్టల్‌లో, ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన హాస్టల్‌లో క్లీనింగ్ చేయడం లేదని , హాస్టల్ కు సంబంధించిన వాటర్ సంపులో వర్షం వస్తే నీరు మొత్తం అదే సంపులకు వెళుతుందని.. దీనిపై ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ తక్షణమే రాజీనామా చేయాలని కోరారు. ఆయన దృష్టికి విషయాన్ని పలుమార్లు తీసుకుపోయినట్టు విద్యార్థులు చెప్పారు. కలుషితమైన నీరు తాగి వ్యాధులకు గురవుతున్నామని విద్యార్థులు గుండు నాగరాజుగౌడ్,



చాగంటి రాజేష్ , మహేష్ నాయక్ , జగదీష్ , గోపి ప్రేమ్ , సురేష్ , మహేష్ అన్నారు. ఇక గత్యంతరం లేక మంగళవారం విద్యార్థులు స్వయంగా సంపును శుభ్రం చేసుకున్నారు.

అతిపెద్ద ఫ్యాషన్ & లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ షురూ



నవతెలంగాణ - బంజారాహిల్స్

ఇండియన్ డిజైనర్స్ హాట్ పేరుతో హైదరాబాద్ అతిపెద్ద ఫ్యాషన్ & లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ 8వ ఎడిషన్ షురూ అయ్యింది. హైదరాబాద్‌లో ప్రీమియం ఫ్యాషన్ & లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్‌ను మంగళవారం బంజారా హిల్స్ తాజ్ కృష్ణ హెూటల్లో ఫేర్ మీడియా-ఇండియన్ డిజైనర్స్ హాట్ తన రెండు రోజుల ప్రీమియం ఫ్యాషన్,లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ 8వ ఎడిషన్‌ను ఎండీ డెబేష్ చాటర్జీ,ప్రముఖ ఔత్సాహిక ప్రతిభావంతులు,తోటి క్రియేటివ్‌లు, రిటైలర్‌లు, ఫ్యాషన్‌వాదులు,డిజైనర్లు, కళాకారులు, మోడల్స్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. "ఇండియన్ డిజైనర్స్ హాట్" ఇక్కడ ప్రదర్శించబడే జీవనశైలి ఉత్పత్తుల శ్రేణి సేకరణతో అందరూ ఆశ్చర్యపడి ఆనందిస్తారని ఆయన వివరించారు.ప్రతి కొనుగోలుపై ప్రత్యేక బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

' ఏది ప్రగతి' అంశం పై కవితలు పాటలు

నవతెలంగాణ-కల్చరల్



వై ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ హ్యాపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నారాయణగూడ లోని ట్రస్ట్ కార్యాలయం లో మే మాసం సందర్భంలో ' ఏది ప్రగతి' శీర్షికన కవితలు పాటలతో నృత్యాలతో కవులు కళాకారులు సందేశాలు అందించారు. ట్రస్ట్ అధినేత వై.శ్రీరామ చంద్ర మూర్తి మాట్లడుతూ సాధారణంగా మే నెల ఒకటవ తేదీన అంతర్జాతీయంగా కార్మిక దినోత్సవం జరుపు కొంటామని ఆ స్ఫూర్తిని గ్రహించి ప్రగతి పథం లో దేశం సమాజం ముందుకు సాగేందుకు కుటుంబ వ్యవస్థ పటిష్ఠం గా ఉండాలన్నారు. కుటుంబానికి మూల స్తంభం మహిళేనని గృహిణిగా ఆమె కార్మిక వర్గానికే చెందుతుందనిన్నారు ఆమెకు అంకితం గా తాము మే నెల లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రవీణ మోక్ష అంజనీ నృత్య అంశాలు ప్రదర్శించారు.కవులు గొర్తి వెంకట లక్ష్మీ డాక్టర్ లక్ష్మణా చార్యులు ఏం.ఏం.ప్రసాద్ తదితరులు సత్కరించారు

క్రమశిక్షణ ఏకాగ్రత దాసరిని దర్శక రత్నగా నిలిపాయి

- ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు

నవతెలంగాణ-కల్చరల్

క్రమశిక్షణ ఏకాగ్రత దాసరి నారాయణరావు ను దర్శక రత్నగా సినీ పరిశ్రమలో నిలిపాయని ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు అన్నారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై శ్రుతి లయ ఆర్ట్స్ అకాడమీ సీల్ వెల్ కార్పొరేషన్ శ్రీ భారతి మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో ప్రఖ్యాత దర్శకుడు దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు కు దాసరి దర్శక శిరోమణి బిరుదుతో సత్కరించారు. ఈ సందర్భంలో తమ స్పందన తెలుపుతూ అక్కినేని నాగేశ్వరరావు ఎన్‌టీఆర్ దాసరిల క్రమశిక్షణ వృత్తి పట్ల నిబద్ధతను వివరిం చారు. తనకు దర్శకునిగా తొలి అవకాశం ఇచ్చిన దాసరి నారాయణరావు ను మరువలేనని తెలిపారు. అధ్యక్షత వహించిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మెన్ కిలేటి దామోదర్ మాట్లాడుతూ 75 సినిమాలకు దర్శకత్వం వహించిన రేలంగి నరసింహా రావు సకుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రాలు తీశారని పేర్కొన్నారు. సీల్ వెల్ కార్పొరేషన్ చైర్మెన్ బండారు సుబ్బారావు మాట్లాడుతూ సినీ సుస్వరాలు పేరిట 56 నెలలుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు కళ రఫీ మాట్లాడుతూ ఈ నెల 20 న లాల్



బహదూరు స్టేడియంలో సినీ దర్శక సంఘం కనీసం దాసరి జయంతిని ఫోటో కూడా వేదిక పై లేకుండా జరిపారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ వేదిక పై ఏం.వీ.రావు, రామ కృష్ణ, కుసుమ భోగరాజు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వంద మంది గాయకులు రవీంద్ర నాథ్ టాగూర్ జయంతి పురస్కరించుకొని జాతీయ గీతం స్ఫూర్తి వంతం గా గానం చేశారు. బోనాలు నృత్యం ఆకట్టుకుంది. ప్రముఖ గాయని ఆమని సుభాష్ రాజన్ చింతలపాటి సురేష్, గాయత్రి, శిరీష, మంజుల తదితరులు సినీ సుశ్వరాలు శీర్షికన అక్కినేని, ఎన్‌టీఆర్, కృష్ణ, దాసరి నారాయణరావు చిత్రాలలోని పాటలను ఆలపించారు.

ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించండి

నవతెలంగాణ-తాండూరు రూరల్

ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని లక్ష్యంతో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మండలంలో 34 పాఠశాలను ఎంపిక చేయడం జరిగిందని, మండల ప్రత్యేక అధికారి మొహమ్మద్ అబ్దుల్ సత్తార్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో ఎంపీడీవో కే విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ మండలంలో తాగునీరు విద్యుత్ మరుగుదొడ్లు, మూత్రశాలలతో పాటు, చిన్న చిన్న మరమ్మత్తుల కోసం రూ.143లక్షల మంజూరు కోసం ప్రణాళిక పంపించగా అందులో 25శాతం కింద మండలానికి రూ.34 లక్షల 11 వేలు మంజూరు కావడం జరిగిందని ఒక్కొక్క పాఠశాలకు రూ.25 వేల చొప్పున, నిధులు వచ్చాయన్నారు. 34పాఠశాలలతో పాటు, మరో 13 పాఠశాలలు, మన ఊరు మనబడి కింద ఎంపిక చేసి ఇప్పటికే పనులు పూర్తి చేశారని అక్కడక్కడ కొంచెం పెండింగ్ ఉంటే అందులో కూడా ఈ నిధుల ద్వారా పూర్తి చేసే విధంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి



నవతెలంగాణ-బొంరాస్‌పేట్

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని నాందర్‌పూర్ గ్రామ శివారు ప్రాంతంలోని అంతనపూర్ గేట్ సమీపంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం దాదాపూర్ గ్రామానికి చెందిన సత్యయ్య(45) శుక్రవారం ఇంటి నుంచి బైక్‌పై బయటకు వెళ్లిన ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు బంధువుల ఇంట్లో వెతికారు. రెండు రోజుల క్రితం వర్షానికి బ్రిడ్జి సమీపంలో వెళున్న ప్రయాణికులకు వాసన రావడంతో మృతదేహాన్ని గమనించిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బైక్ అదుపుతప్పి మృతిచెంది ఉండోచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మేటివ్ హెల్త్‌కేర్ ఇనిషియేటివ్స్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

పునరుత్పత్తి ఔషధం, సంపూర్ణ ఆరోగ్యానికి మార్గదర్శక విధానానికి ప్రసిద్ధి చెందిన యూరోపియన్ వెల్‌నెస్ అధునాతన ఆరోగ్య సంరక్షణ ఎంపికల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ప్రయత్నం చేస్తోంది. ఐఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో యూరోపియన్ వెల్నెస్ బయోమెడికల్ గ్రూప్ ఐఐఐటీ స్టూడెంట్స్‌తో ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూరోపియన్ వెల్నెస్ భారత్ సీఈవో ప్రొఫెసర్ డాక్టర్ రవితేజ్ అల్లం ఈ ఆవిష్కరణ గురించి మాట్లాడుతూ "మా వినూత్నమైన వెల్‌నెస్ సొల్యూషన్‌లను భారతదేశానికి తీసుకురావడానికి మేం సంతోషిస్తున్నాం. అధునాతన పునరుత్పత్తి చికిత్సలతో కలిపి వ్యక్తిగతీకరించిన వైద్యంపై మా దృష్టి కొత్త కోణాన్ని అందిస్తుంది. నివారణ సంరక్షణ, మొత్తం ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చే ఆరోగ్య సంరక్షణ' అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త అండ్ రచయిత మూల కణాలు, ఇమ్యునాలజీ అండ్ రీజెనరేటివ్ మెడిసిన్ అండ్ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ డాక్టర్ మైక్ చాన్, ఈడబ్ల్యూబీజీ భారత్ సీఈవో అండ్ డైరెక్టర్ ఆఫ్ సైంటిఫిక్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవితేజ్ అల్లం, ఈడబ్ల్యూబీజీ సీనియర్ మెడికల్ అడ్వైజర్ ప్రొఫెసర్ ఓష్లో నిష్కుమై, జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ బొలిశెట్టి సత్యనారాయణ, సినీ నిర్మాత ఏఎం రత్నం పాల్గొన్నారు.

పేద విద్యార్థికి అండగా 'సారా'



నవతెలంగాణ-సిటీబ్యూరో

సెవెన్ రేస్ ఫౌండర్ సారా పేదలకు అండగా నిలుస్తున్నారు. తన ఫౌండేషన్ ద్వారా పేదలకు తోచిన వరకు సహాయ సహకారాలు చేస్తూ వస్తున్నారు. మరోసారి తన దాతృత్వం చాటుకున్న సారా.. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద విద్యార్థికి ఆసరాగా నిలిచారు. గీతం జూనియర్ కాలేజీలో చదువుకోవడానికి సాయి మహిమ అనే పేద విద్యార్థికి ఫీజు చెల్లించారు.

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

నవతెలంగాణ-పరిగి

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని టీఆర్ఆర్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా ఎర్రగడ్డపల్లి కృష్ణ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరశురాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆనేం ఆంజనేయులు, చిన్న నరసింహులు, ఎజాస్, ఎర్రగడ్డ పల్లి గోపాల్, మల్లేష్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

నల్లగుట్టపై మైనింగ్ అనుమతులు నిలిపివేయాలి



- కడ్తాల్ జెడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్
- జిల్లా గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ సమావేశంలో వినతి

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో ఉన్న నల్లగుట్టపై మైనింగ్ అనుమతులు నిలిపివేయాలని జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సమావేశంలో దశరథ్ నాయక్ పాల్గొని మాట్లాడారు. గ్రామ ప్రజలకు, పరిసర ప్రాంత రైతులకు అన్ని విధాలా అనుకూలంగా ఉన్న నల్లగుట్టను ఒకరిద్దరి లాభాలకోసం కొల్లగొట్టవద్దని ఆయన సభకు విన్నవించారు. అదేవిధంగా గతేడాది జిల్లా అధికారులు గ్రామ సమీపంలో పెట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్తులందరూ ఏకతాటిపై నిలిచి మైనింగ్ అనుమతులు ఇవ్వవద్దని తీర్మానించినట్టు ఆయన గుర్తు చేశారు. ఈ విషయమై సంబంధిత అధికారులు సమాధానం చెబుతూ ఇప్పటి వరకు నల్లగుట్ట మైనింగ్‌కు సంబంధించిన ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని పేర్కొన్నట్టు దశరథ్ నాయక్ తెలిపారు. సమావేశంలో భాగంగా ఆమనగల్ నుంచి ముద్విన్, మేడిపల్లి మీదుగా మాల్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని సభ దృష్టికి తెచ్చినట్టు దశరథ్ నాయక్ పేర్కొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



కడ్తాల్ మండలం చరికొండ గ్రామ పంచాయతీ పరిధిలోని బోయిన్ గుట్టతండాకు చెందిన చినావత్ శంకర్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తన వంతు తక్షణ సహాయంగా వారికి జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు జోగు వీరయ్య, సోమ్లానాయక్, గోపాల్, అంజి, బాలాజీ, హుణ్య, శ్రీను, ఠాకూర్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM IX METROPOLITAN MAGISTRATE AT: MEDCHAL
O.S.No. 08 of 2024

Between:-
Beesa Narayana & Others ...Plaintiffs
And
The Tahsildar, Dundigal - Gandimaisamma Mandal & Another ....Defendants

NOTICE

To,
1. The Tahsildar Dundigal Gandimaisamma MandalMedchal - Malkajgiri District-500 043
2. All concerned ...Defendants

Please take notice that the above named Plaintiff filed a suit in O.S.No.08 of 2024 against you for declaration to declare the Plaintiffs as legal heirs of deceased Beesa Usaiah and the said matter is posted on 04-06-2024 at 10.30 A.M. for your appearance and answer.
Therefore, you are hereby requested to appear in the above said suit proceedings either in person or through an advocate on 04-06-2024 at 10.30 A.M., before the above Hon'ble Court otherwise the matter will be decided in your absence as per law.

// BY ORDER OF HON'BLE COURT //
B.Vijaya Gopal Rao
LLM; PG Dip in ADR (NALSAR)
Advocate
2-111, DUNDIGAL
Hyderabad-500043

IN THE COURT OF THE JUDGE, PRINCIPAL FAMILY COURT, CITY CIVIL COURTS, SECUNDERABAD AT: SECUNDERABAD
I.A.NO.62 OF 2024
IN
G.W.O.P.No. 32 of 2021

Between:
Gimka Mahesh ...Petitioner/petitioner
Vs.
Smt.G.Sunitha ...Respondent/Respondent

To,
Smt.G.Sunitha, D/o.Late Yadagiri, aged about 29 years, Occ:Private Service, R/o H.No.1-1-1191/2, Shanthi Nagar, Lalapet, Secunderabad.

Please take notice that the above named Petitioner has instituted the above interlocutory application against the Respondent to appoint an Advocate Commissioner to take custody of minor son from the Respondent and to produce the child before the Hon'ble Judge, Principal Family Court, Secunderabad for counselling and to decide the issue of custody of minor son. The above said I.A.62 of 2024 IN G.W.O.P.32 of 2021 is posted to 04.06.2024 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court **at 10.30 A.M. on 04.06.2024.** Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)
P.RAM REDDY
Advocate
Plot No.5, Colony, Road No.10-C, Jubilee Hills, Hyderabad.
Phone No.040-23554244.
(COUNSEL FOR THE PETITIONER)

IN THE COURT OF HON'BLE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No.1946 OF 2024

BETWEEN:
1)Sri.Borampet Venkatesh S/o Late B.Raghava Chary,aged about 38 yrs, Occ: Business,
2)Smt.A.Pramila W/o Arthoji Prabhakar, D/o.Late B.Raghava Chary, aged about 52 yrs, Occ: Housewife,
3)Smt.Doulthabad Rukmini W/o D.Giribabu, D/o Late B.Raghava Chary, aged about 56 yrs, occ: Housewife, .
4)Smt.Kadiyala Manjula W/o K.Naveen Chari, D/o.Late B.Raghava Chary, aged about 58 yrs, Occ: Housewife,
5)Smt.B.Jhansi Rani W/o Late B.Satyanarayana Chary, aged about 40 yrs, occ: House wife,
6)Smt.B.Sree Lakshmi W/o M.Srikanth Chary, D/o Late B.Satyanarayana Chary, aged about 25 yrs, occ:Student,
7)Kum B.Durga Bhavani D/o late B.Satyanarayana Chary, aged about 25 yrs, occ:Student,
Above All R/o H.NO.14-11-39, Jinsi Chowrah, Mangalhat, Hyd ....PLAINTIFFS
AND
1)The Mandal Revenue Officer/ TahisadarNampally,Hyderabad.
2) All Concerned. ....DEFENDANTS

TO,
ALL THE CONCERNED
Take notice that the Petitioners herein have filed the above OS for Declaration of legal heir of Deceased Borampet Rukmini W/o Late B.Raghava Chary, against the MRO Nampally Mandal and all the concerned. That the above case is posted on 12.07.2024 for your appearance before the Hon'ble court. If any person or persons have any objection for declaring legal heir of petitioners, then they may appear in person or through their counsel on the above referred date at 10:30 A.M, before the Hon'ble XX Junior Civil Judge, City Civil Court, Hyderabad and put forth their objection if any, failing which order will be passed in their absence.

(BY THE ORDER OF THE COURT)
C.SHIV LAL
Advocate,
OFFICE # 14-11-96,Mangalhat, Hyderabad-06,
Cell No.9848076367.

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT : AT : HYDERABAD
O.S.No. 1692 of 2024

Between :
Gujjula Chandra Sekhar Reddy &others ..Plaintiffs
And
1. The Tahsildar, Amberpet Mandal, Hyderabad
2. All concerned ..Defendants

To,
All Concerned
Take notice that the plaintiffs filed the above suit for declaration as legal heirs of the deceased Gujjula Raja Reddy S/o. Narasimha Reddy, who died on 01/04/2020. The above suit is posted to 07-06-2024. If any person having any objection in respect of the claim made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
M/s. Y.Krishna Mohan
Advocate
No.105,Balaji Bagyanagara Apartments,Nallakunta, Hyderabad
Mobile No.9866661117
Counsel for the Plaintiffs

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT NALGONDA
O.S.No.155 OF 2017

Between:
Dommati Vijaya Bhaskar ...Plaintiffs
AND
S.Venugopala Swamy & another ...Defendantss

To,
1. S.Venugopala Swamy S/o. Venkata Vardha Charyulu,Age: 61 years, Occ: Rtd Employee.
2. S.Sreekanth S/o. Venu Gopala Swamy, Age:27 years,Occ: Software Engineer,Both are R/o. Flat No.204,Parimala Apartment, Maruthi Nagar, Dilsukh Nagar, Hyderabad. ...Defendants

Take notice that the above named plaintiff filed the above petition against the Defendants for recovery of money and the above suit is pending before the Hon'ble Senior Civil Judge at Nalgonda for the appearance of Defendants on 06.06.2024.
Hence you are hereby directed to appear before the Hon'ble Senior Civil Judgeat Nalgonda either in person or through Advocate on 06.06.2024 at 10.30 A.M., otherwise the matter will be decided against you in your absence.

// BY ORDER OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, NALGONDA //
Gunti Narendar
Advocate,Nalgonda.
Cell: 9885343994.
Nalgonda
Date: 21.05.2024.

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE:: RANGA REDDY DISTRICT AT: KUKATPALLY
O.S No. 79 of 2024

Between:
Smt. Sivuni Neeraja & 2 others. ...Plaintiffs
And
Serilingampally Revenue Mandal,
1.The Tahsildar, Ranga Reddy District,
2.All Concerned ...Defendants

To,
2. All Concerned.

NOTICE

Please take notice that the plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs as the legal heirs of late Sri Sivuni Sreedhar Reddy in respect of the suit schedule property before the Hon'ble VI Additional District Judge, Ranga Reddy District At Kukatpally. The matter is posted **to 14-06-2024 at 10.30 A.M.** for your appearance either in person or through counsel, failing which the matter will be decided as per law.

SCHEDULE PROPERTY

All that part and parcel of agricultural plot bearing plot number 48 admeasuring Ac.0.07 guntas out of Ac.0.14 guntas (i.e. half share of deceased Sri Sivuni Sreedhar Reddy, S/o.Sri S. Venkat Reddy who is husband of 1st plaintiff and father of plaintiffs 2 and 3 herein together with a joint rights in the common passage proportionally covered under agricultural land situated in survey numbers 46, 47, 48, 49, 50, 51, 52 and 221 of Kondapur Village and survey numbers 26, 26/A, 27 and 28 of Kothaguda village, both under Serilingampally Mandal, Ranga Reddy District and bounded by: **North:** Agricultural Plot No.136; **South:** 40' Wide road; **East:** 40' Wide road; **West:** Agricultural Plot No.47

(BY ORDER OF THE COURT)
Sd/-
K.Ashok Reddy,
Advocate
Flat.No.103 at 3-4-543 & 544, Lakshmi Nilayam, Narayanaguda, Hyderabad-500027
Cell 9440623917

PUBLIC NOTICE

That one **Mula Deepika D/o Mula Praveen Kumar,** aged: 36 years, Occ.: Student. R/o.H.No.20-1-283/1, Purana pool, Galba Street, Hyderabad, lost the Letter or provisional Allotment of plot, vide No.LA/Unit-11/100/2005, dated: 29.1.2009 and vide PLS No. 114, dated: 29.1.2009 issued by LAO & Special Deputy Collector. Unit No.2, outer Ring Road, HUDA, Hyderabad, in respect of land admeasuring 150 sq.yards in Sy. No.27, Taramathipet, Hayathnagar Mandal, R.R. District, while she was proceeding from Puranapool to Doodh bowli with its cover and other documents.

J.Gopala Krishna Advocate
Office at: 1-1-111/1/35, Plot No.35, Shivapuri Colony, Kapra, AS Rao Nagar, Hyderabad-500062,
Cell No.9849006125

IN THE COURT OF THE HON-BLE ADDL JUNIOR CIVIL JUDGE, AT:VIKARABAD, VIKARABAD DISTRICT.
O.S.NO.476 OF 2022

Between:
1.Sri.Lingampally @ Boyini Srinivas S/o.Pochaiah, Presently Residing at H-No.2-41/3,Munnuru Somaram (V), Dharur (M), Vikarabad Dist T.S Permanent R/o.2-14 1, Govindapur H.o Morangapally (V), Mominpet (M) Vikarabad Dist, T.S 501 202.
2.Smt.Lingampally @ Boyini Anitha W/o.T.Krishna,R/o.H-No.2-41/3, Munnuru Somaram (v) Dharur (M), Vikarabad Dist.T.S ...Plaintiffs
AND
Sri.Lingampally Pochaiah and Others. ...Defendants.

To.
DEFENDANT No.5.Khaja Naseer Ahmed S/o Khaja Faqruddin, A/a:42yrs, Occ:Business,R/o.16-7-497, Chadarghat, Azampura, Hyderabad. T.S.
DEFENDANT No.11.Smt. Amarvaj Swaroopa Rani W/o.A.Vidya Sagar A/a:50yrs, Occ: House Wife R/o.H.No.2-2-3/B/2/A, Flat No.302, Tirumala Nivas Apartments, D.D.Colony, Opp:Central Institute Of Hindi, Bagh Amberpet, Hyderabad, T.S-07.
DEFENDANT No.12.Sri.Gajula Taraksai Krishna S/o.Late G.Venkata Subba Rao. A/a:55yrs, Occ:Service R/o.H.No.1-9-324/2, Vidya Nagar, Ram Nagar Gundu, Hyderabad, Telangana. 44.
DEFENDANT No.13.Sri.K.S.Anil Kumar Dattu S/o.Srinivasa Dattu, A/a:38yrs, Occ:Business andRept by HYUS INFRA VENTURES PRIVATE LIMITED R/o.H.No.12-10-587/101, Flat No.404, Sivashakthi Sharada Homes, Ramalayam Street, Seethapalmandi, Secundrabad, Hyderabad, T.S
DEFENDANT No.14.Sri.Yadama Muralidhar S/o.Venkata Ramana, A/a:38yrs, Occ:Business and Rept by HYUS INFRA VENTURES PRIVATE LIMITED R/o.H.No. 8-85,Plot No.203, Goutham Nagar Near Saritha Hospital, Gaddi annaram, Saroor Nagar, Hyd

Please take notice in above original suit No.476 of 2022. The Plaintiffs were filed the above case for Suit For Partition and Separate possession against above mentioned addressee over the suit schedule property i.e., Sy No.139 admeasuring Ac.0.32 gts, and in Sy No.144 admeasuring Ac.3.05 gts, Total admeasuring Ac.03-37 Guntas, situated at Govindapur Village, Mominpet Mandal, Vikarabad District. The above case is posted for your appearance **on 22-06-2024 at 10:30 AM.** If you do not appear in person or through your counsel on the said date before the Honble Court the above case will be heard and determined in your absence, that the same as Ex-party.

//BY THE ORDER OF THE COURT//
K.JAGAN, Advocate
Plat No.3-2-93/332/SPL
surya Prakash Satilite Township
Opp:D.T.C.Parigi Road,Vikarabad
Vikarabad Dist, T.S-501101
Cell:9010933159

IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE:: MEDCHAL-MALKAJGIRI DIST COURT:: AT: KUKATPALLY
I.A.No.134 of 2024
in
O.S.NO.316 OF 2009

BETWEEN
Smt.D.Gandamma and others ...Petitioner/Plaintiff No.6
And
Sri.D.Ramulu (died) per LRs and others .... Respondents/Defendants

To,
R31.C.Sivarama Prasad S/o Krishna Rao,H.No.8-2-615/A/1, Flat No.303, Meenakshi Royal Court, Road No.11, Banjara Hills, Hyderabad.
R34 E.Bhaskar Rao S/o Late Varada Rao, R/o E3, President Banjara, Banjara Hills, Hyderabad

Where as Sri.D.Gandamma and others, the Paintiffs have instituted a suit in O.S.No.316 of 2009 for partition and separate possession of 1/6 share of each of the Plaintiff in the suit schedule property. You are avoiding to receive the I.A.notices. Inspite of notices sent to you through Court and registered Post, the same were returned un served. Hence, you are here by informed that the above suit stands posted **to 11.06.2024** for your appearance and to file your objections by way of filing Counter. In case you fails to attend before the above Court **on 11.06.2024 at 10.30 A.M.** you will be set ex-parte and the matter will be decided ex-parte.

// By Order Of the Court //
M/s.J.SUNDER RAO, P.SAIDULU, Advocates
HYDERABAD
Mobile No.89196 95080
Cell: 98495 97344

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT COURT: AT: RAJENDRA NAGAR.
E.P.No.02 Of 2023
IN
Dispute.No.28 Of 2012

Between:
M/s.Margadarsi Chit Fund Pvt Ltd. ...Decree Holder.
And
Mr.B.Narsimha Das Goud & Others., ...Judgment Debtors.

To
Mr.B.Narsimha Das Goud, S/o. B.Vishwa Lingam Goud, R/o. H.No.4-1-1/18, Plot No.18, Ratan Nagar, Nr Brigade Public School, Attapur (V), R.R.District. ...J.D.No.01

Please take notice that the above EP is filed against you for recovery of Rs. 13,62,433/- (Rupees Thirteen Lakhs Sixty Two Thousand Four Hundred Thirty Three Only) and the same is posted **to 10th day of July, 2024** for your appearance in the court **at 10.30 A.M**. If you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE COURT//
K.YADAGIRI RAO,
ADVOCATE FOR DECREE HOLDER,
OFF: 104, ADITYA TOWERS, VINAYAKANAGAR, NEREDMET, SECUNDERABAD.

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL METROPOLITAN MAGISTRATE M AT:HAYATHNAGAR
O.S.No.284 of 2024

Between:
Nandigama Parameswara Rao & Another ...Plaintiffs
AND
1. The MRO(Tahsildar), Abdullapurmet Mandal,Abdullapurmet,RR District
2.To Whomsoever It May Concern ...Defendants

Whereas an original suit has been filed by Nandigama Parameswara Rao, S/o.M.K.V.Sastri, aged about 54 years, Occ: Service with BPCL, R/o. Flat No.305, Shree Edifice, Street No.6, Kakatiya Nagar, Habsiguda, Hyderabad along with his daughter Nandigama Hima Sameera, D/o.Parameswara Rao, vide OS No. 284 of 2024 on the file of Hon'ble Addl Junior Civil Judge Court Cum VII AMM, at Hayath nagar, against MRO (Tahsildar), Abdullapurmet Mandal, Abdullapurmet, Ranga Reddy District and To all concern to declare them as the legal heirs of their deceased wife of plaintiff No.1 and mother of plaintiff No.2 Late Smt.Nandigama Sridevi entitling them to succeed the suit schedule property All that a residential plot admeasuring 200 square Yards equivalent to 167.23 Square Meter in urvey Nos.60, 74 to 76, situated at Munganoor Village, of Hayat Nagar Revenue Mandal(Old), Abdullapurmet Mandal (New), Ranga Reddy District under Munganoor Gram Panchayat limits and bounded by **North:** 30' Wide Road, **South:** Plot No. 371, **East:** 30' Wide Road **& West:** Plot No.343**,** Purchased in the name of their Deceased wife, mother Late Smt. Nandigama Sridevi as its absolute owners and possessors. Now, therefore it is notified for general information that any person having any objection thereto may appear either in person or through authorised agent **on 6-6-2024 at 10-30 A.M.** before the learned Hon'ble Addl Junior Civil Judge Court Cum VII AMM at Hayath nagar and to file written objections, if may, there against. In default, the suit will be determined exparte.

(By the Order of the Court)
CAR SESHAGIRI RAO
Smt.Jaya Seshagiri Rao
K. Ramesh Reddy
Advocates for Plaintiffs
C.E.Colony, Bagh Amberpet, Hyderabad
Cell No. 9848206220

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM IX METROPOLITAN MAGISTRATE AT: MEDCHAL
O.S.No. 09 of 2024

Between:-
Beesa Bikshapathi ...Plaintiffs
And
The Tahsildar, Dundigal - Gandimaisamma Mandal & Another ...Defendants

NOTICE

To,
1. The Tahsildar Dundigal Gandimaisamma Mandal Medchal Malkajgiri District-500 043
2. All concerned ..Defendants

Please take notice that the above named Plaintiff filed a suit in O.S.No.09 of 2024 against you for declaration to declare the Plaintiffs as legal heirs of deceased Beesa Narasimha and the said matter is posted on 04-06-2024 at 10.30 A.M. for your appearance and answer.
Therefore, you are hereby requested to appear in the above said suit proceedings either in person or through an advocate on 04-06-2024 at 10.30 A.M., before the above Hon'ble Court otherwise the matter will be decided in your absence as per law.

// BY ORDER OF HON'BLE COURT //
B.Vijaya Gopal Rao
LLM; PG Dip in ADR (NALSAR)
Advocate
2-111, DUNDIGAL
Hyderabad-500043

IN THE COURT OF THE HON'BLE 1 st ADDL DISTRICT & SESSIONS JUDGE, AT: VIKARABAD, VIKARABAD DISTRICT.
M.V.O.P.NO.04 OF 2019.

Between:
Mohd. Azmath Ali S/o Late Mohd. Yaqub Ali, A/a.40yrs, Occ: SPO, Kalapthar P.S, Permanent Residency:Bandwelkicherla Village, Kulakcherla Mandal, Vikarabad District. PIN.501502. Temporary R/o.18-13-9/81/A, Chandrayan gutta, Bandlaguda, Keshogiri, Hyd. T.S PIN.500 005. ...Petitioner/Claimant
AND
M.Nagaraju and Others ...Respondents.

To.
RESPONDENT No.1:--M.Nagaraju S/o Anjaneya Raju, A/a:52yrs,Occ: Driver winger Vehicle Bearing No.TS 08 UD 6336. R/o.H.No.5-1-2/2, Kukatpally, Medchal (M), Hyd. PIN 500072.

Please take notice in above M.V.O.P. No. 04 of 2019. The Petitioner/Claimant is filed the above case for claim compensation against above mentioned Respondents/ addressee. The above case is posted for your appearance **on 10-06-2024 at 10:30 AM.** If you do not appear in person or through your counsel on the said date before the Honble Court the above case will be heard and determined in your absence, that the same as Ex-party.

//BY THE ORDER OF THE COURT//
K.JAGAN, Advocate
Plat No.3-2-93/332/SPL
surya Prakash Satilite Township
Opp:D.T.C.Parigi Road,Vikarabad
Vikarabad Dist, T.S-501101
Cell:9010933159

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI: AT BHONGIR
O.S.No.04 OF 2023

Between:
Bollepally Amaravathi ...Plaintiff
AND
Komatireddy Bhupal Reddy and others ...Defendants

To
4. Karra Malla Reddy, S/o. Krishna Reddy, Age 64 years, Occ: Agriculture, R/o.H.No.12-13-588/0, Street 0.20, Nagarjuna Nagar, Tarnaka, Secunderabad.
5. Gaddam Gopamma, W/o.Ranga Reddy, Age 76 years, Occ: House Hold, R/o. H.No.12-13-588/0, Street 0.20, Nagarjuna Nagar, Tarnaka, Secunderabad.
9. M. Surender Reddy, S/o. Ram Subba Reddy, Age 53 years, Occ: Business, R/o. Plot No.213/1, HMT Colony, Nacharam, Hyderabad.
10. G. Sreedhar Reddy, S/o. Krishna Reddy, Age 53 years, Occ; Business, R/o. H.No.9-44/1, Bapuji Nagar, Nacharam, Hyderabad.
11. G. Narendra, S/o. Venkaiah, Age 53 years, Occ: Business, R/o. H.No.9-44/1, Bapuji Nagar, Nacharam, Hyderabad.

NOTICE

That the above case is filed by the plaintiff against the defendants for Partition and Separate Possession of her 5/16 th share out of the suit schedule property and also to declare the Registered Documents as null and void and not binding on her and said matter is posted on 06-06-2024 for your appearance. If you fail to appear on 06-06-2024at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

// BY ORDER OF THE HON'BLE COURT//
S.SREEKANTH
Advocate,Bhongir.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM IX METROPOLITAN MAGISTRATE AT: MEDCHAL
O.S.No. 10 of 2024

Between:-
Beesa Babu ...Plaintiffs
And
The Tahsildar, Dundigal Gandimaisamma Mandal & Another ....Defendants

NOTICE

To,
1. The Tahsildar Dundigal - Gandimaisamma Mandal Medchal Malkajgiri District-500 043
2. All concerned ... Defendants

Please take notice that the above named Plaintiff filed a suit in O.S.No.10 of 2024 against you for declaration to declare the Plaintiffs as legal heirs of deceased Beesa Muthyalu and the said matter is 04-06-2024 at 10.30 A.M. for your appearance and answer. posted on
Therefore, you are hereby requested to appear in the above said suit proceedings either in person or through an advocate on 04-06-2024 at 10.30 A.M., before the above Hon'ble Court otherwise the matter will be decided in your absence as per law.

// BY ORDER OF HON'BLE COURT //
B.Vijaya Gopal Rao
LLM; PG Dip in ADR (NALSAR)
Advocate
2-111, DUNDIGAL
Hyderabad-500043

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT :CHOUTUPPAL
O.S.NO. 304 OF 2023

BETWEEN:
Dachepally Suvarna Kala and others ...Plaintiffs
AND
1.Telukuntla Narsimha and others ...Defendants

To
12.Co-Epsitha Real Estates,Rep by its Managing Partner Sri Mallela Shiva Nageswar Rao S/o Krishna Murthy,
13.Sai Suchir Developers, rep by its present Managing DirectorSri Mallela Shiva Nageshwar RaoS/o Krishna Murthy, aged about 60 years,Occ: Business, both are R/o H.No.2-78,Raghavendra Nagar Colony, Meerpet,Balapur Mandal, Ranga Reddy District.
14.M/s Abhyudaya Farms Pvt Ltd.,Rep by its Managing Director SriT.NarayanaReddys/oPullaReddy,Agedabout64years,Occ:Business,R/oH.No.1-2-234/13, Flat No.504, Sri Sai Krishna Residency, Gagan mahal, Hyderabad

NOTICE

That the above case is filed by the plaintiffs against the defendants for partition and separate possession of the suit schedule property. and said matter is posted on 01-07-2024 for your appearance. If you fail to appear on 01-07-2024 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
G. HARIKRIHNA GOUD
ADVOCAT,Choutuppal AND Bhongir.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI: AT BHONGIR
I.A.No. 51 OF 2023
IN
O.S.No.04 OF 2023

Between:
Bollepally Amaravathi ...Petitioner/Plaintiff
AND
Komatireddy Bhupal Reddy and others ...Respondents/Defendants

To
4. Karra Malla Reddy, S/o. Krishna Reddy, Age 64 years, Occ: Agriculture, R/o. H.No.12-13-588/0, Street o.20, Nagarjuna Nagar, Tarnaka, Secunderabad.
5. Gaddam Gopamma, W/o. Ranga Reddy, Age 76 years, Occ: House Hold, R/o.H.No.12-13-588/0, Street 0.20, Nagarjuna Nagar, Tarnaka, Secunderabad.
9. M. Surender Reddy, S/o. Ram Subba Reddy, Age 53 years, Occ: Business, R/o. Plot No.213/1, HMT Colony, Nacharam, Hyderabad.
10. G. Sreedhar Reddy, S/o. Krishna Reddy, Age 53 years, Occ; Business, R/o. H.No.9-44/1, Bapuji Nagar, Nacharam, Hyderabad.
11. G. Narendra, S/o. Venkaiah, Age 53 years, Occ: Business, R/o. H.No.9-44/1,Bapuji Nagar, Nacharam, Hyderabad.

NOTICE

That the above case is filed by the petitioner/plaintiff against the respondents/defendants for Partition and Separate Possession of her 5/16th share out of the suit schedule property and also to declare the Registered Documents as null and void and not binding on her and also the above IA and said matter is posted on 06-06-2024 for your appearance. If you fail to appear on 06-06-2024at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

// BY ORDER OF THE HON'BLE COURT//
S.SREEKANTH
Advocate,Bhongir.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM IX METROPOLITAN MAGISTRATE AT: MEDCHAL
O.S.No. 11 of 2024

Between:-
Beesa Raju (Died per LRs) & Others ....Plaintiffs
And
The Tahsildar, Dundigal - Gandimaisamma Mandal & Another ..Defendants

NOTICE

To,
1. The Tahsildar Dundigal Gandimaisamma Mandal Medchal Malkajgiri District-500 043
2. All concerned ...Defendants

Please take notice that the above named Plaintiff filed a suit in O.S.No.11 of 2024 against you for declaration to declare the Plaintiffs as legal heirs of deceased Beesa Mallaiah and the said matter 04-06-2024 at 10.30 A.M. for your appearance and answer. is posted on
Therefore, you are hereby requested to appear in the above said suit proceedings either in person or through an advocate on 04-06-2024 at 10.30 A.M., before the above Hon'ble Court otherwise the matter will be decided in your absence as per law.

// BY ORDER OF HON'BLE COURT //
B.Vijaya Gopal Rao
LLM; PG Dip in ADR (NALSAR)
Advocate
2-111, DUNDIGAL
Hyderabad-500043

24న రైతు వేదికలో విత్తన మేళా

- మండల వ్యవసాయ అధికారి రాజు



నవతెలంగాణ-రంగారెడ్డిడెస్క్

తలకొండపల్లి మండలం పరిధిలోని రైతు వేదికలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలనే ఉద్దేశంతో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, పాలెం వారి ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన విత్తన మేళా కార్యక్రమం నిర్వహించనున్నట్టు మండల వ్యవసాయ అధికారి రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విత్తన మేళా కార్యక్రమంలో వివిధ రకాల పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాల రకాలను విక్రయానికి అందుబాటులో ఉంచడంతో పాటు పంటల సమగ్ర సమాచారం గురించి శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు 24న ఉదయం10:00 లకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తలకొండపల్లి రైతు వేదికకు అధిక సంఖ్యలో తరలివచ్చి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

-డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి

-అనారోగ్య బాధితుడికి రూ.2.10 లక్షల ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-ఆమనగల్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని డీసీసీ అధికార ప్రతినిధి, ఎంపీటీసీల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కేశని జంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో జంగయ్య వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరు చేయించిన రూ.2,10,000ల ఎల్‌ఓసీ చెక్కును శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఆస్పత్రికి వెళ్లి జంగయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వైద్యులతో మాట్లాడి జంగయ్యకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, అశోక్ పాల్గొన్నారు.

అనుమతులు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్, సంతోష్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ మండలాల్లో ప్రయివేట్ కార్పొరేట్ గుర్తింపు లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్య హక్కు చటాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.కార్తీక్, రాథోడ్ సంతోష్ డిమాండ్ చేస్తూ, కూకట్‌పల్లి ఎంఇఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని 1 నుంచి 7 తరగతి వరకు పర్మిషన్ తీసుకొని 8, 9, 10 వ తరగతి గదులు నడిపిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి కుత్బుల్లాపూర్ మండలాల్లో గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రయివేటు కార్పొరేట్ విద్యాసంస్థలు అకాడమీకేర్ ప్రారంభం కాకముందే అడ్మిషన్ పేరిట విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు దోపిడీ చేసుకుంటున్న విద్య అధికారులు మాత్రం స్పందించటం లేదన్నారు. జిల్లా, మండలాల వ్యాప్తంగా పాఠశాల బిల్డింగ్స్ అపార్ట్‌మెంట్‌ల, డబుల్ బెడ్ రూమ్‌లలో పాఠశాలలు పెట్టుకున్న కూడా విద్య హక్కు చట్టానికి విరుద్ధంగా ఇవ్వని పర్మిషన్ కూడా ఇస్తున్న విద్య అధికారులు... విద్య హక్కు చట్టం ప్రకారం పేద బడుగు బలహీన విద్యార్థులకు 25 శాతం ఉచిత నిర్బంధ విద్య కేటాయించవలసిన ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఒక బ్రాంచ్ పై పర్మిషన్ తీసుకొని కార్పొరేట్ విద్యాసంస్థలు నాలుగు నుంచి పది విద్యాసంస్థలు నడుపుతున్న పట్టించుకోని విద్యాధికారులు అని విమర్శించారు. ప్రయివేట్ కార్పొరేటు విద్యాసంస్థల్లో విద్య హక్కు చటాన్ని పటిష్టంగా అమలు చేయాలని లేనిపక్షంలో విద్య హక్కు చట్టాన్ని అమలు చేసేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి కార్తీక్, మండల ఉపాధ్యక్షుడు మహేశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు చందు, సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

పదకొండైనా పత్తాలేరు..!

- సమయ పాలన పాటించని సిబ్బంది
- ఎంఈఓ కార్యాలయాల్లో ఖాళీ కుర్చీలు దర్శనం
- కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ



కూకట్‌పల్లి ఎంఈఓ కార్యాలయంలో దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసలే మే నెల. అడ్మిషన్లు, రెన్యువల్స్ సమయం. కొత్త కొత్త ప్రయివేటు స్కూల్స్ వెలుస్తుంటాయి. జూన్ 12వ తేదీ నుంచి స్కూల్స్ సైతం ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఎంతో అలెర్ట్‌గా ఉండాల్సిన ఎంఈఓ కార్యాలయాల్లోని కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని మండలాల్లోని సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో 'సిబ్బంది ఆడిందే ఆట.. పాడిందే పాట' అన్న చందంగా తయారైంది.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 15 మండలాలు ఉన్నాయి. జిల్లాలో మొత్తం ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 505 ఉన్నాయి. ఇందులో ప్రాథమిక స్కూల్స్ 375, ప్రాథమికోన్నత పాఠశాలలు 22, ఉన్నత పాఠశాలలు 108 ఉన్నాయి. 2వేలకు పైగా ప్రయివేటు, కార్పొరేటు స్కూల్స్ ఉన్నాయి. వీటి పర్యవేక్షణకు ఒక్క రెగ్యులర్ ఎంఈఓ కూడా లేరు. ఉన్న ఇద్దరూ ఇన్‌చార్జీలే. వీరిలో ఒకరికి ఏడు మండలాలు, మరొకరికి ఎనిమిది మండలాలను అప్పగించారు. ఇక జిల్లాలోని కొన్ని మండలాల్లో ఎంఈఓ పర్యవేక్షణ కొరవడటంతో ఆయా కార్యాలయాల్లో పని చేసే కొంతమంది సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. ఉదయం 11 గంటలైనా ఆఫీసులకు రావడం లేదు. పట్టించుకునేవారు లేక, పర్యవేక్షణ కొరవడంతో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల ఓ విద్యార్థి సంఘం నాయకులు విద్యాశాఖ అనుమతుల్లేకుండా అడ్మిషన్లు తీసుకోవడం, అధిక ఫీజు వసూలు చేస్తుండటం వంటి విషయాలపై వినతిపత్రం అందజేయడానికి కూకట్‌పల్లి ఎంఈఓ కార్యాలయానికి వెళ్లారు. ఆ సమయంలో ఎంఈఓ లేకపోగా.. ఉదయం సమయం 11 గంటలైనా ఆఫీసులో ఎవరూ లేరు. దీంతో ఎంఈఓకు ఫోన్ లైన్‌లో సమచారం అందజేయడంతో హుటాహుటిన కొందరు సిబ్బంది వచ్చి అప్పటికప్పుడు రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. ఇది ఒక్క కూకట్‌పల్లిలోనే మరికొన్ని మండలాల్లోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నట్టు విద్యార్థి సంఘాల నాయకులు చెబుతున్నారు.

నిద్రావస్థలో ఇన్‌చార్జి ఎంఈఓలు..!

సిబ్బంది పనితీరు, సమయ పాలన లాంటి విషయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన ఇన్‌చార్జి ఎంఈఓలు నిద్రావస్థలో ఉండటంతోనే వారి వారి కార్యాలయాల్లో పని చేసే కొందరు సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోణలు వస్తున్నాయి. వారి సిబ్బంది సమయ పాలననే పట్టించుకోని ఎంఈఓలు ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ ఆగడాలను ఎలా నిలువరిస్తారని విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఆయా మండలాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న స్కూల్స్‌పై ఫిర్యాదు చేద్దామంటే కూడా కొన్ని ఎంఈఓ కార్యాలయాల్లో సిబ్బంది అందుబాటులో లేకపోవడం వెనక్కి తిరిగి రావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ ఇష్టారాజ్యం..!

జిల్లాలో ఎంఈఓల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. కొన్నింటికి అనుమతుల్లేకున్నా అడ్మిషన్లు తీసుకుంటుంటే.. మరికొన్ని స్కూల్స్ బిల్డింగ్ నిర్మాణంలో ఉండగానే అడ్మిషన్లు సేకరిస్తున్నాయి. ఇలాంటి స్కూల్స్‌పై దాడులు చేయక..? సిబ్బంది సమయ పాలనను పట్టించుకోక..? ఎంఈఓలు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికైనా డీఈఓ స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

ఆలస్యంపై ఆరా తీస్తా...



ఎంఈఓ కార్యాలయంలో సిబ్బంది ఆలస్యంపై ఆరా తీస్తాను. ప్రతిరోజూ సమయ పాలన పాటిస్తారు. మంగళవారం టెట్ పరీక్ష ఉండటంతో ఇద్దరు ముగ్గురు పరీక్షకు వెళ్లారు. మిగతా వారు సమయానికి వచ్చే ఉంటారు. ఏం జరిగింది.. అనే విషయా లను పూర్తి స్థాయిలో తెలుసుకుంటాను. సిబ్బంది అందిరికీ ఆదేశాలు జారీ చేస్తాను.

వసంతకుమారి, ఎంఈఓ

కలెక్టర్, డీఈఓ స్పందించాలి



ఎంఈఓ కార్యాలయాల్లో సిబ్బంది సమయ పాలనపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి స్పందించాలి. పర్యవేక్షణ లేనందుకు ఎంఈఓలు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆఫీసులకు సమయానికి రాకుండా సొంత పనులు చేసుకోవడం సరికాదు. సిబ్బందిపై ఉన్నతాధికారు పర్యవేక్షణ ఉండాలి. ఇన్‌చార్జి ఎంఈఓల నిర్లక్ష్యంతోనే ప్రయివేటు, కార్పొరేటు స్కూల్స్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. వెంటనే రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలి.

రాథోడ్ సంతోష్, ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

రంగారెడ్డి జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సయిూద్ ఆధ్వర్యంలో... దివంగత నేత, మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా, ఎల్లమ్మ బండ గుడ్ విల్ హొటల్ వద్ద వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవ మరువలేనిదనీ, ఆయన పేద మధ్యతరగతి ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి, ప్రజల మన్ననలు పొందిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మున్నా భాయ్, శేరిలింగంపల్లి మహిళ అధ్యక్షురాలు అరుణ, డీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్, బషీర్, షఫీ, సత్తార్, ఆజాం, ఫరూక్ తదితర మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ సంస్కరణలు దేశానికి మార్గదర్శకం....

బాలానగర్ : మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు తెలిపిన మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని కూకట్ పల్లి యువజన ముఖ్య నాయకులు చీటకోరు నరేష్ బీ.కుమార్, ఎం.డి. రఫీ, జి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అట్టడుగు ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆనాడు రాజీవ్ గాంధీ చేపట్టిన సంస్కరణలు నేడు దేశం అభి వృద్ధికి ఎంతో తోడ్పాటు ఇస్తున్నాయని అన్నారు. దేశానికి అతిపిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ, యువతకు రాజకీయాల్లో మార్గదర్శకు డుగా నిలిచాడని కొనియాడారు. ఓటింగ్ వయస్సును తగ్గించడం, పంచాయతీరాజ్, టెలికాం, ఐటీ విప్లవం వంటి స్థిరమైన శాంతి ఒప్పందాలను బలోపేతం చేయడం, బహుళ జోక్యాల ద్వారా 21వ శతాబ్దంలో భారతదేశాన్ని మార్చారని, వారి అమర వీరునికి ఘన నివాళులు అర్పించారు.

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి....

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భగా నియోజకవర్గంలోని పలు డివిజన్‌లో స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాలకు చిత్రపటాకు పూలమాలలు వేసి ఘననివాళలర్పించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, ఐఎన్‌టీయూసీ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వెనుకబడిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.



రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జీవీఆర్ పండ్ల పంపిణీ...

కూకట్‌పల్లి: భారత దేశ మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి సందర్భంగా, శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి డివిజన్ లోని, ప్రగతి నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, దీనబంధు కాలనీ సర్కిల్ వద్ద రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి, కూకట్ పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కార్మికులకు, ప్రజలకు అరటిపండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నేటి యువత రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవలో కొనసాగాలి..

కేపీహెచ్‌బీ : నేటి యువత రాజీవ్ ను స్ఫూర్తిగా తీసు కొని ప్రజా సేవలో కొనసాగాలని కూకట్ పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ ఫోరం మాల్ సర్కిల్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆయన స్థానిక నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత చదువులు చదివిన రాజీవ్ గాంధీ ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. తప్పని పరిస్థితుల్లో రాజీవ్ రాజకీయాల్లోకి వచ్చినా దేశ అభివృద్ధి కోసం విశేష కృషి చేశారన్నారు. దేశ సమగ్రత సమైక్యతలను కాపాడటం కోసం రాజీవ్ గాంధీ ఇందిరాగాంధీ తమ ప్రాణాలనే ఫణంగా పెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం శ్రీరంగం, తూము వేణు, నాగిరెడ్డి, సేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, స్వరూప పాల్గొన్నారు.



సుచిత్ర శ్రీ చైతన్య స్కూల్ సీజ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అనుమతులు లేకుండా అడ్మిషన్లు స్వీకరిస్తున్న సుచిత్ర శ్రీ చైతన్య పాఠశాల పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. మంగళవారం పాఠశాలను సీజ్ చేశారు. విద్యాశాఖ అనుమతులు లేకుండా ఎవరైనా పాఠశాల నిర్వహించిన, అడ్మిషన్స్ పేరిట డబ్బులు వసూలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ విద్యాశాఖ మండల అధికారిని వసంత కుమారి హెచ్చరించారు.

వివరాల్లోకి వెళితే...

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని సుచిత్ర రోడ్డు దుర్గా ఎస్టేట్ మూడుగుళ్ల ఎదురుగా ఏర్పాటు చేసిన శ్రీ చైతన్య స్కూల్ ఎటువంటి అనుమతులు లేకుండానే దాదాపు 160 మంది విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఇప్పటికే అడ్మిషన్స్ పేరిట డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఈ అడ్మిషన్లను స్వీకరించారు. కనీస ఫీజు 2024 - 2025 విద్యా సంవత్సరానికి రూ. లక్ష 30 వేలను యాజమాన్యం నిర్ణయించింది. ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు స్వీకరిస్తున్న కనీస అనుమతులు లేకుండా పాఠశాల ఓపెన్ అంటూ పాంప్లెట్లు పంచి అడ్మిషన్లు అంటూ ఊదరగొట్టింది. జూన్ 12న ఈ భవనంలో తరగతులు ప్రారంభించడానికి ఇప్పటికే సిద్ధమైంది శ్రీ చైతన్య. మరి ఇప్పుడు పాఠశాల సీజ్ అవ్వడం, కొంతమంది విద్యార్థుల అడ్మిషన్లు పూర్తి కావడం వంటివి చూస్తుంటే విద్యార్థుల పరిస్థితి ఏమిటి అనేది ప్రశ్నార్థకంగా మారింది.

శ్రీ చైతన్య స్కూల్ వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్..

అనుమతులు లేకుండా స్కూల్ ఏర్పాటు చేయటం.. ఈ స్కూల్‌కి అత్యంత సమీపంలోనే మరొక స్కూల్ ఉండటం వంటి వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. పరిశీలించిన కోర్టు ఏప్రిల్ 26 స్కూల్‌ను పరిశీలించి, ఆ వ్యవహారంపై చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యాశాఖ అధికారులను కోర్టు ఆదేశించింది. నాలుగు వారాల్లోగా రిపోర్ట్‌ను అందించాల్సిందిగా కోర్టు పేర్కొంది. అయితే సోమవారం వరకు కూడా శ్రీ చైతన్య స్కూల్ అడ్మిషన్లు స్వీకరిస్తూనే ఉన్నది. మరి కోర్టు ఈ విషయంపై ఎంక్వయిరీ చేసి నివేదిక ఇవ్వమని చెప్పినప్పటికీ అధికారులు కనీసం అటు వైపు చూడలేనట్లుగా తెలుస్తుంది. ఒకవేళ విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై స్పందించి, ఉంటే అడ్మిషన్లు జరిగి ఉండేవి కాదు. పరోక్షంగా విద్యాశాఖ అధికారులు స్పందించడం వల్లనే అనుమతులు లేకుండా శ్రీ చైతన్య టెక్నో స్కూల్ భారీ స్థాయిలో అడ్మిషన్లు స్వీకరించిందని భావించవచ్చు. అంతేకాకుండా పక్కపక్కనే స్కూల్స్ ఉండటంవల్ల డిస్టబెన్స్ అయ్యే అవకాశం ఉంటుందని నూతనంగా ఏర్పాటు చేయనున్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఎన్ఓసి జారి చేయవద్దు అంటూ జీహెచ్ఎంసీ అధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

మెరీనా ఎగ్జిబిషన్‌లో జలకన్యల విన్యాసాలు







నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి హుడా ట్రాక్ పార్క్‌లో ఏర్పాటు చేసిన మెరైన్ పార్క్ ఎగ్జిబిషన్‌లో పర్యాటకులను ఆకర్షించేందుకు, నేటి నుంచి జలకన్యలతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు, సంస్థ నిర్వాహకులు రాజా రెడ్డి వెల్లడించారు. భారతదేశం లోనే ఎక్కడ లేనట్టి విధంగా మొట్టమొదటిసారిగా హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఈ షోను ఏర్పాటు చేశారు. దీనిలో ఆరుగురు జలకన్యలు పర్యటకులను మైమరిపించే విధంగా, టన్నెల్‌లో వారి కళలను ప్రదర్శిస్తారని వారు తెలియ జేశారు. వారి కోసం ఏర్పాటుచేసిన టన్నెల్‌లో నిమిశానికి పైగా ఊపిరి తీసుకోకుండా జలకన్యలు వారి కళలను ప్రదర్శిస్తారని నిర్వాహకులు తెలిపారు. సుమారు రూ. 8 కోట్ల ఖర్చుతో, ఈ భారీ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరు ఎగ్జిబిషన్‌కి విచ్చేసి ప్రదర్శనను తిలకించాలని విజ్ఞప్తి చేశారు.

సపోటా జ్యూస్‌తో...



వేసవి కాలంలో ఎక్కువగా జ్యూస్‌లు, సోడాలను తాగుతారు.. మరికొందరు కొబ్బరి నీళ్ళ, చెరుకు రసం కూడా తాగుతుంటారు.. అయితే సపోటాలు కూడా సమ్మర్‌లో విరివిగా లభిస్తాయి.. వీటిని జ్యూస్‌గా, స్మూతిలుగా తయారు చేసుకొని తాగుతారు.. షుగర్ వ్యాధి ఉన్న వాళ్ల వీటిని అస్సలు తీసుకోకూడదు.. ఎందుకంటే షుగర్ ఎక్కువగా ఉంటుంది.. అలాగే డైట్‌లో ఉన్నవాళ్లు కూడా అస్సలు తీసుకోకూడదు...

సపోటాలో అనేక పోషకాలున్నాయి. ఇందులో ఏ, బీ, సీ విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. కాపర్, నియాసిన్, ఐరన్, క్యాల్షియం, ఫాస్పరస్‌లు అధికంగా ఉన్నాయి.. అందుకే వీటిని తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

సపోటాలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు..

సపోటా జ్యూస్‌లో విటమిన్ సీ అత్యధికంగా ఉంటుంది. ఇది వ్యాధినిరోధకతను పెంచుతుంది. హానికరమైన ఫ్రీరాడికల్స్‌ను నివారించి ఇన్ఫెక్షన్స్‌తో పోరాడే శక్తిని అందిస్తుంది. సపోటాలో వుండే విటమిన్ ఎ కంటిచూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్ ఎ లంగ్స్, సర్వికల్ క్యాన్సర్ నివారించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే క్యాల్షియం ఎముకలను దృడంగా మారుస్తుంది. అదే విధంగా తలలో బ్లడ్ సర్క్యులేషన్ మెరుగుపడుతుంది.. జుట్టు ఒత్తుగా పెరిగేందుకు సహాయ పడుతుంది.



చేతితో ఆభరణాలు చేస్తూ లక్షలు సంపాదిస్తోంది





కుక్కపిల్ల, సబ్బుబిళ్ళ కాదేదీ కవితకు అనర్హం అన్నటు. దారం, గుడ్డ, పూస కాదేదీ వ్యాపారానికి అనర్హం అన్నట్టు ప్రస్తుత ట్రెండ్ నడుస్తోంది. అందరూ వేసుకున్న దుస్తులకు అనుగుణంగా ఆభరణాలు ధరించే ట్రెండ్ నడుస్తుంది. ఆ ట్రెండ్‌నే వ్యాపారంగా మలుచుకుంటున్న వ్యాపావేత్తలు ఎందరో ఉన్నారు. వారిలో దీక్షా సింఘి కూడా ఒకరు. చేతితో తయారు చేసే ఆభరణాలు తయారు చేస్తూ, సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ లక్షలు సంపాదిస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

ఇటీవల ఓ ఆభరణాల బ్రాండ్ అయిన 'ఎ లిటిల్ ఎక్స్‌ట్రా' ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను 15 రోజులపాటు సస్పెండ్ చేసింది. ఇది సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ద్వారా కస్టమర్లను చేరుకునే బ్రాండ్‌కు భారీ ఎదురుదెబ్బ. 'సస్పెండ్ చేసినపుడు ఏండ్లుగా నిర్మించిన సంఘంపై దాని ప్రభావం పడింది. అయితే ఖాతా పునరుద్ధరించబడిన తర్వాత కేవలం 2-3 రోజుల్లోనే మా అనుచరులు 10,000లకు పెరిగారు. ప్రజల మద్దతు మాకు హృదయపూర్వకంగా ఉంది' అని దీక్షా అంటున్నారు. కంటెంట్ క్రియేటర్, ఇన్‌ఫ్లుయెన్సర్ నుండి విజయవంతమైన వ్యాపారవేత్త వరకు దీక్షా సృజనాత్మక మార్గంలో విజయం సాధించారు.

ఆభరణాలపై ప్రేమతో...

గౌహతికి చెందిన ఆమె స్టోరీ టెల్లింగ్, మార్కెటింగ్‌పై ఉన్న ఆసక్తితో 2013లో జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ చదవడానికి ఢిల్లీకి వెళ్లారు. చదువు చివరి ఏడాదిలో ఉన్నప్పుడు సోషల్ మీడియా, కమ్యూనికేషన్ ట్రెండ్‌లను క్యాష్ చేయడానికి ఇది సులభమైన మార్గం అని భావించి డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీని ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. నాలుగేండ్ల పాటు దాన్ని నిర్వహించి కొనసాగించడం కష్టమని గ్రహించారు. ఆ తర్వాత ఆభరణాల పట్ల ఉన్న ప్రేమ,



ముఖ్యంగా చేతితో తయారు చేసిన వాటి పట్ల ఉన్న ఇష్టం ఆమెను వ్యాపారవేత్తగా మార్చేసింది

బాడీ షేమింగ్‌తో...

దీక్షా బాడీ పాజిటివిటీపై బాగా స్పందించేవారు. వయసు పెరుగుతున్న కొద్ది ఎదుర్కొన సొంత అనుభవాల నుండి ఇది ఉద్భవించింది. 'నేను చాలా లావుగా ఉంటాను. స్నేహితులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, తెలిసిన వ్యక్తుల నుండి బాడీ షేమింగ్ ఎదుర్కొన్నాను. వారంతా కావాలని కాకపోయినా ఏదో ఒక రూపంలో నన్ను బాధపెట్టేవారు. ఇది నాలో చాలా స్వీయ సందేహాన్ని తెచ్చిపెట్టింది' అంటూ ఆమె పంచుకున్నారు. లావుగా ఉన్న అమ్మాయి అని పిలిపించుకోవడం కంటే ఇది మంచిదని భావించిన ఆమె తన బాల్యంలో ఎక్కువ భాగం టామ్‌బాయ్‌గా ప్రవర్తించేది. వాస్తవానికి ఇది ఆమెకు ఎంతో సహాయపడింది. తనకు నచ్చిన వాటిని ధరించడం ప్రారంభించింది. చివరికి ఆమె తన శరీరాన్ని అంగీకరించింది. కంటెంట్‌ని సృష్టించడం, అంగీకరించడం, ఇతర సృష్టికర్తల కంటెంట్‌ను అర్థం చేసుకోవడం, వినియోగించడం వంటివి ఆమె విశ్వాసాన్ని పెంచడంలో సహాయపడ్డాయి.

ఆభరణాలకు సైజ్ అవసరం లేదు

'నాకు నచ్చిన నా సైజులో బట్టలు దొరకడం చాలా అరుదు. నా పరిమాణంలో అందుబాటులో ఉన్న బట్టలు దొరికితే వెంటనే కొనేదాన్ని. అయితే సైజ్ ట్యాగ్ అవసరం లేనివి ఉపకరణాలు. నేను చంకీ ఆభరణాలతో ప్రయోగాలు చేస్తాను. ఇతర ప్రాంతాలకు వెళ్ళినప్పుడల్లా చాలా కొనుగోలు చేస్తాను' ఆమె అంటున్నారు. మహమ్మారి సమయంలో ఈ ఆలోచన ఆమె మనసులో పాతుకుపోయింది. తన డిజైన్‌లను సిద్ధం చేసేందుకు ఆసక్తి ఉన్న కొంతమంది కరిగార్‌లతో మాట్లాడారు. 2020లో ఆమె టెర్రకోట ఆభరణాలతో





ప్రారంభించి తర్వాత ఫాబ్రిక్, హ్యాండ్-పెయింటెడ్, పూసల ఆభరణాల వైపుకు వెళ్లారు. 'మొదటి రోజు నేను ఇన్‌స్టాగ్రామ్‌లో నా డిజైన్‌లను ప్రదర్శించి లాభం పొందాను. నా వ్యాపారాన్ని ప్రారంభించే ముందు నా వ్యక్తిగత పేజీలో దాదాపు 20,000 మంది ఫాలోవర్స్ ఉండడం కూడా నాకు సహాయపడింది. ఇందులోని 2000 మంది ఎ లిటిల్ ఎక్స్‌ట్రా కోసం కస్టమర్లుగా మారారు. అలాగే రీల్స్, వీడియోల ద్వారా కంటెంట్ మాధ్యమం ఊపందుకుంది' ఆమె అంటున్నారు. ఎ లిటిల్ ఎక్స్‌ట్రా మొదట్లో ఆభరణాలను రూ. 150-రూ నుండి 350కి విక్రయించింది. 'నేను ఆభరణాలతో ప్రయోగాలు చేయాలనుకునే వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవాలనుకున్నాను. భారతదేశం ఒక సామూహిక మార్కెట్. మా మోడల్ ఇక్కడ పనిచేస్తుంది' అని ఆమె చెప్పారు.

ఇతర ఆభరణాల వరకు

ప్రతి ట్రెండ్‌ను క్యాష్ చేసుకోవాలని, మార్కెట్ అవసరాలను తీర్చాలని బ్రాండ్ చెవిపోగుల నుండి నెక్ పీస్‌లు, చోకర్లు, హెడ్‌బ్యాండ్‌లు, ఉంగరాలు, కఫ్‌ల వరకు ఇతర ఆభరణాల వరకు విస్తరించింది. ఈ రోజు ఇది ఇన్‌స్టాగ్రామ్‌లో 2.5 లక్షలకు పైగా ఫాలోవర్‌లను కలిగి ఉంది. సాక్షితో పాటు ఆమె తల్లి, సహచరులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు కూడా ఆమె కోసం నమూనాలను రూపొందించారు. ఈ ఏడాది ఎ లిటిల్ ఎక్స్‌ట్రా షార్క్ ట్యాంక్ ఇండియాలో ప్రదర్శించబడింది. Shaadi.com సీఈఓ అనుపమ్ మిట్టల్, షుగర్ కాస్మెటిక్స్ వ్యవస్థాపకురాలు వినీతా సింగ్ నుండి 7.5శాతం వాటా కోసం రూ. 60 లక్షల పెట్టుబడిని పొందింది.

చాలా గుర్తింపు పొందాము

'షార్క్ ట్యాంక్ (ఇండియా)లో మా ప్రదర్శన తర్వాత నెలన్నరలో మా అమ్మకాలు 3రెట్లు పెరిగాయి. మేము చాలా గుర్తింపు పొందాము. కస్టమర్‌లు మమ్మల్ని ఒక ప్రామాణికమైన బ్రాండ్‌గా చూస్తున్నారు' అని సాక్షి చెప్పారు. ఎ లిటిల్ ఎక్స్‌ట్రాలో ప్రస్తుతం తొమ్మిది మంది పూర్తి సమయ ఉద్యోగులు, ఔట్‌సోర్స్‌లు భారతదేశం అంతటా కరీగార్లకు పని చేస్తున్నారు. సాక్షి మరిన్ని ఫ్లీ మార్కెట్‌లు, ఎగ్జిబిషన్‌లలో ఎ లిటిల్ ఎక్స్‌ట్రాను ఫీచర్ చేయడాన్ని, ఇకామర్స్ మార్కెట్‌ప్లేస్‌లను చేర్చడానికి తన ఆన్‌లైన్ ఉనికిని విస్తరించాలని చూస్తున్నారు. ప్రతి నెలా కొత్త ఆభరణాలను ప్రారంభించాలని, కొత్త మార్కెట్‌లను అన్వేషించాలని కూడా కోరుకుంటున్నారు. ■

మా వద్ద దొరుకుతాయి

ప్రారంభించిన నాలుగేండ్లలో ఎ లిటిల్ ఎక్స్‌ట్రా తన వెబ్‌సైట్‌లో 1,000 SKUలను కలిగి ఉంది. ఇందులో ఇత్తడి, టెర్రకోట, ఫాబ్రిక్, పూసలతో పాటు మరిన్నింటితోనో తయారు చేయబడిన చేతితో చేసిన ఆభరణాలు ఉన్నాయి. 'మీకు ఆభరణాలు గులాబీ, నీలం లేదా పసుపు రంగు దుస్తులతో సరిపోవాలంటే అవి మా వద్ద దొరుకుతాయి. ఉదాహరణకు మదర్స్‌డే సందర్భంగా మేము తయారు చేసిన కొత్త ఆభరణాలను అమ్మలకు అంకితం చేసాం. మీరు విహార యాత్రకు వెళ తున్నట్లయితే కాక్టెయిల్ ఆకారంలో ఒక చెవిపోగు ఉంటుంది. కొండల కోసం, స్నోఫ్లేక్ ఉంది. పండుగ సందర్భాలలో వివిధ డిజైన్లు తయారు చేస్తాం' ఆమె వివరిస్తుంది.

ఆలోచన ఆచరణలో పెట్టండి

కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనేకునే మహిళలకు కొన్ని ఆచరణాత్మక సలహాలు ఇస్తున్నారు. 'ఏదైనా జరగడానికి ఏకైక మార్గం పని చేయడమే. మీరు ఆలోచిస్తూ ఉంటే అద్భుతమైన ఆలోచనలు పుట్టుకు వస్తాయి. అయితే వాటిని అమలు చేయకపోతే మీరు ఎక్కడికీ వెళ్లలేరు, ఏమీ సాధించలేరు. మీకు ఒక చిన్న ఆలోచన ఉంటే చాలు. దాన్ని అమలు చేయడానికి కృషి చేయండి. దాని నుండే మీరు నేర్చుకుంటారు. కొన్నిసార్లు మీరు పడిపోవచ్చు. కానీ మీరు లేచి మళ్ళీ మొదలుపెడితే కచ్చితంగా మెరుగవుతారు' అంటున్నారు సాక్షి.

గతం కంటే తగ్గిన పోలింగ్

(మొదటిపేజి తరువాయి)

కంటే తక్కువగానే నమోదైంది. లోక్‌సభ ఎన్నికల తొలి దశలో 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 స్థానాలకు ఓట్లు పోలయ్యాయి. 2019లో ఈ 102 స్థానాల్లో 69.96 శాతం ఓట్లు పోలవ్వగా, ఈసారి 66.14 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. అంటే గతసారి కంటే ఈ సారి 3.82 శాతం ఓటింగ్ తగ్గింది. రెండో దశలో 13 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 88 స్థానాలకు ఓటింగ్ జరిగింది. గత ఎన్నికల్లో ఈ 88 స్థానాల్లో మొత్తం 70.09 శాతం పోలింగ్ జరగగా, ఈసారి 66.71 శాతం ఓటింగ్ నమోదైంది. అంటే గతసారి కంటే ఇప్పుడు 3.38 శాతం ఓటింగ్ తగ్గింది. మూడో దశలో 11 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 93 స్థానాలకు పోలింగ్ జరిగింది. 2019లో ఈ 93 సీట్లలో మొత్తం 66.89 శాతం పోలింగ్ జరగగా, ఈసారి 65.68 శాతం ఓటింగ్ జరిగింది. అంటే గతసారి కంటే ఇప్పుడు 1.21 శాతం ఓటింగ్ తగ్గింది.

నాలుగో దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 96 స్థానాలకు ఓటింగ్ జరిగింది. 2019లో మొత్తం 69.12 శాతం ఓటింగ్ నమోదు కాగా, ఈసారి 69.16 శాతం ఓటింగ్ జరిగింది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం అనేక ప్రచారాలను ప్రారంభించింది, దీని ప్రభావం నాలుగో దశ ఓటింగ్‌లో కనిపించినట్టు తెలుస్తోంది. గతం కంటే 0.04 శాతమే పెరిగింది. ఇక మే 20న జరిగిన ఐదో దశలో రాత్రి 11:30 గంటల సమయానికి 60.09 ఓటింగ్ జరిగింది. 2019లో ఈ స్థానాల్లో మొత్తం 62.01 శాతం ఓటింగ్ నమోదైంది. అంటే 1.92 శాతం తగ్గింది.

పచ్చడి మెతుకులూ.. పిరమాయే !

(మొదటిపేజి తరువాయి)

ఇదే పరిస్థితి. దీంతో ఈ సంవత్సరం ప్రారంభంలో చీడపీడలు, పూత, కాత దశలో వైరస్, కాయలు కోతకొచ్చే సమయంలో గాలివాన బీభత్సంతో చెట్లకు కాయ నిల్వలేదు. దీంతో దిగుమతి గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం మార్కెట్లో పచ్చడి మామిడి కాయల ధర అందనంత దూరంలో ఉంది. గతంలో కంటే ఈ ఏడాది మామిడికాయల ధరలు మూడింతలు పెరిగినట్టు వ్యాపారులు చెబుతున్నారు. ఏటా వేసవిలో పచ్చడి మామిడి కాయలు కిలో రూ.30 నుంచి రూ.40 వరకు పలికేవి. అయితే ఈ ఏడాది కిలో రూ.80 నుంచి రూ.100 వరకు ధర పలుకుతున్నాయి. దీనికి తోడు పచ్చడి తయారీకి అవసరమయ్యే వేరుశనగ నూనె, ఎండుమిర్చి కారం, మసాలా దినుసులు, వెల్లుల్లి ధరలు కూడా పెరిగాయి.

సర్వ సాధారణంగా ప్రతి వేసవి ఏప్రిల్, మే నెలల్లో మామిడి కాయలతో నిలువ పచ్చళ్ళు తయారు చేసుకుంటారు. ఈ తంతు ప్రతి ఇంట్లో కొనసాగుతుంది. పచ్చళ్ళ తయారీకి ప్రధానంగా చిన్నరసం, నాటు రసం, తెల్ల గులాబీ వంటి మామిడి కాయలను వినియోగిస్తారు. ప్రస్తుతం మార్కెట్‌లో తెల్లగులాబీ, నాటు రసం, చిన్న మల్లిక వంటి రకాలు అందుబాటులో ఉన్నాయి. మామిడి కాయల ఉత్పత్తి మధ్యస్థంగా ఉన్నప్పటికీ ఈ ఏడూ వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలించకపోవడంతో దిగుబడి తక్కువగా ఉంది. దీనికి తోడుగా ఇటీవల అకాల వర్షాలు, ఈదురు గాలులతో కాయలన్నీ రాలిపోవడంతో నష్టం వాటిల్లింది.

ధరలు బాగా పెరిగాయి : సమ్మక్క గృహిణి

ఈ ఏడాది పచ్చడి మామిడికాయల ధరలు మూడింతలు పెరిగాయి. వీటికి తోడుగా నూనె, కారం, వెల్లుల్లి ధరలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. మాలాంటి సామాన్యులకు పచ్చడి తయారీ భారంగా మారింది.

పండ్లు తినలేం.. పచ్చడి పెట్టలేం.. : ఓదెలు, మామిడి రైతు

ఈ ఏడాది మామిడి తోటలకు ప్రారంభంలో చీడపీడలు ఆశించి, పూత కాత దశలో వైరస్ సోకింది. కోత దశలో అకాల వర్షాలు, ఈదురు గాలులతో ఉన్న కాయలు నేలరాలాయి. మామిడి పండ్లకు, పచ్చడి కాయలకు డిమాండ్ పెరిగింది. పండ్లు తినే పరిస్థితి, పచ్చడి పెట్టే పరిస్థితి లేదు.

పది వర్సిటీలకు ఇన్‌చార్జ్జీ వీసీల నియామకం

(మొదటిపేజి తరువాయి)

అర్బన్ డెవలప్‌మెంట్ ముఖ్యకార్యదర్శి ఎం దానకిషోర్, జేఎన్టీయూ హైదరాబాద్ ఇన్‌చార్జీ వీసీగా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) ఇన్‌చార్జీ వీసీగా వాకాటి కరుణ, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఇన్‌చార్జీ వీసీగా విద్యుత్ శాఖ ముఖ్యకార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ, జేఎన్ఏఎఫ్ఏయూ ఇన్‌చార్జీ వీసీగా ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ) ఇన్‌చార్జీ వీసీగా రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, పాలమూరు విశ్వవిద్యాలయం (పీయూ) ఇన్‌చార్జీ వీసీగా ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం (పీఎస్‌టీయూ) ఇన్‌చార్జీ వీసీగా పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్, తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూ) ఇన్‌చార్జీ వీసీగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, శాతవాహన విశ్వవిద్యాలయం (ఎస్‌యూ) ఇన్‌చార్జీ వీసీగా ఐఏఎస్ అధికారి కె సురేంద్ర మోహన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రెగ్యులర్ వీసీలపై సర్కారు కసరత్తు

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు రెగ్యులర్ ఉపకులపతులు (వీసీ)ల నియామకంపై ప్రభుత్వం కసరత్తును ప్రారంభించింది. తొమ్మిది విశ్వవిద్యాలయాలకు సెర్చ్ కమిటీలను ఇప్పటికే నియమించింది. వాటి సమావేశాల తేదీలు ఇంకా ఖరారు కాలేదు.

త్వరలోనే సెర్చ్ కమిటీలు భేటీ అవుతాయని తెలుస్తున్నది. కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) లేనందున సెర్చ్ కమిటీని నియమించలేదు. త్వరలోనే ఈసీని ఏర్పాటు చేసి ఆ తర్వాత సెర్చ్ కమిటీని నియమించే అవకాశమున్నది. పదేండ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీంతో సామాజిక సమీకరణాలు, జిల్లాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని రెగ్యులర్ వీసీలను నియమించే అవకాశమున్నది. రాష్ట్రంలో పది వర్సిటీలకు 320 మంది ప్రొఫెసర్లు 1,382 దరఖాస్తులను సమర్పించిన విషయం తెలిసిందే. అత్యధికంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (బీఆర్ఏఓయూ)కు 208, ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)కు 193, పాలమూరు విశ్వవిద్యాలయం (పీయూ)కు 159, శాతవాహన విశ్వవిద్యాలయం (ఎస్‌యూ)కు 158, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ)కు 157, కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)కు 149, తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూ)కు 135, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ) హైదరాబాద్ కు 106, పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ (పీఎస్‌టీయూ) 66 దరఖాస్తులొచ్చాయి. అత్యల్పంగా జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం (జేఎన్ఏఎఫ్ఏయూ)కు 51 దరఖాస్తులను సమర్పించారు.

ఇన్‌చార్జ్జీ వీసీల వివరాలు

విశ్వవిద్యాలయం	ఇన్‌చార్జ్జీ వీసీ పేరు
1. ఉస్మానియా	ఎం దానకిషోర్
2. జేఎన్టీయూహెచ్	బుర్రా వెంకటేశం
3. కాకతీయ	వాకాటి కరుణ
4. అంబేద్కర్	సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ
5. జేఎన్ఏఎఫ్ఏయూ	జయేష్ రంజన్
6. మహాత్మాగాంధీ	నవీన్ మిట్టల్
7. పాలమూరు	అహ్మద్ నదీం
8. తెలుగు	శైలజా రామయ్యర్
9. తెలంగాణ	సందీప్‌కుమార్ సుల్తానియా
10. శాతవాహన	కె సురేంద్ర మోహన్

సీబీసీ చెక్కభజన..

(మొదటిపేజి తరువాయి)

చెప్పుకున్నారు.

కాంగ్రెస్ ఫిర్యాదు

ఈ ప్రకటనలు బీజేపీ నుంచి రాలేదు. అలా వచ్చి ఉంటే అభ్యంతరం ఏముంటుంది? ప్రభుత్వ ప్రచార సంస్థ సీబీసీ.. ఈ ప్రకటనల బాధ్యతను భుజాన వేసుకుంది. ఆ ప్రచారానికి వెచ్చించిన సొమ్మంతా పన్ను చెల్లింపుదారులదే. సీబీఐ ప్రకటనలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని, ఆ సంస్థ పాలక పక్షం ప్రచారం కోసం ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ మార్చి 22న ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. బీజేపీ ప్రచారం కోసం ప్రజాధనాన్ని ఉపయోగించడంపై అల్ జజీరా ఛానల్ విచారణ చేపట్టింది.

రికార్డు స్థాయిలో సీబీసీ ఖర్చు

సుమారు నాలుగు నెలల వ్యవధిలోనే గూగుల్ ప్రకటనల కోసం సీబీసీ రూ.38.7 కోట్లు ఖర్చు చేసిందని అల్ జజీరా తేల్చింది. నవంబరులో ఆన్‌లైన్ వేదికపై ప్రకటనలు ఇవ్వడం మొదలుపెట్టిన ఆ సంస్థ మార్చి 15 వరకూ దానిని కొనసాగించింది. అదే రోజు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవడంతో ఈ ప్రచారానికి బ్రేక్ పడింది. ఆ కాలంలో గూగుల్‌లో ప్రకటనల కోసం అధిక మొత్తం వెచ్చించిన సంస్థగా సీబీసీ రికార్డు సృష్టించింది. రెండో స్థానంలోబీజేపీ రూ.31.4 కోట్లు ఖర్చు చేసింది. మొత్తంగా 113 రోజుల పాటు సీబీసీ ప్రచారం కొనసాగింది. 2018 జూన్ నుంచి ఈ ఏడాది మార్చి 15 వరకూ... అంటే సుమారు ఆరేండ్లలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ పెట్టిన ప్రకటనల ఖర్చు రూ.27.5 కోట్లతో పోలిస్తే కేవలం 113 రోజుల్లో సీబీసీ పెట్టిన వ్యయం 41 శాతం అదనం.

మోడీ కీ పరివార్ వెనుక...

సీబీసీ ఇచ్చిన అనేక ప్రకటనలు నినాదాలతో నిండిపోయాయి. అవన్నీ బీజేపీకి ఉపకరించే సందేశాలే. తటస్థంగా ఉండాల్సిన ప్రభుత్వ సంస్థలను బీజేపీ తన ప్రయోజనాల కోసం వాడుకుంటోందని ప్రతిపక్షాలు ఎంతగా ఆరోపించినప్పటికీ కమలదళం పట్టించుకోలేదు. ప్రధానికి ఓ కుటుంబం అంటూ ఏదీ లేదని, ఆయన తన భార్యను వదిలేశారని, పిల్లలు లేరని మార్చిలో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ విమర్శించారు. దీనిపై ఆఘమేఘాలపై స్పందించిన బీజేపీ నేతలు తమ సామాజిక మీడియా ప్రొఫైల్స్‌ను మార్చేశారు. తమ పేర్ల పక్కన 'మోడీ కీ పరివార్' (మోడీ కుటుంబం) అని చేర్చారు.

వ్యక్తిగత ప్రకటనల కోసం...

'మోడీ కీ గ్యారంటీ' పేరుతో సీబీసీ ప్రకటనలు విడుదల చేసింది. యూట్యూబ్, గూగుల్ యాడ్స్‌లో కూడా 'మోడీ కీ పరివార్' పేరిట ప్రకటనలు ఇచ్చింది. ఈ వ్యక్తిగత ప్రకటనల కోసం సీబీసీ పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. సాయుధ దళాలతో కలిసి మోడీ దీపావళిని జరుపుకున్నట్లు మార్చి 9న ఓ ప్రకటన వచ్చింది. ఐదు రోజుల పాటు కొనసాగిన ఈ ప్రకటన కోసం సీబీసీ రూ.5.50 లక్షలు ఖర్చు చేసింది. తొలి దశ పోలింగ్‌కు వారం రోజుల ముందు బీజేపీ తన ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసింది. అందులో మోడీ ఫొటో, కాషాయ రంగులు, మోడీ కీ గ్యారంటీ నినాదం ఉన్నాయి. ప్రజాధనంతో సీబీసీ ఇచ్చిన ప్రకటనల్లోనూ ఇవన్నీ ఉన్నాయి.

బీజేపీ ముందుచూపు

ప్రభుత్వ ప్రకటనల్లో రాజకీయ ప్రయోజనాలను ప్రచారం చేయకూడదని, అవి విధిగా ప్రభుత్వ కర్తవ్యాలకు సంబంధించినవై ఉండాలని 2015లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయినప్పటికీ బీజేపీ ప్రభుత్వం దీనిని ఖాతరు చేయడం లేదు. 2023 మేలో... అంటే సార్వత్రిక సమరానికి సంవత్సరం ముందు మోడీ ప్రభుత్వం సీబీసీ బడ్జెట్‌ను ఏకంగా 275 శాతానికి పెంచేసింది. వివిధ మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాలు తమ ప్రకటనలు, ప్రచార బడ్జెట్‌లో 40 శాతం విధిగా సీబీసీకి ఇవ్వాలని నిర్దేశించింది. తద్వారా ఎన్నికల సంవత్సరంలో ఆ సంస్థ ఆర్థిక వనరులను బాగా పెంచింది. వార్తా పత్రికలు, టీవీ, రేడియో, ఔట్‌డోర్ ప్రకటనలకే పరిమితమైన సీబీసీ, గూగుల్ వంటి డిజిటల్ వేదికలను కూడా ఉపయోగించుకునేందుకు అవకాశం కల్పిస్తూ గత సంవత్సరం నవంబరులో ప్రభుత్వం నూతన డిజిటల్ ప్రచార విధానాన్ని తీసుకొచ్చింది. దీంతో డిజిటల్ వేదికల్లో ప్రచార ఖర్చు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయింది. ఇవన్నీ బీజేపీ ముందుచూపుతో చేసిన పనులే.

మూడు రోజుల్లోనే నగదు జమ

(మొదటిపేజి తరువాయి)

రైతులు తన పాదయాత్ర సమయంలో తమ గోడును వెళ్లబోసుకున్నారని తెలిపారు. మొలకెత్తిన ధాన్యాన్ని సైతం మద్దతు ధరకే తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వివరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. వారికి ఇబ్బంది రాకుండా చూసుకునే బాధ్యత తమదేనన్నారు. సన్నరకం వడ్లను రూ.500 బోనస్‌తో కొనుగోలు చేసేందుకు ప్రయత్నం మొదలు పెట్టామని భట్టి అన్నారు.

రాజీవ్‌ది ఎంతో ముందు చూపు

భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడేలా చేసిన మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దుష్టశక్తుల చేతిలో బలైపోయారని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. టెలీ కమ్యూనికేషన్ రంగాన్ని ముందు చూపుతో ప్రధానిగా రాజీవ్‌గాంధీ ఆచరణలో పెట్టారనీ, యువతను రాజకీయాల్లో పెద్ద ఎత్తున ప్రోత్సహించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఏ ప్రాంతంలో ఏ పంటలు పండుతున్నాయో, ఎంత ధాన్యం కొనుగోలు చేస్తున్నామనే సమాచారం క్షణాల్లో తెలుసుకోగలుగుతున్నామని తెలిపారు. దీనికి కారణం రాజీవ్ గాంధీ చూపిన మార్గమేనన్నారు.ఆయన ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని ఆయన తెలిపారు.

దంపతులపై విరిగిపడ్డ భారీవృక్షం

(మొదటిపేజి తరువాయి)

భర్త రవీందర్‌తో కలిసి బొల్లారంలోని కంటోన్మెంట్ ఆస్పత్రికి స్కూటీపై వచ్చారు. ఆవరణలోకి వెళ్లగానే భారీవృక్షం వారి వాహనంపై పడింది. వెంటనే ఆస్పత్రి సిబ్బంది, ఇతరులు చెట్టు కొమ్మలను పక్కకు జరిపి వారిని బయటకు తీయగా అప్పటికే రవీందర్ మృతిచెందాడు. సరళాదేవికి తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలికి బొల్లారం పోలీసులు చేరుకుని పరిశీలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బంధువులు, సన్నిహిత ఉపాధ్యాయులు హుటాహుటిన ఆస్పత్రికి తరలివచ్చారు.

విత్తనాల కోసం పాట్లు

- లైన్‌లో పట్టా పాసుపుస్తకాలు
- చివరికి రోడ్డుపై రాస్తారోకోకు దిగిన రైతులు
- సంగారెడ్డి జిల్లా జోగిపేటలో ఘటన

నవతెలంగాణ-జోగిపేట



విత్తనాల కోసం కార్యాలయం తీయకముందే పట్టణానికి చేరుకున్న రైతులు లైన్‌లో గంటల తరబడి నిలబడలేక ఎండకు తట్టుకోలేక రోడ్డుపై పట్టాదారు పాసుబుక్కులను క్యూలో పెట్టారు. చివరికి అందరికీ విత్తనాలు అందకపోవడంతో ఆందోళనకు దిగారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి..

సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలోని వ్యవసాయ కార్యాలయానికి రైతులు మంగళవారం జీలుగ, జనుము విత్తనాల కోసం వచ్చారు. ఉదయం కార్యాలయం తీయకముందే మండల పరిధిలోని రైతులు వచ్చి క్యూలో నిలబడ్డారు. అధికారులు కార్యాలయం తీశాక.. రైతుల పట్టాదారు పాసు పుస్తకాల వివరాలు నమోదు చేసుకుని టోకెన్‌లు అందజేశారు. టోకెన్‌లు తీసుకున్న వారంతా విత్తనాల కోసం రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లారు. అయితే, 138 క్వింటాళ్ల జీలుగ, 40 క్వింటాళ్ల జనుము విత్తనాలు మాత్రమే ఉండటంతో అందరికీ అందలేదు. దాంతో రైతులు రోడ్డు మీదకొచ్చి రాస్తారోకో చేపట్టారు. వ్యవసాయ శాఖ ఏడీఏ అరుణ, ఏవో విజయరత్న రైతుల వద్దకొచ్చి నచ్చజెప్పారు. టోకెన్‌లు పొందిన వారందరికీ సబ్సిడీపై జీలుగు, జనుము విత్తనాలు అందిస్తామని చెప్పారు. అందిస్తామని తెలిపారు. మండలానికి 650 క్వింటాళ్ల జీలుగ, 80 క్వింటాళ్ల జనుము కోటా ఉందని, విడతల వారీగా విత్తనాలు వస్తాయని వివరించారు.



మోహన్‌లాల్

ఖురేషి అబ్రమ్ ఎవరు?

తొలిసారి మలయాళ సినీ ఇండస్ట్రీలోకి లైకా ప్రొడక్షన్స్ ఓ భారీ బడ్జెట్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది. ఆ చిత్రమే 'ఎల్ 2 ఎంపురాన్'. మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా నటిస్తున్నారు. 2019లో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన 'లూసిఫర్' చిత్రానికి సీక్వెల్‌గా 'ఎల్2 ఎంపురాన్' రూపొందుతుంది. తొలి భాగం హిట్ కావటంతో సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నారు. మోహన్ లాల్, డైరెక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కాంబినేషన్‌లో రానున్న మూడో చిత్రం కావటంతో అభిమానుల్లో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అనే ఎగ్జైట్‌మెంట్ ఇప్పటి నుంచే మొదలైంది.

మోహన్‌లాల్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రంలో ఖురేషి అబ్రమ్‌గా సూపర్‌స్టార్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఖురేషి పాత్రను పరిచయం చేయటంతో లూసిఫర్ సినిమా ముగుస్తుంది. 'ఎల్2 ఎంపురాన్' విషయానికి వస్తే ఆ పాత్రను మరింత విస్తృతంగా ఆవిష్కరించబోతున్నారు. స్టీఫెన్ నెడుంపల్లి అసలు ఖురేషి అబ్రమ్‌గా ఎలా మారాడనే విషయాన్ని ఇందులో చూపించబోతున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా మోహన్‌లాల్‌కు పృథ్వీరాజ్ సుకుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేస్తూ 'ఎల్2 ఎంపురాన్' స్టైలిష్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. లడఖ్, చెన్నై, కొట్టాయం, యుఎస్, యుకెతో సహా పలు చోట్ల సినిమా చిత్రీకరణ జరిగింది. ప్రస్తుతం తిరువనంతపురంలో షూటింగ్ జరుగుతోంది.

నవచిత్రం

కేన్స్‌లో కన్నప్ప టీజర్ సందడి




ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో తెలుగు సినిమా 'కన్నప్ప' చిత్ర టీజర్‌ను రిలీజ్ చేయటం విశేషం. ఈ ఫెస్టివల్‌లో మోహన్ బాబు, విష్ణు మంచు, ప్రభుదేవా లాంచ్ చేసిన టీజర్ అక్కడివారందరినీ మంత్రముగ్ధుల్ని చేసినట్టు చిత్ర బృందం తెలిపింది. అలాగే ఈ టీజర్‌ను మన భారతీయ ప్రేక్షకులకు చూపించేందుకు ముహూర్తాన్ని ఫిక్స్ చేశారు. జూన్ 13న ఇండియా వైడ్‌గా 'కన్నప్ప' టీజర్ విడుదల కానుంది. అయితే అంతకు ముందే తెలుగు ప్రేక్షకులకు 'కన్నప్ప' టీజర్‌ను ఈనెల 30న రిలీజ్ చేస్తామని విష్ణు మంచు ప్రకటించారు.

ఈ నేపథ్యంలో విష్ణు మంచు ట్వీట్‌లో, 'కేన్స్‌లో మా 'కన్నప్ప' టీజర్‌ను అందరికీ చూపించాం. టీజర్‌ను చూసి అందరూ ప్రశంసించారు. ఇంటర్నేషనల్ డిస్ట్రిబ్యూటర్లు, అక్కడికి వచ్చిన భారతీయులు టీజర్‌ను చూసి ముగ్ధులయ్యారు. ఆ రెస్పాన్స్ చూసిన తరువాత నాకు కలిగిన ఆనందం అంతా ఇంతా కాదు. ఈనెల 30న తెలుగు టీజర్‌ను హైద్రాబాద్‌లోని పాపులర్ థియేటర్‌లో ప్రదర్శించనున్నాం. మా కన్నప్పను సోషల్ మీడియాలో మొదటి నుంచి ప్రోత్సహిస్తున్న కొంత మంది సెలెక్టెడ్ ఆడియెన్స్‌కు ఆ టీజర్‌ను చూపిస్తాం. మా టీం వారిని సెలెక్ట్ చేస్తుంది' అని పేర్కొన్నారు.

విష్ణు మంచు నటిస్తూ నిర్మిస్తున్న ఈ చిత్ర షూటింగ్ దాదాపుగా పూర్తి కావచ్చింది. రీసెంట్‌గానే బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ మీద కొన్ని సీన్లను చిత్రీకరించారు. ఆపై ప్రభాస్ మీద కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. అవా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.

అదే వాడికి ఆఖరి రోజు



పాయల్ రాజ్‌పుత్

'వాడెవడో తెలియదు.. కానీ ఎలాంటి వాడో తెలుసు.. ఇప్పటి వరకు నేను కచ్చితంగా వాడిని కలవలేదు.. ఏరోజు నేను వాడ్ని కలుస్తానో అదే అఖరి రోజు' అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చేస్తోంది పాయల్ రాజ్‌పుత్. ఇంతకీ ఈమె అంత స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తుందెవరికీ? ఎందుకోసం.. ఎవరినీ ఆమె వెతుకుతుంది? అనే వివరాలు తెలియాలంటే మాత్రం 'రక్షణ' సినిమా చూడాల్సిందేంటున్నారు మేకర్స్.

హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ ఇప్పటి వరకు చేసిన పాత్రలకు భిన్నంగా..పవర్‌ఫుల్ ఇన్వెస్టిగేటివ్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించిన క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'రక్షణ'. రోషన్, మానస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మంగళవారం ఈ చిత్ర టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే..ఓ హంతకుడు క్రూరంగా హత్యలు చేస్తుంటాడు.. అతనెవరో కనిపెట్టి అరెస్ట్ చేయాలని పోలీస్ ఆఫీసర్ పాయల్ రాజ్‌పుత్ ప్రయత్నిస్తుంటుందని అర్థమవుతుంది. సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం మెప్పించనుంది అని టీజర్ చెప్పకనే చెప్పింది. హరిప్రియ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణదీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తూ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరవేగంగా రూపొందుతోన్న ఈ సినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు.

విజయేంద్రప్రసాద్ కథతో భారీ సినిమా



ఎస్.కె.బషీద్

2007లో అల్లరి నరేష్, వేణు హీరోలుగా 'అల్లరే అల్లరి' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో నిర్మాతగా తన ప్రస్థానం మొదలుపెట్టారు ఎస్ కే బషీద్. ఆ తర్వాత పలు చిత్రాలను నిర్మించారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాల్లోకి వచ్చారు. తన కొత్త సినిమా విశేషాలను మంగళవారం మీడియాకి తెలిపారు.

ఆయన మాట్లాడుతూ, 'గతంలో దర్శకుడు సురేష్ కృష్ణకు అడ్వాన్స్ ఇచ్చాను. ఆయన దర్శకత్వంలో విజయేంద్రప్రసాద్ కథతో అనుష్క, విజయశాంతి ప్రధాన పాత్రల్లో ఓ సినిమాకు సన్నాహాలు చేసుకుంటున్నాను. ఇంకా వారితో నేరుగా సంప్రదింపులు జరపలేదు. డిస్కషన్స్ చేయబోతున్నాం. ఈ మూవీకి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తారు. ఒక పాట కంపోజిషన్ జరుగుతోంది. అలాగే నా రాజకీయ ప్రయాణం గురించి చెప్పాలంటే వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో ఏపీ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉన్నాను. పార్టీ నన్ను గుర్తించి రాజంపేట పార్లమెంట్ సభ్యుడిగా టికెట్ ఇచ్చింది. నేను ప్రచారం చేసుకునేందుకు రాజంపేట వెళ్తే బీజేపీ నుంచి మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర రాజకీయ నాయకులు నన్ను చాలా ఇబ్బందులు గురి చేశారు. నాకు ఐటీ నోటీసులు ఇప్పించి, 150 కోట్ల రూపాయలు సీజ్ చేయించారు. అయినప్పటికీ నేను గెలవడం ఖాయం' అని తెలిపారు.

బిగ్ బ్రదర్ రిలీజ్‌కి రెడీ



శివ కంఠంనేని, ప్రియా హెగ్డే

'అక్కడొకడుంటాడు, మధురపూడి గ్రామం అనే నేను, రాఘవరెడ్డి' చిత్రాలతో మంచి గుర్తింపు పొందిన శివ కంఠంనేని టైటిల్ పాత్రలో నటించిన తాజా చిత్రం 'బిగ్ బ్రదర్'. గోసంగి సుబ్బారావు దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈనెల 24న రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రీ-రిలీజ్ వేడుక నిర్వహించింది.

'ప్లానింగ్‌కి పెట్టింది పేరైన గోసంగి సుబ్బారావు తెలుగులో రీ-ఎంట్రీ ఇస్తూ తెరకెక్కించిన ఈ చిత్రంలో టైటిల్ రోల్ ప్లే చేయడం గర్వంగా ఉంది' అని హీరో శివ కంఠంనేని అన్నారు. 'యాక్షన్ ఎంటర్టైనర్స్‌ను ఇష్టపడేవారిని బిగ్ బ్రదర్ చక్కగా అలరిస్తుంది. ఈనెల 24న రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ స్థాయిలో విడుదల చేస్తున్నాం' అని నిర్మాత ఆర్.వెంకటేశ్వరరావు, సమర్పకులు జి.రాంబాబు యాదవ్ తెలిపారు. 'అనుకోకుండా భోజపురి పరిశ్రమకు వెళ్లి, ఇప్పటికి 15 సినిమాలు చేశాను. అన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. చాలా రోజుల తర్వాత తెలుగులో 'బిగ్ బ్రదర్'తో రీ ఎంట్రీ ఇస్తుండడం చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది. ఇకపై వరసగా తెలుగులో పాన్ ఇండియా సినిమాలు చేస్తాను' అని దర్శకులు గోసంగి సుబ్బారావు చెప్పారు.

లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై రూపొందిన ఈ చిత్రంలో శివ కంఠంనేని సరసన ప్రియా హెగ్డే నటించగా, శ్రీ సూర్య, ప్రీతి శుక్లా మరో జంటగా నటించారు.



భిన్న కాన్సెప్ట్‌తో
డర్టీ ఫెలో

ఇండియన్ నేవీలో పనిచేసిన సోల్జర్ శాంతి చంద్ర హీరోగా నటిస్తున్న సినిమా 'డర్టీ ఫెలో'. ఈ చిత్రంలో దీపిక సింగ్, సిమ్రితీ బతీజా, నిక్కిషా రంగ్ వాలా హీరోయిన్స్‌గా కనిపించబోతున్నారు. ఈ చిత్రాన్ని గుడూరు భద్రకాళీ సమర్పణలో రాజ్ ఇండియా ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై జి శాంతి బాబు నిర్మిస్తున్నారు. ఆడారి మూర్తి సాయి దర్శకుడు. ఈ సినిమా ఈ నెల 24న గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్ అవుతోంది. తాజాగా చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. హీరో శాంతి చంద్ర మాట్లాడుతూ, 'ఈ సినిమా మేకింగ్‌లో గైడ్ చేస్తూ మమ్మల్ని నడిపించిన డైరెక్టర్ వీరశంకర్‌కి థ్యాంక్స్ ఇందులో మంచి లొకేషన్స్ ఉన్నాయి. మా సినిమాలో గ్లామర్ ఉంటుంది. నలుగురు హీరోయిన్స్ ఉన్నారు. ఇదొక డిఫరెంట్ మూవీ. ఫ్యామిలీ డ్రామా, ఎమోషన్, యాక్షన్, రొమాన్స్ అన్నీ ఉంటాయి. ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది' అని తెలిపారు.

అమ్మాయిలతో జాగ్రత్త..



మెరీనా సింగ్, సూర్యరాజ్

పి.ఎస్.ఆర్ ప్రొడక్షన్స్ సమర్పణలో ఆవిష్కార్ మూవీ క్రియేషన్స్ పతాకంపై సూగూరి రవీంద్ర దర్శకత్వంలో పి.బి.మహేంద్ర నిర్మించిన న్యూ ఏజ్ యాక్షన్ థ్రిల్లర్ 'ఐ - 20'. బివేర్ ఆఫ్ గర్ల్స్ (అమ్మాయిలతో జాగ్రత్త) అనేది ఉప శీర్షిక. కొమ్ము మనోహర దేవి సహ నిర్మాత. సూర్యరాజ్ - మెరీనా సింగ్ జంటగా నటించిన ఈ చిత్రంలోని పాటలు, ప్రచారచిత్రం ప్రసాద్ ల్యాబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ప్రముఖ ఆడియో సంస్థ మధుర ఆడియో ద్వారా ఈ చిత్రంలోని పాటలను వినొచ్చు.

తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షులు కె.ఎల్.దామోదర్ ప్రసాద్, దర్శక, నిర్మాత లయన్ సాయి వెంకట్, దర్శకులు వి.సముద్ర ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి రూపొందించిన ఈ చిత్రం అందరికీ నచ్చుతుందనే ఆశాభావాన్ని దర్శక, నిర్మాతలు వ్యక్తం చేశారు. సరికొత్త కాన్సెప్ట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఈ చిత్రం ఉంటుందని, ఈ సినిమా కచ్చితంగా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది ఉందని చిత్ర బృందం తెలిపింది. మ్యూజిక్ డైరెక్టర్ మహావీర్ యెలెందర్, గీత రచయిత దేవకరణ్, సినిమాటోగ్రాఫర్ రామ్ ప్రసాద్, కొరియోగ్రాఫర్స్ శైలజ- శ్యామ్ తదితర చిత్రబృందం ఈ వేడుకలో పాల్గొన్నారు.

రాగిణి, లీరిషా (సూపర్ ఉమెన్), చిత్రం శ్రీను, జోష్ రవి, పొట్టి చిట్టిబాబు, సద్దాం హుస్సేన్, రియాజ్, పర్శ, పల్లెమోని శ్రీనివాస్, వినోద్ నాయక్ తదితరులు ఇతర తారాగణం.

మేడిగడ్డ ఎగువన రాక్‌ఫీల్డ్ డ్యామ్ నిర్మాణం ?

2.5 మీ.ఎత్తు, 1,632 మీ. వెడల్పు

- అంచనా వ్యయం రూ.50 కోట్లు
- డిజైన్ల తయారీపై ఇంజినీర్ల దృష్టి
- తాత్కాలిక సాగునీటి అవసరాలకే

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో అంతర్భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ ఆలస్యం అవుతుండటంతో సాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా మేడిగడ్డ ఎగువన రాక్‌ఫీల్డ్ డ్యామ్‌ను నిర్మించి సాగునీటి ఇబ్బందులను తాత్కాలికంగా పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్ నిపుణులు మేడిగడ్డ బ్యారేజీ ప్రవాహానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎగువ భాగాన రాక్‌ఫీల్డ్ డ్యామ్ నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని భావిస్తున్నారు. ఇందుకోసం డిజైన్లు రూపొందించే పనిలో పడ్డారు. ప్రభుత్వం అనుమతిస్తే నెలరోజుల్లోగా అంటే వర్షాలు తీవ్రమయ్యేలోగా ఈ డ్యామ్ పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నారు.

తాజాగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పియర్లు కుంగిపోవడంతో ఏర్పడిన సాగునీటి సమస్యలను తాత్కాలికంగా రాక్‌ఫీల్డ్ డ్యామ్ నిర్మాణాలతో పరిష్కరించవచ్చని తెలిసింది. కాళేశ్వరం ఎగువన గోదావరిపై రాక్‌ఫీల్డ్ డ్యామ్ నిర్మించి నీటిని నిల్వచేసి సాగుభూముల్లో పారించేందుకు నీటిపారుదల శాఖ ప్రయత్నాలు చేస్తున్నది.

భూమి ఉపరితలం పటిష్టంగా ఉండే ప్రాంతంలో ప్రవాహానికి అడ్డుకట్ట వేసి ఆ నీటిని వ్యవసాయానికి తరలించడమే ఈ డ్యామ్ ఉద్దేశం. మొదట డ్యామ్ నిర్మాణ ప్రాంతంలో ఇనుప స్తంభాలను భూమిలోకి పాతి వాటి ఆధారంగా ఒక ప్రత్యేక తీగల దొంతర తయారు చేసి అందులో రాళ్లు, బంకమట్టి, ఇసుక, కంకర వేసి బలమైన కట్టగా నిర్మించడమే రాక్ ఫీల్డ్ డ్యామ్ ప్రత్యేకత. ఈ బలమైన పట్టు నీటి ప్రవాహ వేగాన్ని కొంతవరకు



అడ్డుకోవడం మూలాన అక్కడ నిలిచే నీటిని ఎప్పటికప్పుడు మోటార్లతో తోడి పంటకాలువలకు అనుసంధానం చేస్తారు. ప్రస్తుతం మేడిగడ్డకు ప్రవాహం వచ్చే ముందు గోదావరిలోని అనువుగా ఉండే ప్రదేశాన్ని ఎంపిక చేస్తున్నారు. 2.5 మీటర్ల ఎత్తుతో నది అంచులను తాకుతూ దీనిని నిర్మించనున్నారు. ఎత్తు రెండున్నర మీటర్లు, వెడల్పు 1,632 మీటర్లతో ఈ డ్యామ్ నిర్మాణం చేయనున్నారు. అయితే 2.5 మీటర్ల ఎత్తుపైకి నీరు ఎగసి, రాక్ ఫీల్డ్ డ్యామ్ మీద నుంచి దిగువకు ప్రవహించడం మూలాన డ్యామ్‌కు ఎలాంటి నష్టం ఉండదని నీటిపారుదల శాఖ అంచనా వేస్తున్నది. సుమారు రూ. 50 కోట్ల వ్యయంతో రాక్‌ఫీల్డ్ డ్యామ్‌ను కట్టి తాత్కాలికంగా మేడిగడ్డపై ఆధారపడిన వ్యవసాయ భూములకు సాగునీరు అందించడం ఈ డ్యామ్ ప్రధాన లక్ష్యం. అయితే మేడిగడ్డ గేట్లు అన్నీ ఎత్తి ఉంచాలని నేషనల్ డ్యాంసేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) తన మధ్యంతర నివేదికలో చెప్పడంతో ఇప్పటికే మొరాయిస్తున్న గేట్లను తెరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ప్రవాహానికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా మేడిగడ్డ ఎగువన ఈ డ్యామ్ నిర్మించనున్నారు. ఈ డ్యామ్‌తో నిరంతరం అవసరం మేరకు నీటిని తోడుకునే అవకాశాలుంటాయని ఇంజినీరింగ్ నిపుణులు భావిస్తున్నారు..

ఈ డ్యామ్ నిర్మాణానికి అందుబాటులో ఉన్న నిర్మాణ సంస్థలతో సమావేశం ఏర్పాటు చేసి పనులు అప్పగించాలని నీటిపారుదల శాఖ యోచిస్తున్నట్టు తెలిసింది. అయితే వర్షాకాలంలోగా డ్యామ్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో కాపర్ డ్యామ్‌పై నీటిపారుదల శాఖ దృష్టి సారించింది. కాగా కాపర్ డ్యామ్‌కు రాక్‌ఫీల్డ్ డ్యామ్‌కు ఎలాంటి సంబంధంలేదు. ప్రాచీనకాలంలో ఈతరహా డ్యామ్‌లు కనిపిస్తాయని ఇంజినీర్లు అంటున్నారు. ఇనుము(స్టీల్) అందుబాటులోకి రాక మునుపు భారీ కర్రలను భూమిలోకి పాతి బండరాళ్లు, బంకమట్టితో కట్టలు నిర్మించినట్టు సమాచారం. ఆ తర్వాత రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సైనికులు నదులపై రాక్‌ఫీల్డ్ డ్యామ్‌లు నిర్మించి నీటి అవసరాలను తీర్చుకున్నారని అంటున్నారు. ఇప్పటికీ సరిహద్దు ప్రాంతాల్లో తమ నీటి అవసరాల కోసం సైనికులు రాక్‌ఫీల్డ్ డ్యామ్‌లు ఏర్పాటు చేసుకుంటారని తెలిసింది. దేశంలో శాతవాహనుల కాలం నుంచి ఇలాంటి డ్యామ్‌లు ఉన్నట్టు తెలుస్తోంది. ప్రపంచంలో ఆస్సిరియన్లు, బాబిలోనియన్లు, పర్షియన్లు నీటిసరఫరా కోసం ఇలాంటి డ్యామ్‌లను క్రీ.పూ.750 నుంచి 250 మధ్య కాలంలో నిర్మించినట్టు చరిత్రలో ఉంది. 15 మీటర్ల ఎత్తు 600 మీటర్ల పొడవుతో నిరించిన రాక్‌ఫీల్డ్ డ్యామ్‌లు కూడా ఉన్నట్టు చరిత్రకారులు చెబుతుంటారు. మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ఎగువన కూడా రాక్‌ఫిల్డ్ డ్యామ్‌లు కట్టాలనే భావనతో ఉన్నారు. ఈమేరకు గత క్యాబినెట్‌లోనూ చర్చించినట్టు తెలిసింది.

జీవవైవిధ్య పరిరక్షణ నైతిక బాధ్యత

- మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రకృతి వికృతిగా మారి ప్రళయరూపాన్ని ప్రదర్శించక ముందే జీవ వైవిధ్య పరిరక్షణను నైతిక భాధ్యతగా చేపట్టాలని ప్రజలకు, ప్రకృతి ప్రేమికులకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. భూమి పై జీవ వైవిధ్యం వర్ధిల్లినప్పుడే మానవాళికి మనుగడ ఉంటుందని తెలిపారు. బుధవారం "అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జీవ వైవిధ్యం సృష్టి లక్షణమనీ, ఈ భూమి కేవలం మనిషికి మాత్రమే సొంతం కాదని, సమస్త జీవరాసులకు ఈ భూమి పై హక్కులున్నాయని పేర్కొన్నారు. 'జీవ వలయం' కొనసాగితేనే మనిషి జీవనానికి కొనసాగింపు ఉంటుందని తెలిపారు. మనిషి దురాశపరుడై తన అవసరాలకు మించి సౌకర్యాలను సమకూర్చుకునే చర్యలతో ఈ ప్రకృతికి తీరని హాని జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తత్ఫలితంగా పర్యావరణం, జీవావరణం తీవ్రమైన ఒడిదుడుకులకు లోనై ఎన్నో జీవరాశుల ఉనికి ప్రమాదంలో పడిందని వాపోయారు. ఈ విపత్తు ఇలాగే కొనసాగితే మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో జీవ వైవిధ్య పరిరక్షణకు ఊతమిచ్చేలా జీవన శైలిని అలవర్చుకోవడం, పచ్చదనాన్ని పెంపొందించటం, భూతాపాన్ని అరికట్టే చర్యలను చేపట్టడం, సాటి జీవరాశులైన జంతువులు, వృక్షాల పట్ల కారుణ్యాన్ని కలిగి ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ దిశగా ఐక్యరాజ్యసమితి ఈ ఏడాది ఇచ్చిన 'ప్రణాళికలో భాగం అవ్వండి' అన్న పిలుపులో పాలుపంచుకోవాలని కోరారు.

కనుముక్కల ఐఐహెచ్‌టీలో డిప్లొమా,
డిగ్రీ ప్రవేశాలకు సీఎం ఆమోదం



- పోచంపల్లిలో శానిటరీ నాప్కిన్ల పరిశ్రమ : తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం కనుముక్కల గ్రామంలో హ్యాండ్లూమ్ పార్కులోని 23 ఎకరాల్లో ఏర్పాటు చేసే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టీ)లో డిప్లొమా, డిగ్రీ ప్రోగ్రాంలలో విద్యార్థుల ప్రవేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని వ్యవసాయ, సహకార, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మర, చేనేత మగ్గాల ఆధునీకరణ కోసం బీసీ వెల్ఫేర్ శాఖ ద్వారా, నేతన్నలకు సహాయం. 2024 -25కిగానూ కేటాయింపబడిన రూ.400 కోట్ల బడ్జెట్ వినియోగించుకునేందుకు సీఎం అంగీకరించారని పేర్కొన్నారు. టెస్కో ద్వారా పోచంపల్లిలో శానిటరీ నాప్కిన్లు ఉత్పత్తి చేసే పరిశ్రమను స్థాపించేందుకు అంగీకరించారని తెలిపారు. ఇక్కడ నుంచి విద్యార్థునులకు శానిటరీ ప్యాడ్లను స్వయం సహాయక సంఘాల ద్వారా సరఫరా చేస్తామని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల నుంచి టెస్కోకు అందాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేసేందుకు సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఢిల్లీలో 'ఊబర్ బస్సు'ల అనుమతిపై
ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ ఆక్షేపణ

- విరమించుకోవాలని కేజ్రీవాల్‌కు లేఖ



న్యూఢిల్లీ : ఢిల్లీలో బస్సులు నడపడానికి ప్రముఖ కార్పొరేట్ సంస్థ ఊబర్‌కు అనుమతి ఇచ్చినట్టుగా వస్తున్న వార్తలపై అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య (ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్) అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఒక లేఖ రాసింది. ఢిల్లీలో బస్సులు నడపడానికి ఉబర్‌కు అనుమతి ఇవ్వడం ఢిల్లీ ప్రజలు, డ్రైవర్లు, ఢిల్లీ రవాణా కార్పొరేషన్ (డీటీసీ) ప్రయోజనాలకు హానికరమని పేర్కొంది. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఊబర్‌కు అనుమతి ఇవ్వడం ఎన్నికల ప్రవర్తనా నియామళిని ఉల్లంఘించడమేనని తెలిపింది. అలాగే మోటార్ వాహనాల సవరణల చట్టం 2019ను తాము మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నట్టు ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ పునరుద్ఘాటించింది. ఈ చట్టానికి వ్యతిరేకంగా సమ్మె చేశామని గుర్తు చేసింది. దేశవ్యాప్తంగా తీవ్ర ప్రతిఘటన వెల్లువెత్తినా కేంద్రంలోని మోడీ సర్కార్ 2019 జులైలో ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆందోళన వ్యక్తం చేసింది. ఒకవైపు కేంద్ర ప్రభుత్వ వినాశకర చర్యలపై పోరాడుతూ మరోవైపు అదే ప్రభుత్వం తీసుకొచ్చిన వినాశకర చట్టాన్ని సాకుగా చేసుకొని ఊబర్ కు ఇలాంటి అనుమతులు ఇవ్వడం సమంజసం కాదని ఆక్షేపించింది. కేంద్రం తీసుకొచ్చిన మోటారు వాహనాల సవరణ చట్టంలోని క్లాజ్ 36 ఆఫ్ సెక్షన్ 93 ప్రకారం ప్రయివేటు అగ్రిగేటర్లకు ఇలాంటి లైసెన్స్‌లు ఇచ్చేలా వెసులుబాటు కల్పించిన సంగతి విదితమే. మొత్తం రోడ్డు రవాణా రంగాన్ని భారీ కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టే లక్ష్యంతోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ క్లాజ్ చేర్చారని ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ విమర్శించింది. ఊబర్, ఓలా వంటి అగ్రిగేటర్లు అటు డ్రైవర్లను ఇటు ప్రయాణికులను ఎలా మోసం చేస్తున్నాయో చూస్తున్నామని, ఆ సంస్థల వేధింపులకు వ్యతిరేకంగా డ్రైవర్లు సమ్మె చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయని పేర్కొంది. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఊబర్ కు ఇచ్చిన అనుమతులను వెనక్కి తీసుకోవాలని కోరింది.

స్వాతి మాలీవాల్‌పై
దాడి కేసులో విచారణ వేగవంతం

న్యూఢిల్లీ : ఆమాద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మాలీవాల్‌పై దాడి కేసులో ఢిల్లీ పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సన్నిహితుడు బిభవ్ కుమార్‌ను మంగళవారం నాడు పోలీసులు విచారణ కోసం ముంబయి తీసుకెళ్లారు. సాక్ష్యాలను బిభవ్ ధ్వంసం చేశారని స్వాతి మాలీవాల్ ఆరోపించిన వేళ, అది నిజమో కాదో తేల్చుకునేందుకు ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బందం ఆయనను ముంబయి తీసుకుని వెళ్లింది. ఇందుకోసం తీస్ హజారీ కోర్టు నుంచి పోలీసులు అనుమతి తీసుకున్నారు. తనపై దాడి తర్వాత బిభవ్ తన ఫోన్‌ను పూర్తిగా ఫార్మాట్ చేశారని స్వాతి మాలీవాల్ ఇటీవల ఆరోపించారు. దీంతో పోలీసులు బిభవ్‌ను ముంబయి తీసుకెళ్లి సీన్ రీక్రియేషన్ చేయనున్నారు. బిభవ్ కుమార్ తన ఫోన్‌లోని కీలకమైన సాక్ష్యాలను ధ్వంసం చేశారో లేదో, ఫోన్ ఫార్మాట్ జరిగిందా లేదా అనేది తేల్చేందుకు సీన్ రీక్రియేషన్ చాలా ముఖ్యమైనని పోలీసులు తెలిపారు.

హేమంత్ సోరెన్
బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ బెయిల్ పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీష్ చంద్రశర్మలతో కూడిన వెకేషన్ బెంచ్ విచారణ జరిగింది. ఈ కేసులో వాదనలను మే 22కి వాయిదా వేశారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, హైకోర్టు ఇప్పటికే తిరస్కరించినందున కొనసాగించ గలదా? అని ధర్మాసనం ప్రశ్నించింది. బెయిల్ తిరస్కరణ ఉత్తర్వులో సోరెన్‌పై ప్రాథమికంగా కేసు నమోదైందని చెబుతున్నందున, అరెస్టు చట్టబద్ధతను సుప్రీంకోర్టు పరిశీలించగలదా? అనేది ఇప్పుడు ప్రశ్న అని పేర్కొంది. హేమంత్ సోరెన్ తరపు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ స్పందిస్తూ సోరెన్ తన అరెస్టు చట్టవిరుద్ధమని సవాల్ చేస్తున్నారని, బెయిల్, కేసు రద్దు కోరడం లేదని అన్నారు.

పోలింగ్ రోజు పట్టభద్రులకు
వేతనంతో కూడిన సెలవివ్వాలి

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఎన్నికల సంఘానికి విన్నవించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వినతిపత్రం అందించారు. ఈ నెల 27న వర్కింగ్‌డే రోజు పోలింగ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో సాధారణ ఎన్నికల మాదిరిగా పట్టభద్రులకు సైతం సెలవు ప్రకటించాలని కోరారు. ఒక జిల్లాలో ఓటు హక్కు ఉన్న వారు మరో జిల్లాలో ఉద్యోగం, లేదా ఇతర పనులు చేసే అవకాశం ఉన్నందున ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. వేతనంతో కూడిన సెలవు ఇవ్వడం వల్ల ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగే అవకాశముందని పేర్కొన్నారు.

స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు
విడుదల చేయాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరశురాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, పేద విద్యార్థులకు ప్రభుత్వం రూ.7,500 కోట్ల బకాయిలు విడుదల చేయాల్సి ఉందని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువులు పూర్తి చేసి ధ్రువపత్రాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కాలేజీ యాజమాన్యాలు మాత్రం మొత్తం ఫీజు చెల్లిస్తేనే వాటిని ఇస్తామంటూ స్పష్టం చేస్తున్నాయని వివరించారు. ఫీజు బకాయిలను విడుదల చేయకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

రైసీ అంతిమయాత్ర ప్రారంభం

- తబ్రీజ్‌లో లక్షలాది మంది కన్నీటి వీడ్కోలు
- నేడు టెహ్రాన్‌కు భౌతికకాయం
- రేపు మషాద్‌లో ఖననం



తబ్రీజ్ : ప్రియతమ నేతను కడసారి వీక్షించేందుకు లక్షలాది మంది ఇరానీయన్లు తబ్రీజ్‌కు పోటెత్తారు. ఆదివారం హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన ఇరాన్ అధ్యక్షులు ఇబ్రహీం రైసీ అంతిమ యాత్ర మంగళవారం ప్రారంభమయింది. తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్స్ రాజధాని తబ్రీజ్‌లో ప్రారంభమైన ఈ యాత్రలో లక్షలాది మంది భాగమయ్యారు. మృతి చెందిన అధ్యక్షుడి చిత్రాలు, ఇరాన్ జాతీయ జెండాలు ప్రదర్శిస్తూ తబ్రీజ్ సెంట్రల్ స్క్వేర్ నుంచి అంతిమ యాత్రతో పాటు బయలుదేరారు. ఇరాన్‌లో ఇతర నగరాల్లో కూడా రైసీ అంతిమ యాత్ర జరగనుంది. మంగళవారం తబ్రీజ్ తరువాత ఇరాన్‌లో మతపరంగా ముఖ్య పట్టణమైన కోమ్‌లో రైసీ అంతిమ యాత్ర నిర్వహించారు. బుధవారం దేశ రాజధాని టెహ్రాన్‌లో భారీ ఎత్తున అంతిమ యాత్ర నిర్వహించనున్నారు. ఇక్కడ జరిగే ప్రార్థనలకు సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ నేతృత్వం వహించనున్నారు. అలాగే బుధవారం అంతిమయాత్రలో దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్నారు. రైసీ అంత్యక్రియలను అతను పుట్టి పెరిగిన, ఇరాక్‌లో రెండో అతి పెద్ద పట్టణం మసాద్‌లో గురువారం నిర్వహించనున్నారు.

కొనసాగుతున్న విచారణ

ఆదివారం జరిగిన హెలికాప్టర్ ప్రమాదంపై విచారణ కొనసాగుతున్నట్లు ఇరాన్ అధికారులు తెలిపారు. ప్రమాదానికి విద్రోహ చర్య కారణం అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. వాతావరణ పరిస్థితులు, కఠినంగా ఉన్న భూభాగం, సాంకేతిక సమస్యలు వంటి అంశాలు కారణంగా భావిస్తున్నట్లు చెప్పారు. అలాగే దట్టమైన పొగమంచుతో కూడి ఉన్న ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో హెలికాప్టర్‌ను టేకాఫ్ చేయడానికి ఎలా అనుమతించారనే అంశంపైనా విచారణ చేస్తున్నట్లు చెప్పారు.

ఇన్‌చార్జీ వీసీలుగా
ఐఏఎస్ అధికారుల నియామకం తగదు

SFI

- పూర్తిస్థాయి వీసీలను తక్షణమే నియమించాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పది విశ్వవిద్యాలయాలకు ఇన్‌చార్జీ వీసీలుగా ఐఏఎస్ అధికారులను నియమించడం తగదని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ విమర్శించింది. పూర్తిస్థాయి వీసీలను తక్షణమే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెగ్యులర్ వీసీల పదవీకాలం ముగుస్తుందని తెలిసినా ఐఏఎస్ అధికారులను ఇన్‌చార్జీ వీసీలుగా నియమించడం సరైంది కాదని తెలిపారు. వారినే ఎందుకు నియమించారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇన్‌చార్జీ వీసీలను నియమించడం వల్ల వర్సిటీల్లో పరిపాలన వ్యవస్థ కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులకు ఇప్పటికే ఇతర శాఖల ప్రధాన బాధ్యతలున్నాయని వివరించారు. బుర్రా వెంకటేశానికి గవర్నర్ కార్యదర్శి, విద్యాశాఖ కార్యదర్శి, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాధ్యతలున్నాయనీ, మళ్లీ జేఎన్టీయూ హైదరాబాద్ ఇన్‌చార్జీ వీసీ అంటే పరిపాలన ఎలా సాగుతుందని ప్రశ్నించారు. ఇన్‌చార్జీ వీసీల పేరుతో కాలయాపన చేయకుండా సరైన అర్హతలు కలిగి పరిపాలనలో అనుభవం కలిగిన వ్యక్తులను వీసీలుగా నియమించాలని కోరారు. రాజకీయ జోక్యానికి ప్రాధాన్యత ఇవ్వకుండా సామాజిక సమతుల్యతతో అన్ని వర్సిటీలకు వీసీలను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నష్టం కలగకుండా ప్రభుత్వం చూడాలని సూచించారు. విద్యారంగంలో సమస్యల పరిష్కారం కోసం మేధావులు, ప్రొఫెసర్లు, విద్యావంతులు, విద్యార్థి సంఘాల నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

పూర్తిస్థాయి వీసీలను నియమించాలి : ఏఐఎస్ఎఫ్

పూర్తిస్థాయి వీసీలను త్వరగా నియమించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐఏఎస్ అధికారులకు ఇన్‌చార్జీ వీసీ బాధ్యతలను అప్పగించడంతో సమస్యలు పరిష్కారం కాబోవని తెలిపారు. విద్యార్థులు సమస్యలపై వారిని కలిసే అవకాశముండబోదని పేర్కొన్నారు. పూర్తిస్థాయి వీసీలతోనే విశ్వవిద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు.

టీఎస్ సెట్ ఫీజులు తగ్గించాలి



- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి

నవతెలంగాణ-ఓయూ

టీఎస్‌సెట్ ఫీజులు తగ్గించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి కోరారు. మంగళవారం టీఎస్ సెట్ కన్వీనర్‌కు ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కూడా అనేకసార్లు వీసీ, రిజిస్ట్రార్‌కు వినతిపత్రాలు సమర్పించామని.. అధికారులు మొండిగా వ్యవహరించారని తెలిపారు. నిరుపేద, పేద, మధ్యతరగతి కుటుంబాల గ్రామీణ విద్యార్థులు ఈ మధ్యకాలంలోనే ఉన్నత విద్యకు వస్తున్నందున ఫీజుల భారం మోపకుండా తక్షణమే టీఎస్ సెట్ దరఖాస్తు ఫీజును తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ-200, బీసీ-350 ఓసీ-600 రూపాయలను దరఖాస్తు ఫీజుగా నిర్ణయించాలని అధికారులను కోరారు. అలానే టీఎస్ సెట్ పరీక్షలో ఒక విద్యార్థి ఒక సబ్జెక్టు మాత్రమే ఎంపిక చేసుకోవాలనే నిబంధనను తక్షణం ఎత్తేయాలని, దీని వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని తెలిపారు. లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవినాయక్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, శ్రీకాంత్, కృష్ణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో
రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- వైద్యారోగ్యశాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైరల్ ఇన్‌ఫెక్షన్లతో పాటు దోమకాటు, కలుషిత ఆహారం, నీటి ద్వారా పలు వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదముందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆ శాఖ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజలు వ్యక్తిగతంగా, కుటుంబపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

దోమలు రాకుండా కిటికీలు, తలుపులు మూసుకుని ఉండాలనీ, దోమతెరలను వాడాలని సూచించింది. పిల్లలు తేలికపాటి రంగులు కలిగిన దుస్తులు ధరించాలని విజ్ఞప్తి చేసింది. దోమలను చంపేందుకు (రసాయనాలు)ఉపయోగించే వాటిని పిల్లలకు దూరంగా ఉంచాలనీ, అదే సమయంలో అవి చేతులకు, కండ్లకు, నోటికి అంటుకోకుండా చూసుకోవాలని సూచించింది. లేకపోతే వాటితో ఎలర్జీ వచ్చే అవకాశముందని హెచ్చరించింది. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలనీ, అదే సమయంలో దోమల ఉత్పత్తి పెరగకుండా సెప్టిక్ ట్యాంకులను శుభ్రంగా పెట్టుకోవాలనీ, ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని పిలుపునిచ్చింది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..... సూచనలు

బయటికి వెళ్లినా ఇంటి వద్ద నుంచి తెచ్చుకున్న నీటిని తాగడం మంచిది. తరచూ చేతులు కడుక్కోవాలి. హ్యాండ్ శానిటైజర్‌ను వెంట పెట్టుకోవాలి. బయటి ఆహారం ముఖ్యంగా ఓపెన్‌గా పెట్టిన చాట్, సలాడ్, ఫ్రూట్స్, జ్యూస్‌లు తీసుకోకూడదు.

అనారోగ్యంతో ఉన్న వారితో చేతులు కలపడం, ఆహారాన్ని, నీటిని, దుస్తులను పంచుకోవడం మానుకోవాలి. తుమ్మినా, దగ్గినా తమ నోటిని పూర్తిగా కవర్ చేసుకోవాలి. రోజుకు కనీసం 8 గంటలు నిద్రపోయి, మూడు లీటర్ల నీటిని తాగి, ఆరోగ్యకరమైన ఆహారం, పండ్లు తినడం ద్వారా తమ రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలి. అనారోగ్యంతో ఉంటే ఇంటి వద్ద విశ్రాంతి తీసుకోవాలి.

శాసనమండలి ఉప ఎన్నికలో
కాంగ్రెస్ అభ్యర్థికి టీజేఎస్ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్ - నల్గొండ - ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి తెలంగాణ జన సమితి (టీజేఎస్) మద్దతు తెలిపింది. ఈ 27న పోలింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో తమ అభ్యర్థికి మద్దతివ్వాలని కాంగ్రెస్... టీజేఎస్‌ను కోరింది. ఈ నేపథ్యంలో హస్తం అభ్యర్థికి మద్దతిచ్చేందుకు రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.ధర్మార్జున్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదేండ్ల పాలనలో అక్రమాలకు పాల్పడిన బీఆర్ఎస్‌ను, విభజన హామీలను నెరవేర్చని బీజేపీలను ఓడించేందుకు కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నట్టు తెలిపారు.

పట్టభద్రుల ఎన్నికల కోసం
రేవంత్‌పై విమర్శలా?

- కేటీఆర్, హరీశ్‌రావు, ఈటలపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పట్టభద్రుల ఎన్నికల్లో లబ్దిపొందేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేవంత్‌కి ఈటల క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కవితపై దాఖలైన చార్జిషీట్‌పై
పరిగణనలోకి తీసుకునే అంశాన్ని 29న వెల్లడిస్తాం

- లిక్కర్ స్కాంలో కవితతో పాటు, మరో నలుగురి పాత్రను కోర్టుకు వివరించిన ఈడీ
- హవాలా రూపంలో డబ్బు మళ్లించినట్లు ఆరోపణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై ఈడీ దాఖలు చేసిన సప్లమెంటరీ చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశాన్ని ఈనెల 29న వెల్లడిస్తామని రౌస్ అవెన్యూ కోర్టు స్పష్టం చేసింది. ఈ నెల 10న కవితతో పాటు మరో నలుగురు నిందితుల పాత్రపై దాదాపు 200 పేజీల ప్రాసిక్యూషన్ ఫిర్యాదు (చార్జిషీట్)ను ఈడీ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్, సెక్షన్ 45, 44(1) ప్రకారం ఈ అనుబంధ చార్జిషీట్ డాక్యుమెంట్స్‌ను ట్రంకుపెట్టెలో కోర్టుకు సమర్పించింది. ఎమ్మెల్సీ కవిత, ఆప్ గోవా ప్రచారాన్ని నిర్వహించిన ముగ్గురు ఉద్యోగులు (చారియట్ ప్రొడక్షన్స్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్) దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, చరణ్ ప్రీత్ సింగ్, ఇండియా ఎహెడ్ న్యూస్ ఛానల్ మాజీ ఉద్యోగి అరవింద్ సింగ్‌ను తాజా చార్జిషీట్‌లో నిందితులుగా పేర్కొంది.



ఈ చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకొవాలనే అంశంపై మంగళవారం ఈడీ తరపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్ కె మట్ట వాదనలు వినిపించారు. సోమవారం స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా అడిగిన పలు వివరాలతో పాటు, దామోదర్ శర్మ, అరవింద్ కుమార్, ఇతర నిందితుల పాత్రను కోర్టుకు నివేదించారు. లిక్కర్ స్కాంలో కవిత కింగ్ పిన్‌గా వ్యవహరించారని అప్రూవర్లు శరత్ చంద్రారెడ్డి, గోరంట్ల బుచ్చిబాబు, శ్రీనివాస్ ఇచ్చిన వాంగ్మూలాలను ప్రస్తావించారు. అలాగే హవాలా రూపంలో డబ్బులు మళ్లించడంలో ఇండియా ఎహెడ్ న్యూస్ ఛానల్ మాజీ ఉద్యోగి అరవింద్‌సింగ్ కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపించారు. అలాగే దామోదర్ శర్మ సైతం అక్రమ మార్గంలో నగదు బదిలీలో పాల్గొన్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. దాదాపు రూ. 50 లక్షలను వీరు హవాలా రూంలో మళ్లించారని, ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ కేసులో ఆయా నిబంధనల కింద వారిపై కేసులు నమోదు చేసినట్లు కోర్టుకు నివేదించారు. ఆధారాలు, ఫోన్ డేటా, కాల్స్, ఇతర ఎవిడెన్స్‌తో దాఖలు చేసిన 8 వేల పేజీల చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ వాదనలు ముగించారు. ఈడీ తరపు వాదనలను పరిగణనలోకి తీసుకున్న స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా, చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై తీర్పును ఈనెల 29కి రిజర్వ్ చేస్తున్నట్లు వెల్లడించారు.

వాతావరణం, ఆహార భద్రతకు
పెనుముప్పు

- గడ్డిభూముల వినాశనమే కారణం ఐరాస నివేదిక

బెర్లిన్ : ప్రపంచవ్యాప్తంగా ఉన్న గడ్డిభూముల్లో 50 శాతం వరకూ వినాశనానికి గురవుతున్నాయని, ఇది వందల కోట్ల మంది శ్రేయస్సును, ఆహారభద్రతను ప్రమాదంలోకి నెట్టివేస్తుందని ఐక్య రాజ్య సమితి నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ఐరాస కన్వెన్షన్ టు కంబాట్ డిసార్టిఫికేషన్ (యూఎన్‌సీసీడీ) నివేదికను మంగళవారం విడుదల చేశారు. ఈ నివేదిక ప్రకారం గడ్డిభూములు, పశుపోషణ మైదానాలు భూభాగంలో 54 శాతం వరకూ వ్యాపించి ఉన్నాయి. ప్రపంచ ఆహార ఉత్పత్తిలో ఆరో వంతు వాటాను కలిగిఉన్నాయి. అయితే ఈ భూములన్నీ నేల కోత, లవణీయత, జీవవైవిధ్యం కోల్పోవడం, మితిమీరిన వినియోగం, దుర్వినియోగం, వాతావరణ మార్పులు వంటి కారణాలతో వినాశనానికి గురవుతున్నాయని నివేదిక తెలిపింది. అలాగే, ఈ భూములను పంట భూములుగా మార్చడం, పట్టణ ప్రాంతాలుగా మారడం వంటివి కూడా సమస్యను మరింతగా పెంచుతున్నాయని నివేదిక హెచ్చరించింది. గడ్డిభూములను సంరక్షించడానికి వాతావరణ వ్యూహాలను మెరుగుపర్చడం, భూ మార్పిడులను తగ్గించడం వంటివి చేపట్టాలని నివేదిక సిఫారసు చేసింది.

అయితే గడిమైదానాలు వినాశనానికి గురికావడంపై మానవుల స్పందన అంతంత మాత్రంగా ఉంటుందని యూఎస్‌సీసీడీ ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ ఇబ్రహీం థియాన్ తెలిపారు. ఒక అడవిని నరికివేసినప్పుడు లేదా 100 ఏండ్ల చెట్టు పడిపోవడం చూసినప్పుడో మనలో చాలా మందిలో కలిగే భావోద్వేగ ప్రతిస్పందన.. ఒక పురాతన గడ్డిమైదానం వినాశనానికి గురైనప్పుడు కలగదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 50 కోట్ల మంది పశుపోషకులు ఉన్నప్పటికీ ఈ సమస్య విస్మరణకు గురవుతుందని అన్నారు. పశుపోషకుల జీవనోపాధిని నేరుగా ప్రభావితం చేసే అంశమే అయినా దీనిపై ఎవ్వరూ స్వరం వినిపించడం లేదని చెప్పారు. పశువుల మేత డిమాండ్‌కు తగ్గట్టుగా గడ్డిభూములు లేకపోతే ఆక్రమణలు, కరువు, కార్చిచ్చులు వంటి ప్రమాదాలు పెరుగుతాయని చెప్పారు. ఎడారీకరణ, భూమి సారం తగ్గం వంటి అంశాలను వేగవంతం చేస్తాయని చెప్పారు. భవిష్యత్ తరాల ఆర్థిక స్థిరత్వం కోసం గడ్డిభూముల విలువపై అవగాహనను మెరుగుపర్చాలని, వాటి రక్షించాల్సిన అవసరం ఉందని గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ సీఈఓ, చైర్‌పర్సన్ కార్లోస్ మాన్యుయెల్ రోడ్రిగ్జ్ చెప్పారు.

లౌకిక, ప్రజాస్వామ్యం కోసం
ఇండియా బ్లాక్ రావాలి

ఢిల్లీలో మల్లు రవి ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో లౌకిక, ప్రజాస్వామ్యం రావాలంటే ఇండియా బ్లాక్ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి అన్నారు. ఢిల్లీలో ఉన్న తెలుగువారందరూ ఇండియా బ్లాక్‌కు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆరో దశలో దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నార్త్ ఈస్ట్ నుంచి బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి కన్నయ్య కుమార్‌కు మద్దతుగా మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పుడు రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర పేరుతో దేశాన్ని మళ్లీ ఐక్యం చేశారన్నారు. దేశంలో మోడీ నిరంకుశత్వాన్ని తరిమికొట్టేలా ప్రజలు తీర్పు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే, బడుగు, బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని చెప్పారు.

'నమస్తే' వి తప్పుడు రాతలు

- వంద కోట్ల పరువు నష్టం దావా వేస్తాం : మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అబ్కారీ శాఖపై 'నమస్తే'వి తప్పుడు కథనాలు ప్రచురించిందని ప్రొహిబిషన్, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. ఆ పత్రికపై తమ శాఖ తరుపున వంద కోట్ల పరువు నష్టం దావా వేస్తామని ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తమ ప్రభుత్వంపై బట్ట కాల్చి మీదేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ విధానాలపై క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామన్నారు. 19 మద్యం డిపోల్లో అన్ని రకాల బ్రాండ్ల నిల్వలున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం తమ శాఖకు సంబంధించిన బకాయిలు చెల్లించలేదన్నారు. మద్యం అమ్మకాలు తగ్గితే ఆ పత్రికకు వచ్చిన నష్టమేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. మద్యం కొత్త పాలసీపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.

'దోస్త్'కు 56,223 మంది రిజిస్ట్రేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు 56,223 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ మేరకు దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దోస్త్ రిజిస్ట్రేషన్లకు తుది గడువు ఈ నెల 25 వరకు, వెబ్‌ఆప్షన్ల నమోదుకు తుది గడువు 30 వరకు ఉందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 10,826 మంది వెబ్‌ఆప్షన్లను నమోదు చేసుకున్నారని వరించారు.

బ్రిజ్‌భూషణ్‌పై చార్జిషీట్



న్యూఢిల్లీ : మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి, భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఎట్టకేలకు ఛార్జిషీట్ నమోదైంది. అతడిపై ఢిల్లీ కోర్టు మంగళవారం అభియోగాలు నమోదు చేసింది. క్రీడాకారులపై లైంగిక వేధింపు లకు పాల్పడటం, ఆపై బెదిరించడం వంటి అభియోగాలు నమోదయ్యాయి. అతడితో పాటు ఈ కేసులో సహా నిందితుడిగా ఉన్న డబ్ల్యుఎఫ్ఐ మాజీ సహాయక కార్యదర్శి వినోద్ తోమర్‌పై కూడా బెదిరింపులకు పాల్పడిన నేరం కింద అభియోగాలను కోర్టు నమోదు చేసింది. కాగా అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ (ఎసిఎంఎం) ప్రియాంక రాజ్‌పూత్ ముందు విచారణకు హాజరైన బ్రిజ్‌భూషణ్ తన నేరాన్ని అంగీకరించలేదు. 'నేను దోషి కానప్పుడు ఎందుకు నేరాన్ని అంగీకరిస్తాను' అని వాదించాడు. బ్రిజ్‌భూషణ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో రెజ్లర్లు ఆందోళన చేయడం దేశవ్యాప్తంగా సంచలనమైన సంగతి విదితమే. ఈ నేపథ్యంలోనూ బ్రిజ్ భూషణ్‌తో బిజెపి తన అనుబంధాన్ని కొనసాగించింది. ఆయన ప్రాతి నిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ లోక్‌సభ స్థానం నుంచి అతడి కుమా రుడు కరణ్ భూషణ్ సింగ్‌ను బిజెపి బరిలోకి దింపింది.

పిల్లల సృజనాత్మకతకు పాట, ఆట, మాట

- వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకే సమ్మర్ క్యాంప్ • మూఢనమ్మకాలతో అనర్థాలే.. • సమాజ గమనానికి సైన్స్ మూలం • విద్యార్థులపై బట్టీ చదువుల ఒత్తిడి
- బాలల స్వేచ్ఛకు భరోసా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులే.. • విజయవంతంగా తెలంగాణ బాలోత్సవ సమ్మర్ క్యాంపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఆట, పాట, మాట ఎంతగానో ఉపకరిస్తుంది. మెరుపు మెరిస్తే..వాన కురిస్తే..అది మా కోసమే అంటూ కేరింతలు కొట్టే వయస్సు వారిది. అలాంటి పిల్లలంతా ఒక దగ్గర గుమికూడి ముచ్చటించుకుంటే..ఎన్నో విషయాలు..మరెన్నో చిలిపి చేష్టలు..అరుపులు, కేకలు, కేరింతలు, అవధుల్లేని ఆనందాలు.., వారి హావభావాల్లో చెప్పలేనంత సంతోషం.. మాటల్లో వర్ణించలేనంత ఉత్సాహరౌ చూసిన ప్రతి ఒక్కరూ మెచ్చుకునేంత అద్భుతం.. మదిలో చెదిరిపోని జ్ఞాపకరౌ ఈ రకంగా పిల్లల ఆనందాల హరివిల్లులను తెలంగాణ బాలోత్సవం ఆవిష్కరించింది.



హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో ఇరవై రోజులుగా 150మంది పిల్లలతో సమ్మర్ క్యాంపు జరుగుతోంది. ఏడాది పాటు మోయలేని పుస్తకాల బరువుతో రోటీన్‌గా బడికిపోయి..అక్కడ నేర్చుకున్న పాఠాలకు భిన్నమైన రీతిలో ఇక్కడ నేర్చుకుంటున్న విషయాలు..కొత్త అనుభూతినిస్తున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. కాలుకు నల్ల దారం కట్టుకుంటే దిష్టి దోషం ఉండదని నమ్మిన సుచరిత..సమ్మర్ క్యాంపులో మూఢనమ్మకాలు..సమాజంలో వాటి ప్రభావం క్లాస్‌ను విన్న తర్వాత..ఆ దారాన్ని అక్కడే విప్పేయటం విశేషం. ఎప్పుడూ అమ్మా..నాన్నలను వదిలిపెట్టకుండా వెంటపడి..మారాం చేసే మైటీ...మా నాన్న దేశం కోసం పని చేస్తుండు. ఆయన హోల్‌టైమర్..డిస్టర్బ్ చేయొద్దు అంటూ నీతి వాక్యాలు చెబుతున్న తీరు ఆశ్చర్యాన్ని గొలిపింది. ఇలా ఒక్కో విద్యార్థిదీ ఒక్కో విధమైన స్పందన..ఇరవై రోజుల్లో ఇదెలా సాధ్యమైంది? అక్కడ బోధించిన విషయాలేంటి? పాఠశాలలో దొరకని పాఠాలు ఏంటి? పిల్లలతో మమేకం కావాల్సిన తీరులో తేడాలున్నాయా? పిల్లల వేసవి శిక్షణతో వచ్చిన మార్పును చూస్తే.. సహజంగానే ఆ ప్రశ్నలు వ్యక్త మవుతున్నాయి.

ఒక్కొక్కరిదీ ఒక్కో ప్రతిభ..

అక్కడ ఒక్కొరిది ఒక్కో ప్రతిభ. వారి జిజ్ఞాస, సృజనాత్మకత కొట్టిపారేయలేనివి. వారు ఆట పాటలతో మెప్పిస్తున్నారు.. వైజ్ఞానిక ప్రదర్శనలతో ఆలోచింపజేస్తున్నారౌఅందరినీ ఆకట్టుకునేలా ప్రతిభను బయటకు తీస్తున్నారు... తమకు అవకాశం ఇస్తే ఏమైనా చేయగలం అని 'బాల'చిచ్చరపిడుగులై నిరూపిస్తున్నారు..! ఉరిమే ఉత్సాహంతో 20 రోజుల పాటు వేసవి శిక్షణా శిబిరాన్ని పండుగను తలపించేలా బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. క్యాంపుకొచ్చిన పిల్లలు ఈ ఏడాదిలో కొన్నైనా కొత్త విషయాలు నేర్చుకున్నామంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎక్కువ మంది విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను చాటుకునేందుకు పోటీపడ్డారు. వారిని ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆరాటపడ్డారు. నిత్యం చదువుల్లో మునిగితేలే విద్యార్థులకు సమ్మర్ క్యాంపు 20రోజుల పాటు ఒక ఆటవిడుపయింది. వారిలోనూ నూతనోత్సహన్ని నింపింది. ఈ ఉత్సహం పిల్లలోనే కాకుండా వారి తల్లిదండ్రుల్లో కల్పించటం విశేషం. పిల్లలను ప్రోత్సహించాలి.


పిల్లల ఉత్సుకతను పసిగట్టి అందుకనుగుణంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే. అప్పుడే..వారు భావి భారత పౌరులుగా ఎదుగుతారు. మన ఇష్టాలను వారిపై రుద్దటం మానుకోవాలి. పిల్లల్లో దాగున్న ప్రతిభతోపాటు సజతనాత్మకతను వెలికితీయటానికి బాలోత్సవం చేసిన కృషి ఇంతటితో ఆగేది కాదు..దీన్ని మరింత విస్తరించేందుకు తగిన కృషి జరుగుతుంది. ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం కావటం ప్రస్తుత పరిస్థితుల్లో అంత సులభమేమీ కాదు.. అయినా దీన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు ఎందరో పలు రకాలుగా చేయూతనిచ్చారు. భవిష్యత్ తరాల పట్ల వారికున్న విజన్ వెల కట్టలేనిది.



తెలంగాణ బాలోత్సవ కమిటీ కార్యదర్శి ఎస్ సోమయ్య

కాంగ్రెస్ పాలనలో 'సంతోషం' లేదు

- మాజీమంత్రి, ఎమ్మెల్యే టీ హరీశ్‌రావు ట్వీట్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాంగ్రెస్ పాలనలో రైతులకు సంతోషం లేకుండా పోయిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే టీ హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు మెదక్‌కు చెందిన సంతోష్ అనే రైతు వ్యథను ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. మెదక్ జిల్లా చేగుంట మండలం పులిమామిడి కిష్టాపూర్ గ్రామానికి చెందిన సంతోష్, సిద్దిపేట జిల్లా గాగులాపూర్ అన్నపూర్ణ రైస్ మిల్లుకు వారి గ్రామం నుంచి ఐదు లారీల వడ్లను పంపి, ఐదు రోజులైనా ప్రభుత్వం కొనడం లేదని తెలిపారు. అధికారులు జాప్యంతో ధాన్యం మొలకెత్తిందనీ, ఇప్పుడు కొనడం సాధ్యం కాదు.. తిరిగి తీసుకెళ్లండని చెప్తున్నారని రాసారు. సంతోష్ కాళ్లావేళ్లా పడితే లారీకి 50 బస్తాలు తరుగుతీస్తేనే కొంటామనీ, లేకుంటే నీ ఇష్టమని నిర్లక్ష్యంగా చెబుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఐదు రోజులుగా డ్రైవర్లకు భోజన వసతి, సదుపాయాల ఖర్చును సంతోష్‌తోపాటు గ్రామస్తులు భరిస్తున్నారనీ, ప్రభుత్వం మొలకెత్తిన వడ్లను కొంటామని చెబుతున్నా అధికారుల నుంచి ఎలాంటి స్పందనా లేదని స్వయంగా సంతోష్ తనకు ఫోన్ చేసి ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. మెదక్, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి సంతోష్ సమస్యను పరిష్కరించాలని 'ఎక్స్'లో రాసుకొచ్చారు. ఇదంతా కపట కాంగ్రెస్ మార్కు మోసం.. దగా.. నయవంచన..అంటూ పలు అంశాలను ప్రస్తావించారు.

దేవాలయాలపై విశ్వాసం పెంచండి

- కనీస సౌకర్యాలు కల్పించండి :

దేవాదాయశాఖ సమీక్షలో మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేవాలయాలపై ప్రజల్లో విశ్వాసం, ఆధ్యాత్మిక శోభ పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారంనాడిక్కడి దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయంలో ఆమె అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవాలయాలపై వచ్చే వ్యతిరేక కథనాలు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తాయనీ, అందువల్ల నిర్వహణను అంకితభావంతో కట్టుదిట్టంగా చేపట్టాలని చెప్పారు. ఆక్రమణకు గురైన దేవాలయ భూములను స్వాధీనం చేసుకోవాలనీ, అన్ని భూములకూ జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. లీజుకు ఇచ్చిన దేవాలయ భూములు, షాపుల ద్వారా సమకూరుతున్న ఆదాయంపై ఆమె ఆరా తీశారు. బకాయిలను వీలైనంత త్వరగా రాబట్టాలని చెప్పారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో నమోదైన దేవాలయ భూముల వివరాలు, ధరణిలో నమోదైన వివరాల్లో తేడాలు ఉండటంపై ఆమె అధికారులను ప్రశ్నించారు. దేవాలయాల పేరు మీద పాస్‌బుక్ లు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేవాలయాల అభివృద్ధి కోసం సీఎస్ఆర్ నిధుల సేకరణకు ప్రత్యేక పోర్టల్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. ఆషాఢ బోనాల ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు, బ్రాహ్మణ పరిషత్ అడ్మినిస్ట్రేటర్ నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎన్ఐఏ దాడులు

- రామేశ్వరం హొటల్లో పేలుళ్లకు సంబంధించి ఒకరి అరెస్టు

నవతెలంగాణ- ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో ఎన్ఐఏ అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించి పేలుళ్లకు బాధ్యుడని అనుమానిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. ఎన్ఐఏ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం గత మార్చి నెలలో బెంగళూరు రామేశ్వరం హొటల్లోని పేలుళ్లకు సంబంధించి బాధ్యులైన ఉగ్రవాదుల కోసం తెలంగాణతో పాటు నాలుగు రాష్ట్రాల్లోని పదికొండు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్ర, తమిళనాడు, కర్నాటకలో ఈ సోదాలు సాగాయి. ఇందులో వికారాబాద్‌లోని ఒక ఇంట్లో నివాసముంటున్న పూణే నివాసి ఒక యువకున్ని ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారు. రామేశ్వరం హొటల్‌లో జరిగిన పేలుళ్లకు ఇతడు కూడా బాధ్యుడని, పూణే నుంచి కొద్దివారాల క్రితం వికారాబాద్‌కు వచ్చి నివాసముంటున్నడని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని రాయదుర్గంలో అబ్దుల్లా అనే వ్యక్తి నివాసంలో కూడా ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ఇర్ఫాన్ కూడా ఈ పేలుళ్లలో సంబంధం ఉందని ఎన్ఐఏ అధికారులు అనుమానిస్తున్నారు. ఇర్ఫాన్ కూడా బెంగళూరు నుంచి ఇటీవలే రాయదుర్గంలోని తన నివాసానికి వచ్చి అక్కడి నుంచి వర్క్ ఫ్రమ్ పనిచేస్తున్నడని ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి.

ఖైదీ మృతికి రూ.7.20 లక్షలు చెల్లించండి

- వారికీ హక్కులుంటాయ్ : హైకోర్టు



నవతెలంగాణ-హైదరాబాద్

జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీల రక్షణ బాధ్యత ఆఫీసర్లదేననీ, ఖైదీల ప్రాణాలకు ముప్పు వాటిల్లితే మృతుని కుటుంబానికి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని హైకోర్టు తీర్పు వెల్లడించింది. రాజ్యాంగంలోని అధికరణ 21 కింద ఖైదీలకు కూడా హక్కులుంటాయని స్పష్టం చేసింది. చట్టం పరిధిలో మినహాయింపులు తప్ప రాజ్యాంగ హక్కులను కాదనేందుకు వీల్లేదని తేల్చి చెప్పింది. జైలులో ఖైదీ వెంకయ్య మరణించిన నేపథ్యంలో అతని కుటుంబానికి రూ.7.20 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ఈ తీర్పు చెప్పారు. అధికారులు తమ బాధ్యత నుంచి తప్పించుకోలేరని చెప్పారు. సంగారెడ్డి కోర్టు తీర్పుతో యావజ్జీవ శిక్ష పడిన కరోళ్ల వెంకయ్య చరపల్లి జైలుకు తరలించారు. తోటి ఖైదీ దాడిలో తన భర్త చెందాడనీ, పరిహారంగా తనకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని వెంకయ్య భార్య కరోళ్ల జయమ్మ హైకోర్టులో పిటిషన్ వేశారు. వెంకయ్య చర్లపల్లి జైలులో ఉన్నారు. నిజామాబాద్ జిల్లా జైలు నుంచి దాసరి నరసింహులును చర్లపల్లి జైలుకు తరలించారు. జైల్లోని బార్బర్ వద్ద విరిగిపోయిన కత్తెరను నరసింహులు తస్కరించి అక్కడే చెట్ల పొదల్లో దాచాడు. 2012 జులై 4న తెల్లవారుజామున ఆ కత్తెరతో వెంకయ్యతోపాటు మరో ఆరుగురు ఖైదీలపై దాడి చేశారు. దాడిలో వెంకయ్య మరణించిన ఘటనపై కుసాయిగూడ పోలీసు స్టేషన్లో కేసు నమోదయ్యింది. మెజిస్టీరియల్ విచారణ జరిపిన కలెక్టర్ 2013 డిసెంబరు 19న నివేదిక ఇచ్చారు. ఆ నివేదిక ఆధారంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ బాధితుని కుటుంబానికి లక్ష రూపాయల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం 2018లో రూ లక్ష జయమ్మకు చెల్లించింది. దీనిపై సంతృప్తి చెందని జయమ్మ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారణ జరిపింది జైలు అధికారుల నిర్లక్ష్యం లేదని ప్రభుత్వం చేసిన వాదనను తిరస్కరించింది. సుప్రీంకోర్టు, ఏపీ హైకోర్టు, ఇదే హైకోర్టు చెప్పిన తీర్పుల ప్రకారం ఖైదీ రక్షణ బాధ్యత అధికారులదేనని చెప్పింది. వెంకయ్య వయస్సు 55 ఏండ్లు కాగా అతని ఆదాయం వివరాలను ఎక్కడా పేర్కొనలేదని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నైపుణ్యం లేని కార్మికులకు నెలకు రూ. 7200 చెల్లించాలన్న నిబంధ ప్రకారం ఏడాదికి రూ 88,400లో మూడో వంతు సొంత ఖర్చులుపోగా మిగిలిన రూ. 57,600 చొప్పున ఇవ్వాలని పేర్కొంది. ఈ లెక్కన 11 ఏండ్లకు రూ. 6,33,600, దీనికితోడు అంత్యక్రియల ఖర్చుల కింద మరో రూ 84 వేలు కలిపి రూ.7.20 లక్షలు చెల్లించాలని తీర్పు చెప్పింది. ఇప్పటికే చెల్లించిన రూ.లక్షను మినహాయించి మిగిలిన మొత్తానికి ఆరు శాతం వడ్డీ జమ చేసి ఇవ్వాలని ఆదేశించింది.

మత్స్యకారుల సమస్యలపై కమిటీ

మత్స్యకార వృత్తిలోకి కొన్ని కులాలు చేర్చకపోవడంతో తలెత్తిన వివాదాలను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులతో కూడిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మత్స్యకారుల సహకార సంఘాల్లో కొన్ని కులాలకు మాత్రమే చోటు కల్పిస్తున్నాంటూ దాఖలైన వేర్వేరు వ్యాజ్యాలపై జస్టిస్ బి.నగేష్ భీమపాక ఇటీవల తీర్పు చెప్పారు. వివాదాల పరిష్కార కమిటీని మూడు నెలల్లో ఏర్పాటు చేయాలనీ, మరో మూడు నెలల్లోగా ఆ కమిటీ రిపోర్టు ఇవ్వాలని సూచించారు. ఆ నివేదికపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తీర్పులో పేర్కొన్నారు. కొన్ని కులాలకు సొసైటీల్లో సభ్యత్వం ఇవ్వడం లేదని పిటిషనర్ల వాదన.. బెస్త బోయి, గూండ్ల తెగలను చేపలు పట్టే వృత్తిలోకి పరిగణనలోకి తీసుకోకపోవడం లేదని చెప్పారు. గంగపుత్ర, గూండ్ల తెగలను చేపలు పట్టే వృత్తిలోకి పరిగణనలోకి తీసుకోకపోవడంపై నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలనీ, లేనిపక్షంలో ఈ వివాదాన్ని బీసీ కమిషన్‌కు నివేదించాలని కోరారు. బెస్త బోయి, గూండ్ల, గంగపుత్రలతో కూడిన మత్స్యకారుల సహకార సంఘాల్లో సభ్యత్వం ఇవ్వకపోవడాన్ని పిటిషనర్లు సవాలు చేశారు. ఈ వివాదాన్ని నిపుణుల కమిటీ ద్వారా ప్రభుత్వ పరిష్కరించాలని హైకోర్టు తీర్పు వెలువరించింది.

ఏడాదిలో చోరీ అయిన 30వేల సెల్‌ఫోన్లు స్వాధీనం

నవతెలంగాణ- ప్రత్యేక ప్రతినిధి

గతేడాది కాలంలో రాష్ట్రంలో చోరీ అయిన 30,049 వేల సెల్‌ఫోన్లను సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సాధ్వీనం పర్చుకున్నామని సీఐడీ అదనపు డీజీ షీకా గోయల్ మంగళవారం తెలిపారు. ముఖ్యంగా గతేడాదిలో ప్రవేశపెట్టిన సీఈఐఆర్ టెక్నాలజీ ఉపయోగించి రాష్ట్రంలోని అన్ని కమిషనరేట్లు, జిల్లాల పోలీసులు ఈ ఘనతను సాధించాయని ఆమె తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో అత్యధికంగా 14వేల సెల్‌ఫోన్లు స్వాధీనమయ్యాయని ఆమె తెలిపారు.

టెస్కాబ్ కేంద్రంగానే 'అక్రమ డిపాజిట్ల' దందా ?

- బ్యాంక్‌లో పనిచేస్తూ దానికే కన్నం
- వాణిబాల దందాకు ఎండీ ప్రోత్సాహం !?
- ప్రయివేటు ఫైనాన్స్ కంపెనీకి డిపాజిట్ల తరలింపు
- రిటైరైన వారి నుంచి భారీగా వసూళ్లు
- చేతులెత్తేసిన ఎండీ
- కేసు నమోదుతో వాణిబాల సస్పెన్షన్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున ఓ ఫైనాన్స్ కంపెనీ బోర్డు తిప్పిన కేసులో తవ్విన కొద్దీ అక్రమాలు బయటకొస్తున్నాయి. గత కొన్నేండ్లుగా తెలంగాణ సహకార బ్యాంకు (టెస్కాబ్)కేంద్రంగా డిపాజిట్ల దందా కొనసాగింది. టెస్కాబ్‌లో జనరల్ మేనేజర్(హెచ్‌ఆర్)గా పనిచేస్తున్న వాణిబాల తాను పనిచేస్తున్న బ్యాంకుకే కన్నమేసింది. సర్కారు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ డిపాజిట్ల వసూళ్లకు పూనుకుంది. నిత్యం బ్యాంకుకు వచ్చే వారితో పాటు డిపాజిట్లు పెట్టేందుకు ముందుకు వచ్చిన వారిని పసిగట్టి ఇక్కడ డిపాజిట్ చేస్తే తక్కువ వడ్డీ వస్తుందనీ, ఫలానా ప్రయివేటు ఫైనాన్స్‌లో పెడితే నెలకు 18 శాతం వడ్డీ ఇస్తారంటూ నమ్మ బలికి, కో ఆపరేటివ్ బ్యాంక్‌కు వచ్చే డిపాజిట్లను వాణిబాల తన భర్త కంపెనీకి తరలించుకుపోతున్నా ఎవరు కూడా అడ్డు చెప్పలేదు. కో ఆపరేటివ్ బ్యాంకులో డిపాజిట్లు పెట్టేందుకు వచ్చిన ఖాతాదారులు, ప్రజలు, ఇతరులను బ్యాంకులో పనిచేస్తూ రిటైరైయిన వారి డిపాజిట్లు ఏకంగా తన భర్త ఏర్పాటు చేసిన 'ప్రియాంక ఎంటర్‌ప్రైజెస్'కు తరలిస్తున్నా, బ్యాంకు ఎండీ పట్టించుకోలేదు. టెస్కాబ్‌లో పెట్టుబడి పెడితే తక్కువ వడ్డీ వస్తుందనీ, వాణిబాల సూచించిన దగ్గర డిపాజిట్లు చేయాలంటూ సాక్షాత్తు ఎండీగా పనిచేస్తున్న నేతి మురళీధర్‌రావు చెప్పడంతోనే డిపాజిట్లు పెట్టి నిండా మునిగామంటూ బాధితులు లబోదిబో మంటున్నారు. టీఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్‌లో అటెండర్ నుంచి పైస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందితో పాటు రిటైరైయిన తర్వాత వచ్చిన సొమ్మును అధిక వడ్డీ ఆశతో పెట్టుబడిపెట్టి నిండా మునిగామంటూ ఆందోళన చెందుతున్నారు. బిడ్డల ఉన్నత భవిష్యత్‌కు కొందరు, ఆడిపిల్లల పెళ్లిళ్ల కోసం మరికొందరు డిపాజిట్లు చేస్తే అక్రమంగా కాజేశారంటూ పలువురు రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రియాంక ఎంటర్‌ప్రైజెస్‌లో పెట్టిన పలువురు తమను ఎండీ ప్రోత్సహించడంతోనే డిపాజిట్లు చేశామని చెప్పడం గమనార్హం.

మూడు నెలలుగా విధులకు గైర్హాజరు..?

డిపాజిట్లు పెట్టిన వారి నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో గత మూడు నెలలుగా జీఎం (హెచ్‌ఆర్)గా పనిచేస్తున్న వాణిబాల విధులకు గైర్హాజరైనా, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ప్రియాకం సంస్థ బోర్డు తిప్పేయడంతో తాము మోసపోయామని తెలుసుకొని గత సోమవారం సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేయడం, మీడియాలో వార్తలు రావడంతో ఆమెను సస్పెండ్ చేస్తూ ఎండీ ఉత్తర్వులు ఇవ్వడం ఇచ్చారు.

ఆయనంటే హడల్ ?...

అధికారంలో తన అన్నయ్య ఉండడం, ఆయనకు తోడుగా టెస్కో చైర్మెన్‌గా మాజీ సీఎం అండదండలు పుష్కలంగా ఉండడంతో యావత్ సిబ్బందిని హడలెత్తించారనే ఆరోపణలు వస్తున్నాయి. 2015లో రిటైరైనా నేతి మురళీధర్‌రావు గత ప్రభుత్వంలో తనకున్న రాజకీయ పలుకుబడితో ఎండీగా పోస్టింగ్ ఇప్పించుకున్నారు. అప్పటి నుంచి పలుమార్లు ఎక్స్‌టెన్షన్ తీసుకుంటూ వస్తున్నారు. అయితే ఈయనకు గత ప్రభుత్వంలో ఆయన ఆడిందే ఆట...పాడిందే పాటగా వ్యవహరించారని టెస్కాబ్ అధికారులు, ఉద్యోగులు చెబుతున్నారు. గత తొమ్మిదేండ్లుగా బ్యాంకు నిబంధనలు గాలికి వదిలేసి, ఆయన చేసిందే శాసనంగా మార్చారంటూ ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ బదిలీలలో కూడా ఆయన అవినీతికి పాల్పడ్డారన్న విమర్శలున్నాయి. డబ్బులు ఇచ్చిన వారిని సొంత జిల్లాల్లోనే ఉంచుతూ, ఇవ్వని వారిని దూర ప్రాంతాలకు బదిలీ చేసినట్టు పలువురు అధికారులు తెలిపారు. నల్లగొండ జిల్లాలో పనిచేస్తున్న సీపీఓ లక్ష్మమ్మను మాత్రం బదిలీ చేయకుండా అక్కడే కొనసాగించారు. ఖమ్మంలో పనిచేస్తున్న ఓ మహిళా అధికారి డబ్బులు ఇవ్వకపోవడంతో ఆమెను వరంగల్‌కు బదిలీ చేసినట్టు ఆరోపణలున్నాయి. కాగా బ్యాంకుకు కొత్త వారు ఎవరు వచ్చినా వెంటనే ఎండీ ఆరా తీసేవారంటూ నాలుగో తరగతి సిబ్బంది తెలిపారు. గత ప్రభుత్వంలో సైతం రాజకీయ పలుకుబడి ఉపయోగించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అదే హడావిడి చేస్తుండటంతో ఆయన మాటే వేదంగా మారిందని ఉద్యోగులు అంటున్నారు. ఇప్పటికైనా ఈ వ్యవహారంపై లోతుగా విచారించి, సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

నాకేం సంబంధం లేదు:మురళీధర్‌రావు

డిపాజిట్ల వ్యవహారంలో తనకేమాత్రం సంబంధం లేదని టెస్కో ఎండీ నేతి మురళీధర్‌రావు అన్నారు. బాధితులు తెలిపిన సమాచారంపై మురళీధర్‌రావును 'నవతెలంగాణ ప్రతినిధి' ఫోన్లో వివరణ కోరారు. వివరాలు ఆయన మాటల్లోనే.. 2015లో రిటైరైన నన్ను రిజర్వ్ బ్యాంకు నిబంధనల మేరకు ఎండీగా నియమించారు. బ్యాంకులో పలు కేటగిరీల మార్పు, సీపీఓ కేటగిరిగా చేసిన విషయాన్ని, అలాగే రిటైర్డ్ ఉద్యోగుల నియామకంపై ఆయన్ను ప్రశ్నించగా అదంతా నిబంధనల మేరకే చేశాం. తాను అంటే గిట్టని కొంత మంది ప్రస్తుత, రిటైర్డ్ ఉద్యోగులు కొందరు తనపై కావాలని ఆరోపణలు చేస్తున్నారు.

అయితే గత 35 నుంచి 40 ఏండ్లుగా వాణిబాల భర్త, కుమారుడు ఫైనాన్స్ కొనసాగిస్తున్నారు. కొందరు అత్యాశకు వెళ్లి డిపాజిట్లు చేశారు. టెస్కాబ్ బ్యాంకు కేంద్రంగా ప్రయివేటు ఫైనాన్స్ డిపాజిట్ల దందా సాగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన్ను అడగ్గా ఆ విషయం తన దృష్టికి రాలేదని' వివరణ ఇచ్చారు.

అప్పుల భారం.. బతుకులు ఛిద్రం !

- ఆత్మహత్యలే శరణ్యంగా మారుతున్న వైనం • నింగినంటిన నిత్యావసర సరుకుల ధరలు • చదివిన చదువుకు ఉపాధి లేదు..

చేసిన పనికి సరైన వేతనం లేదు.. దెబ్బతింటున్న నిరుద్యోగుల ఆత్మస్థైర్యం

నవతెలంగాణ-వరంగల్

కుటుంబాన్ని పోషించే క్రమంలో అవసరానికి కావాల్సిన ఆర్థిక వనరులు అందుబాటులో లేవు. అప్పులు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.. నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరిగాయి. చదివిన చదువుకు సరైన పనులు దొరకడం లేదు. ఏమీ చేయలేని దుస్థితి. ఆర్థిక లోటు పాట్లు, హెచ్చుతగ్గులు నెలకొంటున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల వరంగల్ నగరంలో ఓ నిరుద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటనను చాలామంది నిరుద్యోగులు గుర్తు చేసుకుంటూ మదన పడుతున్నారు. ఉపాధి మార్గాలు చూపేలా ప్రభుత్వాలు పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


వరంగల్ నగరంలోని 14వ డివిజన్ ఎన్టీఆర్‌నగర్ కాలనీకి చెందిన సారెకొక్కు అశోక్ నిరుద్యోగి. కుటుంబ పోషణ కోసం లారీ డ్రైవర్‌గా పని చేస్తూనే ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. ఉన్నత చదువులు చదివిన ఆయన మూడు నెలల కిందట డ్రైవర్ వృత్తి వదిలి కానిస్టేబుల్ ఉద్యోగం కోసం వేల రూపాయలు ఖర్చు పెట్టి కోచింగ్ తీసుకుని పరీక్ష రాశాడు. అయినా ఉద్యోగం సాధించలేకపోయాడు. ఇదే క్రమంలో కుటుంబ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిపోవడంతో దిక్కుతోచని స్థితిలో అప్పులు చేశాడు. తిరిగి చెల్లించే స్థోమత లేక.. అప్పు ఇచ్చిన వారి ఒత్తిడి భరించలేక మానసికంగా కుంగిపోయి చివరికి ప్రాణం తీసుకున్నాడు. ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ పెద్దదిక్కు ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబమంతా రోడ్డున పడింది. అతనికి ఇద్దరు పిల్లలు కొడుకు, కూతురు. ఇది ఈ ఒక్క కుటుంబ పరిస్థితే కాదు నిరుద్యోగులందరినీ వెంటాడుతున్న దుస్థితి.



ఉపాధి రంగంపై చిన్నచూపే కారణమా ?

కూరగాయలు, వంట సరుకులు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. సగటు మధ్యతరగతి కుటుంబం అనుకున్న స్థాయిలో కుటుంబ పోషణ ఉండటం లేదు. ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. మరోవైపు ఉపాధి లేక.. చేసిన పనికీ సరైన వేతనం లభించక దినదినగండంగా కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఈ క్రమంలో పెరుగుతున్న అప్పులు ఆత్మహత్యల వైపు దారి తీస్తున్నాయి. నిరుద్యోగులను ఆదుకుంటామని గత ప్రభుత్వం ఎన్నో ఆశలు చూపింది. ప్రస్తుత ప్రభుత్వమైనా నిరుద్యోగులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. కేంద్రం వైఖరిపై యువత ఆగ్రహంగా ఉంది. ఉద్యోగావకాశాలు మెరుగు పర్చడంతోపాటు ఉపాధి రంగాల్లోని ఇలాంటి కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.


ఉపాధి అవకాశాలు కల్పించాలి



నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఉన్నత చదువులు చదివి ఉపాధిలేక చాలా మంది బిల్డింగ్ నిర్మాణ కూలీలుగా, ఆటో డ్రైవర్లుగా పనులు చేస్తున్నారు. కొంతమంది హైదరాబాద్ వంటి నగరాలకు వలసలు వెళుతున్నారు. పనికి తగ్గ వేతనం అందక పోయేసరికి ఆర్థికంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు అప్పులు తెచ్చి గడుపుతున్నారు. చివరికి అప్పుల భారంతో కుంగిపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆత్మహత్యలను నివారించాలి.

నలిగంటి రత్నమాల, సీపీఐ(ఎం) జిల్లా నాయకుల

కుటుంబ పోషణ భారంగా మారుతోంది



పలుమార్లు ఉద్యోగ అన్వేషణలో పోలిస్ కానిస్టేబుల్, డ్రైవర్ ఉద్యోగానికి నా భర్త అశోక్ పరీక్ష రాశాడు. ఉద్యోగం రాకపోవడంతోపాటు అప్పుల భారం అధికం కావడంతో మనస్తాపం చెందాడు. 45 రోజుల కిందట ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి మరింత ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. ఇద్దరు పిల్లల్లో ఒకరు మూడో తరగతి, మరొకరు యూకేజీ చదువుతున్నారు. పిల్లలను చదివించడానికి, ఇతరత్రా ఖర్చులకు అల్లాడుతున్నాం. ప్రభుత్వం ఏదైనా ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించి, మా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి.

ప్రియాంక, బాధితురాలు